
BIBLE Nestam

*Disciples of JESUS*

# 2 raajulu

# Telugu English Transliteration Parallel Bible




**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

# Table of Contents

adhyaayamu 1 ......3
adhyaayamu 2 ......8
adhyaayamu 3 ......15
adhyaayamu 4 ......22
adhyaayamu 5 ......31
adhyaayamu 6 ......38
adhyaayamu 7 ......46
adhyaayamu 8 ......52
adhyaayamu 9 ......60
adhyaayamu 10 ......69
adhyaayamu 11 ......78
adhyaayamu 12 ......84
adhyaayamu 13 ......90
adhyaayamu 14 ......97
adhyaayamu 15 ......104
adhyaayamu 16 ......112
adhyaayamu 17 ......118
adhyaayamu 18 ......128
adhyaayamu 19 ......137
adhyaayamu 20 ......146
adhyaayamu 21 ......152
adhyaayamu 22 ......158
adhyaayamu 23 ......164
adhyaayamu 24 ......174
adhyaayamu 25 ......179


BIBLE Nestam

*Disciples of JESUS*

# 2 raajulu

## adhyaayamu 1

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2రాజు 1:1 అహాబు మరణమైన తరువాత మోయాబీయులు ఇశ్రాయేలువారిమీద తిరుగబడిరి.

2raaju 1:1 ahaabu maraNamaina taruvaata mOyaabeeyulu iSraayaeluvaarimeeda tirugabaDiri.

2రాజు 1:2 అహజ్యా షోమ్రోనులోనున్న తన మేడగది కిటికీలోనుండి క్రిందపడి రోగియై మీరు ఎక్రోను దేవతయగు బయల్జెబూబు నొద్దకు పోయి ఈ వ్యాధి పోగొట్టుకొని నేను స్వస్థపడుదునో లేదో విచారించుడని దూతలను పంపగా

2raaju 1:2 ahajyaa shOmrOnulOnunna tana maeDagadi kiTikeelOnuMDi kriMdapaDi rOgiyai meeru ekrOnu daevatayagu bayaljeboobu noddaku pOyi ee vyaadhi pOgoTTukoni naenu svasthapaDudunO laedO vichaariMchuDani dootalanu paMpagaa

2రాజు 1:3 యెహోవా దూత తిష్బీయుడైన ఏలీయాతో ఈలాగు సెలవిచ్చెను నీవులేచి షోమ్రోను రాజు పంపిన దూతలను ఎదుర్కొనబోయి యిట్లనుము ఇశ్రాయేలువారిలో దేవుడన్నవాడు లేడనుకొని ఎక్రోను దేవతయైన బయల్జెబూబునొద్ద మీరు విచారించబోవుచున్నారా?

2raaju 1:3 yehOvaa doota tishbeeyuDaina aeleeyaatO eelaagu selavichchenu neevulaechi shOmrOnu raaju paMpina dootalanu edurkonabOyi yiTlanumu iSraayaeluvaarilO daevuDannavaaDu laeDanukoni ekrOnu daevatayaina bayaljeboobunodda meeru vichaariMchabOvuchunnaaraa?

2రాజు 1:4 కాగా యెహోవా సెలవిచ్చునదేమనగా నీవెక్కిన మంచము మీదనుండి దిగిరాకుండ నీవు నిశ్చయముగా మరణమవుదువు అని ఏలీయా వారితో చెప్పి వెళ్లిపోయెను.

2raaju 1:4 kaagaa yehOvaa selavichchunadaemanagaa neevekkina maMchamu meedanuMDi digiraakuMDa neevu niSchayamugaa maraNamavuduvu ani aeleeyaa vaaritO cheppi veLlipOyenu.

2రాజు 1:5 తరువాత ఆ దూతలు రాజునొద్దకు వచ్చిరి. మీరెందుకు తిరిగి వచ్చితిరని అతడు వారినడుగగా

2raaju 1:5 taruvaata aa dootalu raajunoddaku vachchiri. meereMduku tirigi vachchitirani ataDu vaarinaDugagaa

2రాజు 1:6 వారు ఒక మనుష్యుడు మాకు ఎదురుపడి మిమ్మును పంపిన రాజునొద్దకు తిరిగిపోయి అతనికి ఈ సంగతి తెలియజేయుడి యెహోవా సెలవిచ్చునదేమనగా ఇశ్రాయేలులో దేవుడన్నవాడు లేడనుకొని ఎక్రోను దేవతయగు బయల్జెబూబునొద్ద విచారణ చేయుటకు నీవు దూతలను

పంపుచున్నావే; నీవెక్కిన మంచముమీదనుండి దిగిరాకుండ నిశ్చయముగా నీవు మరణమవుదువు అని అతడు పలికెనని వారు చెప్పగా

2raaju 1:6 vaaru oka manushyuDu maaku edurupaDi mimmunu paMpina raajunoddaku tirigipOyi ataniki ee saMgati teliyajaeyuDi yehOvaa selavichchunadaemanagaa iSraayaelulO daevuDannavaaDu laeDanukoni ekrOnu daevatayagu bayaljeboobunodda vichaaraNa chaeyuTaku neevu dootalanu paMpuchunnaavae; neevekkina maMchamumeedanuMDi digiraakuMDa niSchayamugaa neevu maraNamavuduvu ani ataDu palikenani vaaru cheppagaa

2రాజు 1:7 మిమ్మును ఎదుర్కొనవచ్చి యీ మాట చెప్పినవాడు ఏలాటివాడని రాజు అడిగెను.

2raaju 1:7 mimmunu edurkonavachchi yee maaTa cheppinavaaDu aelaaTivaaDani raaju aDigenu.

2రాజు 1:8 అందుకు వారు అతడు గొంగళి ధరించుకొని నడుమునకు తోలుదట్టి కట్టుకొనినవాడని ప్రత్యుత్తరమియ్యగా ఆ మనుష్యుడు తిష్బీయుడైన ఏలీయా అని అతడు చెప్పెను.

2raaju 1:8 aMduku vaaru ataDu goMgaLi dhariMchukoni naDumunaku tOludaTTi kaTTukoninavaaDani pratyuttaramiyyagaa aa manushyuDu tishbeeyuDaina aeleeyaa ani ataDu cheppenu.

2రాజు 1:9 వెంటనే రాజు ఏబదిమందికి అధిపతియైన యొకనిని వాని యేబదిమందితో కూడ ఏలీయా యొద్దకు పంపెను. అతడు కొండమీద కూర్చునియుండగా అధిపతి యెక్కి అతని సమీపమునకు పోయి దైవజనుడా, నీవు దిగిరావలెనని రాజు ఆజ్ఞాపించుచున్నాడనెను.

2raaju 1:9 veMTanae raaju aebadimaMdiki adhipatiyaina yokanini vaani yaebadimaMditO kooDa aeleeyaa yoddaku paMpenu. ataDu koMDameeda koorbuniyuMDagaa adhipati yekki atani sameepamunaku pOyi daivajanuDaa, neevu digiraavalenani raaju aaj~naapiMchuchunnaaDanenu.

2రాజు 1:10 అందుకు ఏలీయా నేను దైవజనుడనైతే అగ్ని ఆకాశమునుండి దిగివచ్చి నిన్ను నీ యేబదిమందిని దహించును గాక అని యేబదిమందికి అధిపతియైన వానితో చెప్పగా, అగ్ని ఆకాశమునుండి దిగి వానిని వాని యేబదిమందిని దహించెను.

2raaju 1:10 aMduku aeleeyaa naenu daivajanuDanaitae agni aakaaSamunuMDi digivachchi ninnu nee yaebadimaMdini dahiMchunu gaaka ani yaebadimaMdiki adhipatiyaina vaanitO cheppagaa, agni aakaaSamunuMDi digi vaanini vaani yaebadimaMdini dahiMchenu.

2రాజు 1:11 మరల రాజు ఏబది మందిమీద అధిపతియైన మరియొకనిని వాని యేబదిమందితోకూడ పంపగా వీడువచ్చి దైవజనుడా, త్వరగా దిగిరమ్మని రాజు ఆజ్ఞాపించుచున్నాడనెను.

2raaju 1:11 marala raaju aebadi maMdimeeda adhipatiyaina mariyokanini vaani yaebadimaMditOkooDa paMpagaa veeDuvachchi daivajanuDaa, tvaragaa digirammani raaju aaj~naapiMchuchunnaaDanenu.

2రాజు 1:12 అందుకు ఏలీయా నేను దైవజనుడనైతే అగ్ని ఆకాశమునుండి దిగివచ్చి నిన్ను నీ యేబదిమందిని దహించును గాక అని చెప్పగా, ఆకాశమునుండి దేవుని అగ్ని దిగి వానిని వాని యేబదిమందిని దహించెను.

2raaju 1:12 aMduku aeleeyaa naenu daivajanuDanaitae agni aakaaSamunuMDi digivachchi ninnu nee yaebadimaMdini dahiMchunu gaaka ani cheppagaa, aakaaSamunuMDi daevuni agni digi vaanini vaani yaebadimaMdini dahiMchenu.

2రాజు 1:13 ఇంకను రాజు ఏబది మందికి అధిపతియైన యొకనిని వాని ఏబదిమందితో కూడ పంపగా ఏబదిమంది మీద అధిపతియైన ఆ మూడవవాడు వచ్చి ఏలీయా యెదుట మోకాళ్లూని దైవజనుడా, దయచేసి నా ప్రాణమును నీ దాసులైన యీ యేబదిమంది ప్రాణములను నీ దృష్టికి ప్రియమైనవిగా ఉండనిమ్ము.

2raaju 1:13 iMkanu raaju aebadi maMdiki adhipatiyaina yokanini vaani aebadimaMditO kooDa paMpagaa aebadimaMdi meeda adhipatiyaina aa mooDavavaaDu vachchi aeleeyaa yeduTa mOkaaLlooni daivajanuDaa, dayachaesi naa praaNamunu nee daasulaina yee yaebadimaMdi praaNamulanu nee dRshTiki priyamainavigaa uMDanimmu.

2రాజు 1:14 చిత్తగించుము; ఆకాశమునుండి అగ్ని దిగి వెనుకటి పంచ దశాధిపతులను ఇద్దరిని వాని వాని యేబదిమందితో కూడ దహించెను; అయితే నా ప్రాణము నీ దృష్టికి ప్రియమైనదిగా ఉండనిమ్మని మనవిచేయగా

2raaju 1:14 chittagiMchumu; aakaaSamunuMDi agni digi venukaTi paMcha daSaadhipatulanu iddarini vaani vaani yaebadimaMditO kooDa dahiMchenu; ayitae naa praaNamu nee dRshTiki priyamainadigaa uMDanimmani manavichaeyagaa

2రాజు 1:15 యెహోవా దూత వానికి భయపడక వానితోకూడ దిగిపొమ్మని ఏలీయాకు సెలవిచ్చెను గనుక అతడు లేచి వానితోకూడ రాజునొద్దకు వచ్చెను.

2raaju 1:15 yehOvaa doota vaaniki bhayapaDaka vaanitOkooDa digipommani aeleeyaaku selavichchenu ganuka ataDu laechi vaanitOkooDa raajunoddaku vachchenu.

2రాజు 1:16 అతడు వచ్చి రాజును చూచి విచారణ చేయుటకు ఇశ్రాయేలు వారిమధ్య దేవుడన్నవాడు లేడనుకొని నీవు ఎక్రోను దేవతయగు బయల్జెబూబునొద్ద విచారణ చేయుటకై దూతలను పంపితివే; నీవెక్కిన మంచముమీదనుండి దిగిరాకుండ నిశ్చయముగా నీవు మరణమవుదువు అని చెప్పెను.

2raaju 1:16 ataDu vachchi raajunu choochi vichaaraNa chaeyuTaku iSraayaelu vaarimadhya daevuDannavaaDu laeDanukoni neevu ekrOnu daevatayagu bayaljeboobunodda vichaaraNa chaeyuTakai dootalanu paMpitivae; neevekkina maMchamumeedanuMDi digiraakuMDa niSchayamugaa neevu maraNamavuduvu ani cheppenu.

2రాజు 1:17 ఏలీయా ద్వారా యెహోవా సెలవిచ్చిన మాటప్రకారము అతడు చనిపోయెను. అతనికి కుమారుడు లేనందున యూదా రాజైన యెహోషాపాతు కుమారుడైన యెహోరాము ఏలుబడిలో రెండవ సంవత్సరమందు యెహోరాము అతనికి మారుగా రాజాయెను.

2raaju 1:17 aeleeyaa dvaaraa yehOvaa selavichchina maaTaprakaaramu ataDu chanipOyenu. ataniki kumaaruDu laenaMduna yoodaa raajaina yehOshaapaatu kumaaruDaina yehOraamu aelubaDilO reMDava saMvatsaramaMdu yehOraamu ataniki maarugaa raajaayenu.

2రాజు 1:18 అహజ్యా చేసిన యితర కార్యములనుగూర్చి ఇశ్రాయేలు రాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది.


2raaju 1:18 ahajyaa chaesina yitara kaaryamulanugoorchi iSraayaelu raajula vRttaaMtamula graMthamaMdu vraayabaDiyunnadi.

BIBLE Nestam
Disciples of JESUS

# 2 raajulu

## adhyaayamu 2

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2రాజు 2:1 యెహోవా సుడిగాలిచేత ఏలీయాను ఆకాశమునకు ఆరోహణము చేయింపబోవు కాలమున ఏలీయాయు ఎలీషాయు కూడి గిల్గాలునుండి వెళ్లుచుండగా

2raaju 2:1 yehOvaa suDigaalichaeta aeleeyaanu aakaaSamunaku aarOhaNamu chaeyiMpabOvu kaalamuna aeleeyaayu eleeshaayu kooDi gilgaalunuMDi veLluchuMDagaa

2రాజు 2:2 ఏలీయా యెహోవా నన్ను బేతేలునకు పొమ్మని సెలవిచ్చియున్నాడు గనుక నీవు దయచేసి యిక్కడ నుండుమని ఎలీషాతో అనెను. ఎలీషా యెహోవా జీవముతోడు, నీ జీవముతోడు, నేను నిన్ను విడువనని చెప్పగా వారిద్దరును బేతేలునకు ప్రయాణము చేసిరి.

2raaju 2:2 aeleeyaa yehOvaa nannu baetaelunaku pommani selavichchiyunnaaDu ganuka neevu dayachaesi yikkaDa nuMDumani eleeshaatO anenu. eleeshaa yehOvaa jeevamutODu, nee jeevamutODu, naenu ninnu viDuvanani cheppagaa vaariddarunu baetaelunaku prayaaNamu chaesiri.

2రాజు 2:3 బేతేలులో ఉన్న ప్రవక్తల శిష్యులు ఎలీషాయొద్దకు వచ్చి నేడు యెహోవా నీయొద్దనుండి నీ గురువును పరమునకు తీసికొనిపోవునని నీవెరుగుదువా అని ఎలీషాను అడుగగా అతడు నేనెరుగుదును,మీరు ఊరకుండుడనెను.

2raaju 2:3 baetaelulO unna pravaktala Sishyulu eleeshaayoddaku vachchi naeDu yehOvaa neeyoddanuMDi nee guruvunu paramunaku teesikonipOvunani neeveruguduvaa ani eleeshaanu aDugagaa ataDu naenerugudunu,meeru oorakuMDuDanenu.

2రాజు 2:4 పిమ్మట ఏలీయా ఎలీషా, యెహోవా నన్ను యెరికోకు పొమ్మని సెలవిచ్చియున్నాడు గనుక నీవు దయచేసి యిక్కడ ఉండుమని ఎలీషాతో అనగా అతడు యెహోవా జీవముతోడు నీ జీవముతోడు, నేను నిన్ను విడువననెను గనుక వారిద్దరు యెరికోకు ప్రయాణము చేసిరి.

2raaju 2:4 pimmaTa aeleeyaa eleeshaa, yehOvaa nannu yerikOku pommani selavichchiyunnaaDu ganuka neevu dayachaesi yikkaDa uMDumani eleeshaatO anagaa ataDu yehOvaa jeevamutODu nee jeevamutODu, naenu ninnu viDuvananenu ganuka vaariddaru yerikOku prayaaNamu chaesiri.

2రాజు 2:5 యెరికోలో ఉన్న ప్రవక్తల శిష్యులు ఎలీషాయొద్దకు వచ్చి నేడు యెహోవా నీయొద్దనుండి నీ గురువును పరమునకు తీసికొనిపోవునని నీవెరుగుదువా అని ఎలీషాను అడుగగా అతడు నేనెరుగుదును మీరు ఊరకుండుడనెను.

2raaju 2:5 yerikOlO unna pravaktala Sishyulu eleeshaayoddaku vachchi naeDu yehOvaa neeyoddanuMDi nee guruvunu paramunaku teesikonipOvunani neeveruguduvaa ani eleeshaanu aDugagaa ataDu naenerugudunu meeru oorakuMDuDanenu.

2రాజు 2:6 అంతట ఏలీయా యెహోవా నన్ను యొర్దానునకు పొమ్మని సెలవిచ్చియున్నాడు గనుక నీవు దయచేసి యిక్కడ ఉండుమని ఎలీషాతో అనగా అతడు యెహోవా జీవముతోడు నీ జీవముతోడు, నేను నిన్ను విడువనని చెప్పెను గనుక వారిద్దరును ప్రయాణమై సాగివెళ్లిరి.

2raaju 2:6 aMtaTa aeleeyaa yehOvaa nannu yordaanunaku pommani selavichchiyunnaaDu ganuka neevu dayachaesi yikkaDa uMDumani eleeshaatO anagaa ataDu yehOvaa jeevamutODu nee jeevamutODu, naenu ninnu viDuvanani cheppenu ganuka vaariddarunu prayaaNamai saagiveLliri.

2రాజు 2:7 ప్రవక్తల శిష్యులలో ఏబదిమంది దూరమున నిలిచి చూచుచుండగా వారిద్దరు యొర్దాను నదిదగ్గర నిలిచిరి.

2raaju 2:7 pravaktala SishyulalO aebadimaMdi dooramuna nilichi choochuchuMDagaa vaariddaru yordaanu nadidaggara nilichiri.

2రాజు 2:8 అంతట ఏలీయా తన దుప్పటి తీసికొని మడతపెట్టి నీటిమీద కొట్టగా అది ఇవతలకును అవతలకును విడిపోయెను గనుక వారిద్దరు పొడినేలమీద దాటిపోయిరి.

2raaju 2:8 aMtaTa aeleeyaa tana duppaTi teesikoni maDatapeTTi neeTimeeda koTTagaa adi ivatalakunu avatalakunu viDipOyenu ganuka vaariddaru poDinaelameeda daaTipOyiri.

2రాజు 2:9 వారు దాటిపోయిన తరువాత ఏలీయా ఎలీషాను చూచి నేను నీయొద్దనుండి తీయబడకమునుపు నీకొరకు నేనేమి చేయకోరుదువో దాని నడుగుమని చెప్పగా ఎలీషా నీకు కలిగిన ఆత్మలో రెండుపాళ్లు నా మీదికి వచ్చునట్లు దయచేయుమనెను.

2raaju 2:9 vaaru daaTipOyina taruvaata aeleeyaa eleeshaanu choochi naenu neeyoddanuMDi teeyabaDakamunupu neekoraku naenaemi chaeyakOruduvO daani naDugumani cheppagaa eleeshaa neeku kaligina aatmalO reMDupaaLlu naa meediki vachchunaTlu dayachaeyumanenu.

2రాజు 2:10 అందుకతడు నీవు అడిగినది కష్టతరముగా నున్నది; అయితే నీయొద్దనుండి తీయబడినప్పుడు నేను నీకు కనబడినయెడల ఆ ప్రకారము నీకు లభించును, కనబడనియెడల అది కాకపోవునని చెప్పెను.

2raaju 2:10 aMdukataDu neevu aDiginadi kashTataramugaa nunnadi; ayitae neeyoddanuMDi teeyabaDinappuDu naenu neeku kanabaDinayeDala aa prakaaramu neeku labhiMchunu, kanabaDaniyeDala adi kaakapOvunani cheppenu.

2రాజు 2:11 వారు ఇంక వెళ్లుచు మాటలాడుచుండగా ఇదిగో అగ్ని రథమును అగ్ని గుఱ్ఱములును కనబడి వీరిద్దరిని వేరుచేసెను; అప్పుడు ఏలీయా సుడిగాలిచేత ఆకాశమునకు ఆరోహణమాయెను

2raaju 2:11 vaaru iMka veLluchu maaTalaaDuchuMDagaa idigO agni rathamunu agni gu~r~ramulunu kanabaDi veeriddarini vaeruchaesenu; appuDu aeleeyaa suDigaalichaeta aakaaSamunaku aarOhaNamaayenu

2రాజు 2:12 ఎలీషా అది చూచి నా తండ్రీ నా తండ్రీ, ఇశ్రాయేలువారికి రథమును రౌతులును నీవే అని కేకలువేసెను; అంతలో ఏలీయా అతనికి మరల కనబడకపోయెను. అప్పుడు ఎలీషా తన వస్త్రమును పట్టుకొని రెండు తునకలుగా చేసెను.

2raaju 2:12 eleeshaa adi choochi naa taMDree naa taMDree, iSraayaeluvaariki rathamunu rautulunu neevae ani kaekaluvaesenu; aMtalO aeleeyaa ataniki marala kanabaDakapOyenu. appuDu eleeshaa tana vastramunu paTTukoni reMDu tunakalugaa chaesenu.

2రాజు 2:13 మరియు ఏలీయా దుప్పటి క్రిందపడగా అతడు దాని తీసికొని యొర్దాను ఒడ్డునకు వచ్చి నిలిచి

2raaju 2:13 mariyu aeleeyaa duppaTi kriMdapaDagaa ataDu daani teesikoni yordaanu oDDunaku vachchi nilichi

2రాజు 2:14 ఒంటిమీదినుండి క్రిందపడిన ఆ దుప్పటిని పట్టుకొని నీటిమీద కొట్టి ఏలీయాయొక్క దేవుడైన యెహోవా ఎక్కడ ఉన్నాడనెను. అతడు ఆ దుప్పటితో నీటిని కొట్టగా అది ఇటు అటు విడిపోయినందున ఎలీషా అవతలి యొడ్డునకు నడిచిపోయెను.

2raaju 2:14 oMTimeedinuMDi kriMdapaDina aa duppaTini paTTukoni neeTimeeda koTTi aeleeyaayokka daevuDaina yehOvaa ekkaDa unnaaDanenu. ataDu aa duppaTitO neeTini koTTagaa adi iTu aTu viDipOyinaMduna eleeshaa avatali yoDDunaku naDichipOyenu.

2రాజు 2:15 యెరికో దగ్గరనుండి కనిపెట్టుచుండిన ప్రవక్తల శిష్యులు అతని చూచి ఏలీయా ఆత్మ ఎలీషామీద నిలిచియున్నదని చెప్పుకొని, అతనిని ఎదుర్కొనబోయి అతనికి సాష్టాంగ నమస్కారము చేసి

2raaju 2:15 yerikO daggaranuMDi kanipeTTuchuMDina pravaktala Sishyulu atani choochi aeleeyaa aatma eleeshaameeda nilichiyunnadani cheppukoni, atanini edurkonabOyi ataniki saashTaaMga namaskaaramu chaesi

2రాజు 2:16 అతనితో ఇట్లనిరి ఇదిగో నీ దాసులమైన మాయొద్ద ఏబదిమంది బలముగలవారున్నారు; మా మీద దయయుంచి నీ గురువును వెదకుటకు వారిని పోనిమ్ము; యెహోవా ఆత్మ అతనిని ఎత్తి యొక పర్వతము మీదనైనను లోయయందైనను వేసి యుండునేమో అని మనవి చేయగా అతడు ఎవరిని పంపవద్దనెను.

2raaju 2:16 atanitO iTlaniri idigO nee daasulamaina maayodda aebadimaMdi balamugalavaarunnaaru; maa meeda dayayuMchi nee guruvunu vedakuTaku vaarini pOnimmu; yehOvaa aatma atanini etti yoka parvatamu meedanainanu lOyayaMdainanu vaesi yuMDunaemO ani manavi chaeyagaa ataDu evarini paMpavaddanenu.

2రాజు 2:17 అతడు ఒప్పవలసినంత బలవంతము చేసి వారతని బతిమాలగా అతడు పంపుడని సెలవిచ్చెను గనుక వారు ఏబదిమందిని పంపిరి. వీరు వెళ్లి మూడు దినములు అతనిని వెదకినను అతడు వారికి కనబడకపోయెను.

2raaju 2:17 ataDu oppavalasinaMta balavaMtamu chaesi vaaratani batimaalagaa ataDu paMpuDani selavichchenu ganuka vaaru aebadimaMdini paMpiri. veeru veLli mooDu dinamulu atanini vedakinanu ataDu vaariki kanabaDakapOyenu.

2రాజు 2:18 వారు యెరికో పట్టణమందు ఆగియున్న ఎలీషాయొద్దకు తిరిగిరాగా అతడు వెళ్లవద్దని నేను మీతో చెప్పలేదా అని వారితో అనెను.

2raaju 2:18 vaaru yerikO paTTaNamaMdu aagiyunna eleeshaayoddaku tirigiraagaa ataDu veLlavaddani naenu meetO cheppalaedaa ani vaaritO anenu.

2రాజు 2:19 అంతట ఆ పట్టణపువారు ఈ పట్టణమున్న చోటు రమ్యమైనదని మా యేలినవాడవైన నీకు కనబడుచున్నది గాని నీళ్లు మంచివి కావు. అందుచేత భూమియు నిస్సారమైయున్నదని ఎలీషాతో అనగా

2raaju 2:19 aMtaTa aa paTTaNapuvaaru ee paTTaNamunna chOTu ramyamainadani maa yaelinavaaDavaina neeku kanabaDuchunnadi gaani neeLlu maMchivi kaavu. aMduchaeta bhoomiyu nissaaramaiyunnadani eleeshaatO anagaa

2రాజు 2:20 అతడు క్రొత్త పాత్రలో ఉప్పువేసి నాయొద్దకు తీసికొనిరండని వారితో చెప్పెను. వారు దాని తీసికొనిరాగా

2raaju 2:20 ataDu krotta paatralO uppuvaesi naayoddaku teesikoniraMDani vaaritO cheppenu. vaaru daani teesikoniraagaa

2రాజు 2:21 అతడు ఆ నీటి ఊటయొద్దకు పోయి అందులో ఉప్పువేసి, యెహోవా సెలవిచ్చునదేమనగా ఈ నీటిని నేను బాగుచేసియున్నాను గనుక ఇక దీనివలన మరణము కలుగకపోవును. భూమియు నిస్సారముగా ఉండదు అనెను.

2raaju 2:21 ataDu aa neeTi ooTayoddaku pOyi aMdulO uppuvaesi, yehOvaa selavichchunadaemanagaa ee neeTini naenu baaguchaesiyunnaanu ganuka ika deenivalana maraNamu kalugakapOvunu. bhoomiyu nissaaramugaa uMDadu anenu.

2రాజు 2:22 కాబట్టి నేటివరకు ఎలీషా చెప్పిన మాటచొప్పున ఆ నీరు మంచిదైయున్నది.

2raaju 2:22 kaabaTTi naeTivaraku eleeshaa cheppina maaTachoppuna aa neeru maMchidaiyunnadi.

2రాజు 2:23 అక్కడనుండి అతడు బేతేలునకు ఎక్కివెళ్లెను అతడు త్రోవను పోవుచుండగా బాలురు పట్టణములోనుండి వచ్చి బోడివాడా ఎక్కిపొమ్ము, బోడివాడా ఎక్కిపొమ్మని అతని అపహాస్యము చేయగా

2raaju 2:23 akkaDanuMDi ataDu baetaelunaku ekkiveLlenu ataDu trOvanu pOvuchuMDagaa baaluru paTTaNamulOnuMDi vachchi bODivaaDaa ekkipommu, bODivaaDaa ekkipommani atani apahaasyamu chaeyagaa

2రాజు 2:24 అతడు వెనుకకు తిరిగి వారిని చూచి యెహోవా నామమునుబట్టి వారిని శపించెను. అప్పుడు రెండు ఆడు ఎలుగు బంట్లు అడవిలోనుండి వచ్చి వారిలో నలువది యిద్దరు బాలురను చీల్చివేసెను.

2raaju 2:24 ataDu venukaku tirigi vaarini choochi yehOvaa naamamunubaTTi vaarini SapiMchenu. appuDu reMDu aaDu elugu baMTlu aDavilOnuMDi vachchi vaarilO naluvadi yiddaru baaluranu cheelchivaesenu.

2రాజు 2:25 అతడు అచ్చటనుండి పోయి కర్మెలు పర్వతమునకు వచ్చి అచ్చటనుండి పోయి షోమ్రోనునకు తిరిగివచ్చెను.

2raaju 2:25 ataDu achchaTanuMDi pOyi karmelu parvatamunaku vachchi achchaTanuMDi pOyi shOmrOnunaku tirigivachchenu.


BIBLE Nestam

Disciples of JESUS

# 2 raajulu

## adhyaayamu 3

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2రాజు 3:1 అహాబు కుమారుడైన యెహోరాము యూదా రాజైన యెహోషాపాతు ఏలుబడిలో పదునెనిమిదవ సంవత్సరమందు షోమ్రోనులో ఇశ్రాయేలువారికి రాజై పండ్రెండు సంవత్సరములు ఏలెను.

2raaju 3:1 ahaabu kumaaruDaina yehOraamu yoodaa raajaina yehOshaapaatu aelubaDilO padunenimidava saMvatsaramaMdu shOmrOnulO iSraayaeluvaariki raajai paMDreMDu saMvatsaramulu aelenu.

2రాజు 3:2 ఇతడు తన తలిదండ్రులు చేసిన ప్రకారము చేయక, తన తండ్రి నిలిపిన బయలుదేవతా స్తంభమును తీసివేసెను గాని యెహోవా దృష్టికి చెడుతనము చేయుట మానకుండెను

2raaju 3:2 itaDu tana talidaMDrulu chaesina prakaaramu chaeyaka, tana taMDri nilipina bayaludaevataa staMbhamunu teesivaesenu gaani yehOvaa dRshTiki cheDutanamu chaeyuTa maanakuMDenu

2రాజు 3:3 ఇశ్రాయేలు వారు పాపము చేయుటకు కారకుడగు నెబాతు కుమారుడైన యరొబాము చేసిన పాపములను విడువక చేయుచునే వచ్చెను.

2raaju 3:3 iSraayaelu vaaru paapamu chaeyuTaku kaarakuDagu nebaatu kumaaruDaina yarobaamu chaesina paapamulanu viDuvaka chaeyuchunae vachchenu.

2రాజు 3:4 మోయాబు రాజైన మేషా అనేకమైన మందలు గలవాడై లక్ష గొఱ్ఱపిల్లలను బొచ్చుగల లక్ష గొఱ్ఱపొట్టేళ్లను ఇశ్రాయేలు రాజునకు పన్నుగా ఇచ్చుచుండువాడు.

2raaju 3:4 mOyaabu raajaina maeshaa anaekamaina maMdalu galavaaDai laksha go~r~rapillalanu bochchugala laksha go~r~rapoTTaeLlanu iSraayaelu raajunaku pannugaa ichchuchuMDuvaaDu.

2రాజు 3:5 అయితే అహాబు మరణమైన తరువాత మోయాబు రాజు ఇశ్రాయేలు రాజుమీద తిరుగుబాటు చేయగా

2raaju 3:5 ayitae ahaabu maraNamaina taruvaata mOyaabu raaju iSraayaelu raajumeeda tirugubaaTu chaeyagaa

2రాజు 3:6 యెహోరాము షోమ్రోనులోనుండి బయలుదేరి ఇశ్రాయేలువారినందరిని సమకూర్చెను.

2raaju 3:6 yehOraamu shOmrOnulOnuMDi bayaludaeri iSraayaeluvaarinaMdarini samakoorchenu.

2రాజు 3:7 యూదా రాజైన యెహోషాపాతునకు వర్తమానము పంపి మోయాబు రాజు నామీద తిరుగుబాటు చేసియున్నాడు; నీవు వచ్చి నాతోకూడ మోయాబీయులతో యుద్ధము చేసెదవా అని యడుగగా అతడు నేను నీవాడనైయున్నాను, నా జనులు నీ జనులే, నా గుఱ్ఱములు నీ గుఱ్ఱములే; నేను బయలుదేరి వచ్చెదనని ప్రత్యుత్తరమిచ్చెను.

2raaju 3:7 yoodaa raajaina yehOshaapaatunaku vartamaanamu paMpi mOyaabu raaju naameeda tirugubaaTu chaesiyunnaaDu; neevu vachchi naatOkooDa mOyaabeeyulatO yuddhamu chaesedavaa ani yaDugagaa ataDu naenu neevaaDanaiyunnaanu, naa janulu nee janulae, naa gu~r~ramulu nee gu~r~ramulae; naenu bayaludaeri vachchedanani pratyuttaramichchenu.

2రాజు 3:8 మనము ఏ మార్గమున పోవుదమని యెహోషాపాతు అడుగగా అతడు ఎదోము అరణ్యమార్గమున పోవుదుమని చెప్పెను.

2raaju 3:8 manamu ae maargamuna pOvudamani yehOshaapaatu aDugagaa ataDu edOmu araNyamaargamuna pOvudumani cheppenu.

2రాజు 3:9 ఇశ్రాయేలు రాజును యూదా రాజును ఎదోము రాజును బయలుదేరి యేడు దినములు చుట్టు తిరిగిన తరువాత, వారితో కూడనున్న దండువారికిని పశువులకును నీళ్లు లేకపోయెను.

2raaju 3:9 iSraayaelu raajunu yoodaa raajunu edOmu raajunu bayaludaeri yaeDu dinamulu chuTTu tirigina taruvaata, vaaritO kooDanunna daMDuvaarikini paSuvulakunu neeLlu laekapOyenu.

2రాజు 3:10 ఇశ్రాయేలు రాజు కటకటా ముగ్గురు రాజులమైన మనలను మోయాబీయులచేతికి అప్పగింపవలెనని యెహోవా మనలను పిలిచెననగా

2raaju 3:10 iSraayaelu raaju kaTakaTaa mugguru raajulamaina manalanu mOyaabeeyulachaetiki appagiMpavalenani yehOvaa manalanu pilichenanagaa

2రాజు 3:11 యెహోషాపాతు అతనిద్వారా మనము యెహోవాయొద్ద విచారణచేయుటకు యెహోవా ప్రవక్తలలో ఒకడైనను ఇచ్చట లేడా అని యడిగెను. అంతట ఇశ్రాయేలు రాజు సేవకులలో ఒకడు ఏలీయా చేతులమీద నీళ్లుపోయుచు వచ్చిన1షాపాతు కుమారుడైన ఎలీషా ఇక్కడ ఉన్నాడని చెప్పగా

2raaju 3:11 yehOshaapaatu atanidvaaraa manamu yehOvaayodda vichaaraNachaeyuTaku yehOvaa pravaktalalO okaDainanu ichchaTa laeDaa ani yaDigenu. aMtaTa iSraayaelu raaju saevakulalO okaDu aeleeyaa

chaetulameeda neeLlupOyuchu vachchina1shaapaatu kumaaruDaina eleeshaa ikkaDa unnaaDani cheppagaa

2రాజు 3:12 యహోషాపాతు యెహోవా ఆజ్ఞ యితని ద్వారా మనకు దొరుకుననెను. ఇశ్రాయేలు రాజును యెహోషాపాతును ఎదోము రాజును అతనియొద్దకు పోగా

2raaju 3:12 yahOshaapaatu yehOvaa aaj~na yitani dvaaraa manaku dorukunanenu. iSraayaelu raajunu yehOshaapaatunu edOmu raajunu ataniyoddaku pOgaa

2రాజు 3:13 ఎలీషా ఇశ్రాయేలు రాజును చూచి నాతో నీకు నిమిత్తమేమి? నీ తలిదండ్రులుంచుకొనిన ప్రవక్తలయొద్దకు పొమ్మని చెప్పెను.ఆలాగనవద్దు, మోయాబీయులచేతికి అప్పగింపవలెనని యెహోవా, రాజులమైన మా ముగ్గురిని పిలిచెనని ఇశ్రాయేలు రాజు అతనితో అనినప్పుడు

2raaju 3:13 eleeshaa iSraayaelu raajunu choochi naatO neeku nimittamaemi? nee talidaMDruluMchukonina pravaktalayoddaku pommani cheppenu.aalaaganavaddu, mOyaabeeyulachaetiki appagiMpavalenani yehOvaa, raajulamaina maa muggurini pilichenani iSraayaelu raaju atanitO aninappuDu

2రాజు 3:14 ఎలీషా ఇట్లనెను ఎవని సన్నిధిని నేను నిలువబడియున్నానో, ఇశ్రాయేలు దేవుడైన ఆ యెహోవా జీవముతోడు యూదారాజైన యెహోషాపాతును నేను గౌరవము చేయనియెడల నిన్ను చూచుటకైనను లక్ష్యపెట్టుటకైనను ఒప్పకపోదును.

2raaju 3:14 eleeshaa iTlanenu evani sannidhini naenu niluvabaDiyunnaanO, iSraayaelu daevuDaina aa yehOvaa jeevamutODu yoodaaraajaina yehOshaapaatunu naenu gauravamu chaeyaniyeDala ninnu choochuTakainanu lakshyapeTTuTakainanu oppakapOdunu.

2రాజు 3:15 నాయొద్దకు వీణ వాయించగల యొకనిని తీసికొనిరమ్ము. వాద్యకుడొకడు వచ్చి వాయించుచుండగా యెహోవా హస్తము2 అతనిమీదికి వచ్చెను గనుక అతడు ఈ మాట ప్రకటన చేసెను.

2raaju 3:15 naayoddaku veeNa vaayiMchagala yokanini teesikonirammu. vaadyakuDokaDu vachchi vaayiMchuchuMDagaa yehOvaa hastamu2 atanimeediki vachchenu ganuka ataDu ee maaTa prakaTana chaesenu.

2రాజు 3:16 యెహోవా సెలవిచ్చినదేమనగా ఈ లోయలో చాలా గోతులను త్రవ్వించుడి;

2raaju 3:16 yehOvaa selavichchinadaemanagaa ee lOyalO chaalaa gOtulanu travviMchuDi;

2రాజు 3:17 యెహోవా సెలవిచ్చునదేమనగా గాలియే గాని వర్షమే గాని రాకపోయినను, మీరును మీ మందలును మీ పశువులును త్రాగుటకు ఈ లోయ నీళ్లతో నిండును.

2raaju 3:17 yehOvaa selavichchunadaemanagaa gaaliyae gaani varshamae gaani raakapOyinanu, meerunu mee maMdalunu mee paSuvulunu traaguTaku ee lOya neeLlatO niMDunu.

2రాజు 3:18 ఇది యెహోవా దృష్టికి అల్పమే, ఆయన మోయాబీయులను మీచేతికి అప్పగించును.

2raaju 3:18 idi yehOvaa dRshTiki alpamae, aayana mOyaabeeyulanu meechaetiki appagiMchunu.

2రాజు 3:19 మీరు ప్రాకారములుగల ప్రతి పట్టణమును రమ్యమైన ప్రతి పట్టణమును కొల్లబెట్టి, మంచి చెట్లనెల్ల నరికి, నీళ్ల బావులన్నిటిని పూడ్చి, సమస్తమైన మంచి భూములను రాళ్లతో నెరిపివేయుదురు అనెను.

2raaju 3:19 meeru praakaaramulugala prati paTTaNamunu ramyamaina prati paTTaNamunu kollabeTTi, maMchi cheTlanella nariki, neeLla baavulanniTini pooDchi, samastamaina maMchi bhoomulanu raaLlatO neripivaeyuduru anenu.

2రాజు 3:20 ఉదయ నైవేద్యము అర్పించు సమయమందు నీళ్లు ఎదోము మార్గమున రాగా దేశము నీళ్లతో నిండెను.

2raaju 3:20 udaya naivaedyamu arpiMchu samayamaMdu neeLlu edOmu maargamuna raagaa daeSamu neeLlatO niMDenu.

2రాజు 3:21 తమతో యుద్ధము చేయుటకు రాజులు వచ్చియున్నారని మోయాబీయులు విని, అల్పులనేమి ఘనులనేమి ఆయుధములు ధరించుకొనగల వారినందరిని సమకూర్చుకొని దేశపు సరిహద్దునందు నిలిచిరి.

2raaju 3:21 tamatO yuddhamu chaeyuTaku raajulu vachchiyunnaarani mOyaabeeyulu vini, alpulanaemi ghanulanaemi aayudhamulu dhariMchukonagala vaarinaMdarini samakoorchukoni daeSapu sarihaddunaMdu nilichiri.

2రాజు 3:22 ఉదయమందు వీరు లేచినప్పుడు సూర్యుడు నీళ్లమీద ప్రకాశింపగా, అవతలి నీళ్లు మోయాబీయులకు రక్తమువలె కనబడెను

2raaju 3:22 udayamaMdu veeru laechinappuDu sooryuDu neeLlameeda prakaaSiMpagaa, avatali neeLlu mOyaabeeyulaku raktamuvale kanabaDenu

2రాజు 3:23 గనుక వారు అది రక్తము సుమా; రాజులు ఒకరినొకరు హతము చేసికొని నిజముగా హతులైరి; మోయాబీయులారా, దోపుడుసొమ్ము పట్టుకొందము రండని చెప్పుకొనిరి.

2raaju 3:23 ganuka vaaru adi raktamu sumaa; raajulu okarinokaru hatamu chaesikoni nijamugaa hatulairi; mOyaabeeyulaaraa, dOpuDusommu paTTukoMdamu raMDani cheppukoniri.

2రాజు 3:24 వారు ఇశ్రాయేలువారి దండు దగ్గరకు రాగా ఇశ్రాయేలీయులు లేచి వారిని హతము చేయుచుండిరి గనుక మోయాబీయులు వారియెదుట నిలువలేక పారిపోయిరి; ఇశ్రాయేలీయులు వారి దేశములో చొరబడి మోయాబీయులను హతము చేసిరి.

2raaju 3:24 vaaru iSraayaeluvaari daMDu daggaraku raagaa iSraayaeleeyulu laechi vaarini hatamu chaeyuchuMDiri ganuka mOyaabeeyulu vaariyeduTa niluvalaeka paaripOyiri; iSraayaeleeyulu vaari daeSamulO chorabaDi mOyaabeeyulanu hatamu chaesiri.

2రాజు 3:25 మరియు వారు పట్టణములను పడగొట్టి, సమస్తమైన మంచి భూభాగములమీదను తలయొక రాయి వేసి నింపి, నీళ్ల బావులన్నిటిని పూడ్చి, మంచి చెట్లన్నిటిని నరికివేసిరి. కీర్హరెశెతు పట్టణమును మాత్రము వారు విడిచిపెట్టిరి గనుక దాని ప్రాకారము నిలిచియుండెను గాని వడిసెలలు విసరువారు దాని చుట్టుకొని రాళ్లు విసరుచు వచ్చిరి.

2raaju 3:25 mariyu vaaru paTTaNamulanu paDagoTTi, samastamaina maMchi bhoobhaagamulameedanu talayoka raayi vaesi niMpi, neeLla baavulanniTini pooDchi, maMchi cheTlanniTini narikivaesiri. keerhareSetu paTTaNamunu maatramu vaaru viDichipeTTiri ganuka daani praakaaramu nilichiyuMDenu gaani vaDiselalu visaruvaaru daani chuTTukoni raaLlu visaruchu vachchiri.

2రాజు 3:26 మోయాబురాజు యుద్ధము బహు కఠినముగా జరుగుట చూచి కత్తిదూయు ఏడువందల మందిని ఏర్పరచుకొని, ఎదోము రాజునొద్దకు తీసికొనిపోవుటకు యత్నించెను గాని అది వారివలన కాకపోయెను.

2raaju 3:26 mOyaaburaaju yuddhamu bahu kaThinamugaa jaruguTa choochi kattidooyu aeDuvaMdala maMdini aerparachukoni, edOmu raajunoddaku teesikonipOvuTaku yatniMchenu gaani adi vaarivalana kaakapOyenu.

2రాజు 3:27 అప్పుడతడు తనకు మారుగా ఏలవలసిన తన జ్యేష్ఠ కుమారుని తీసికొని, పట్టణపు ప్రాకారముమీద దహనబలిగా అర్పింపగా ఇశ్రాయేలు వారిమీదికి కోపము బహుగా వచ్చెను గనుక వారు అతనిని విడిచి తమ దేశమునకు మరలిపోయిరి.

2raaju 3:27 appuDataDu tanaku maarugaa aelavalasina tana jyaeshTha kumaaruni teesikoni, paTTaNapu praakaaramumeeda dahanabaligaa arpiMpagaa iSraayaelu vaarimeediki kOpamu bahugaa vachchenu ganuka vaaru atanini viDichi tama daeSamunaku maralipOyiri.


BIBLE Nestam

*Disciples of JESUS*

# 2 raajulu

## adhyaayamu 4

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2రాజు 4:1 అంతట ప్రవక్తల శిష్యులలో ఒకని భార్య నీ దాసుడైన నా పెనిమిటి చనిపోయెను; అతడు యెహోవా యందు భక్తిగలవాడై యుండెనని నీకు తెలిసేయున్నది; ఇప్పుడు అప్పులవాడు నా యిద్దరు కుమారులు తనకు దాసులుగా ఉండుటకై వారిని పట్టుకొనిపోవుటకు వచ్చియున్నాడని ఎలీషాకు మొఱ్ఱపెట్టగా

2raaju 4:1 aMtaTa pravaktala SishyulalO okani bhaarya nee daasuDaina naa penimiTi chanipOyenu; ataDu yehOvaa yaMdu bhaktigalavaaDai yuMDenani neeku telisaeyunnadi; ippuDu appulavaaDu naa yiddaru kumaarulu tanaku daasulugaa uMDuTakai vaarini paTTukonipOvuTaku vachchiyunnaaDani eleeshaaku mo~r~rapeTTagaa

2రాజు 4:2 ఎలీషా నావలన నీకేమి కావలెను? నీ యింటిలో ఏమి యున్నదో అది నాకు తెలియజెప్పుమనెను. అందుకామె నీ దాసురాలనైన నా యింటిలో నూనెకుండ యొకటియున్నది; అది తప్ప మరేమియు లేదనెను.

2raaju 4:2 eleeshaa naavalana neekaemi kaavalenu? nee yiMTilO aemi yunnadO adi naaku teliyajeppumanenu. aMdukaame nee daasuraalanaina naa yiMTilO noonekuMDa yokaTiyunnadi; adi tappa maraemiyu laedanenu.

2రాజు 4:3 అతడు నీవు బయటికి పోయి, నీ యిరుగు పొరుగు వారందరియొద్ద దొరుకగలిగిన వట్టి పాత్రలన్నిటిని ఎరవు పుచ్చుకొనుము;

2raaju 4:3 ataDu neevu bayaTiki pOyi, nee yirugu porugu vaaraMdariyodda dorukagaligina vaTTi paatralanniTini eravu puchchukonumu;

2రాజు 4:4 అప్పుడు నీవు నీ యింటిలోకి వచ్చి నీవును నీ కుమారులును లోపలనుండి తలుపుమూసి, ఆ పాత్రలన్నిటిలో నూనె పోసి, నిండినవి యొకతట్టున ఉంచుమని ఆమెతో సెలవియ్యగా

2raaju 4:4 appuDu neevu nee yiMTilOki vachchi neevunu nee kumaarulunu lOpalanuMDi talupumoosi, aa paatralanniTilO noone pOsi, niMDinavi yokataTTuna uMchumani aametO selaviyyagaa

2రాజు 4:5 ఆమె అతనియొద్దనుండి పోయి, తానును కుమారులును లోపలనుండి తలుపుమూసి, కుమారులు తెచ్చిన పాత్రలలో నూనె పోసెను.

2raaju 4:5 aame ataniyoddanuMDi pOyi, taanunu kumaarulunu lOpalanuMDi talupumoosi, kumaarulu techchina paatralalO noone pOsenu.

2రాజు 4:6 పాత్రలన్నియు నిండిన తరువాత ఇంక పాత్రలు తెమ్మని ఆమె తన కుమారునితో చెప్పగా వాడు మరేమియు లేవని చెప్పెను. అంతలో నూనె నిలిచిపోయెను.

2raaju 4:6 paatralanniyu niMDina taruvaata iMka paatralu temmani aame tana kumaarunitO cheppagaa vaaDu maraemiyu laevani cheppenu. aMtalo noone nilichipOyenu.

2రాజు 4:7 ఆమె దైవజనుడైన అతనియొద్దకు వచ్చి సంగతి తెలియజెప్పగా అతడు నీవు పోయి ఆ నూనెను అమ్మి నీ అప్పు తీర్చి మిగిలినదానితో నీవును నీ పిల్లలును బ్రదుకుడని ఆమెతో చెప్పెను.

2raaju 4:7 aame daivajanuDaina ataniyoddaku vachchi saMgati teliyajeppagaa ataDu neevu pOyi aa noonenu ammi nee appu teerchi migilinadaanitO neevunu nee pillalunu bradukuDani aametO cheppenu.

2రాజు 4:8 ఒక దినమందు ఎలీషా షూనేము పట్టణమునకు పోగా అచ్చట ఘనురాలైన యొక స్త్రీ భోజనమునకు రమ్మని అతని బలవంతముచేసెను గనుక అతడు ఆ మార్గమున వచ్చినప్పుడెల్ల ఆమె యింట భోజనము చేయుచు వచ్చెను.

2raaju 4:8 oka dinamaMdu eleeshaa shoonaemu paTTaNamunaku pOgaa achchaTa ghanuraalaina yoka stree bhOjanamunaku rammani atani balavaMtamuchaesenu ganuka ataDu aa maargamuna vachchinappuDella aame yiMTa bhOjanamu chaeyuchu vachchenu.

2రాజు 4:9 కాగా ఆమె తన పెనిమిటిని చూచి మనయొద్దకు వచ్చుచు పోవుచున్నవాడు భక్తిగల దైవజనుడని నేనెరుగుదును.

2raaju 4:9 kaagaa aame tana penimiTini choochi manayoddaku vachchuchu pOvuchunnavaaDu bhaktigala daivajanuDani naenerugudunu.

2రాజు 4:10 కావున మనము అతనికి గోడమీద ఒక చిన్నగది కట్టించి, అందులో అతని కొరకు మంచము, బల్ల, పీట దీపస్తంభము నుంచుదము; అతడు మనయొద్దకు వచ్చునప్పుడెల్ల అందులో బస చేయవచ్చునని చెప్పెను.

2raaju 4:10 kaavuna manamu ataniki gODameeda oka chinnagadi kaTTiMchi, aMdulO atani koraku maMchamu, balla, peeTa deepastaMbhamu nuMchudamu; ataDu manayoddaku vachchunappuDella aMdulO basa chaeyavachchunani cheppenu.

2రాజు 4:11 ఆ తరువాత అతడు అక్కడికి ఒకానొక దినమున వచ్చి ఆ గదిలో చొచ్చి అక్కడ పరుండెను.

2raaju 4:11 aa taruvaata ataDu akkaDiki okaanoka dinamuna vachchi aa gadilO chochchi akkaDa paruMDenu.

2రాజు 4:12 పిమ్మట అతడు తన దాసుడైన గేహజీని పిలిచి ఈ షూనేమీయురాలిని పిలువుమనగా వాడు ఆమెను పిలిచెను. ఆమె వచ్చి అతని ముందర నిలువబడినప్పుడు

2raaju 4:12 pimmaTa ataDu tana daasuDaina gaehajeeni pilichi ee shoonaemeeyuraalini piluvumanagaa vaaDu aamenu pilichenu. aame vachchi atani muMdara niluvabaDinappuDu

2రాజు 4:13 అతడు నీవు ఇంత శ్రద్ధా భక్తులు మాయందు కనుపరచితివి నీకు నేనేమి చేయవలెను? రాజుతోనైనను సైన్యాధిపతితోనైనను నిన్నుగూర్చి నేను మాటలాడవలెనని కోరుచున్నావా అని అడుగుమని గేహజీకి ఆజ్ఞ ఇయ్యగా వాడు ఆ ప్రకారము ఆమెతో అనెను. అందుకామె నేను నా స్వజనులలో కాపురమున్నాననెను.

2raaju 4:13 ataDu neevu iMta Sraddhaa bhaktulu maayaMdu kanuparachitivi neeku naenaemi chaeyavalenu? raajutOnainanu sainyaadhipatitOnainanu ninnugoorchi naenu maaTalaaDavalenani kOruchunnaavaa ani aDugumani gaehajeeki aaj~na iyyagaa vaaDu aa prakaaramu aametO anenu. aMdukaame naenu naa svajanulalO kaapuramunnaananenu.

2రాజు 4:14 ఎలీషా ఆమె నేనేమి చేయకోరుచున్నదని వాని నడుగగా గేహజీ ఆమెకు కుమారుడు లేడు; మరియు ఆమె పెనిమిటి ముసలివాడని అతనితో చెప్పెను.

2raaju 4:14 eleeshaa aame naenaemi chaeyakOruchunnadani vaani naDugagaa gaehajee aameku kumaaruDu laeDu; mariyu aame penimiTi musalivaaDani atanitO cheppenu.

2రాజు 4:15 అందుకతడు ఆమెను పిలువుమనగా వాడు ఆమెను పిలిచెను.

2raaju 4:15 aMdukataDu aamenu piluvumanagaa vaaDu aamenu pilichenu.

2రాజు 4:16 ఆమె వచ్చి ద్వారమందు నిలువగా ఎలీషా మరుసటి యేట ఈ రుతువున నీ కౌగిట కుమారుడుండునని ఆమెతో అనెను. ఆమె ఆ మాట విని దైవజనుడవైన నా యేలినవాడా, అలాగు పలుకవద్దు; నీ దాసురాలనైన నాతో అబద్ధమాడవద్దనెను.

2raaju 4:16 aame vachchi dvaaramaMdu niluvagaa eleeshaa marusaTi yaeTa ee rutuvuna nee kaugiTa kumaaruDuMDunani aametO anenu. aame aa maaTa vini daivajanuDavaina naa yaelinavaaDaa, aalaagu palukavaddu; nee daasuraalanaina naatO abaddhamaaDavaddanenu.

2రాజు 4:17 పిమ్మట ఆ స్త్రీ గర్భ వతియై మరుసటి యేట ఎలీషా తనతో చెప్పిన కాలమున కుమారుని కనెను.

2raaju 4:17 pimmaTa aa stree garbha vatiyai marusaTi yaeTa eleeshaa tanatO cheppina kaalamuna kumaaruni kanenu.

2రాజు 4:18 ఆ బిడ్డ యెదిగిన తరువాత ఒకనాడు కోత కోయువారి యొద్దనున్న తన తండ్రి దగ్గరకుపోయి అక్కడ ఉండగా వాడు నా తలపోయెనే నా తలపోయెనే, అని తన తండ్రితో చెప్పెను.

2raaju 4:18 aa biDDa yedigina taruvaata okanaaDu kOta kOyuvaari yoddanunna tana taMDri daggarakupOyi akkaDa uMDagaa vaaDu naa talapOyenae naa talapOyenae, ani tana taMDritO cheppenu.

2రాజు 4:19 అతడు వానిని ఎత్తుకొని తల్లియొద్దకు తీసికొనిపొమ్మని పనివారిలో ఒకనికి చెప్పగా

2raaju 4:19 ataDu vaanini ettukoni talliyoddaku teesikonipommani panivaarilO okaniki cheppagaa

2రాజు 4:20 వాడు ఆ బాలుని ఎత్తికొని వాని తల్లియొద్దకు తీసికొనిపోయెను. పిల్లవాడు మధ్యాహ్నమువరకు తల్లి తొడమీద పండుకొనియుండి చనిపోయెను.

2raaju 4:20 vaaDu aa baaluni ettikoni vaani talliyoddaku teesikonipOyenu. pillavaaDu madhyaahnamuvaraku talli toDameeda paMDukoniyuMDi chanipOyenu.

2రాజు 4:21 అప్పుడు ఆమె పిల్లవానిని దైవజనుని మంచముమీద పెట్టి తలుపువేసి బయటికి వచ్చి

2raaju 4:21 appuDu aame pillavaanini daivajanuni maMchamumeeda peTTi talupuvaesi bayaTiki vachchi

2రాజు 4:22 ఒక పనివానిని ఒక గాడిదను నాయొద్దకు పంపుము;నేను దైవజనుని యొద్దకు పోయివచ్చెదనని తన పెనిమిటితో ఆమె యనగా

2raaju 4:22 oka panivaanini oka gaaDidanu naayoddaku paMpumu;naenu daivajanuni yoddaku pOyivachchedanani tana penimiTitO aame yanagaa

2రాజు 4:23 అతడు నేడు అమావాస్య కాదే; విశ్రాంతిదినము కాదే; అతనియొద్దకు ఎందుకు పోవుదువని యడుగగా ఆమె నేను పోవుట మంచిదని చెప్పి

2raaju 4:23 ataDu naeDu amaavaasya kaadae; viSraaMtidinamu kaadae; ataniyoddaku eMduku pOvuduvani yaDugagaa aame naenu pOvuTa maMchidani cheppi

2రాజు 4:24 గాడిదకు గంతకట్టించి తాను ఎక్కి తన పనివానితో శీఘ్రముగా తోలుము, నేను నీకు సెలవిచ్చితేనే గాని నిమ్మళముగా తోలవద్దనెను.

2raaju 4:24 gaaDidaku gaMtakaTTiMchi taanu ekki tana panivaanitO Seeghramugaa tOlumu, naenu neeku selavichchitaenae gaani nimmaLamugaa tOlavaddanenu.

2రాజు 4:25 ఈ ప్రకారము ఆమె పోయి కర్మెలు పర్వతమందున్న ఆ దైవజనుని యొద్దకు వచ్చెను. దైవజనుడు దూరమునుండి ఆమెను చూచి అదిగో ఆ షూనేమీయురాలు;

2raaju 4:25 ee prakaaramu aame pOyi karmelu parvatamaMdunna aa daivajanuni yoddaku vachchenu. daivajanuDu dooramunuMDi aamenu choochi adigO aa shoonaemeeyuraalu;

2రాజు 4:26 నీవు ఆమెను ఎదుర్కొనుటకై పరుగున పోయి నీవును నీ పెనిమిటియు నీ బిడ్డయు సుఖముగా ఉన్నారా అని అడుగుమని తన పనివాడైన గేహజీతో చెప్పి పంపెను. అందుకామె సుఖముగా ఉన్నామని చెప్పెను.

2raaju 4:26 neevu aamenu edurkonuTakai paruguna pOyi neevunu nee penimiTiyu nee biDDayu sukhamugaa unnaaraa ani aDugumani tana panivaaDaina gaehajeetO cheppi paMpenu. aMdukaame sukhamugaa unnaamani cheppenu.

2రాజు 4:27 పిమ్మట ఆమె కొండమీదనున్న దైవజనుని యొద్దకు వచ్చి అతని కాళ్లు పట్టుకొనెను. గేహజీ ఆమెను తోలివేయుటకు దగ్గరకు రాగా దైవజనుడు ఆమె బహు వ్యాకులముగా ఉన్నది, యెహోవా ఆ సంగతి నాకు తెలియజేయక మరుగుచేసెను; ఆమె జోలికి పోవద్దని వానికి ఆజ్ఞ ఇచ్చెను.

2raaju 4:27 pimmaTa aame koMDameedanunna daivajanuni yoddaku vachchi atani kaaLlu paTTukonenu. gaehajee aamenu tOlivaeyuTaku daggaraku raagaa daivajanuDu aame bahu vyaakulamugaa unnadi, yehOvaa aa saMgati naaku teliyajaeyaka maruguchaesenu; aame jOliki pOvaddani vaaniki aaj~na ichchenu.

2రాజు 4:28 అప్పుడు ఆమె కుమారుడు కావలెనని నేను నా యేలినవాడవైన నిన్ను అడిగితినా? నన్ను భ్రమపెట్టవద్దని నేను చెప్పలేదా? అని అతనితో మనవిచేయగా

2raaju 4:28 appuDu aame kumaaruDu kaavalenani naenu naa yaelinavaaDavaina ninnu aDigitinaa? nannu bhramapeTTavaddani naenu cheppalaedaa? ani atanitO manavichaeyagaa

2రాజు 4:29 అతడు నీ నడుము బిగించుకొని నా దండమును చేతపట్టుకొని పొమ్ము; ఎవరైనను నీకు ఎదురుపడినయెడల వారికి నమస్కరింపవద్దు; ఎవరైనను నీకు నమస్కరించినయెడల వారికి ప్రతి మర్యాద చేయవద్దు; అక్కడికి పోయి నా దండమును ఆ బాలుని ముఖముమీద పెట్టుమని గేహజీకి ఆజ్ఞ ఇచ్చి పంపెను.

2raaju 4:29 ataDu nee naDumu bigiMchukoni naa daMDamunu chaetapaTTukoni pommu; evarainanu neeku edurupaDinayeDala vaariki namaskariMpavaddu; evarainanu neeku namaskariMchinayeDala vaariki prati maryaada chaeyavaddu; akkaDiki pOyi naa daMDamunu aa baaluni mukhamumeeda peTTumani gaehajeeki aaj~na ichchi paMpenu.

2రాజు 4:30 తల్లి ఆ మాట విని యెహోవా జీవముతోడు నీ జీవముతోడు, నేను నిన్ను విడువనని చెప్పగా అతడు లేచి ఆమెతో కూడ పోయెను.

2raaju 4:30 talli aa maaTa vini yehOvaa jeevamutODu nee jeevamutODu, naenu ninnu viDuvanani cheppagaa ataDu laechi aametO kooDa pOyenu.

2రాజు 4:31 గేహజీ వారికంటె ముందుగా పోయి ఆ దండమును బాలుని ముఖముమీద పెట్టెను గాని యే శబ్దమును రాకపోయెను, ఏమియు వినవచ్చినట్టు కనబడలేదు గనుక వాడు ఏలీషాను ఎదుర్కొనవచ్చి బాలుడు మేలుకొనలేదని చెప్పెను.

2raaju 4:31 gaehajee vaarikaMTe muMdugaa pOyi aa daMDamunu baaluni mukhamumeeda peTTenu gaani yae Sabdamunu raakapOyenu, aemiyu vinavachchinaTTu kanabaDalaedu ganuka vaaDu aeleeshaanu edurkonavachchi baaluDu maelukonalaedani cheppenu.

2రాజు 4:32 ఎలీషా ఆ యింట జొచ్చి, బాలుడు మరణమైయుండి తన మంచముమీద పెట్టబడియుండుట చూచి

2raaju 4:32 eleeshaa aa yiMTa jochchi, baaluDu maraNamaiyuMDi tana maMchamumeeda peTTabaDiyuMDuTa choochi

2రాజు 4:33 తానే లోపలికిపోయి వారిద్దరే లోపలనుండగా తలుపువేసి, యెహోవాకు ప్రార్థనచేసి

2raaju 4:33 taanae lOpalikipOyi vaariddarae lOpalanuMDagaa talupuvaesi, yehOvaaku praarthanachaesi

2రాజు 4:34 మంచముమీద ఎక్కి బిడ్డమీద తన్ను చాచుకొని తన నోరు వాని నోటిమీదను తన కండ్లు వాని కండ్లమీదను తనచేతులు వాని చేతులమీదను ఉంచి, బిడ్డమీద పొడుగుగా పండుకొనగా ఆ బిడ్డ ఒంటికి వెట్ట పుట్టెను.

2raaju 4:34 maMchamumeeda ekki biDDameeda tannu chaachukoni tana nOru vaani nOTimeedanu tana kaMDlu vaani kaMDlameedanu tanachaetulu vaani chaetulameedanu uMchi, biDDameeda poDugugaa paMDukonagaa aa biDDa oMTiki veTTa puTTenu.

2రాజు 4:35 తాను దిగి యింటిలో ఇవతలనుండి యవతలకు ఒకసారి తిరిగి నడచి, మరల మంచముమీద ఎక్కి వానిమీద పొడుగుగా పండుకొనగా బిడ్డ యేడుమారులు తుమ్మి కండ్లు తెరచెను.

2raaju 4:35 taanu digi yiMTilO ivatalanuMDi yavatalaku okasaari tirigi naDachi, marala maMchamumeeda ekki vaanimeeda poDugugaa paMDukonagaa biDDa yaeDumaarulu tummi kaMDlu terachenu.

2రాజు 4:36 అప్పుడతడు గేహజీని పిలిచి ఆ షూనేమీయురాలిని పిలుచుకొని రమ్మనగా వాడు ఆమెను పిలిచెను. ఆమె అతనియొద్దకు రాగా అతడు నీ కుమారుని ఎత్తికొనుమని ఆమెతో చెప్పెను.

2raaju 4:36 appuDataDu gaehajeeni pilichi aa shoonaemeeyuraalini piluchukoni rammanagaa vaaDu aamenu pilichenu. aame ataniyoddaku raagaa ataDu nee kumaaruni ettikonumani aametO cheppenu.

2రాజు 4:37 అంతట ఆమె లోపలికివచ్చి అతని కాళ్లమీద సాష్టాంగపడి లేచి తన కుమారుని ఎత్తికొనిపోయెను.

2raaju 4:37 aMtaTa aame lOpalikivachchi atani kaaLlameeda saashTaaMgapaDi laechi tana kumaaruni ettikonipOyenu.

2రాజు 4:38 ఎలీషా గిల్గాలునకు తిరిగిరాగా ఆ దేశమందు క్షామము కలిగియుండెను. ప్రవక్తల శిష్యులు అతని సమక్షమునందు కూర్చుండియుండగా అతడు తన పనివానిని పిలిచి పెద్దకుండ పొయిమీద పెట్టి ప్రవక్తల శిష్యులకు కూరవంట చేయుమని సెలవిచ్చెను.

2raaju 4:38 eleeshaa gilgaalunaku tirigiraagaa aa daeSamaMdu kshaamamu kaligiyuMDenu. pravaktala Sishyulu atani samakshamunaMdu koorchuMDiyuMDagaa ataDu tana panivaanini pilichi peddakuMDa poyimeeda peTTi pravaktala Sishyulaku kooravaMTa chaeyumani selavichchenu.

2రాజు 4:39 అయితే ఒకడు కూరాకులు ఏరుటకు పొలములోనికి పోయి వెఱ్ఱి ద్రాక్షచెట్టును చూచి, దాని గుణమెరుగక దాని తీగెలు తెంపి ఒడినిండ కోసికొనివచ్చి, వాటిని తరిగి కూరకుండలో వేసెను.

2raaju 4:39 ayitae okaDu kooraakulu aeruTaku polamulOniki pOyi ve~r~ri draakshacheTTunu choochi, daani guNamerugaka daani teegelu teMpi oDiniMDa kOsikonivachchi, vaaTini tarigi koorakuMDalO vaesenu.

2రాజు 4:40 తినుటకు వారు వడ్డింపగా ప్రవక్తల శిష్యులు రుచిచూచి దైవజనుడా, కుండలో విషమున్నదని కేకలువేసి దానిని తినక మానిరి.

2raaju 4:40 tinuTaku vaaru vaDDiMpagaa pravaktala Sishyulu ruchichoochi daivajanuDaa, kuMDalO vishamunnadani kaekaluvaesi daanini tinaka maaniri.

2రాజు 4:41 అతడు పిండి కొంత తెమ్మనెను. వారు తేగా కుండలో దాని వేసి, జనులు భోజనము చేయుటకు వడ్డించుడని చెప్పెను. వడ్డింపగా కుండలో మరి ఏ జబ్బు కనిపింపకపోయెను.

2raaju 4:41 ataDu piMDi koMta temmanenu. vaaru taegaa kuMDalO daani vaesi, janulu bhOjanamu chaeyuTaku vaDDiMchuDani cheppenu. vaDDiMpagaa kuMDalO mari ae jabbu kanipiMpakapOyenu.

2రాజు 4:42 మరియు ఒకడు బయల్షాలిషానుండి మొదటిపంట బాపతు యవలపిండితో చేయబడిన యిరువది రొట్టెలను, క్రొత్త గోధుమ వెన్నులను కొన్ని పండ్లను తీసికొనివచ్చి దైవజనుడైన అతనికి కానుకగా ఇయ్యగా అతడు జనులు భోజనము చేయుటకు దాని వడ్డించుమనెను.

2raaju 4:42 mariyu okaDu bayalshaalishaanuMDi modaTipaMTa baapatu yavalapiMDitO chaeyabaDina yiruvadi roTTelanu, krotta gOdhuma vennulanu konni paMDlanu teesikonivachchi daivajanuDaina ataniki kaanukagaa iyyagaa ataDu janulu bhOjanamu chaeyuTaku daani vaDDiMchumanenu.

2రాజు 4:43 అయితే అతని పనివాడు నూరుమందికి వడ్డించుటకు ఇవి యెంతవని చెప్పగా అతడు వారు తినగా మిగులునని యెహోవా సెలవిచ్చియున్నాడు గనుక జనులు భోజనము చేయునట్లు వడ్డించుమని మరల ఆజ్ఞ ఇచ్చెను.

2raaju 4:43 ayitae atani panivaaDu noorumaMdiki vaDDiMchuTaku ivi yeMtavani cheppagaa ataDu vaaru tinagaa migulunani yehOvaa selavichchiyunnaaDu ganuka janulu bhOjanamu chaeyunaTlu vaDDiMchumani marala aaj~na ichchenu.

2రాజు 4:44 పనివాడు వారికి వడ్డింపగా యెహోవా సెలవిచ్చినట్లు అది వారు తినిన తరువాత మిగిలిపోయెను.


2raaju 4:44 panivaaDu vaariki vaDDiMpagaa yehOvaa selavichchinaTlu adi vaaru tinina taruvaata migilipOyenu.

BIBLE Nestam
Disciples of JESUS

# 2 raajulu

## adhyaayamu 5

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2రాజు 5:1 సిరియా రాజు సైన్యాధిపతియైన నయమాను అను నొకడుండెను. అతనిచేత యెహోవాయే సిరియా దేశమునకు జయము కలుగజేసియుండెను గనుక అతడు తన యజమానుని దృష్టికి ఘనుడై దయపొందినవాడాయెను. అతడు మహా పరాక్రమశాలియై యుండెను గాని అతడు కుష్ఠ రోగి.

2raaju 5:1 siriyaa raaju sainyaadhipatiyaina nayamaanu anu nokaDuMDenu. atanichaeta yehOvaayae siriyaa daeSamunaku jayamu kalugajaesiyuMDenu ganuka ataDu tana yajamaanuni dRshTiki ghanuDai dayapoMdinavaaDaayenu. ataDu mahaa paraakramaSaaliyai yuMDenu gaani ataDu kushTha rOgi.

2రాజు 5:2 సిరియనులు గుంపు గుంపులుగా బయలుదేరి ఇశ్రాయేలు దేశముమీదికి పోయియుండిరి. వారచ్చటనుండి యొక చిన్నదాని చెరగొని తేగా, అది నయమాను భార్యకు పరిచారము చేయుచుండెను.

2raaju 5:2 siriyanulu guMpu guMpulugaa bayaludaeri iSraayaelu daeSamumeediki pOyiyuMDiri. vaarachchaTanuMDi yoka chinnadaani cheragoni taegaa, adi nayamaanu bhaaryaku parichaaramu chaeyuchuMDenu.

2రాజు 5:3 అది షోమ్రోనులోనున్న ప్రవక్త దగ్గర నా యేలినవాడుండవలెనని నేనెంతో కోరుచున్నాను; అతడు నా యేలినవానికి కలిగిన కుష్ఠరోగమును బాగుచేయునని తన యజమానురాలితో అనెను.

2raaju 5:3 adi shOmrOnulOnunna pravakta daggara naa yaelinavaaDuMDavalenani naeneMtO kOruchunnaanu; ataDu naa yaelinavaaniki kaligina kushTharOgamunu baaguchaeyunani tana yajamaanuraalitO anenu.

2రాజు 5:4 నయమాను రాజునొద్దకు పోయి ఇశ్రాయేలు దేశపు చిన్నది చెప్పిన మాటలను అతనికి తెలియజేయగా

2raaju 5:4 nayamaanu raajunoddaku pOyi iSraayaelu daeSapu chinnadi cheppina maaTalanu ataniki teliyajaeyagaa

2రాజు 5:5 సిరియా రాజు నేను ఇశ్రాయేలు రాజునకు దూతచేత పత్రిక పంపించెదనని ఆజ్ఞ ఇచ్చెను గనుక అతడు ఇరువది మణుగుల వెండియు లక్ష యిరువది వేల రూపాయిల బంగారును పది దుస్తుల బట్టలను తీసికొనిపోయి ఇశ్రాయేలు రాజునకు పత్రికను అప్పగించెను.

2raaju 5:5 siriyaa raaju naenu iSraayaelu raajunaku dootachaeta patrika paMpiMchedanani aaj~na ichchenu ganuka ataDu iruvadi maNugula

veMDiyu laksha yiruvadi vaela roopaayila baMgaarunu padi dustula baTTalanu teesikonipOyi iSraayaelu raajunaku patrikanu appagiMchenu.

2రాజు 5:6 ఆ పత్రికలో ఉన్న సంగతి యేదనగా నా సేవకుడైన నయమానునకు కలిగిన కుష్ఠరోగమును నీవు బాగుచేయవలెనని యీ పత్రికను అతనిచేత నీకు పంపించియున్నాను.

2raaju 5:6 aa patrikalO unna saMgati yaedanagaa naa saevakuDaina nayamaanunaku kaligina kushTharOgamunu neevu baaguchaeyavalenani yee patrikanu atanichaeta neeku paMpiMchiyunnaanu.

2రాజు 5:7 ఇశ్రాయేలు రాజు ఈ పత్రికను చదివి వస్త్రములు చింపుకొని చంపుటకును బ్రతికించుటకును నేను దేవుడనా? ఒకనికి కలిగిన కుష్ఠరోగమును మాన్పుమని నాయొద్దకు ఇతడు పంపుటయేమి? నాతో కలహమునకు కారణము అతడు ఎట్లు వెదకుచున్నాడో మీరు ఆలోచించుడనెను.

2raaju 5:7 iSraayaelu raaju ee patrikanu chadivi vastramulu chiMpukoni chaMpuTakunu bratikiMchuTakunu naenu daevuDanaa? okaniki kaligina kushTharOgamunu maanpumani naayoddaku itaDu paMpuTayaemi? naatO kalahamunaku kaaraNamu ataDu eTlu vedakuchunnaaDO meeru aalOchiMchuDanenu.

2రాజు 5:8 ఇశ్రాయేలు రాజు తన వస్త్రమును చింపుకొనిన సంగతి దైవజనుడైన ఎలీషాకు వినబడినప్పుడు అతడు నీ వస్త్రములు నీవెందుకు చింపుకొంటివి? ఇశ్రాయేలులో ప్రవక్త యొకడున్నాడని అతనికి తెలియబడునట్లు అతని నాయొద్దకు రానిమ్ము అని రాజునకు వర్తమానము చేసెను.

2raaju 5:8 iSraayaelu raaju tana vastramunu chiMpukonina saMgati daivajanuDaina eleeshaaku vinabaDinappuDu ataDu nee vastramulu neeveMduku chiMpukoMTivi? iSraayaelulO pravakta yokaDunnaaDani ataniki teliyabaDunaTlu atani naayoddaku raanimmu ani raajunaku vartamaanamu chaesenu.

2రాజు 5:9 నయమాను గుఱ్ఱములతోను రథముతోను వచ్చి ఎలీషా యింటి ద్వారముముందర నిలిచియుండగా

2raaju 5:9 nayamaanu gu~r~ramulatOnu rathamutOnu vachchi eleeshaa yiMTi dvaaramumuMdara nilichiyuMDagaa

2రాజు 5:10 ఎలీషా నీవు యొర్దానునదికి పోయి యేడు మారులు స్నానము చేయుము, నీ ఒళ్లు మరల బాగై నీవు శుద్ధుడవగుదువని అతనితో చెప్పుటకు ఒక దూతను పంపెను.

2raaju 5:10 eleeshaa neevu yordaanunadiki pOyi yaeDu maarulu snaanamu chaeyumu, nee oLlu marala baagai neevu SuddhuDavaguduvani atanitO cheppuTaku oka dootanu paMpenu.

2రాజు 5:11 అందుకు నయమాను కోపము తెచ్చుకొని తిరిగిపోయి యిట్లనెను అతడు నాయొద్దకు వచ్చి నిలిచి,తన దేవుడైన యెహోవా నామమునుబట్టి తన చెయ్యి రోగముగా ఉన్న స్థలముమీద ఆడించి కుష్ఠరోగమును మాన్పునని నేననుకొంటిని.

2raaju 5:11 aMduku nayamaanu kOpamu techchukoni tirigipOyi yiTlanenu ataDu naayoddaku vachchi nilichi,tana daevuDaina yehOvaa naamamunubaTTi tana cheyyi rOgamugaa unna sthalamumeeda aaDiMchi kushTharOgamunu maanpunani naenanukoMTini.

2రాజు 5:12 దమస్కు నదులైన అబానాయును ఫర్పరును ఇశ్రాయేలు దేశములోని నదులన్నిటికంటె శ్రేష్ఠమైనవి కావా? వాటిలో స్నానముచేసి శుద్ధి నొందలేనా అని అనుకొని రౌద్రుడై తిరిగి వెళ్లిపోయెను.

2raaju 5:12 damasku nadulaina abaanaayunu pharparunu iSraayaelu daeSamulOni nadulanniTikaMTe SraeshThamainavi kaavaa? vaaTilO snaanamuchaesi Suddhi noMdalaenaa ani anukoni raudruDai tirigi veLlipOyenu.

2రాజు 5:13 అయితే అతని దాసులలో ఒకడు వచ్చి నాయనా, ఆ ప్రవక్త యేదైన నొక గొప్ప కార్యము చేయుమని నియమించినయెడల నీవు చేయకుందువా? అయితే స్నానముచేసి శుద్ధుడవు కమ్మను మాట దానికంటె మేలుకాదా అని చెప్పినప్పుడు

2raaju 5:13 ayitae atani daasulalO okaDu vachchi naayanaa, aa pravakta yaedaina noka goppa kaaryamu chaeyumani niyamiMchinayeDala neevu chaeyakuMduvaa? ayitae snaanamuchaesi SuddhuDavu kammanu maaTa daanikaMTe maelukaadaa ani cheppinappuDu

2రాజు 5:14 అతడు పోయి దైవజనుడు చెప్పినట్లు యొర్దాను నదిలో ఏడు మారులు మునుగగా అతని దేహము పసిపిల్ల దేహమువలెనై అతడు శుద్ధుడాయెను.

2raaju 5:14 ataDu pOyi daivajanuDu cheppinaTlu yordaanu nadilO aeDu maarulu munugagaa atani daehamu pasipilla daehamuvalenai ataDu SuddhuDaayenu.

2రాజు 5:15 అప్పుడతడు తన పరివారముతోకూడ దైవజనుని దగ్గరకు తిరిగివచ్చి అతని ముందర నిలిచి చిత్తగించుము; ఇశ్రాయేలులోనున్న దేవుడు తప్ప లోకమంతటియందును మరియొక దేవుడు

లేడని నేను ఎరుగుదును; ఇప్పుడు నీవు నీ దాసుడనైన నాయొద్ద బహుమానము తీసికొనవలసినదని అతనితో చెప్పగా

2raaju 5:15 appuDataDu tana parivaaramutOkooDa daivajanuni daggaraku tirigivachchi atani muMdara nilichi chittagiMchumu; iSraayaelulOnunna daevuDu tappa lOkamaMtaTiyaMdunu mariyoka daevuDu laeDani naenu erugudunu; ippuDu neevu nee daasuDanaina naayodda bahumaanamu teesikonavalasinadani atanitO cheppagaa

2రాజు 5:16 ఎలీషా ఎవని సన్నిధిని నేను నిలువబడియున్నానో, ఇశ్రాయేలు దేవుడైన ఆ యెహోవా జీవముతోడు నేనేమియు తీసికొనను అని చెప్పెను. నయమాను అతనిని ఎంతో బతిమాలినను అతడు ఒప్పక పోయెను.

2raaju 5:16 eleeshaa evani sannidhini naenu niluvabaDiyunnaanO, iSraayaelu daevuDaina aa yehOvaa jeevamutODu naenaemiyu teesikonanu ani cheppenu. nayamaanu atanini eMtO batimaalinanu ataDu oppaka pOyenu.

2రాజు 5:17 అప్పుడు యెహోవాకు తప్ప దహనబలినైనను మరి యే బలినైనను ఇతరమైన దేవతలకు నేనికను అర్పింపను; రెండు కంచరగాడిదలు మోయుపాటి మన్ను నీ దాసుడనైన నాకు ఇప్పించకూడదా?

2raaju 5:17 appuDu yehOvaaku tappa dahanabalinainanu mari yae balinainanu itaramaina daevatalaku naenikanu arpiMpanu; reMDu kaMcharagaaDidalu mOyupaaTi mannu nee daasuDanaina naaku ippiMchakooDadaa?

2రాజు 5:18 నా యజమానుడు మ్రొక్కుటకు రిమ్మోను గుడిలో చొచ్చి నాచేతిమీద ఆనుకొనునప్పుడు, నేను రిమ్మోను గుడిలో నమస్కారము చేసినయెడల, రిమ్మోను గుడిలో నేను నమస్కారముచేసిన సంగతినిగూర్చి యెహోవా నీ దాసుడనైన నన్ను క్షమించునుగాకని

2raaju 5:18 naa yajamaanuDu mrokkuTaku rimmOnu guDilO chochchi naachaetimeeda aanukonunappuDu, naenu rimmOnu guDilO namaskaaramu chaesinayeDala, rimmOnu guDilO naenu namaskaaramuchaesina saMgatinigoorchi yehOvaa nee daasuDanaina nannu kshamiMchunugaakani

2రాజు 5:19 నయమాను చెప్పగా ఎలీషా నెమ్మదిగలిగి పొమ్మని అతనికి సెలవిచ్చెను. అతడు ఎలీషా యొద్దనుండి వెళ్లి కొంత దూరము సాగిపోయెను.

2raaju 5:19 nayamaanu cheppagaa eleeshaa nemmadigaligi pommani ataniki selavichchenu. ataDu eleeshaa yoddanuMDi veLli koMta dooramu saagipOyenu.

2రాజు 5:20 అంతట దైవజనుడైన ఎలీషాకు సేవకుడగు గేహజీ సిరియనుడైన యీ నయమాను తీసికొనివచ్చిన వాటిని అంగీకరించుటకు నా యజమానునికి మనస్సు లేకపోయెను గాని, యెహోవా జీవముతోడు నేను పరుగెత్తికొనిపోయి అతని కలిసికొని అతనియొద్ద ఏదైనను తీసికొందుననుకొని

2raaju 5:20 aMtaTa daivajanuDaina eleeshaaku saevakuDagu gaehajee siriyanuDaina yee nayamaanu teesikonivachchina vaaTini aMgeekariMchuTaku naa yajamaanuniki manassu laekapOyenu gaani, yehOvaa jeevamutODu naenu parugettikonipOyi atani kalisikoni ataniyodda aedainanu teesikoMdunanukoni

2రాజు 5:21 నయమానును కలిసికొనుటకై పోవుచుండగా, నయమాను తన వెనుకనుండి పరుగున వచ్చుచున్న వానిని చూచి తన రథముమీదనుండి దిగి వానిని ఎదుర్కొని క్షేమమా అని అడిగెను. అతడు క్షేమమే అని చెప్పి

2raaju 5:21 nayamaanunu kalisikonuTakai pOvuchuMDagaa, nayamaanu tana venukanuMDi paruguna vachchuchunna vaanini choochi tana rathamumeedanuMDi digi vaanini edurkoni kshaemamaa ani aDigenu. ataDu kshaemamae ani cheppi

2రాజు 5:22 నా యజమానుడు నాచేత వర్తమానము పంపి ప్రవక్తల శిష్యులలో ఇద్దరు యౌవనులు ఎఫ్రాయిము మన్యమునుండి నాయొద్దకు ఇప్పుడే వచ్చిరిగనుక నీవు వారికొరకు రెండు మణుగుల వెండియు రెండు దుస్తుల బట్టలును దయచేయుమని సెలవిచ్చుచున్నాడనెను.

2raaju 5:22 naa yajamaanuDu naachaeta vartamaanamu paMpi pravaktala SishyulalO iddaru yauvanulu ephraayimu manyamunuMDi naayoddaku ippuDae vachchiriganuka neevu vaarikoraku reMDu maNugula veMDiyu reMDu dustula baTTalunu dayachaeyumani selavichchuchunnaaDanenu.

2రాజు 5:23 అందుకు నయమాను నీకు అనుకూలమైతే రెట్టింపు వెండి తీసికొనుమని బతిమాలి, రెండు సంచులలో నాలుగు మణుగుల వెండి కట్టి రెండు దుస్తుల బట్టలనిచ్చి, తన పనివారిలో ఇద్దరిమీద వాటిని వేయగా వారు గేహజీ ముందర వాటిని మోసికొనిపోయిరి.

2raaju 5:23 aMduku nayamaanu neeku anukoolamaitae reTTiMpu veMDi teesikonumani batimaali, reMDu saMchulalO naalugu maNugula veMDi kaTTi reMDu dustula baTTalanichchi, tana panivaarilO iddarimeeda vaaTini vaeyagaa vaaru gaehajee muMdara vaaTini mOsikonipOyiri.

2రాజు 5:24 మెట్లదగ్గరకు వారు రాగానే వారియొద్దనుండి గేహజీ వాటిని తీసికొని యింటిలో దాచి వారికి సెలవియ్యగా వారు వెళ్లిపోయిరి.

2raaju 5:24 meTladaggaraku vaaru raagaanae vaariyoddanuMDi gaehajee vaaTini teesikoni yiMTilO daachi vaariki selaviyyagaa vaaru veLlipOyiri.

2రాజు 5:25 అతడు లోపలికి పోయి తన యజమానుని ముందర నిలువగా ఎలీషా వానిని చూచి గేహజీ, నీవెచ్చటనుండి వచ్చితివని అడిగినందుకు వాడు నీ దాసుడనైన నేను ఎచ్చటికిని పోలేదనెను.

2raaju 5:25 ataDu lOpaliki pOyi tana yajamaanuni muMdara niluvagaa eleeshaa vaanini choochi gaehajee, neevechchaTanuMDi vachchitivani aDiginaMduku vaaDu nee daasuDanaina naenu echchaTikini pOlaedanenu.

2రాజు 5:26 అంతట ఎలీషా వానితో ఆ మనుష్యుడు తన రథము దిగి నిన్ను ఎదుర్కొనుటకు తిరిగి వచ్చినప్పుడు నా మనసు నీతోకూడ రాలేదా? ద్రవ్యమును వస్త్రములను ఒలీవచెట్ల తోటలను ద్రాక్షతోటలను గొఱ్ఱలను ఎడ్లను దాసదాసీలను సంపాదించుకొనుటకు ఇది సమయమా?

2raaju 5:26 aMtaTa eleeshaa vaanitO aa manushyuDu tana rathamu digi ninnu edurkonuTaku tirigi vachchinappuDu naa manasu neetOkooDa raalaedaa? dravyamunu vastramulanu oleevacheTla tOTalanu draakshatOTalanu go~r~ralanu eDlanu daasadaaseelanu saMpaadiMchukonuTaku idi samayamaa?

2రాజు 5:27 కాబట్టి నయమానునకు కలిగిన కుష్ఠు నీకును నీ సంతతికిని సర్వకాలము అంటియుండును అని చెప్పగా వాడు మంచువలె తెల్లనైన కుష్ఠము గలిగి ఎలీషా ఎదుటనుండి బయటికి వెళ్లెను.


2raaju 5:27 kaabaTTi nayamaanunaku kaligina kushThu neekunu nee saMtatikini sarvakaalamu aMTiyuMDunu ani cheppagaa vaaDu maMchuvale tellanaina kushThamu galigi eleeshaa eduTanuMDi bayaTiki veLlenu.

BIBLE Nestam
Disciples of JESUS

# 2 raajulu

# adhyaayamu 6

# English Transliteration Parallel Bible




www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2రాజు 6:1 అంతట ప్రవక్తల శిష్యులు ఎలీషాయొద్దకు వచ్చి ఇదిగో నీయొద్ద మాకున్న స్థలము ఇరుకుగా నున్నది;

2raaju 6:1 aMtaTa pravaktala Sishyulu eleeshaayoddaku vachchi idigO neeyodda maakunna sthalamu irukugaa nunnadi;

2రాజు 6:2 నీ సెలవైతే మేము యొర్దాను నదికి పోయి తలయొక మ్రాను అచ్చటనుండి తెచ్చుకొని మరియొకచోట నివాసము కట్టుకొందుమని మనవి చేయగా అతడు వెళ్లుడని ప్రత్యుత్తరమిచ్చెను.

2raaju 6:2 nee selavaitae maemu yordaanu nadiki pOyi talayoka mraanu achchaTanuMDi techchukoni mariyokachOTa nivaasamu kaTTukoMdumani manavi chaeyagaa ataDu veLluDani pratyuttaramichchenu.

2రాజు 6:3 ఒకడు దయచేసి నీ దాసులమైన మాతో కూడ నీవు రావలెనని కోరగా అతడు నేను వచ్చెదనని చెప్పి

2raaju 6:3 okaDu dayachaesi nee daasulamaina maatO kooDa neevu raavalenani kOragaa ataDu naenu vachchedanani cheppi

2రాజు 6:4 వారితోకూడ పోయెను; వారు యొర్దానుకు వచ్చి మ్రానులు నరుకుచుండిరి.

2raaju 6:4 vaaritOkooDa pOyenu; vaaru yordaanuku vachchi mraanulu narukuchuMDiri.

2రాజు 6:5 ఒకడు దూలము నరుకుచున్నప్పుడు గొడ్డలి ఊడి నీటిలో పడిపోగా వాడు అయ్యో నా యేలినవాడా, అది యెరవు తెచ్చినదని మొఱ్ఱపెట్టెను గనుక

2raaju 6:5 okaDu doolamu narukuchunnappuDu goDDali ooDi neeTilO paDipOgaa vaaDu ayyO naa yaelinavaaDaa, adi yeravu techchinadani mo~r~rapeTTenu ganuka

2రాజు 6:6 ఆ దైవజనుడు అదెక్కడ పడెనని అడిగెను; వాడు అతనికి ఆ స్థలమును చూపింపగా అతడు కొమ్మయొకటి నరికి నీళ్లలో వేయగా గొడ్డలి తేలెను.

2raaju 6:6 aa daivajanuDu adekkaDa paDenani aDigenu; vaaDu ataniki aa sthalamunu choopiMpagaa ataDu kommayokaTi nariki neeLlalO vaeyagaa goDDali taelenu.

2రాజు 6:7 అతడు దానిని పట్టుకొనుమని వానితో చెప్పగా వాడు తన చెయ్యి చాపి దానిని పట్టుకొనెను.

2raaju 6:7 ataDu daanini paTTukonumani vaanitO cheppagaa vaaDu tana cheyyi chaapi daanini paTTukonenu.

2రాజు 6:8 సిరియా రాజు ఇశ్రాయేలుతో యుద్ధము చేయవలెనని కోరి తన సేవకులతో ఆలోచనచేసి ఫలాని స్థలమందు మన దండుపేట ఉంచుదమని చెప్పెను.

2raaju 6:8 siriyaa raaju iSraayaelutO yuddhamu chaeyavalenani kOri tana saevakulatO aalOchanachaesi phalaani sthalamaMdu mana daMDupaeTa uMchudamani cheppenu.

2రాజు 6:9 అయితే ఆ దైవజనుడు ఇశ్రాయేలు రాజునకు వర్తమానము పంపి ఫలాని స్థలమునకు నీవు పోవద్దు, అచ్చటికి సిరియనులు వచ్చి దిగియున్నారని తెలియజేసెను గనుక

2raaju 6:9 ayitae aa daivajanuDu iSraayaelu raajunaku vartamaanamu paMpi phalaani sthalamunaku neevu pOvaddu, achchaTiki siriyanulu vachchi digiyunnaarani teliyajaesenu ganuka

2రాజు 6:10 ఇశ్రాయేలు రాజు దైవజనుడు తనకు తెలిపి హెచ్చరిక చేసిన స్థలమునకు పంపి సంగతి తెలిసికొని తనవారిని రక్షించుకొనెను. ఈలాగు మాటిమాటికి జరుగుచు వచ్చినందున

2raaju 6:10 iSraayaelu raaju daivajanuDu tanaku telipi hechcharika chaesina sthalamunaku paMpi saMgati telisikoni tanavaarini rakshiMchukonenu. eelaagu maaTimaaTiki jaruguchu vachchinaMduna

2రాజు 6:11 సిరియా రాజు కల్లోలపడి తన సేవకులను పిలిచి మనలో ఇశ్రాయేలు రాజు పక్షము వహించిన వారెవరైనది మాకు తెలియజెప్పరాదా అని వారి నడుగగా

2raaju 6:11 siriyaa raaju kallOlapaDi tana saevakulanu pilichi manalO iSraayaelu raaju pakshamu vahiMchina vaarevarainadi maaku teliyajepparaadaa ani vaari naDugagaa

2రాజు 6:12 అతని సేవకులలో ఒకడు రాజవైన నా యేలినవాడా, ఇశ్రాయేలు రాజు పక్షమున ఎవరును లేరుగాని ఇశ్రాయేలులో నున్న ప్రవక్తయగు ఎలీషా మీ అంతఃపురమందు మీరు అనుకొనిన మాటలు ఇశ్రాయేలు రాజునకు తెలియజేయుననెను.

2raaju 6:12 atani saevakulalO okaDu raajavaina naa yaelinavaaDaa, iSraayaelu raaju pakshamuna evarunu laerugaani iSraayaelulO nunna pravaktayagu eleeshaa mee aMta@hpuramaMdu meeru anukonina maaTalu iSraayaelu raajunaku teliyajaeyunanenu.

2రాజు 6:13 అందుకు రాజు మేము మనుష్యులను పంపి అతని తెప్పించునట్లు నీవు వెళ్లి అతడుండు చోటు చూచి రమ్ము అని సెలవియ్యగా అతడు దోతానులో ఉన్నాడని వర్తమానము వచ్చెను.

2raaju 6:13 aMduku raaju maemu manushyulanu paMpi atani teppiMchunaTlu neevu veLli ataDuMDu chOTu choochi rammu ani selaviyyagaa ataDu dOtaanulO unnaaDani vartamaanamu vachchenu.

2రాజు 6:14 కాబట్టి రాజు అచ్చటికి గుఱ్ఱములను రథములను గొప్ప సైన్యమును పంపెను. వారు రాత్రివేళ వచ్చి నలుదిశలను పట్టణమును చుట్టుకొనగా

2raaju 6:14 kaabaTTi raaju achchaTiki gu~r~ramulanu rathamulanu goppa sainyamunu paMpenu. vaaru raatrivaeLa vachchi naludiSalanu paTTaNamunu chuTTukonagaa

2రాజు 6:15 దైవజనుడైన అతని పనివాడు పెందలకడ లేచి బయటికి వచ్చినప్పుడు గుఱ్ఱములును రథములును గల సైన్యము పట్టణమును చుట్టుకొనియుండుట కనబడెను. అంతట అతని పనివాడు అయ్యో నా యేలినవాడా, మనము ఏమి చేయుదమని ఆ దైవజనునితో అనగా

2raaju 6:15 daivajanuDaina atani panivaaDu peMdalakaDa laechi bayaTiki vachchinappuDu gu~r~ramulunu rathamulunu gala sainyamu paTTaNamunu chuTTukoniyuMDuTa kanabaDenu. aMtaTa atani panivaaDu ayyO naa yaelinavaaDaa, manamu aemi chaeyudamani aa daivajanunitO anagaa

2రాజు 6:16 అతడు భయపడవద్దు, మన పక్షమున నున్నవారు వారికంటె అధికులై యున్నారని చెప్పి

2raaju 6:16 ataDu bhayapaDavaddu, mana pakshamuna nunnavaaru vaarikaMTe adhikulai yunnaarani cheppi

2రాజు 6:17 యెహోవా, వీడు చూచునట్లు దయచేసి వీని కండ్లను తెరువుమని ఎలీషా ప్రార్థన చేయగా యెహోవా ఆ పనివాని కండ్లను తెరవచేసెను గనుక వాడు ఎలీషా చుట్టును పర్వతము అగ్ని గుఱ్ఱములచేత రథములచేతను నిండియుండుట చూచెను.

2raaju 6:17 yehOvaa, veeDu choochunaTlu dayachaesi veeni kaMDlanu teruvumani eleeshaa praarthana chaeyagaa yehOvaa aa panivaani kaMDlanu teravachaesenu ganuka vaaDu eleeshaa chuTTunu parvatamu agni gu~r~ramulachaeta rathamulachaetanu niMDiyuMDuTa choochenu.

2రాజు 6:18 ఆ దండువారు అతని సమీపించినప్పుడు ఎలీషా ఈ జనులను అంధత్వముతో మొత్తుమని యెహోవాను వేడుకొనగా ఆయన ఎలీషా చేసిన ప్రార్థనచొప్పున వారిని అంధత్వముతో మొత్తెను.

2raaju 6:18 aa daMDuvaaru atani sameepiMchinappuDu eleeshaa ee janulanu aMdhatvamutO mottumani yehOvaanu vaeDukonagaa aayana eleeshaa chaesina praarthanachoppuna vaarini aMdhatvamutO mottenu.

2రాజు 6:19 అప్పుడు ఎలీషా ఇది మార్గము కాదు, ఇది పట్టణము కాదు, మీరు నా వెంట వచ్చినయెడల మీరు వెదకువానియొద్దకు మిమ్మును తీసికొనిపోదునని వారితో చెప్పి షోమ్రోను పట్టణమునకు వారిని నడిపించెను.

2raaju 6:19 appuDu eleeshaa idi maargamu kaadu, idi paTTaNamu kaadu, meeru naa veMTa vachchinayeDala meeru vedakuvaaniyoddaku mimmunu teesikonipOdunani vaaritO cheppi shOmrOnu paTTaNamunaku vaarini naDipiMchenu.

2రాజు 6:20 వారు షోమ్రోనులోనికి వచ్చినప్పుడు అతడు యెహోవా, వీరు చూచునట్లు వీరి కండ్లను తెరువుమని ప్రార్థన చేయగా యెహోవా వారి కండ్లను తెరవచేసెను గనుక వారు తాము షోమ్రోను మధ్య ఉన్నామని తెలిసికొనిరి.

2raaju 6:20 vaaru shOmrOnulOniki vachchinappuDu ataDu yehOvaa, veeru choochunaTlu veeri kaMDlanu teruvumani praarthana chaeyagaa yehOvaa vaari kaMDlanu teravachaesenu ganuka vaaru taamu shOmrOnu madhya unnaamani telisikoniri.

2రాజు 6:21 అంతట ఇశ్రాయేలు రాజు వారిని పారజూచి నాయనా వీరిని కొట్టుదునా, కొట్టుదునా? అని ఎలీషాను అడుగగా

2raaju 6:21 aMtaTa iSraayaelu raaju vaarini paarajoochi naayanaa veerini koTTudunaa, koTTudunaa? ani eleeshaanu aDugagaa

2రాజు 6:22 అతడు నీవు వీరిని కొట్టవద్దు; నీ కత్తిచేతను నీ వింటిచేతను నీవు చెరపట్టిన వారినైనను కొట్టుదువా? వారికి భోజనము పెట్టించి వారు తిని త్రాగిన తరువాత వారు తమ యజమానునియొద్దకు వెళ్లుదురని చెప్పెను.

2raaju 6:22 ataDu neevu veerini koTTavaddu; nee kattichaetanu nee viMTichaetanu neevu cherapaTTina vaarinainanu koTTuduvaa? vaariki bhOjanamu peTTiMchi vaaru tini traagina taruvaata vaaru tama yajamaanuniyoddaku veLludurani cheppenu.

2రాజు 6:23 అతడు వారికొరకు విస్తారమైన భోజన పదార్థములను సిద్ధపరచగా వారు అన్నపానములు పుచ్చుకొని రాజు సెలవుపొంది తమ యజమానునియొద్దకు పోయిరి. అప్పటినుండి సిరియనుల దండువారు ఇశ్రాయేలు దేశములోనికి వచ్చుట మానిపోయెను.

2raaju 6:23 ataDu vaarikoraku vistaaramaina bhOjana padaarthamulanu siddhaparachagaa vaaru annapaanamulu puchchukoni raaju selavupoMdi

tama yajamaanuniyoddaku pOyiri. appaTinuMDi siriyanula daMDuvaaru iSraayaelu daeSamulOniki vachchuTa maanipOyenu.

2రాజు 6:24 అటుతరువాత సిరియా రాజైన బెన్హదదు తన సైన్యమంతటిని సమకూర్చుకొని వచ్చి షోమ్రోనునకు ముట్టడివేసెను.

2raaju 6:24 aTutaruvaata siriyaa raajaina benhadadu tana sainyamaMtaTini samakoorchukoni vachchi shOmrOnunaku muTTaDivaesenu.

2రాజు 6:25 అప్పుడు షోమ్రోనులో గొప్ప క్షామము కలిగియుండగా గాడిదయొక్క తల ఎనుబది రూపాయలకును, అరపావు పావురపు రెట్ట అయిదు రూపాయలకును అమ్మబడెను; వారు అంత కఠినముగా ముట్టడి వేసియుండిరి.

2raaju 6:25 appuDu shOmrOnulO goppa kshaamamu kaligiyuMDagaa gaaDidayokka tala enubadi roopaayalakunu, arapaavu paavurapu reTTa ayidu roopaayalakunu ammabaDenu; vaaru aMta kaThinamugaa muTTaDi vaesiyuMDiri.

2రాజు 6:26 అంతట ఇశ్రాయేలు రాజు పట్టణపు ప్రాకారముమీద సంచారము చేయగా ఒక స్త్రీ రాజును చూచి రాజవైన నా యేలినవాడా, సహాయము చేయుమని కేకలు వేయుట విని

2raaju 6:26 aMtaTa iSraayaelu raaju paTTaNapu praakaaramumeeda saMchaaramu chaeyagaa oka stree raajunu choochi raajavaina naa yaelinavaaDaa, sahaayamu chaeyumani kaekalu vaeyuTa vini

2రాజు 6:27 యెహోవా నీకు సహాయము చేయనిది నేనెక్కడనుండి నీకు సహాయము చేయుదును? కళ్లములోనుండి యైనను ద్రాక్షగానుగలోనుండి యైనను దేనినైనను ఇచ్చి సహాయము చేయ వల్లపడదని చెప్పి

2raaju 6:27 yehOvaa neeku sahaayamu chaeyanidi naenekkaDanuMDi neeku sahaayamu chaeyudunu? kaLlamulOnuMDi yainanu draakshagaanugalOnuMDi yainanu daeninainanu ichchi sahaayamu chaeya vallapaDadani cheppi

2రాజు 6:28 నీ విచారమునకు కారణమేమని యడుగగా అది ఈ స్త్రీ నన్ను చూచి నేటి ఆహారమునకు నీ బిడ్డను ఇమ్ము రేపు మనము నా బిడ్డను భక్షించుదుము, అని చెప్పినప్పుడు

2raaju 6:28 nee vichaaramunaku kaaraNamaemani yaDugagaa adi ee stree nannu choochi naeTi aahaaramunaku nee biDDanu immu raepu manamu naa biDDanu bhakshiMchudumu, ani cheppinappuDu

2రాజు 6:29 మేము నా బిడ్డను వంటచేసికొని తింటివి. అయితే మరునాటియందు నేను దాని చూచి నేటి ఆహారమునకు నీ బిడ్డను ఇమ్మని అడిగితిని గాని అది తన బిడ్డను దాచిపెట్టెనని చెప్పెను.

2raaju 6:29 maemu naa biDDanu vaMTachaesikoni tiMTiviu. ayitae marunaaTiyaMdu naenu daani choochi naeTi aahaaramunaku nee biDDanu immani aDigitini gaani adi tana biDDanu daachipeTTenani cheppenu.

2రాజు 6:30 రాజు ఆ స్త్రీ మాటలు విని తన వస్త్రములను చింపుకొని యింక ప్రాకారముమీద నడిచి పోవుచుండగా జనులు అతనిని తేరి చూచినప్పుడు లోపల అతని ఒంటిమీద గోనెపట్ట కనబడెను.

2raaju 6:30 raaju aa stree maaTalu vini tana vastramulanu chiMpukoni yiMka praakaaramumeeda naDichi pOvuchuMDagaa janulu atanini taeri choochinappuDu lOpala atani oMTimeeda gOnepaTTa kanabaDenu.

2రాజు 6:31 తరువాత రాజు షాపాతు కుమారుడైన ఎలీషాయొక్క తల యీ దినమున అతనిపైన నిలిచియున్నయెడల దేవుడు నాకు గొప్ప అపాయము కలుగజేయునుగాక అనెను.

2raaju 6:31 taruvaata raaju shaapaatu kumaaruDaina eleeshaayokka tala yee dinamuna atanipaina nilichiyunnayeDala daevuDu naaku goppa apaayamu kalugajaeyunugaaka anenu.

2రాజు 6:32 అయితే ఎలీషా తన యింట కూర్చునియుండగా పెద్దలును అతనితోకూడ కూర్చుండియున్నప్పుడు రాజు ఒక మనిషిని పంపెను. ఆ పంపబడినవాడు ఎలీషా దగ్గరకు రాకమునుపే అతడు ఆ పెద్దలను చూచి ఈ నరహంతకుని కుమారుడు నా తలను కొట్టివేయుటకు ఒకని పంపియున్నాడని మీకు తెలిసినదా? మీరు కనిపెట్టియుండి, ఆ దూత రాగా వాడు లోపలికి రాకుండ తలుపుతో వానిని వెలుపలికి తోసి తలుపు మూసివేయుడి; వాని యజమానుని కాళ్లచప్పుడు వానివెనుక వినబడును గదా అని వారితో చెప్పుచుండగా

2raaju 6:32 ayitae eleeshaa tana yiMTa koorchuniyuMDagaa peddalunu atanitOkooDa koorchuMDiyunnappuDu raaju oka manishini paMpenu. aa paMpabaDinavaaDu eleeshaa daggaraku raakamunupae ataDu aa peddalanu choochi ee narahaMtakuni kumaaruDu naa talanu koTTivaeyuTaku okani paMpiyunnaaDani meeku telisinadaa? meeru kanipeTTiyuMDi, aa doota raagaa vaaDu lOpaliki raakuMDa taluputO vaanini velupaliki tOsi talupu moosivaeyuDi; vaani yajamaanuni kaaLlachappuDu vaanivenuka vinabaDunu gadaa ani vaaritO cheppuchuMDagaa

2రాజు 6:33 ఆ దూత అతనియొద్దకు వచ్చెను. అంతట రాజు ఈ కీడు యెహోవా వలననైనది, నేను ఇక ఎందుకు యెహోవా కొరకు కనిపెట్టి యుండవలెననెను.


2raaju 6:33 aa doota ataniyoddaku vachchenu. aMtaTa raaju ee keeDu yehOvaa valananainadi, naenu ika eMduku yehOvaa koraku kanipeTTi yuMDavalenanenu.

BIBLE Nestam
Disciples of JESUS

# 2 raajulu

## adhyaayamu 7

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2రాజు 7:1 అప్పుడు ఎలీషా రాజుతో ఇట్లనెను యెహోవా మాట ఆలకించుము, యెహోవా సెలవిచ్చునదేమనగా రేపు ఈ వేళకు షోమ్రోను ద్వారమందు రూపాయి ఒకటింటికి ఒక మానిక సన్నని పిండియు, రూపాయి ఒకటింటికి రెండు మానికల యవలును అమ్మబడును.

2raaju 7:1 appuDu eleeshaa raajutO iTlanenu yehOvaa maaTa aalakiMchumu, yehOvaa selavichchunadaemanagaa raepu ee vaeLaku shOmrOnu dvaaramaMdu roopaayi okaTiMTiki oka maanika sannani piMDiyu, roopaayi okaTiMTiki reMDu maanikala yavalunu ammabaDunu.

2రాజు 7:2 అందుకు ఎవరి చేతిమీద రాజు ఆనుకొనియుండెనో ఆ యధిపతి యెహోవా ఆకాశమందు కిటికీలు తెరచినను ఆలాగు జరుగునా అని దైవజనునికి ప్రత్యుత్తరమీయగా అతడు నీవు కన్నులార దానిని చూచెదవు గాని దానిని తినకుందువని అతనితో చెప్పెను.

2raaju 7:2 aMduku evari chaetimeeda raaju aanukoniyuMDenO aa yadhipati yehOvaa aakaaSamaMdu kiTikeelu terachinanu aalaagu jarugunaa ani daivajanuniki pratyuttarameeyagaa ataDu neevu kannulaara daanini choochedavu gaani daanini tinakuMduvani atanitO cheppenu.

2రాజు 7:3 అప్పుడు పట్టణపు గుమ్మమునొద్ద నలుగురు కుష్ఠరోగులుండగా వారు ఒకరినొకరు చూచి మనము చచ్చిపోవువరకు ఇచ్చట ఎందుకు కూర్చుండవలెను?

2raaju 7:3 appuDu paTTaNapu gummamunodda naluguru kushTharOguluMDagaa vaaru okarinokaru choochi manamu chachchipOvuvaraku ichchaTa eMduku koorchuMDavalenu?

2రాజు 7:4 పట్టణములోనికి పోవుదమనుకొంటిమా పట్టణమందు క్షామమున్నందున అచ్చట చచ్చిపోదుము; ఇచ్చట ఊరక కూర్చున్నను ఇచ్చటను చచ్చిపోదుము; పదండి, సిరియనుల దండుపేటలోనికి, పోవుదము రండి, వారు మనలను బ్రదుకనిచ్చిన బ్రదుకుదుము, మనలను చంపిన చత్తుము అని చెప్పుకొని

2raaju 7:4 paTTaNamulOniki pOvudamanukoMTimaa paTTaNamaMdu kshaamamunnaMduna achchaTa chachchipOdumu; ichchaTa ooraka koorchunnanu ichchaTanu chachchipOdumu; padaMDi, siriyanula daMDupaeTalOniki, pOvudamu raMDi, vaaru manalanu bradukanichchina bradukudumu, manalanu chaMpina chattumu ani cheppukoni

2రాజు 7:5 సందెచీకటియందు సిరియనుల దండుపేటలోనికి పోవలెనని లేచి, సిరియనుల దండు వెలుపలి భాగమునొద్దకు రాగా అచ్చట ఎవరును కనబడకపోయిరి.

2raaju 7:5 saMdecheekaTiyaMdu siriyanula daMDupaeTalOniki pOvalenani laechi, siriyanula daMDu velupali bhaagamunoddaku raagaa achchaTa evarunu kanabaDakapOyiri.

2రాజు 7:6 యెహోవా రథముల ధ్వనియు గుఱ్ఱముల ధ్వనియు గొప్ప సమూహపు ధ్వనియు సిరియనుల దండునకు వినబడునట్లు చేయగా వారు మనమీదికి వచ్చుటకై ఇశ్రాయేలు రాజు హిత్తీయుల రాజులకును ఐగుప్తీయుల రాజులకును బత్తెమిచ్చియున్నాడని సిరియనులు ఒకరితోనొకరు చెప్పుకొని

2raaju 7:6 yehOvaa rathamula dhvaniyu gu~r~ramula dhvaniyu goppa samoohapu dhvaniyu siriyanula daMDunaku vinabaDunaTlu chaeyagaa vaaru manameediki vachchuTakai iSraayaelu raaju hitteeyula raajulakunu aigupteeyula raajulakunu battemichchiyunnaaDani siriyanulu okaritOnokaru cheppukoni

2రాజు 7:7 లేచి తమ గుడారములలోనైనను గుఱ్ఱములలోనైనను గాడిదలలోనైనను దండుపేటలో నున్నవాటిలోనైనను ఏమియు తీసికొనకయే తమ ప్రాణములు రక్షించుకొనుట చాలుననుకొని, సందెచీకటిని ఉన్నది ఉన్నట్లుగా పేట విడిచి పారిపోయియుండిరి.

2raaju 7:7 laechi tama guDaaramulalOnainanu gu~r~ramulalOnainanu gaaDidalalOnainanu daMDupaeTalO nunnavaaTilOnainanu aemiyu teesikonakayae tama praaNamulu rakshiMchukonuTa chaalunanukoni, saMdecheekaTini unnadi unnaTlugaa paeTa viDichi paaripOyiyuMDiri.

2రాజు 7:8 కాబట్టి ఆ కుష్ఠ రోగులు దండుపేట వెలుపటి భాగమునొద్దకు వచ్చి యొక గుడారము జొచ్చి భోజనపానములు చేసి, అచ్చటనుండి వెండి బంగారములను బట్టలను ఎత్తికొనిపోయి దాచిపెట్టి, తిరిగివచ్చి మరియొక గుడారము జొచ్చి అచ్చటనుండి సొమ్ము ఎత్తికొనిపోయి దాచిపెట్టిరి.

2raaju 7:8 kaabaTTi aa kushTha rOgulu daMDupaeTa velupaTi bhaagamunoddaku vachchi yoka guDaaramu jochchi bhOjanapaanamulu chaesi, achchaTanuMDi veMDi baMgaaramulanu baTTalanu ettikonipOyi daachipeTTi, tirigivachchi mariyoka guDaaramu jochchi achchaTanuMDi sommu ettikonipOyi daachipeTTiri.

2రాజు 7:9 వారు మనము చేయునది మంచిపని కాదు, నేటిదినము శుభ వర్తమానముగల దినము, మనము ఊరకొననేల? తెల్లవారువరకు మనము ఇచ్చట నుండినయెడల ఏదైన నొక అపాయము

మనకు సంభవించును గనుక మనము వెళ్లి రాజు ఇంటివారితో సంగతి తెలియజెప్పుదము రండని ఒకరితోనొకరు చెప్పుకొని

2raaju 7:9 vaaru manamu chaeyunadi maMchipani kaadu, naeTidinamu Subha vartamaanamugala dinamu, manamu oorakonanaela? tellavaaruvaraku manamu ichchaTa nuMDinayeDala aedaina noka apaayamu manaku saMbhaviMchunu ganuka manamu veLli raaju iMTivaaritO saMgati teliyajeppudamu raMDani okaritOnokaru cheppukoni

2రాజు 7:10 వచ్చి పట్టణపు ద్వారపాలకుని పిలిచి మేము సిరియనుల దండుపేటకు పోతివిు. అచ్చట ఏ మనిషియు కనబడలేదు, మనిషి చప్పుడైనను లేదు. కట్టబడిన గుఱ్ఱములును కట్టబడిన గాడిదలును ఉన్నవి గాని గుడారముల దగ్గర ఎవరును లేరని వానితో అనగా

2raaju 7:10 vachchi paTTaNapu dvaarapaalakuni pilichi maemu siriyanula daMDupaeTaku pOtiviu. achchaTa ae manishiyu kanabaDalaedu, manishi chappuDainanu laedu. kaTTabaDina gu~r~ramulunu kaTTabaDina gaaDidalunu unnavi gaani guDaaramula daggara evarunu laerani vaanitO anagaa

2రాజు 7:11 వాడు ద్వారపాలకుని పిలిచెను. వారు లోపలనున్న రాజు ఇంటివారితో ఆ సమాచారము తెలియజెప్పగా

2raaju 7:11 vaaDu dvaarapaalakuni pilichenu. vaaru lOpalanunna raaju iMTivaaritO aa samaachaaramu teliyajeppagaa

2రాజు 7:12 రాజు రాత్రియందు లేచి తన సేవకులను పిలిచి సిరియనులు మనకు చేసినదానిని నేను మీకు చూపింతును; మనము ఆకలితోనున్న సంగతి వారికి తెలిసియున్నది గనుక వారు పట్టణములోనుండి బయటకు వచ్చినయెడల మనము వారిని సజీవులనుగా పట్టుకొని పట్టణమందు ప్రవేశింపగలమని యోచనచేసి, పేట విడిచి పొలములోనికి పోయి పొంచియున్నారని వారితో అనెను.

2raaju 7:12 raaju raatriyaMdu laechi tana saevakulanu pilichi siriyanulu manaku chaesinadaanini naenu meeku choopiMtunu; manamu aakalitOnunna saMgati vaariki telisiyunnadi ganuka vaaru paTTaNamulOnuMDi bayaTaku vachchinayeDala manamu vaarini sajeevulanugaa paTTukoni paTTaNamaMdu pravaeSiMpagalamani yOchanachaesi, paeTa viDichi polamulOniki pOyi poMchiyunnaarani vaaritO anenu.

2రాజు 7:13 అప్పుడు అతని సేవకులలో ఒకడు ఈలాగు మనవి చేసెను ఇంతకుముందు ఇశ్రాయేలువారలలో బహుమంది మనుష్యులు లయమైపోయిరి గదా ఇక అయిదుగురు లయమైపోవుట అబ్బురమా? నీకు అనుకూలమైనయెడల పట్టణమందు మిగిలియున్న రౌతులలొ అయిదుగురిని తీసికొనిపోనిమ్ము; మనము వారిని పంపి చూచెదమని చెప్పెను.

2raaju 7:13 appuDu atani saevakulalO okaDu eelaagu manavi chaesenu iMtakumuMdu iSraayaeluvaaralalO bahumaMdi manushyulu layamaipOyiri gadaa ika ayiduguru layamaipOvuTa abburamaa? neeku anukoolamainayeDala paTTaNamaMdu migiliyunna rautulalo ayidugurini teesikonipOnimmu; manamu vaarini paMpi choochedamani cheppenu.

2రాజు 7:14 వారు జోడు రథములను వాటి గుఱ్ఱములను తీసికొనగా సిరియనుల సైన్యము వెనుకపోయి చూచిరండని రాజు వారికి సెలవిచ్చి పంపెను.

2raaju 7:14 vaaru jODu rathamulanu vaaTi gu~r~ramulanu teesikonagaa siriyanula sainyamu venukapOyi choochiraMDani raaju vaariki selavichchi paMpenu.

2రాజు 7:15 కాబట్టి వారు వారి వెనుక యొర్దాను నదివరకు పోయి, సిరియనులు త్వొందరగా పోవుచు, పోయినంత లెక్క పారవేసిన వస్త్రములను సామానులను చూచి, ఆ దూతలు తిరిగివచ్చి రాజుతో సంగతి తెలియజెప్పగా

2raaju 7:15 kaabaTTi vaaru vaari venuka yordaanu nadivaraku pOyi, siriyanulu toMdaragaa pOvuchu, pOyinaMta lekka paaravaesina vastramulanu saamaanulanu choochi, aa dootalu tirigivachchi raajutO saMgati teliyajeppagaa

2రాజు 7:16 జనులు బయలుదేరి సిరియనుల దండుపేటను దోచుకొనిరి. కాబట్టి యెహోవా మాట చొప్పున రూపాయి ఒకటింటికి ఒక మానిక సన్నని పిండియు రెండు మానికల యవలును అమ్మబడెను.

2raaju 7:16 janulu bayaludaeri siriyanula daMDupaeTanu dOchukoniri. kaabaTTi yehOvaa maaTa choppuna roopaayi okaTiMTiki oka maanika sannani piMDiyu reMDu maanikala yavalunu ammabaDenu.

2రాజు 7:17 ఎవని చేతిమీద రాజు ఆనుకొనియుండెనో ఆ యధిపతి ఆ ద్వారమున నిలువబడుటకు నిర్ణయింపబడగా, రాజు దైవజనునియొద్దకు వచ్చినప్పుడు ఆ దైవజనుడు అతనితో చెప్పిన ప్రకారము ద్వారమందు జనుల త్రొక్కుడుచేత అతడు మరణమాయెను.

2raaju 7:17 evani chaetimeeda raaju aanukoniyuMDenO aa yadhipati aa dvaaramuna niluvabaDuTaku nirNayiMpabaDagaa, raaju daivajanuniyoddaku vachchinappuDu aa daivajanuDu atanitO cheppina prakaaramu dvaaramaMdu janula trokkuDuchaeta ataDu maraNamaayenu.

2రాజు 7:18 మరియు రూపాయి ఒకటింటికి రెండు మానికల యవలును, రూపాయి ఒకటింటికి ఒక మానిక సన్ననిపిండియు, రేపు ఈ వేళప్పుడు షోమ్రోనులో అమ్మబడునని దైవజనుడు రాజుతో చెప్పిన మాట నెరవేరెను.

2raaju 7:18 mariyu roopaayi okaTiMTiki reMDu maanikala yavalunu, roopaayi okaTiMTiki oka maanika sannanipiMDiyu, raepu ee vaeLappuDu shOmrOnulO ammabaDunani daivajanuDu raajutO cheppina maaTa neravaerenu.

2రాజు 7:19 ఆ యధిపతియెహోవా ఆకాశమందు కిటికీలు తెరచినను అది జరుగునా అని ఆ దైవజనునితో చెప్పగా అతడు నీవు కన్నులార చూచెదవుగాని దానిని తినకపోదువని ఆ యధిపతితో చెప్పెను.

2raaju 7:19 aa yadhipatiyehOvaa aakaaSamaMdu kiTikeelu terachinanu adi jarugunaa ani aa daivajanunitO cheppagaa ataDu neevu kannulaara choochedavugaani daanini tinakapOduvani aa yadhipatitO cheppenu.

2రాజు 7:20 జనులు ద్వారమందు అతని త్రొక్కగా అతడు మరణమాయెను గనుక ఆ మాట ప్రకారము అతనికి సంభవించెను.


2raaju 7:20 janulu dvaaramaMdu atani trokkagaa ataDu maraNamaayenu ganuka aa maaTa prakaaramu ataniki saMbhaviMchenu.

BIBLE Nestam
Disciples of JESUS

# 2 raajulu

## adhyaayamu 8

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2రాజు 8:1 ఒకనాడు ఎలీషా తాను బ్రదికించిన బిడ్డకు తల్లియైన ఆమెను పిలిచి యెహోవా క్షామకాలము రప్పింపబోవుచున్నాడు; ఏడు సంవత్సరములు దేశములో క్షామము కలుగునని చెప్పి నీవు లేచి, నీవును నీ యింటివారును ఎచ్చటనుండుట అనుకూలమో అచ్చటికి పోవుడనగా

2raaju 8:1 okanaaDu eleeshaa taanu bradikiMchina biDDaku talliyaina aamenu pilichi yehOvaa kshaamakaalamu rappiMpabOvuchunnaaDu; aeDu saMvatsaramulu daeSamulO kshaamamu kalugunani cheppi neevu laechi, neevunu nee yiMTivaarunu echchaTanuMDuTa anukoolamO achchaTiki pOvuDanagaa

2రాజు 8:2 ఆ స్త్రీ లేచి దైవజనుని మాటచొప్పున చేసి, తన యింటివారిని తోడుకొని ఫిలిష్తీయుల దేశమునకు పోయి యేడు సంవత్సరములు అక్కడ వాసము చేసెను.

2raaju 8:2 aa stree laechi daivajanuni maaTachoppuna chaesi, tana yiMTivaarini tODukoni philishteeyula daeSamunaku pOyi yaeDu saMvatsaramulu akkaDa vaasamu chaesenu.

2రాజు 8:3 అయితే ఆ యేడు సంవత్సరములు గతించిన తరువాత ఆ స్త్రీ ఫిలిష్తీయుల దేశములోనుండి వచ్చి తన యింటినిగూర్చియు భూమినిగూర్చియు మనవి చేయుటకై రాజునొద్దకు పోయెను.

2raaju 8:3 ayitae aa yaeDu saMvatsaramulu gatiMchina taruvaata aa stree philishteeyula daeSamulOnuMDi vachchi tana yiMTinigoorchiyu bhoominigoorchiyu manavi chaeyuTakai raajunoddaku pOyenu.

2రాజు 8:4 రాజు దైవజనుని పనివాడగు గేహజీతో మాటలాడి ఎలీషా చేసిన గొప్ప కార్యములన్నిటిని నాకు తెలియజెప్పుమని ఆజ్ఞనిచ్చి యుండెను.

2raaju 8:4 raaju daivajanuni panivaaDagu gaehajeetO maaTalaaDi eleeshaa chaesina goppa kaaryamulanniTini naaku teliyajeppumani aaj~nanichchi yuMDenu.

2రాజు 8:5 అతడు ఒక మృతునికి ప్రాణము తిరిగిరప్పించిన సంగతి వాడు రాజునకు తెలియజెప్పుచుండగా, ఎలీషా బ్రదికించిన బిడ్డ తల్లి తన యింటినిగూర్చియు భూమినిగూర్చియు రాజుతో మనవిచేయ వచ్చెను. అంతట గేహజీ నా యేలినవాడవైన రాజా ఆ స్త్రీ యిదే; మరియు ఎలీషా తిరిగి బ్రదికించిన యీమె బిడ్డ వీడే అని చెప్పగా

2raaju 8:5 ataDu oka mRtuniki praaNamu tirigirappiMchina saMgati vaaDu raajunaku teliyajeppuchuMDagaa, eleeshaa bradikiMchina biDDa

talli tana yiMTinigoorchiyu bhoominigoorchiyu raajutO manavichaeya vachchenu. aMtaTa gaehajee naa yaelinavaaDavaina raajaa aa stree yidae; mariyu eleeshaa tirigi bradikiMchina yeeme biDDa veeDae ani cheppagaa

2రాజు 8:6 రాజు ఆ స్త్రీని అడిగినప్పుడు ఆమె అతనితో సంగతి తెలియజెప్పెను. కాబట్టి రాజు ఆమె పక్షముగా ఒక అధిపతిని నియమించి, ఆమె సొత్తు యావత్తును ఆమె దేశము విడిచినప్పటినుండి నేటివరకు భూమి ఫలించిన పంట యావత్తును ఆమెకు మరల ఇమ్మని సెలవిచ్చెను.

2raaju 8:6 raaju aa streeni aDiginappuDu aame atanitO saMgati teliyajeppenu. kaabaTTi raaju aame pakshamugaa oka adhipatini niyamiMchi, aame sottu yaavattunu aame daeSamu viDichinappaTinuMDi naeTivaraku bhoomi phaliMchina paMTa yaavattunu aameku marala immani selavichchenu.

2రాజు 8:7 ఎలీషా దమస్కునకు వచ్చెను. ఆ కాలమున సిరియా రాజైన బెన్హదదు రోగియైయుండి, దైవజనుడైన అతడు ఇక్కడికి వచ్చియున్నాడని తెలిసికొని

2raaju 8:7 eleeshaa damaskunaku vachchenu. aa kaalamuna siriyaa raajaina benhadadu rOgiyaiyuMDi, daivajanuDaina ataDu ikkaDiki vachchiyunnaaDani telisikoni

2రాజు 8:8 హజాయేలును పిలిచి నీవు ఒక కానుకను చేతపట్టుకొని దైవజనుడైన అతనిని ఎదుర్కొనబోయి ఈ రోగము పోయి నేను బాగుపడుదునా లేదా అని అతనిద్వారా యెహోవా యొద్ద విచారణ చేయుమని ఆజ్ఞ ఇచ్చి పంపెను.

2raaju 8:8 hajaayaelunu pilichi neevu oka kaanukanu chaetapaTTukoni daivajanuDaina atanini edurkonabOyi ee rOgamu pOyi naenu baagupaDudunaa laedaa ani atanidvaaraa yehOvaa yodda vichaaraNa chaeyumani aaj~na ichchi paMpenu.

2రాజు 8:9 కాబట్టి హజాయేలు దమస్కులోనున్న మంచి వస్తువులన్నిటిలో నలువది ఒంటెల మోతంత కానుకగా తీసికొని అతనిని ఎదుర్కొనబోయి అతని ముందర నిలిచి నీ కుమారుడును సిరియా రాజునైన బెన్హదదు నాకు కలిగిన రోగము పోయి నేను బాగుపడుదునా లేదా అని నిన్నడుగుటకు నన్ను పంపెనని చెప్పెను.

2raaju 8:9 kaabaTTi hajaayaelu damaskulOnunna maMchi vastuvulanniTilO naluvadi oMTela mOtaMta kaanukagaa teesikoni atanini edurkonabOyi atani muMdara nilichi nee kumaaruDunu siriyaa raajunaina benhadadu naaku kaligina rOgamu pOyi naenu baagupaDudunaa laedaa ani ninnaDuguTaku nannu paMpenani cheppenu.

2రాజు 8:10 అప్పుడు ఎలీషా నీవు అతనియొద్దకు పోయి నిశ్చయముగా నీకు స్వస్థత కలుగవచ్చునని చెప్పుము. అయినప్పటికిని అతనికి అవశ్యముగ మరణము సంభవించునని యెహోవా నాకు తెలియజేసెనని పలికి

2raaju 8:10 appuDu eleeshaa neevu ataniyoddaku pOyi niSchayamugaa neeku svasthata kalugavachchunani cheppumu. ayinappaTikini ataniki avaSyamuga maraNamu saMbhaviMchunani yehOvaa naaku teliyajaesenani paliki

2రాజు 8:11 హజాయేలు ముఖము చిన్నబోవునంతవరకు ఆ దైవజనుడు అతని తేరి చూచుచు కన్నీళ్లు రాల్చెను.

2raaju 8:11 hajaayaelu mukhamu chinnabOvunaMtavaraku aa daivajanuDu atani taeri choochuchu kanneeLlu raalchenu.

2రాజు 8:12 హజాయేలు నా యేలినవాడవైన నీవు కన్నీళ్లు రాల్చెదవేమని అతని నడుగగా ఎలీషా యీలాగు ప్రత్యుత్తరమిచ్చెను ఇశ్రాయేలువారి గట్టి స్థలములను నీవు కాల్చివేయుదువు; వారి యౌవనస్థులను కత్తిచేత హతము చేయుదువు; వారి పిల్లలను నేలకు వేసి కొట్టి చంపుదువు; వారి గర్భిణుల కడుపులను చింపివేయుదువు గనుక నీవు వారికి చేయబోవు కీడును నేనెరిగియుండుటచేత కన్నీళ్లు రాల్చుచున్నాను.

2raaju 8:12 hajaayaelu naa yaelinavaaDavaina neevu kanneeLlu raalchedavaemani atani naDugagaa eleeshaa yeelaagu pratyuttaramichchenu iSraayaeluvaari gaTTi sthalamulanu neevu kaalchivaeyuduvu; vaari yauvanasthulanu kattichaeta hatamu chaeyuduvu; vaari pillalanu naelaku vaesi koTTi chaMpuduvu; vaari garbhiNula kaDupulanu chiMpivaeyuduvu ganuka neevu vaariki chaeyabOvu keeDunu naenerigiyuMDuTachaeta kanneeLlu raalchuchunnaanu.

2రాజు 8:13 అందుకు హజాయేలు కుక్కవంటివాడనగు నీ దాసుడనైన నేను ఇంత కార్యము చేయుటకు ఎంతటివాడను అని అతనితో అనగా, ఎలీషా నీవు సిరియామీద రాజవగుదువని యెహోవా నాకు బయలుపరచి యున్నాడనెను.

2raaju 8:13 aMduku hajaayaelu kukkavaMTivaaDanagu nee daasuDanaina naenu iMta kaaryamu chaeyuTaku eMtaTivaaDanu ani atanitO anagaa, eleeshaa neevu siriyaameeda raajavaguduvani yehOvaa naaku bayaluparachi yunnaaDanenu.

2రాజు 8:14 అతడు ఎలీషాను విడిచివెళ్లి తన యజమానుని యొద్దకు రాగా అతడు ఎలీషా నీతో చెప్పినదేమని అడుగగా అతడు నిజముగా నీవు బాగుపడుదువని అతడు చెప్పెననెను.

2raaju 8:14 ataDu eleeshaanu viDichiveLli tana yajamaanuni yoddaku raagaa ataDu eleeshaa neetO cheppinadaemani aDugagaa ataDu nijamugaa neevu baagupaDuduvani ataDu cheppenanenu.

2రాజు 8:15 అయితే మరునాడు హజాయేలు ముదుగు బట్ట తీసికొని నీటిలో ముంచి రాజు ముఖముమీద పరచగా అతడు చచ్చెను; అప్పుడు హజాయేలు అతనికి మారుగా రాజాయెను.

2raaju 8:15 ayitae marunaaDu hajaayaelu mudugu baTTa teesikoni neeTilO muMchi raaju mukhamumeeda parachagaa ataDu chachchenu; appuDu hajaayaelu ataniki maarugaa raajaayenu.

2రాజు 8:16 అహాబు కుమారుడును ఇశ్రాయేలువారికి రాజునైన యెహోరాము ఏలుబడిలో అయిదవ సంవత్సరమందు యెహోషాపాతు యూదారాజై యుండగా యూదా రాజైన యెహోషాపాతు కుమారుడైన యెహోరాము ఏల నారంభించెను.

2raaju 8:16 ahaabu kumaaruDunu iSraayaeluvaariki raajunaina yehOraamu aelubaDilO ayidava saMvatsaramaMdu yehOshaapaatu yoodaaraajai yuMDagaa yoodaa raajaina yehOshaapaatu kumaaruDaina yehOraamu aela naaraMbhiMchenu.

2రాజు 8:17 అతడు ఏల నారంభించినప్పుడు ముప్పది రెండేండ్లవాడై యుండి యెరూషలేమందు ఎనిమిది సంవత్సరములు ఏలెను.

2raaju 8:17 ataDu aela naaraMbhiMchinappuDu muppadi reMDaeMDlavaaDai yuMDi yerooshalaemaMdu enimidi saMvatsaramulu aelenu.

2రాజు 8:18 ఇతడు అహాబు కుమార్తెను పెండ్లి చేసికొనియుండెను గనుక అహాబు కుటుంబికులవలెనే ఇతడును ఇశ్రాయేలు రాజులు ప్రవర్తించినట్లు ప్రవర్తించుచు యెహోవా దృష్టికి చెడుతనము జరిగించెను.

2raaju 8:18 itaDu ahaabu kumaartenu peMDli chaesikoniyuMDenu ganuka ahaabu kuTuMbikulavalenae itaDunu iSraayaelu raajulu pravartiMchinaTlu pravartiMchuchu yehOvaa dRshTiki cheDutanamu jarigiMchenu.

2రాజు 8:19 అయినను యెహోవా సదాకాలము తన సేవకుడగు దావీదునకును అతని కుమారులకును దీపము నిలిపెదనని మాట యిచ్చియుండెను గనుక అతని జ్ఞాపకముచేత యూదాను నశింపజేయుటకు ఆయనకు మనస్సు లేకపోయెను.

2raaju 8:19 ayinanu yehOvaa sadaakaalamu tana saevakuDagu daaveedunakunu atani kumaarulakunu deepamu nilipedanani maaTa yichchiyuMDenu ganuka atani j~naapakamuchaeta yoodaanu naSiMpajaeyuTaku aayanaku manassu laekapOyenu.

2రాజు 8:20 ఇతని దినములలో ఎదోమీయులు యూదా రాజునకు ఇక లోబడుట మాని అతనిమీద తిరుగుబాటు చేసి, తమమీద నొకని రాజుగా నియమించుకొనినందున

2raaju 8:20 itani dinamulalO edOmeeyulu yoodaa raajunaku ika lObaDuTa maani atanimeeda tirugubaaTu chaesi, tamameeda nokani raajugaa niyamiMchukoninaMduna

2రాజు 8:21 యెహోరాము తన రథములన్నిటిని తీసికొనిపోయి జాయీరు అను స్థలమునకు వచ్చి రాత్రివేళ లేచి తన చుట్టునున్న ఎదోమీయులను రథములమీది అధిపతులను హతముచేయగా జనులు తమ తమ గుడారములకు పారిపోయిరి.

2raaju 8:21 yehOraamu tana rathamulanniTini teesikonipOyi jaayeeru anu sthalamunaku vachchi raatrivaeLa laechi tana chuTTununna edOmeeyulanu rathamulameedi adhipatulanu hatamuchaeyagaa janulu tama tama guDaaramulaku paaripOyiri.

2రాజు 8:22 అయితే నేటివరకును ఎదోమీయులు తిరుగుబాటు చేసి యూదావారికి లోబడకయే యున్నారు. మరియు ఆ సమయమందు లిబ్నా పట్టణమును తిరుగబడెను.

2raaju 8:22 ayitae naeTivarakunu edOmeeyulu tirugubaaTu chaesi yoodaavaariki lObaDakayae yunnaaru. mariyu aa samayamaMdu libnaa paTTaNamunu tirugabaDenu.

2రాజు 8:23 యెహోరాము చేసిన యితర కార్యములనుగూర్చియు, అతడు చేసిన దాని నంతటినిగూర్చియు యూదా రాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది.

2raaju 8:23 yehOraamu chaesina yitara kaaryamulanugoorchiyu, ataDu chaesina daani naMtaTinigoorchiyu yoodaa raajula vRttaaMtamula graMthamaMdu vraayabaDiyunnadi.

2రాజు 8:24 యెహోరాము తన పితరులతో కూడ నిద్రించి తన పితరుల సమాధిలో దావీదుపురమునందు పాతిపెట్టబడెను. అతని కుమారుడైన అహజ్యా అతనికి మారుగా రాజాయెను.

2raaju 8:24 yehOraamu tana pitarulatO kooDa nidriMchi tana pitarula samaadhilO daaveedupuramunaMdu paatipeTTabaDenu. atani kumaaruDaina ahajyaa ataniki maarugaa raajaayenu.

2రాజు 8:25 అహాబు కుమారుడును ఇశ్రాయేలు రాజునైన యెహోరాము ఏలుబడిలో పండ్రెండవ సంవత్సరమందు యూదా రాజైన యెహోరాము కుమారుడైన అహజ్యా యేలనారంభించెను.

2raaju 8:25 ahaabu kumaaruDunu iSraayaelu raajunaina yehOraamu aelubaDilO paMDreMDava saMvatsaramaMdu yoodaa raajaina yehOraamu kumaaruDaina ahajyaa yaelanaaraMbhiMchenu.

2రాజు 8:26 అహజ్యా యేలనారంభించినప్పుడు ఇరువది రెండేండ్ల వాడై యుండి యెరూషలేములో ఒక సంవత్సరము ఏలెను. అతని తల్లిపేరు అతల్యా; ఈమె ఇశ్రాయేలు రాజైన ఒమ్రీ కుమార్తె.

2raaju 8:26 ahajyaa yaelanaaraMbhiMchinappuDu iruvadi reMDaeMDla vaaDai yuMDi yerooshalaemulO oka saMvatsaramu aelenu. atani tallipaeru atalyaa; eeme iSraayaelu raajaina omee kumaarte.

2రాజు 8:27 అతడు అహాబు కుటుంబికుల ప్రవర్తనను అనుసరించుచు, వారివలెనే యెహోవా దృష్టికి చెడుతనము జరిగించెను; అతడు అహాబు ఇంటివారికి అల్లుడు.

2raaju 8:27 ataDu ahaabu kuTuMbikula pravartananu anusariMchuchu, vaarivalenae yehOvaa dRshTiki cheDutanamu jarigiMchenu; ataDu ahaabu iMTivaariki alluDu.

2రాజు 8:28 అతడు అహాబు కుమారుడైన యెహోరాముతోకూడ రామోత్గిలాదునందు సిరియా రాజైన హజాయేలుతో యుద్ధముచేయ బయలుదేరగా సిరియనులు యెహోరామును గాయపరచిరి.

2raaju 8:28 ataDu ahaabu kumaaruDaina yehOraamutOkooDa raamOtgilaadunaMdu siriyaa raajaina hajaayaelutO yuddhamuchaeya bayaludaeragaa siriyanulu yehOraamunu gaayaparachiri.

2రాజు 8:29 రాజైన యెహోరాము సిరియా రాజైన హజాయేలుతో రామాలో యుద్ధము చేసినప్పుడు సిరియనులవలన తాను పొందిన గాయములను బాగుచేసికొనుటకై యెజ్రెయేలు ఊరికి తిరిగిరాగా యూదా రాజైన యెహోరాము కుమారుడైన అహజ్యా అహాబు కుమారుడైన యెహోరాము రోగియాయెనని తెలిసికొని అతని దర్శించుటకై యెజ్రెయేలు ఊరికి వచ్చెను.


2raaju 8:29 raajaina yehOraamu siriyaa raajaina hajaayaelutO raamaalO yuddhamu chaesinappuDu siriyanulavalana taanu poMdina gaayamulanu baaguchaesikonuTakai yejreyaelu ooriki tirigiraagaa yoodaa raajaina yehOraamu kumaaruDaina ahajyaa ahaabu kumaaruDaina yehOraamu rOgiyaayenani telisikoni atani darSiMchuTakai yejreyaelu ooriki vachchenu.

BIBLE Nestam
Disciples of JESUS

# 2 raajulu

## adhyaayamu 9

# English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2రాజు 9:1 అంతట ప్రవక్తయగు ఎలీషా ప్రవక్తల శిష్యులలో ఒకనిని పిలువనంపించి అతనితో ఇట్లనెను నీవు నడుము బిగించుకొని యీ తైలపుగిన్నె చేతపట్టుకొని రామోత్గిలాదునకు పోయి

2raaju 9:1 aMtaTa pravaktayagu eleeshaa pravaktala SishyulalO okanini piluvanaMpiMchi atanitO iTlanenu neevu naDumu bigiMchukoni yee tailapuginne chaetapaTTukoni raamOtgilaadunaku pOyi

2రాజు 9:2 అచ్చట ప్రవేశించినప్పుడు నింషీకి పుట్టిన యెహోషాపాతు కుమారుడైన యెహూ యెక్కడనున్నాడని తెలిసికొని అతనిని దర్శించి, అతని సహోదరుల మధ్యనుండి అతనిని చాటుగా రప్పించి, లోపలి గదిలోకి అతనిని పిలుచుకొనిపోయి

2raaju 9:2 achchaTa pravaeSiMchinappuDu niMsheeki puTTina yehOshaapaatu kumaaruDaina yehoo yekkaDanunnaaDani telisikoni atanini darSiMchi, atani sahOdarula madhyanuMDi atanini chaaTugaa rappiMchi, lOpali gadilOki atanini piluchukonipOyi

2రాజు 9:3 తైలపుగిన్నె తీసికొని అతని తలమీద తైలము పోసి నేను నిన్ను ఇశ్రాయేలుమీద పట్టాభిషిక్తునిగా చేసితినని యెహోవా సెలవిచ్చుచున్నాడని అతనితో చెప్పి, ఆలస్యము చేయక తలుపుతీసి పారిపొమ్ము.

2raaju 9:3 tailapuginne teesikoni atani talameeda tailamu pOsi naenu ninnu iSraayaelumeeda paTTaabhishiktunigaa chaesitinani yehOvaa selavichchuchunnaaDani atanitO cheppi, aalasyamu chaeyaka taluputeesi paaripommu.

2రాజు 9:4 యౌవనుడైన ఆ ప్రవక్త పోవలెనని బయలుదేరి రామోత్గిలాదునకు వచ్చునప్పటికి సైన్యాధిపతులు కూర్చుని యుండిరి.

2raaju 9:4 yauvanuDaina aa pravakta pOvalenani bayaludaeri raamOtgilaadunaku vachchunappaTiki sainyaadhipatulu koorchuni yuMDiri.

2రాజు 9:5 అప్పుడతడు అధిపతీ, నీకొక సమాచారము తెచ్చితినని చెప్పగా యెహూ యిందరిలో అది ఎవరిని గూర్చినదని అడుగగా అతడు అధిపతీ నిన్నుగూర్చినదే యనెను; అందుకు యెహూ లేచి యింటిలో ప్రవేశించెను.

2raaju 9:5 appuDataDu adhipatee, neekoka samaachaaramu techchitinani cheppagaa yehoo yiMdarilO adi evarini goorchinadani aDugagaa ataDu adhipatee ninnugoorchinadae yanenu; aMduku yehoo laechi yiMTilO pravaeSiMchenu.

2రాజు 9:6 అప్పుడు ఆ యౌవనుడు అతని తలమీద తైలము పోసి అతనితో ఇట్లనెను ఇశ్రాయేలు దేవుడైన యెహోవా సెలవిచ్చునదేమనగా యెహోవా జనులైన ఇశ్రాయేలు వారిమీద నేను నిన్ను పట్టాభిషిక్తునిగా చేయుచున్నాను.

2raaju 9:6 appuDu aa yauvanuDu atani talameeda tailamu pOsi atanitO iTlanenu iSraayaelu daevuDaina yehOvaa selavichchunadaemanagaa yehOvaa janulaina iSraayaelu vaarimeeda naenu ninnu paTTaabhishiktunigaa chaeyuchunnaanu.

2రాజు 9:7 కాబట్టి నా సేవకులైన ప్రవక్తలను హతము చేసినదానిని బట్టియు, యెహోవా సేవకులందరిని హతము చేసిన దానినిబట్టియు, యెజెబెలునకు ప్రతికారము చేయునట్లు నీవు నీ యజమానుడైన అహాబు సంతతివారిని హతముచేయుము.

2raaju 9:7 kaabaTTi naa saevakulaina pravaktalanu hatamu chaesinadaanini baTTiyu, yehOvaa saevakulaMdarini hatamu chaesina daaninibaTTiyu, yejebelunaku pratikaaramu chaeyunaTlu neevu nee yajamaanuDaina ahaabu saMtativaarini hatamuchaeyumu.

2రాజు 9:8 అహాబు సంతతివారందరును నశింతురు; అల్పులలోనేమి ఘనులలోనేమి అహాబు సంతతిలో ఏ పురుషుడును ఉండకుండ అందరిని నిర్మూలము చేయుము.

2raaju 9:8 ahaabu saMtativaaraMdarunu naSiMturu; alpulalOnaemi ghanulalOnaemi ahaabu saMtatilO ae purushuDunu uMDakuMDa aMdarini nirmoolamu chaeyumu.

2రాజు 9:9 నెబాతు కుమారుడైన యరొబాము కుటుంబికులను అహీయా కుమారుడైన బయెషా కుటుంబికులను నేను అప్పగించినట్లు అహాబు కుటుంబికులను నేను అప్పగించుదును.

2raaju 9:9 nebaatu kumaaruDaina yarobaamu kuTuMbikulanu aheeyaa kumaaruDaina bayeshaa kuTuMbikulanu naenu appagiMchinaTlu ahaabu kuTuMbikulanu naenu appagiMchudunu.

2రాజు 9:10 యెజెబెలు పాతిపెట్టబడక యెజ్రెయేలు భూభాగమందు కుక్కలచేత తినివేయబడును. ఆ యౌవనుడు ఈ మాటలు చెప్పి తలుపుతీసి పారిపోయెను.

2raaju 9:10 yejebelu paatipeTTabaDaka yejreyaelu bhoobhaagamaMdu kukkalachaeta tinivaeyabaDunu. aa yauvanuDu ee maaTalu cheppi taluputeesi paaripOyenu.

2రాజు 9:11 యెహూ బయలుదేరి తన యజమానుని సేవకులయొద్దకు రాగా ఒకడు ఏమి సంభవించినది? ఆ వెఱ్ఱివాడు నీయొద్దకు వచ్చిన హేతువేమని అతని నడుగగా, అతడు వానిని వాని మాటలు మీరెరిగెయున్నారని చెప్పెను.

2raaju 9:11 yehoo bayaludaeri tana yajamaanuni saevakulayoddaku raagaa okaDu aemi saMbhaviMchinadi? aa ve~r~rivaaDu neeyoddaku vachchina haetuvaemani atani naDugagaa, ataDu vaanini vaani maaTalu meererigeyunnaarani cheppenu.

2రాజు 9:12 కాబట్టి వారు అదంతయు వట్టిది; జరిగినదానిని మాకు తెలియజెప్పుమనగా అతడిట్లనెను నేను నిన్ను ఇశ్రాయేలుమీద పట్టాభిషిక్తునిగా చేయుచున్నానని యెహోవా సెలవిచ్చుచున్నాడని అతడు నాతో చెప్పెను.

2raaju 9:12 kaabaTTi vaaru adaMtayu vaTTidi; jariginadaanini maaku teliyajeppumanagaa ataDiTlanenu naenu ninnu iSraayaelumeeda paTTaabhishiktunigaa chaeyuchunnaanani yehOvaa selavichchuchunnaaDani ataDu naatO cheppenu.

2రాజు 9:13 అంతట వారు అతి వేగిరముగా తమ తమ వస్త్రములను పట్టుకొని మెట్లమీద అతనిక్రింద పరచి బాకా ఊదించి యెహూ రాజైయున్నాడని చాటించిరి.

2raaju 9:13 aMtaTa vaaru ati vaegiramugaa tama tama vastramulanu paTTukoni meTlameeda atanikriMda parachi baakaa oodiMchi yehoo raajaiyunnaaDani chaaTiMchiri.

2రాజు 9:14 ఈ ప్రకారము నింషీకి పుట్టిన యెహోషాపాతు కుమారుడైన యెహూ యెహోరాముమీద కుట్రచేసెను. అప్పుడు యెహోరాము ఇశ్రాయేలువారందరును సిరియా రాజైన హజాయేలును ఎదిరించుటకై రామోత్గిలాదు దగ్గర కావలియుండిరి.

2raaju 9:14 ee prakaaramu niMsheeki puTTina yehOshaapaatu kumaaruDaina yehoo yehOraamumeeda kuTrachaesenu. appuDu yehOraamunu iSraayaeluvaaraMdarunu siriyaa raajaina hajaayaelunu ediriMchuTakai raamOtgilaadu daggara kaavaliyuMDiri.

2రాజు 9:15 అయితే యెహోరాము సిరియా రాజైన హజాయేలుతో యుద్ధము చేయుచుండగా సిరియనులవలన తాను పొందిన గాయములను బాగు చేసికొనుటకై యెజ్రెయేలు ఊరికి తిరిగివచ్చియుండెను. అంతట యెహూ నీకనుకూలమైతే ఈ సంగతి తెలియబడకుండునట్లు ఈ పట్టణములోనుండి యెవనినైనను యెజ్రెయేలు ఊరికి తప్పించుకొని పోనియ్యకుమని ఆజ్ఞ ఇచ్చి

2raaju 9:15 ayitae yehOraamu siriyaa raajaina hajaayaelutO yuddhamu chaeyuchuMDagaa siriyanulavalana taanu poMdina gaayamulanu baagu chaesikonuTakai yejreyaelu ooriki tirigivachchiyuMDenu. aMtaTa yehoo neekanukoolamaitae ee saMgati teliyabaDakuMDunaTlu ee paTTaNamulOnuMDi yevaninainanu yejreyaelu ooriki tappiMchukoni pOniyyakumani aaj~na ichchi

2రాజు 9:16 రథము యెక్కి, యెజ్రెయేలు ఊరిలో యెహోరాము మంచము పట్టియుండగా అచ్చటికి పోయెను మరియు యూదా రాజైన అహజ్యా యెహోరామును దర్శించుటకై అచ్చటికి వచ్చియుండెను.

2raaju 9:16 rathamu yekki, yejreyaelu oorilO yehOraamu maMchamu paTTiyuMDagaa achchaTiki pOyenu mariyu yoodaa raajaina ahajyaa yehOraamunu darSiMchuTakai achchaTiki vachchiyuMDenu.

2రాజు 9:17 యెజ్రెయేలు గోపురముమీద కావలివాడు నిలిచియుండి, యెహూతో కలిసి వచ్చుచున్న సైన్యమును చూచి సైన్యమొకటి నాకు కనబడుచున్నదని తెలియజెప్పగా యెహోరాము ఒక రౌతును పిలిచి వారిని ఎదుర్కొనబోయి సమాధానముగా వచ్చుచున్నారా అని అడుగుమని చెప్పి, పంపుమని వానితో సెలవిచ్చెను.

2raaju 9:17 yejreyaelu gOpuramumeeda kaavalivaaDu nilichiyuMDi, yehootO kalisi vachchuchunna sainyamunu choochi sainyamokaTi naaku kanabaDuchunnadani teliyajeppagaa yehOraamu oka rautunu pilichi vaarini edurkonabOyi samaadhaanamugaa vachchuchunnaaraa ani aDugumani cheppi, paMpumani vaanitO selavichchenu.

2రాజు 9:18 కాబట్టి యొకడు గుఱ్ఱమెక్కి పోయి అతనిని ఎదుర్కొని సమాధానముగా వచ్చుచున్నారా? అని అడుగుమని రాజు నన్ను పంపెననగా యెహూ సమాధానముతో నీకేమి పని? నీవు నా వెనుకకు తిరిగిరమ్మని వానితో చెప్పగా ఆ కావలివాడు పంపబడినవాడు వారిని కలిసికొనెను గాని తిరిగిరాక నిలిచెనని సమాచారము తెలిపెను.

2raaju 9:18 kaabaTTi yokaDu gu~r~ramekki pOyi atanini edurkoni samaadhaanamugaa vachchuchunnaaraa? ani aDugumani raaju nannu paMpenanagaa yehoo samaadhaanamutO neekaemi pani? neevu naa venukaku tirigirammani vaanitO cheppagaa aa kaavalivaaDu paMpabaDinavaaDu vaarini kalisikonenu gaani tirigiraaka nilichenani samaachaaramu telipenu.

2రాజు 9:19 రాజు రెండవ రౌతును పంపగా వాడు వారియొద్దకు వచ్చి సమాధానముగా వచ్చుచున్నారా? అని అడుగుమని రాజు నన్ను పంపెననగా యెహూ సమధానముతో నీకేమి పని? నా వెనుకకు తిరిగి రమ్మని వానితో చెప్పెను.

2raaju 9:19 raaju reMDava rautunu paMpagaa vaaDu vaariyoddaku vachchi samaadhaanamugaa vachchuchunnaaraa? ani aDugumani raaju nannu paMpenanagaa yehoo samadhaanamutO neekaemi pani? naa venukaku tirigi rammani vaanitO cheppenu.

2రాజు 9:20 అప్పుడు కావలి వాడు వీడును వారిని కలిసికొని తిరిగిరాక నిలిచెను మరియు అతడు వెఱ్ఱి తోలడము తోలుచున్నాడు గనుక అది నింషీ కుమారుడైన యెహూ తోలడమువలెనే యున్నదనెను.

2raaju 9:20 appuDu kaavali vaaDu veeDunu vaarini kalisikoni tirigiraaka nilichenu mariyu ataDu ve~r~ri tOlaDamu tOluchunnaaDu ganuka adi niMshee kumaaruDaina yehoo tOlaDamuvalenae yunnadanenu.

2రాజు 9:21 రథము సిద్ధము చేయుమని యెహోరాము సెలవియ్యగా వారు అతని రథము సిద్ధము చేసిరి. అప్పుడు ఇశ్రాయేలు రాజైన యెహోరామును యూదా రాజైన అహజ్యాయును తమ తమ రథములనెక్కి యెహూను కలియబోయి యెజ్రెయేలీయుడైన నాబోతు భూభాగమందు అతనిని ఎదుర్కొనిరి.

2raaju 9:21 rathamu siddhamu chaeyumani yehOraamu selaviyyagaa vaaru atani rathamu siddhamu chaesiri. appuDu iSraayaelu raajaina yehOraamunu yoodaa raajaina ahajyaayunu tama tama rathamulanekki yehoonu kaliyabOyi yejreyaeleeyuDaina naabOtu bhoobhaagamaMdu atanini edurkoniri.

2రాజు 9:22 అంతట యెహోరాము యెహూను చూచి యెహూ సమాధానమా? అని అడుగగా యెహూ నీ తల్లియైన యెజెబెలు జారత్వములును చిల్లంగి తనములును ఇంత యపరిమితమైయుండగా సమాధానమెక్కడనుండి వచ్చుననెను.

2raaju 9:22 aMtaTa yehOraamu yehoonu choochi yehoo samaadhaanamaa? ani aDugagaa yehoo nee talliyaina yejebelu jaaratvamulunu chillaMgi tanamulunu iMta yaparimitamaiyuMDagaa samaadhaanamekkaDanuMDi vachchunanenu.

2రాజు 9:23 యెహోరాము రథము త్రిప్పి అహజ్యా, ద్రోహము జరుగుచున్నదని అహజ్యాతో చెప్పి పారిపోయెను.

2raaju 9:23 yehOraamu rathamu trippi ahajyaa, drOhamu jaruguchunnadani ahajyaatO cheppi paaripOyenu.

2రాజు 9:24 అప్పుడు యెహూ తన బలముకొలది విల్లు ఎక్కుపెట్టి యెహోరామును భుజములమధ్య కొట్టగా బాణము అతని గుండెగుండ దూసిపోయెను గనుక అతడు తన రథమునందే యొరిగెను.

2raaju 9:24 appuDu yehoo tana balamukoladi villu ekkupeTTi yehOraamunu bhujamulamadhya koTTagaa baaNamu atani guMDeguMDa doosipOyenu ganuka ataDu tana rathamunaMdae yorigenu.

2రాజు 9:25 కాగా యెహూ తన అధిపతియైన బిద్కరును పిలిచి యిట్లనెను అతని ఎత్తి యెజ్రెయేలీయుడైన నాబోతు భూభాగమందు పడవేయుము; మనమిద్దరమును అతని తండ్రియైన అహాబు వెనుక గుఱ్ఱములెక్కి వచ్చినప్పుడు యెహోవా అతనిమీద ఈ శిక్షమోపిన సంగతి జ్ఞాపకము చేసికొనుము.

2raaju 9:25 kaagaa yehoo tana adhipatiyaina bidkarunu pilichi yiTlanenu atani etti yejreyaeleeyuDaina naabOtu bhoobhaagamaMdu paDavaeyumu; manamiddaramunu atani taMDriyaina ahaabu venuka gu~r~ramulekki vachchinappuDu yehOvaa atanimeeda ee SikshamOpina saMgati j~naapakamu chaesikonumu.

2రాజు 9:26 అప్పుడు యెహోవా సెలవిచ్చినదేమనగా నిశ్చయముగా నాబోతు రక్తమును వాని కుమారుల రక్తమును నిన్నటి దినమున నేను చూచితిని గనుక ఈ భూభాగమందు నేను దానికి ప్రతికారము చేయుదును; ఇదే యెహోవా వాక్కు. కాబట్టి నీవు యెహోవా మాటచొప్పున అతని ఎత్తి యీ భూభాగమందు పడవేయుము అనెను.

2raaju 9:26 appuDu yehOvaa selavichchinadaemanagaa niSchayamugaa naabOtu raktamunu vaani kumaarula raktamunu ninnaTi dinamuna naenu choochitini ganuka ee bhoobhaagamaMdu naenu daaniki pratikaaramu chaeyudunu; idae yehOvaa vaakku. kaabaTTi neevu yehOvaa maaTachoppuna atani etti yee bhoobhaagamaMdu paDavaeyumu anenu.

2రాజు 9:27 యూదా రాజైన అహజ్యా జరిగినదాని చూచి వనములోని నగరి మార్గముగా పారిపోయెను; అయినను యెహూ అతని తరిమి, రథమునందు అతని హతముచేయుడని ఆజ్ఞ ఇచ్చెను గనుక వారు ఇబ్లెయాము దగ్గరనున్న గూరునకు పోవు మార్గమందు అతని కొట్టగా అతడు మెగిద్దోకు పారిపోయి అచ్చట మరణమాయెను.

2raaju 9:27 yoodaa raajaina ahajyaa jariginadaani choochi vanamulOni nagari maargamugaa paaripOyenu; ayinanu yehoo atani tarimi, rathamunaMdu atani hatamuchaeyuDani aaj~na ichchenu ganuka vaaru ibleyaamu daggaranunna goorunaku pOvu maargamaMdu atani koTTagaa ataDu megiddOku paaripOyi achchaTa maraNamaayenu.

2రాజు 9:28 అప్పుడు అతని సేవకులు అతనిని రథముమీద వేసి యెరూషలేమునకు తీసికొనిపోయి దావీదు పురమందు అతని పితరుల సమాధిలో అతని పాతిపెట్టిరి.

2raaju 9:28 appuDu atani saevakulu atanini rathamumeeda vaesi yerooshalaemunaku teesikonipOyi daaveedu puramaMdu atani pitarula samaadhilO atani paatipeTTiri.

2రాజు 9:29 అహజ్యా అహాబు కుమారుడైన యెహోరాము ఏలుబడిలో పదకొండవ సంవత్సరమందు యూదాను ఏల నారంభించెను.

2raaju 9:29 ahajyaa ahaabu kumaaruDaina yehOraamu aelubaDilO padakoMDava saMvatsaramaMdu yoodaanu aela naaraMbhiMchenu.

2రాజు 9:30 యెహూ యెజ్రెయేలు ఊరికి వచ్చిన సంగతి యెజెబెలునకు వినబడెను గనుక ఆమె తన ముఖమునకు రంగుపూసికొని శిరోభూషణములు ధరించుకొని కిటికీలోనుండి కనిపెట్టి చూచుచుండగా

2raaju 9:30 yehoo yejreyaelu ooriki vachchina saMgati yejebelunaku vinabaDenu ganuka aame tana mukhamunaku raMgupoosikoni SirObhooshaNamulu dhariMchukoni kiTikeelOnuMDi kanipeTTi choochuchuMDagaa

2రాజు 9:31 యెహూ గుమ్మముద్వారా ప్రవేశించెను. ఆమె అతనిని చూచి నీ యజమానుని చంపినవాడా, జిమీ వంటివాడా, నీవు సమాధానముగా వచ్చుచున్నావా అని అడుగగా

2raaju 9:31 yehoo gummamudvaaraa pravaeSiMchenu. aame atanini choochi nee yajamaanuni chaMpinavaaDaa, jimee vaMTivaaDaa, neevu samaadhaanamugaa vachchuchunnaavaa ani aDugagaa

2రాజు 9:32 అతడు తలయెత్తి కిటికీతట్టు చూచి నా పక్షమందున్నవారెవరని అడుగగా ఇద్దరు ముగ్గురు పరిచారకులు పైనుండి తొంగిచూచిరి.

2raaju 9:32 ataDu talayetti kiTikeetaTTu choochi naa pakshamaMdunnavaarevarani aDugagaa iddaru mugguru parichaarakulu painuMDi toMgichoochiri.

2రాజు 9:33 దీనిని క్రింద పడద్రోయుడని అతడు చెప్పగా వారు దానిని క్రిందికి పడద్రోసినందున దాని రక్తములో కొంత గోడమీదను గుఱ్ఱములమీదను చిందెను. మరియు గుఱ్ఱములచేత అతడు దానిని త్రొక్కించెను.

2raaju 9:33 deenini kriMda paDadrOyuDani ataDu cheppagaa vaaru daanini kriMdiki paDadrOsinaMduna daani raktamulO koMta gODameedanu gu~r~ramulameedanu chiMdenu. mariyu gu~r~ramulachaeta ataDu daanini trokkiMchenu.

2రాజు 9:34 అతడు లోపల ప్రవేశించి అన్నపానములు చేసిన తరువాత ఆ శాపగ్రస్తురాలు రాజకుమార్తె గనుక మీరు వెళ్లి దానిని కనుగొని పాతిపెట్టుడని ఆజ్ఞ ఇయ్యగా

2raaju 9:34 ataDu lOpala pravaeSiMchi annapaanamulu chaesina taruvaata aa Saapagrasturaalu raajakumaarte ganuka meeru veLli daanini kanugoni paatipeTTuDani aaj~na iyyagaa

2రాజు 9:35 వారు దానిని పాతిపెట్టబోయిరి; అయితే దాని కపాలమును పాదములును అరచేతులును తప్ప మరి ఏమియు కనబడలేదు.

2raaju 9:35 vaaru daanini paatipeTTabOyiri; ayitae daani kapaalamunu paadamulunu arachaetulunu tappa mari aemiyu kanabaDalaedu.

2రాజు 9:36 వారు తిరిగివచ్చి అతనితో ఆ సంగతి తెలియజెప్పగా అతడిట్లనెను ఇది యెజెబెలని యెవరును గుర్తుపట్టలేకుండ యెజ్రెయేలు భూభాగమందు కుక్కలు యెజెబెలు మాంసమును తినును.

2raaju 9:36 vaaru tirigivachchi atanitO aa saMgati teliyajeppagaa ataDiTlanenu idi yejebelani yevarunu gurtupaTTalaekuMDa yejreyaelu bhoobhaagamaMdu kukkalu yejebelu maaMsamunu tinunu.

2రాజు 9:37 యెజెబెలుయొక్క కళేబరము యెజ్రెయేలు భూభాగమందున్న పెంటవలెనుండును అని తన సేవకుడును తిష్బీయుడునగు ఏలీయాద్వారా యెహోవా సెలవిచ్చిన మాటచొప్పున యిది జరిగెను.


2raaju 9:37 yejebeluyokka kaLaebaramu yejreyaelu bhoobhaagamaMdunna peMTavalenuMDunu ani tana saevakuDunu tishbeeyuDunagu aeleeyaadvaaraa yehOvaa selavichchina maaTachoppuna yidi jarigenu.

BIBLE Nestam
*Disciples of JESUS*

# 2 raajulu

## adhyaayamu 10

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2రాజు 10:1 షోమ్రోనులో అహాబునకు డెబ్బదిమంది కుమారులుండిరి. యెహూ వెంటనే తాకీదులు వ్రాయించి షోమ్రోనులోనుండు యెజ్రెయేలు అధిపతులకును పెద్దలకును అహాబు పిల్లలను పెంచినవారికిని పంపి ఆజ్ఞ ఇచ్చినదేమనగా మీ యజమానుని కుమారులు మీయొద్ద నున్నారు;

2raaju 10:1 shOmrOnulO ahaabunaku DebbadimaMdi kumaaruluMDiri. yehoo veMTanae taakeedulu vraayiMchi shOmrOnulOnuMDu yejreyaelu adhipatulakunu peddalakunu ahaabu pillalanu peMchinavaarikini paMpi aaj~na ichchinadaemanagaa mee yajamaanuni kumaarulu meeyodda nunnaaru;

2రాజు 10:2 మరియు మీకు రథములును గుఱ్ఱములును ప్రాకారముగల పట్టణమును ఆయుధ సామగ్రియును కలవు గదా

2raaju 10:2 mariyu meeku rathamulunu gu~r~ramulunu praakaaramugala paTTaNamunu aayudha saamagriyunu kalavu gadaa

2రాజు 10:3 కాబట్టి యీ తాకీదు మీకు ముట్టినవెంటనే మీ యజమానుని కుమారులలో ఉత్తముడును తగినవాడునైన యొకని కోరుకొని, తన తండ్రి సింహాసనముమీద అతనిని ఆసీనునిగా చేసి, మీ యజమానుని కుటుంబికుల పక్షమున యుద్ధమాడుడి.

2raaju 10:3 kaabaTTi yee taakeedu meeku muTTinaveMTanae mee yajamaanuni kumaarulalO uttamuDunu taginavaaDunaina yokani kOrukoni, tana taMDri siMhaasanamumeeda atanini aaseenunigaa chaesi, mee yajamaanuni kuTuMbikula pakshamuna yuddhamaaDuDi.

2రాజు 10:4 వారు ఇది విని బహు భయపడి ఇద్దరు రాజులు అతనిముందర నిలువజాలకపోయిరే, మనమెట్లు నిలువగలమని అనుకొని

2raaju 10:4 vaaru idi vini bahu bhayapaDi iddaru raajulu atanimuMdara niluvajaalakapOyirae, manameTlu niluvagalamani anukoni

2రాజు 10:5 కుటుంబపు అధికారియు పట్టణపు అధికారియు పెద్దలును పిల్లలను పెంచినవారును కూడి యెహూకు వర్తమానము పంపి మేము నీ దాసులము; నీ సెలవు ప్రకారము సమస్తము జరిగించెదము; మేము ఎవనిని రాజుగా చేసికొనము; నీ దృష్టికి ఏది అనుకూలమో దాని చేయుమని తెలియజేసిరి.

2raaju 10:5 kuTuMbapu adhikaariyu paTTaNapu adhikaariyu peddalunu pillalanu peMchinavaarunu kooDi yehooku vartamaanamu paMpi maemu nee daasulamu; nee selavu prakaaramu samastamu jarigiMchedamu;

maemu evanini raajugaa chaesikonamu; nee dRshTiki aedi anukoolamO daani chaeyumani teliyajaesiri.

2రాజు 10:6 అప్పుడతడు రెండవ తాకీదు వ్రాయించి మీరు నా పక్షమున నుండి నా మాట వినుటకు ఒప్పుకొనినయెడల మీ యజమానుని కుమారుల తలలను తీసికొని, రేపు ఈ వేళకు యెజ్రెయేలునకు నాయొద్దకు రండని ఆజ్ఞ ఇచ్చెను. డెబ్బదిమంది రాజకుమారులును వారిని పెంచిన పట్టణపు పెద్దలయొద్ద ఉండిరి.

2raaju 10:6 appuDataDu reMDava taakeedu vraayiMchi meeru naa pakshamuna nuMDi naa maaTa vinuTaku oppukoninayeDala mee yajamaanuni kumaarula talalanu teesikoni, raepu ee vaeLaku yejreyaelunaku naayoddaku raMDani aaj~na ichchenu. DebbadimaMdi raajakumaarulunu vaarini peMchina paTTaNapu peddalayodda uMDiri.

2రాజు 10:7 కావున ఆ తాకీదు తమకు ముట్టినప్పుడు వారు డెబ్బదిమంది రాజకుమారులను పట్టుకొని చంపి, వారి తలలను గంపలలో పెట్టి, యెజ్రెయేలులోనున్న అతనియొద్దకు పంపిరి.

2raaju 10:7 kaavuna aa taakeedu tamaku muTTinappuDu vaaru DebbadimaMdi raajakumaarulanu paTTukoni chaMpi, vaari talalanu gaMpalalO peTTi, yejreyaelulOnunna ataniyoddaku paMpiri.

2రాజు 10:8 దూత అతనియొద్దకు వచ్చిరాజకుమారుల తలలు వచ్చినవని చెప్పగా అతడు ఉదయమువరకు ద్వారము బయటి స్థలమందు వాటిని రెండు కుప్పలుగా వేయించుడనెను.

2raaju 10:8 doota ataniyoddaku vachchiraajakumaarula talalu vachchinavani cheppagaa ataDu udayamuvaraku dvaaramu bayaTi sthalamaMdu vaaTini reMDu kuppalugaa vaeyiMchuDanenu.

2రాజు 10:9 ఉదయమైనప్పుడు అతడు బయటికి వచ్చి నిలిచి, జనులందరిని చూచి మీరు నిర్దోషులు, నేను నా యజమానునిమీద కుట్రచేసి అతని చంపితిని; అయితే వీరందరిని ఎవరు చంపిరి?

2raaju 10:9 udayamainappuDu ataDu bayaTiki vachchi nilichi, janulaMdarini choochi meeru nirdOshulu, naenu naa yajamaanunimeeda kuTrachaesi atani chaMpitini; ayitae veeraMdarini evaru chaMpiri?

2రాజు 10:10 అహాబు కుటుంబికులనుగూర్చి యెహోవా సెలవిచ్చిన మాటలలో ఒకటియు నెరవేరకపోదు; తన సేవకుడైన ఏలీయాద్వారా తాను సెలవిచ్చిన మాట యెహోవా నెరవేర్చెనని చెప్పెను.

2raaju 10:10 ahaabu kuTuMbikulanugoorchi yehOvaa selavichchina maaTalalO okaTiyu neravaerakapOdu; tana saevakuDaina aeleeyaadvaaraa taanu selavichchina maaTa yehOvaa neravaerchenani cheppenu.

2రాజు 10:11 ఈ ప్రకారము యెహూ యెజ్రెయేలులో అహాబు కుటుంబికులందరిని, అతని సంబంధులగు గొప్పవారినందరిని అతని బంధువులనందరిని, అతడు నియమించిన యాజకులను హతముచేసెను; అతనికి ఒకనినైనను ఉండనియ్యలేదు.

2raaju 10:11 ee prakaaramu yahoo yejreyaelulO ahaabu kuTuMbikulaMdarini, atani saMbaMdhulagu goppavaarinaMdarini atani baMdhuvulanaMdarini, ataDu niyamiMchina yaajakulanu hatamuchaesenu; ataniki okaninainanu uMDaniyyalaedu.

2రాజు 10:12 అప్పుడతడు లేచి ప్రయాణమై షోమ్రోను పట్టణమునకు పోయెను. మార్గమందు అతడు గొఱ్ఱ వెండ్రుకలు కత్తిరించు ఇంటికి వచ్చి

2raaju 10:12 appuDataDu laechi prayaaNamai shOmrOnu paTTaNamunaku pOyenu. maargamaMdu ataDu go~r~ra veMDrukalu kattiriMchu iMTiki vachchi

2రాజు 10:13 యూదా రాజైన అహజ్యా సహోదరులను ఎదుర్కొని మీరు ఎవరని వారినడుగగా వారు మేము అహజ్యా సహోదరులము; రాజకుమారులను రాణికుమారులను దర్శించుటకు వెళ్లుచున్నామని చెప్పిరి.

2raaju 10:13 yoodaa raajaina ahajyaa sahOdarulanu edurkoni meeru evarani vaarinaDugagaa vaaru maemu ahajyaa sahOdarulamu; raajakumaarulanu raaNikumaarulanu darSiMchuTaku veLluchunnaamani cheppiri.

2రాజు 10:14 వారిని సజీవులగా పట్టుకొనుడని అతడు చెప్పగా వారు వారిని సజీవులగా పట్టుకొని యొకనినైన విడువక గొఱ్ఱ వెండ్రుకలు కత్తిరించు ఇంటి గోతిదగ్గర నలువది ఇద్దరిని చంపిరి.

2raaju 10:14 vaarini sajeevulagaa paTTukonuDani ataDu cheppagaa vaaru vaarini sajeevulagaa paTTukoni yokaninaina viDuvaka go~r~ra veMDrukalu kattiriMchu iMTi gOtidaggara naluvadi iddarini chaMpiri.

2రాజు 10:15 అచ్చటినుండి అతడు పోయిన తరువాత తన్ను ఎదుర్కొన వచ్చిన రేకాబు కుమారుడైన యెహోనాదాబును కనుగొని అతనిని కుశలప్రశ్నలడిగి నీయెడల నాకున్నట్టుగా నాయెడల నీకున్నదా

అని అతనినడుగగా యెహోనాదాబు ఉన్నదనెను. ఆలాగైతే నాచేతిలో చెయ్యి వేయుమని చెప్పగా అతడు ఇతని చేతిలో చెయ్యి వేసెను. గనుక యెహూ తన రథముమీద అతనిని ఎక్కించుకొని

2raaju 10:15 achchaTinuMDi ataDu pOyina taruvaata tannu edurkona vachchina raekaabu kumaaruDaina yehOnaadaabunu kanugoni atanini kuSalapraSnalaDigi neeyeDala naakunnaTTugaa naayeDala neekunnadaa ani ataninaDugagaa yehOnaadaabu unnadanenu. aalaagaitae naachaetilO cheyyi vaeyumani cheppagaa ataDu itani chaetilO cheyyi vaesenu. ganuka yehoo tana rathamumeeda atanini ekkiMchukoni

2రాజు 10:16 యెహోవాను గూర్చి నాకు కలిగిన ఆసక్తిని చూచుటకై నాతోకూడ రమ్మనగా యెహూ రథముమీద వారతని కూర్చుండబెట్టిరి.

2raaju 10:16 yehOvaanu goorchi naaku kaligina aasaktini choochuTakai naatOkooDa rammanagaa yehoo rathamumeeda vaaratani koorchuMDabeTTiri.

2రాజు 10:17 అతడు షోమ్రోనునకు వచ్చి షోమ్రోనులో అహాబునకు శేషించియున్న వారినందరిని చంపి, ఏలీయాకు యెహోవా సెలవిచ్చిన మాట నెరవేర్చి, అహాబును నిర్మూలము చేయువరకు హతముచేయుట మానకుండెను.

2raaju 10:17 ataDu shOmrOnunaku vachchi shOmrOnulO ahaabunaku SaeshiMchiyunna vaarinaMdarini chaMpi, aeleeyaaku yehOvaa selavichchina maaTa neravaerchi, ahaabunu nirmoolamu chaeyuvaraku hatamuchaeyuTa maanakuMDenu.

2రాజు 10:18 తరువాత యెహూ జనులందరిని సమకూర్చి వారికీలాగు ఆజ్ఞ ఇచ్చెను అహాబు బయలుదేవతకు కొద్దిగానే పూజచేసెను. యెహూ అను నేను అధికముగా పూజ చేయబోవుచున్నాను,

2raaju 10:18 taruvaata yehoo janulaMdarini samakoorchi vaarikeelaagu aaj~na ichchenu ahaabu bayaludaevataku koddigaanae poojachaesenu. yehoo anu naenu adhikamugaa pooja chaeyabOvuchunnaanu,

2రాజు 10:19 కావున ఒకడైనను తప్పకుండ బయలు ప్రవక్తలనందిరిని వాని భక్తులనందరిని వారి యాజకులనందరిని నాయొద్దకు పిలువనంపించుడి; నేను బయలునకు గొప్ప బలి అర్పింపబోవుచున్నాను గనుక రానివాడెవడో వాని బ్రదుకనియ్యనని చెప్పెను. అయితే బయలునకు మ్రొక్కువారిని నాశనము చేయుటకై అతడు ఈ ప్రకారము కపటోపాయము చేసెను.

2raaju 10:19 kaavuna okaDainanu tappakuMDa bayalu pravaktalanaMdirini vaani bhaktulanaMdarini vaari yaajakulanaMdarini

naayoddaku piluvanaMpiMchuDi; naenu bayalunaku goppa bali arpiMpabOvuchunnaanu ganuka raanivaaDevaDO vaani bradukaniyyanani cheppenu. ayitae bayalunaku mrokkuvaarini naaSanamu chaeyuTakai ataDu ee prakaaramu kapaTOpaayamu chaesenu.

2రాజు 10:20 మరియు యెహూ బయలునకు పండుగ నియమింపబడినదని చాటించుడని ఆజ్ఞ ఇయ్యగా వారాలాగు చాటించిరి.

2raaju 10:20 mariyu yehoo bayalunaku paMDuga niyamiMpabaDinadani chaaTiMchuDani aaj~na iyyagaa vaaraalaagu chaaTiMchiri.

2రాజు 10:21 యెహూ ఇశ్రాయేలు దేశమంతటిలోనికి వర్తమానము పంపించగా బయలునకు మ్రొక్కు వారందరును వచ్చిరి, రానివాడు ఒకడును లేడు; వారు వచ్చి బయలు గుడిలో ప్రవేశింపగా ఎచ్చటను చోటులేకుండ బయలు గుడి ఈ తట్టునుండి ఆ తట్టువరకు నిండిపోయెను.

2raaju 10:21 yehoo iSraayaelu daeSamaMtaTilOniki vartamaanamu paMpiMchagaa bayalunaku mrokku vaaraMdarunu vachchiri, raanivaaDu okaDunu laeDu; vaaru vachchi bayalu guDilO pravaeSiMpagaa echchaTanu chOTulaekuMDa bayalu guDi ee taTTunuMDi aa taTTuvaraku niMDipOyenu.

2రాజు 10:22 అప్పుడతడు వస్త్రశాలమీద ఉన్న అధికారిని పిలిచి బయలునకు మ్రొక్కువారి కందరికి వస్త్రములు బయటికి తెప్పించుమని చెప్పగా వాడు తెప్పించెను.

2raaju 10:22 appuDataDu vastraSaalameeda unna adhikaarini pilichi bayalunaku mrokkuvaari kaMdariki vastramulu bayaTiki teppiMchumani cheppagaa vaaDu teppiMchenu.

2రాజు 10:23 యెహూయును రేకాబు కుమారుడైన యెహోనాదాబును బయలు గుడిలో ప్రవేశింపగా యెహూ యెహోవా భక్తులలో ఒకనినైనను ఇచ్చట మీయొద్దనుండనియ్యక బయలునకు మ్రొక్కువారు మాత్రమే యుండునట్లు జాగ్రత్త చేయుడని బయలునకు మ్రొక్కువారితో ఆజ్ఞ ఇచ్చెను.

2raaju 10:23 yehooyunu raekaabu kumaaruDaina yehOnaadaabunu bayalu guDilO pravaeSiMpagaa yehoo yehOvaa bhaktulalO okaninainanu ichchaTa meeyoddanuMDaniyyaka bayalunaku mrokkuvaaru maatramae yuMDunaTlu jaagratta chaeyuDani bayalunaku mrokkuvaaritO aaj~na ichchenu.

2రాజు 10:24 బలులను దహనబలులను అర్పించుటకై వారు లోపల ప్రవేశింపగా యెహూ యెనుబదిమందిని బయట కావలియుంచి నేను మీ వశముచేసినవారిలో ఒకడైన తప్పించుకొని

పోయినయెడల వాని ప్రాణమునకు బదులుగా వాని పోనిచ్చిన వాని ప్రాణము తీతునని వారితో చెప్పియుండెను.

2raaju 10:24 balulanu dahanabalulanu arpiMchuTakai vaaru lOpala pravaeSiMpagaa yehoo yenubadimaMdini bayaTa kaavaliyuMchi naenu mee vaSamuchaesinavaarilO okaDaina tappiMchukoni pOyinayeDala vaani praaNamunaku badulugaa vaani pOnichchina vaani praaNamu teetunani vaaritO cheppiyuMDenu.

2రాజు 10:25 దహనబలుల నర్పించుట సమాప్తికాగా యెహూ మీరు లోపల చొచ్చి యొకడైనను బయటికిరాకుండ వారిని చంపుడని తన కావలివారితోను అధిపతులతోను చెప్పగా వారు అందరిని హతము చేసిరి. పిమ్మట కావలివారును అధిపతులును వారిని బయటవేసి, బయలు గుడియున్న పట్టణమునకు పోయి

2raaju 10:25 dahanabalula narpiMchuTa samaaptikaagaa yehoo meeru lOpala chochchi yokaDainanu bayaTikiraakuMDa vaarini chaMpuDani tana kaavalivaaritOnu adhipatulatOnu cheppagaa vaaru aMdarini hatamu chaesiri. pimmaTa kaavalivaarunu adhipatulunu vaarini bayaTavaesi, bayalu guDiyunna paTTaNamunaku pOyi

2రాజు 10:26 బయలు గుడిలోని నిలువు విగ్రహములను బయటికి తీసికొనివచ్చి వాటిని కాల్చివేసిరి.

2raaju 10:26 bayalu guDilOni niluvu vigrahamulanu bayaTiki teesikonivachchi vaaTini kaalchivaesiri.

2రాజు 10:27 మరియు బయలు ప్రతిమను గుడిని క్రింద పడగొట్టి దానిని పెంటయిల్లుగా చేసిరి. నేటివరకు అది ఆలాగేయున్నది

2raaju 10:27 mariyu bayalu pratimanu guDini kriMda paDagoTTi daanini peMTayillugaa chaesiri. naeTivaraku adi aalaagaeyunnadi

2రాజు 10:28 ఈ ప్రకారము యెహూ బయలుదేవతను ఇశ్రాయేలువారి మధ్య నుండకుండ నాశనము చేసెను.

2raaju 10:28 ee prakaaramu yehoo bayaludaevatanu iSraayaeluvaari madhya nuMDakuMDa naaSanamu chaesenu.

2రాజు 10:29 అయితే ఇశ్రాయేలువారు పాపము చేయుటకు నెబాతు కుమారుడైన యరొబాము కారకుడైనట్లు యెహూకూడ అందుకు కారకుడై, బేతేలు దాను అను స్థలములందున్న బంగారుదూడలను అనుసరించుట మానలేదు.

2raaju 10:29 ayitae iSraayaeluvaaru paapamu chaeyuTaku nebaatu kumaaruDaina yarobaamu kaarakuDainaTlu yehookooDa aMduku kaarakuDai, baetaelu daanu anu sthalamulaMdunna baMgaarudooDalanu anusariMchuTa maanalaedu.

2రాజు 10:30 కావున యెహోవా యెహూతో నీలాగు సెలవిచ్చెను నీవు నా హృదయాలోచన యంతటిచొప్పున అహాబు కుటుంబికులకు చేసి నా దృష్టికి న్యాయమైనదాని జరిగించి బాగుగా నెరవేర్చితివి గనుక నీ కుమారులు నాల్గవ తరమువరకు ఇశ్రాయేలు రాజ్య సింహాసనముమీద ఆసీనులగుదురు.

2raaju 10:30 kaavuna yehOvaa yehootO neelaagu selavichchenu neevu naa hRdayaalOchana yaMtaTichoppuna ahaabu kuTuMbikulaku chaesi naa dRshTiki nyaayamainadaani jarigiMchi baagugaa neravaerchitivi ganuka nee kumaarulu naalgava taramuvaraku iSraayaelu raajya siMhaasanamumeeda aaseenulaguduru.

2రాజు 10:31 అయితే ఇశ్రాయేలువారు పాపము చేయుటకు కారకుడైన యరొబాము చేసిన పాపములను యెహూ యేమాత్రమును విసర్జించనివాడై ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా నియమించిన ధర్మశాస్త్రమును పూర్ణహృదయముతో అనుసరించుటకు శ్రద్ధాభక్తులు లేనివాడాయెను.

2raaju 10:31 ayitae iSraayaeluvaaru paapamu chaeyuTaku kaarakuDaina yarobaamu chaesina paapamulanu yehoo yaemaatramunu visarjiMchanivaaDai iSraayaeleeyula daevuDaina yehOvaa niyamiMchina dharmaSaastramunu poorNahRdayamutO anusariMchuTaku Sraddhaabhaktulu laenivaaDaayenu.

2రాజు 10:32 ఆ దినములలో యెహోవా ఇశ్రాయేలువారిని తగ్గించ నారంభించెను.

2raaju 10:32 aa dinamulalO yehOvaa iSraayaeluvaarini taggiMcha naaraMbhiMchenu.

2రాజు 10:33 హజాయేలు ఇశ్రాయేలు సరిహద్దులలోనున్న యొర్దాను తూర్పుదిక్కున గాదీయులకును రూబెనియులకును చేరికైన గిలాదు దేశమంతటిలోను, అర్నోను నది దగ్గరనున్న అరోయేరు మొదలుకొని మనష్షీయుల దేశములోను, అనగా గిలాదులోను బాషానులోను వారిని ఓడించెను.

2raaju 10:33 hajaayaelu iSraayaelu sarihaddulalOnunna yordaanu toorpudikkuna gaadeeyulakunu roobeniyulakunu chaerikaina gilaadu daeSamaMtaTilOnu, arnOnu nadi daggaranunna arOyaeru modalukoni manashsheeyula daeSamulOnu, anagaa gilaadulOnu baashaanulOnu vaarini ODiMchenu.

2రాజు 10:34 యెహూ చేసిన యితర కార్యములనుగూర్చియు, అతడు చేసిన దానినంతటినిగూర్చియు, అతని పరాక్రమమునుగూర్చియు ఇశ్రాయేలురాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది.

2raaju 10:34 yehoo chaesina yitara kaaryamulanugoorchiyu, ataDu chaesina daaninaMtaTinigoorchiyu, atani paraakramamunugoorchiyu iSraayaeluraajula vRttaaMtamula graMthamaMdu vraayabaDiyunnadi.

2రాజు 10:35 అంతట యెహూ తన పితరులతోకూడ నిద్రించి షోమ్రోనులో సమాధి చేయబడెను; అతని కుమారుడైన యెహోయాహాజు అతనికి మారుగా రాజాయెను.

2raaju 10:35 aMtaTa yehoo tana pitarulatOkooDa nidriMchi shOmrOnulO samaadhi chaeyabaDenu; atani kumaaruDaina yehOyaahaaju ataniki maarugaa raajaayenu.

2రాజు 10:36 షోమ్రోనులో యెహూ ఇశ్రాయేలును ఏలిన కాలము ఇరువది యెనిమిది యేండ్లు.

2raaju 10:36 shOmrOnulO yehoo iSraayaelunu aelina kaalamu iruvadi yenimidi yaeMDlu.


BIBLE Nestam

Disciples of JESUS

# 2 raajulu

## adhyaayamu 11

# English Transliteration Parallel Bible




www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2రాజు 11:1 అహజ్యా తల్లియైన అతల్యా తన కుమారుడు మృతిబొందెనని తెలిసికొని లేచి రాజకుమారులనందరిని నాశనము చేసెను.

2raaju 11:1 ahajyaa talliyaina atalyaa tana kumaaruDu mRtiboMdenani telisikoni laechi raajakumaarulanaMdarini naaSanamu chaesenu.

2రాజు 11:2 రాజైన యెహోరాము కుమార్తెయును అహజ్యాకు సహోదరియునైన యెహోషెబ అహజ్యా కుమారుడైన యోవాషును, హతమైన రాజకుమారులతో కూడ చంపబడకుండ అతని రహస్యముగా తప్పించెను గనుక వారు అతనిని అతని దాదిని పడకగదిలో అతల్యాకు మరుగుగా ఉంచియుండుటచేత అతడు చంపబడకుండెను.

2raaju 11:2 raajaina yehOraamu kumaarteyunu ahajyaaku sahOdariyunaina yehOsheba ahajyaa kumaaruDaina yOvaashunu, hatamaina raajakumaarulatO kooDa chaMpabaDakuMDa atani rahasyamugaa tappiMchenu ganuka vaaru atanini atani daadini paDakagadilO atalyaaku marugugaa uMchiyuMDuTachaeta ataDu chaMpabaDakuMDenu.

2రాజు 11:3 అతల్యా దేశమును ఏలుచుండగా ఇతడు ఆరు సంవత్సరములు యెహోవా మందిరమందు దాదితో కూడ దాచబడియుండెను.

2raaju 11:3 atalyaa daeSamunu aeluchuMDagaa itaDu aaru saMvatsaramulu yehOvaa maMdiramaMdu daaditO kooDa daachabaDiyuMDenu.

2రాజు 11:4 ఏడవ సంవత్సరమందు యెహోయాదా కావలికాయు వారిమీదను రాజదేహ సంరక్షకులమీదను ఏర్పడియున్న శతాధిపతులను పిలువనంపించి, యెహోవా మందిరములోనికి వారిని తీసికొనిపోయి, యెహోవా మందిరమందు వారిచేత ప్రమాణము చేయించి వారితో నిబంధనచేసి, వారికి ఆ రాజు కుమారుని కనుపరచి యీలాగు ఆజ్ఞాపించెను

2raaju 11:4 aeDava saMvatsaramaMdu yehOyaadaa kaavalikaayu vaarimeedanu raajadaeha saMrakshakulameedanu aerpaDiyunna Sataadhipatulanu piluvanaMpiMchi, yehOvaa maMdiramulOniki vaarini teesikonipOyi, yehOvaa maMdiramaMdu vaarichaeta pramaaNamu chaeyiMchi vaaritO nibaMdhanachaesi, vaariki aa raaju kumaaruni kanuparachi yeelaagu aaj~naapiMchenu

2రాజు 11:5 మీరు చేయవలసినదేమనగా, విశ్రాంతి దినమున లోపల ప్రవేశించు మీరు మూడు భాగములై యొక భాగము రాజమందిరమునకు కావలి కాయువారై యుండవలెను;

2raaju 11:5 meeru chaeyavalasinadaemanagaa, viSraaMti dinamuna lOpala pravaeSiMchu meeru mooDu bhaagamulai yoka bhaagamu raajamaMdiramunaku kaavali kaayuvaarai yuMDavalenu;

2రాజు 11:6 ఒక భాగము సూరు గుమ్మముదగ్గర కాపు చేయవలెను, ఒక భాగము కాపు కాయువారి వెనుకటి గుమ్మమునొద్ద ఉండవలెను, ఈ ప్రకారము మందిరమును భద్రపరచుటకై మీరు దానిని కాచుకొని యుండవలెను.

2raaju 11:6 oka bhaagamu sooru gummamudaggara kaapu chaeyavalenu, oka bhaagamu kaapu kaayuvaari venukaTi gummamunodda uMDavalenu, ee prakaaramu maMdiramunu bhadraparachuTakai meeru daanini kaachukoni yuMDavalenu.

2రాజు 11:7 మరియు విశ్రాంతిదినమున బయలుదేరు మీయందరిలో రెండు భాగములు రాజు దగ్గర యెహోవా మందిరమునకు కాపు కాయువారై యుండవలెను.

2raaju 11:7 mariyu viSraaMtidinamuna bayaludaeru meeyaMdarilO reMDu bhaagamulu raaju daggara yehOvaa maMdiramunaku kaapu kaayuvaarai yuMDavalenu.

2రాజు 11:8 మీలో ప్రతి మనిషి తన తన ఆయుధములను చేతపట్టుకొని రాజుచుట్టు కాచుకొని యుండవలెను, ఎవడైనను పంక్తులలో ప్రవేశించినయెడల వాని చంపవలెను, రాజు బయలుదేరి సంచరించునప్పుడెల్ల మీరు అతనియొద్ద ఉండవలెను.

2raaju 11:8 meelO prati manishi tana tana aayudhamulanu chaetapaTTukoni raajuchuTTu kaachukoni yuMDavalenu, evaDainanu paMktulalO pravaeSiMchinayeDala vaani chaMpavalenu, raaju bayaludaeri saMchariMchunappuDella meeru ataniyodda uMDavalenu.

2రాజు 11:9 శతాధిపతులు యాజకుడైన యెహోయాదా తమ కిచ్చిన ఆజ్ఞలన్నిటి ప్రకారము చేసిరి, ప్రతి మనిషి తన తన మనుష్యులను తీసికొని విశ్రాంతిదినమున లోపల ప్రవేశింపవలసిన వారితోను, విశ్రాంతిదినమున బయలుదేరవలసిన వారితోను కలిసి యాజకుడైన యెహోయాదాయొద్దకు వచ్చెను.

2raaju 11:9 Sataadhipatulu yaajakuDaina yehOyaadaa tama kichchina aaj~nalanniTi prakaaramu chaesiri, prati manishi tana tana manushyulanu teesikoni viSraaMtidinamuna lOpala pravaeSiMpavalasina vaaritOnu, viSraaMtidinamuna bayaludaeravalasina vaaritOnu kalisi yaajakuDaina yehOyaadaayoddaku vachchenu.

2రాజు 11:10 యాజకుడు మందిరములో ఉన్న దావీదు ఈటెలను డాళ్లను శతాధిపతులకు అప్పగింపగా

2raaju 11:10 yaajakuDu maMdiramulO unna daaveedu eeTelanu DaaLlanu Sataadhipatulaku appagiMpagaa

2రాజు 11:11 కాపు కాయు వారిలో ప్రతి మనిషి తన తన ఆయుధములను చేతపట్టుకొని బలిపీఠము చెంతను మందిరము చెంతను మందిరము కుడికొన మొదలుకొని యెడమ కొనవరకు రాజు చుట్టు నిలిచిరి.

2raaju 11:11 kaapu kaayu vaarilO prati manishi tana tana aayudhamulanu chaetapaTTukoni balipeeThamu cheMtanu maMdiramu cheMtanu maMdiramu kuDikona modalukoni yeDama konavaraku raaju chuTTu nilichiri.

2రాజు 11:12 అప్పుడు యాజకుడు రాజకుమారుని బయటకు తోడుకొనిపోయి అతని తలమీద కిరీటము పెట్టి, ధర్మశాస్త్రగ్రంథమును అతని చేతికిచ్చిన తరువాత వారు అతని పట్టాభిషిక్తునిగా చేసి చప్పట్లుకొట్టి రాజు చిరంజీవియగునుగాకని చాటించిరి.

2raaju 11:12 appuDu yaajakuDu raajakumaaruni bayaTaku tODukonipOyi atani talameeda kireeTamu peTTi, dharmaSaastragraMthamunu atani chaetikichchina taruvaata vaaru atani paTTaabhishiktunigaa chaesi chappaTlukoTTi raaju chiraMjeeviyagunugaakani chaaTiMchiri.

2రాజు 11:13 అతల్యా, కాయువారును జనులును కేకలువేయగా విని, యెహోవా మందిరమందున్న జనుల దగ్గరకు వచ్చి

2raaju 11:13 atalyaa, kaayuvaarunu janulunu kaekaluvaeyagaa vini, yehOvaa maMdiramaMdunna janula daggaraku vachchi

2రాజు 11:14 రాజు ఎప్పటి మర్యాదచొప్పున ఒక స్తంభము దగ్గర నిలుచుటయు, అధిపతులును బాకా ఊదువారును రాజునొద్ద నిలువబడుటయు, దేశపు వారందరును సంతోషించుచు శృంగధ్వని చేయుటయు చూచి తన వస్త్రములను చింపుకొని ద్రోహము ద్రోహము అని కేక వేయగా

2raaju 11:14 raaju eppaTi maryaadachoppuna oka staMbhamu daggara niluchuTayu, adhipatulunu baakaa ooduvaarunu raajunodda niluvabaDuTayu, daeSapu vaaraMdarunu saMtOshiMchuchu SRMgadhvani chaeyuTayu choochi tana vastramulanu chiMpukoni drOhamu drOhamu ani kaeka vaeyagaa

2రాజు 11:15 యాజకుడైన యెహోయాదా సైన్యములోని శతాధిపతులకు యెహోవా మందిరమందు ఆమెను చంపకూడదు, పంక్తుల బయటికి ఆమెను వెళ్లగొట్టుడి; ఆమె పక్షపువారిని ఖడ్గముచేత చంపుడని ఆజ్ఞ ఇచ్చెను గనుక

2raaju 11:15 yaajakuDaina yehOyaadaa sainyamulOni Sataadhipatulaku yehOvaa maMdiramaMdu aamenu chaMpakooDadu, paMktula bayaTiki aamenu veLlagoTTuDi; aame pakshapuvaarini khaDgamuchaeta chaMpuDani aaj~na ichchenu ganuka

2రాజు 11:16 రాజమందిరములోనికి గుఱ్ఱములు వచ్చు మార్గమున ఆమెకు దారి ఇచ్చిరి. ఆమె వెళ్లిపోగా వారు ఆమెను అక్కడ పట్టుకొని చంపిరి.

2raaju 11:16 raajamaMdiramulOniki gu~r~ramulu vachchu maargamuna aameku daari ichchiri. aame veLlipOgaa vaaru aamenu akkaDa paTTukoni chaMpiri.

2రాజు 11:17 అప్పుడు యెహోయాదా జనులు యెహోవా వారని ఆయన పేరట రాజుతోను జనులతోను నిబంధన చేయించెను, మరియు అతడు రాజుపేరట జనులతో నిబంధన చేయించెను.

2raaju 11:17 appuDu yehOyaadaa janulu yehOvaa vaarani aayana paeraTa raajutOnu janulatOnu nibaMdhana chaeyiMchenu, mariyu ataDu raajupaeraTa janulatO nibaMdhana chaeyiMchenu.

2రాజు 11:18 అప్పుడు దేశపు జనులందరును బయలు గుడికిపోయి దానిని పడగొట్టి దాని బలిపీఠములను ప్రతిమలను ఛిన్నాభిన్నములు చేసి, బయలునకు యాజకుడైన మత్తానును బలిపీఠముల ముందర చంపివేసిరి. మరియు యాజకుడైన యెహోయాదా యెహోవా మందిరమును కాచుకొనుటకు మనుష్యులను నియమించెను.

2raaju 11:18 appuDu daeSapu janulaMdarunu bayalu guDikipOyi daanini paDagoTTi daani balipeeThamulanu pratimalanu Chinnaabhinnamulu chaesi, bayalunaku yaajakuDaina mattaanunu balipeeThamula muMdara chaMpivaesiri. mariyu yaajakuDaina yehOyaadaa yehOvaa maMdiramunu kaachukonuTaku manushyulanu niyamiMchenu.

2రాజు 11:19 అతడు శతాధిపతులను అధికారులను కాపుకాయు వారిని దేశపు జనులందరిని పిలిపింపగా వారు యెహోవా మందిరములో నున్న రాజును తీసికొని, కాపుకాయువారి గుమ్మపు మార్గమున రాజనగరునకు రాగా రాజు సింహాసనముమీద ఆసీనుడాయెను.

2raaju 11:19 ataDu Sataadhipatulanu adhikaarulanu kaapukaayu vaarini daeSapu janulaMdarini pilipiMpagaa vaaru yehOvaa maMdiramulO nunna raajunu teesikoni, kaapukaayuvaari gummapu maargamuna raajanagarunaku raagaa raaju siMhaasanamumeeda aaseenuDaayenu.

2రాజు 11:20 మరియు వారు రాజనగరు దగ్గర అతల్యాను ఖడ్గముచేత చంపిన తరువాత దేశపు జనులందరును సంతోషించిరి, పట్టణమును నిమ్మళముగా ఉండెను.

2raaju 11:20 mariyu vaaru raajanagaru daggara atalyaanu khaDgamuchaeta chaMpina taruvaata daeSapu janulaMdarunu saMtOshiMchiri, paTTaNamunu nimmaLamugaa uMDenu.

2రాజు 11:21 యోవాషు ఏలనారంభించినప్పుడు అతడు ఏడేండ్లవాడు.

2raaju 11:21 yOvaashu aelanaaraMbhiMchinappuDu ataDu aeDaeMDlavaaDu.


BIBLE Nestam

*Disciples of JESUS*

# 2 raajulu

## adhyaayamu 12

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2రాజు 12:1 యెహూ యేలుబడిలో ఏడవ సంవత్సరమందు యోవాషు ఏలనారంభించి యెరూషలేములో నలువది సంవత్సరములు ఏలెను. అతని తల్లి బెయేర్షెబా సంబంధురాలైన జిబ్యా.

2raaju 12:1 yehoo yaelubaDilO aeDava saMvatsaramaMdu yOvaashu aelanaaraMbhiMchi yerooshalaemulO naluvadi saMvatsaramulu aelenu. atani talli beyaershebaa saMbaMdhuraalaina jibyaa.

2రాజు 12:2 యాజకుడైన యెహోయాదా తనకు బుద్ధినేర్పువాడైయుండు దినములన్నిటిలో యోవాషు యెహోవా దృష్టికి అనుకూలముగానే ప్రవర్తించెను.

2raaju 12:2 yaajakuDaina yehOyaadaa tanaku buddhinaerpuvaaDaiyuMDu dinamulanniTilO yOvaashu yehOvaa dRshTiki anukoolamugaanae pravartiMchenu.

2రాజు 12:3 అయితే ఉన్నత స్థలములు కొట్టివేయబడక నిలిచెను; జనులు ఇంకను ఉన్నత స్థలములందు బలులు అర్పించుచు ధూపము వేయుచు నుండిరి.

2raaju 12:3 ayitae unnata sthalamulu koTTivaeyabaDaka nilichenu; janulu iMkanu unnata sthalamulaMdu balulu arpiMchuchu dhoopamu vaeyuchu nuMDiri.

2రాజు 12:4 యోవాషు యాజకులను పిలిపించి యెహోవా మందిరములోనికి తేబడు ప్రతిష్ఠిత వస్తువుల విలువను అనగా జనసంఖ్య దాఖలా చేయబడిన జనులు తెచ్చిన ద్రవ్యమును వంతుచొప్పున ప్రతి మనిషికి నిర్ణయమైన ద్రవ్యమును, స్వేచ్ఛచేత నెవరైనను యెహోవా మందిరములోనికి తెచ్చిన ద్రవ్యమును,

2raaju 12:4 yOvaashu yaajakulanu pilipiMchi yehOvaa maMdiramulOniki taebaDu pratishThita vastuvula viluvanu anagaa janasaMkhya daakhalaa chaeyabaDina janulu techchina dravyamunu vaMtuchoppuna prati manishiki nirNayamaina dravyamunu, svaechChachaeta nevarainanu yehOvaa maMdiramulOniki techchina dravyamunu,

2రాజు 12:5 యాజకులలో ఒక్కొక్కడు తనకు నెలవైన వారియొద్ద తీసికొని, మందిరము ఎచ్చటెచ్చట శిథిలమైయున్నదో అచ్చటనెల్ల దానిని బాగుచేయింపవలెనని ఆజ్ఞ ఇచ్చెను.

2raaju 12:5 yaajakulalO okkokkaDu tanaku nelavaina vaariyodda teesikoni, maMdiramu echchaTechchaTa SithilamaiyunnadO achchaTanella daanini baaguchaeyiMpavalenani aaj~na ichchenu.

2రాజు 12:6 అయితే యోవాషు ఏలుబడిలో ఇరువది మూడవ సంవత్సరమువరకును యాజకులు మందిరము యొక్క శిథిలమైన స్థలములను బాగుచేయకయే యుండిరి గనుక

2raaju 12:6 ayitae yOvaashu aelubaDilO iruvadi mooDava saMvatsaramuvarakunu yaajakulu maMdiramu yokka Sithilamaina sthalamulanu baaguchaeyakayae yuMDiri ganuka

2రాజు 12:7 యోవాషు యాజకుడైన యెహోయాదాను మిగిలిన యాజకులను పిలిపించి మందిరములో శిథిలమైన స్థలములను మీరెందుకు బాగుచేయకపోతిరి? ఇకను మీ మీ నెలవైన వారియొద్ద ద్రవ్యము తీసికొనక, మందిరములో శిథిలమైన స్థలములను బాగుచేయుటకై మీరు అంతకుముందు తీసికొనినదాని నప్పగించుడని ఆజ్ఞ ఇచ్చి యుండెను.

2raaju 12:7 yOvaashu yaajakuDaina yehOyaadaanu migilina yaajakulanu pilipiMchi maMdiramulO Sithilamaina sthalamulanu meereMduku baaguchaeyakapOtiri? ikanu mee mee nelavaina vaariyodda dravyamu teesikonaka, maMdiramulO Sithilamaina sthalamulanu baaguchaeyuTakai meeru aMtakumuMdu teesikoninadaani nappagiMchuDani aaj~na ichchi yuMDenu.

2రాజు 12:8 కాబట్టి యాజకులు మందిరములో శిథిలమైన స్థలములను బాగుచేయుట మా వశము లేదుగనుక జనులయొద్ద ద్రవ్యము ఇక తీసికొనమని చెప్పిరి.

2raaju 12:8 kaabaTTi yaajakulu maMdiramulO Sithilamaina sthalamulanu baaguchaeyuTa maa vaSamu laeduganuka janulayodda dravyamu ika teesikonamani cheppiri.

2రాజు 12:9 అంతట యాజకుడైన యెహోయాదా ఒక పెట్టెను తెచ్చి దాని మూతకు బెజ్జము చేసి, బలిపీఠము దగ్గరగా యెహోవా మందిరములో ప్రవేశించు వారి కుడిపార్శ్వమందు దాని నుంచగా ద్వారము కాయు యాజకులు యెహోవా మందిరములోనికి వచ్చిన ద్రవ్యమంతయు అందులో వేసిరి.

2raaju 12:9 aMtaTa yaajakuDaina yehOyaadaa oka peTTenu techchi daani mootaku bejjamu chaesi, balipeeThamu daggaragaa yehOvaa maMdiramulO pravaeSiMchu vaari kuDipaarSvamaMdu daani nuMchagaa dvaaramu kaayu yaajakulu yehOvaa maMdiramulOniki vachchina dravyamaMtayu aMdulO vaesiri.

2రాజు 12:10 పెట్టెలో ద్రవ్యము విస్తారముగా ఉన్నదని వారు తెలియజేయగా రాజుయొక్క ప్రధాన మంత్రియును ప్రధాన యాజకుడును వచ్చి, యెహోవా మందిరమందు దొరికిన ద్రవ్యము లెక్కచూచి సంచులలో ఉంచిరి.

2raaju 12:10 peTTelO dravyamu vistaaramugaa unnadani vaaru teliyajaeyagaa raajuyokka pradhaana maMtriyunu pradhaana yaajakuDunu vachchi, yehOvaa maMdiramaMdu dorikina dravyamu lekkachoochi saMchulalO uMchiri.

2రాజు 12:11 తరువాత వారు ఆ ద్రవ్యమును తూచి యెహోవా మందిరపు కాపరులకు, అనగా పనిచేయించు వారికప్పగించిరి; వీరు యెహోవా మందిరమందు పనిచేసిన కంసాలులకును శిల్పకారులకును కాసెపని వారికిని రాతిపని వారికిని

2raaju 12:11 taruvaata vaaru aa dravyamunu toochi yehOvaa maMdirapu kaaparulaku, anagaa panichaeyiMchu vaarikappagiMchiri; veeru yehOvaa maMdiramaMdu panichaesina kaMsaalulakunu Silpakaarulakunu kaasepani vaarikini raatipani vaarikini

2రాజు 12:12 యెహోవా మందిరమందు శిథిలమైన స్థలములను బాగుచేయుటకు మ్రానులనేమి చెక్కబడిన రాళ్లనేమి కొనుటకును, మందిరము బాగుచేయుటలో అయిన ఖర్చు అంతటికిని, ఆ ద్రవ్యము ఇచ్చుచు వచ్చిరి.

2raaju 12:12 yehOvaa maMdiramaMdu Sithilamaina sthalamulanu baaguchaeyuTaku mraanulanaemi chekkabaDina raaLlanaemi konuTakunu, maMdiramu baaguchaeyuTalO ayina kharchu aMtaTikini, aa dravyamu ichchuchu vachchiri.

2రాజు 12:13 యెహోవా మందిరమునకు వెండి పాత్రలైనను, కత్తెరలైనను, గిన్నెలైనను, బాకాలైనను, బంగారు పాత్రలైనను, వెండిపాత్రలైనను చేయబడలేదు గాని

2raaju 12:13 yehOvaa maMdiramunaku veMDi paatralainanu, katteralainanu, ginnelainanu, baakaalainanu, baMgaaru paatralainanu, veMDipaatralainanu chaeyabaDalaedu gaani

2రాజు 12:14 మరమ్మతు పనిచేయువారికి మాత్రము ఆ ద్రవ్యము ఇచ్చి యెహోవా మందిరమును మరల బాగుచేయించిరి.

2raaju 12:14 marammatu panichaeyuvaariki maatramu aa dravyamu ichchi yehOvaa maMdiramunu marala baaguchaeyiMchiri.

2రాజు 12:15 మరియు పనివారికిచ్చుటకై ఆ ద్రవ్యము అప్పగింత పెట్టుకొనినవారు నమ్మకస్థులని వారిచేత లెక్క అడుగలేదు.

2raaju 12:15 mariyu panivaarikichchuTakai aa dravyamu appagiMta peTTukoninavaaru nammakasthulani vaarichaeta lekka aDugalaedu.

2రాజు 12:16 అపరాధ పరిహారార్థ బలులవలనను పాప పరిహారార్థ బలులవలనను దొరికిన సొమ్ము యెహోవా మందిరములోనికి తేబడలేదు, అది యాజకులదాయెను.

2raaju 12:16 aparaadha parihaaraartha balulavalananu paapa parihaaraartha balulavalananu dorikina sommu yehOvaa maMdiramulOniki taebaDalaedu, adi yaajakuladaayenu.

2రాజు 12:17 అంతట సిరియా రాజైన హజాయేలు గాతు పట్టణముమీదికి పోయి యుద్ధముచేసి దాని పట్టుకొనిన తరువాత అతడు యెరూషలేముమీదికి రాదలచియుండగా

2raaju 12:17 aMtaTa siriyaa raajaina hajaayaelu gaatu paTTaNamumeediki pOyi yuddhamuchaesi daani paTTukonina taruvaata ataDu yerooshalaemumeediki raadalachiyuMDagaa

2రాజు 12:18 యూదా రాజైన యోవాషు తన పితరులైన యెహోషాపాతు యెహోరాము అహజ్యా అను యూదా రాజులు ప్రతిష్ఠించిన వస్తువులన్నిటిని, తాను ప్రతిష్ఠించిన వస్తువులను, యెహోవా మందిరములోను రాజనగరులోనున్న పదార్థములలోను కనబడిన బంగారమంతయు తీసికొని సిరియా రాజైన హజాయేలునకు పంపగా అతడు యెరూషలేమునొద్దనుండి తిరిగిపోయెను.

2raaju 12:18 yoodaa raajaina yOvaashu tana pitarulaina yehOshaapaatu yehOraamu ahajyaa anu yoodaa raajulu pratishThiMchina vastuvulanniTini, taanu pratishThiMchina vastuvulanu, yehOvaa maMdiramulOnu raajanagarulOnunna padaarthamulalOnu kanabaDina baMgaaramaMtayu teesikoni siriyaa raajaina hajaayaelunaku paMpagaa ataDu yerooshalaemunoddanuMDi tirigipOyenu.

2రాజు 12:19 యోవాషు చేసిన యితర కార్యములనుగూర్చియు అతడు చేసిన దానినంతటినిగూర్చియు యూదారాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది.

2raaju 12:19 yOvaashu chaesina yitara kaaryamulanugoorchiyu ataDu chaesina daaninaMtaTinigoorchiyu yoodaaraajula vRttaaMtamula graMthamaMdu vraayabaDiyunnadi.

2రాజు 12:20 అతని సేవకులు లేచి కుట్రచేసి సిల్లా అను చోటకి పోవు మార్గమందున్న మిల్లో అను నగరునందు యోవాషును చంపిరి.

2raaju 12:20 atani saevakulu laechi kuTrachaesi sillaa anu chOTaki pOvu maargamaMdunna millO anu nagarunaMdu yOvaashunu chaMpiri.

2రాజు 12:21 ఎట్లనగా షిమాతు కుమారుడైన యోజాకారు షోమేరు కుమారుడైన యెహోజాబాదు అను అతని సేవకులును అతనిమీద పడగా అతడు మరణమాయెను. జనులు దావీదు పురమందు అతని పితరుల సమాధిలో అతనిని పాతిపెట్టిరి; అతని కుమారుడైన అహజ్యా అతనికి మారుగా రాజాయెను.


2raaju 12:21 eTlanagaa shimaatu kumaaruDaina yOjaakaaru shOmaeru kumaaruDaina yehOjaabaadu anu atani saevakulunu atanimeeda paDagaa ataDu maraNamaayenu. janulu daaveedu puramaMdu atani pitarula samaadhilO atanini paatipeTTiri; atani kumaaruDaina ahajyaa ataniki maarugaa raajaayenu.

BIBLE Nestam
Disciples of JESUS

# 2 raajulu

## adhyaayamu 13

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2రాజు 13:1 యూదారాజైన అహజ్యా కుమారుడైన యోవాషు ఏలుబడిలో ఇరువది మూడవ సంవత్సరమందు యెహూ కుమారుడైన యెహోయాహాజు షోమ్రోనులో ఇశ్రాయేలును ఏలనారంభించి పదునైదు సంవత్సరములు ఏలెను.

2raaju 13:1 yoodaaraajaina ahajyaa kumaaruDaina yOvaashu aelubaDilO iruvadi mooDava saMvatsaramaMdu yehoo kumaaruDaina yehOyaahaaju shOmrOnulO iSraayaelunu aelanaaraMbhiMchi padunaidu saMvatsaramulu aelenu.

2రాజు 13:2 ఇతడు ఇశ్రాయేలువారు పాపముచేయుటకు కారకుడగు నెబాతు కుమారుడైన యరొబాము పాపములను విడువక అనుసరించుచు యెహోవా దృష్టికి చెడుతనము జరిగించెను.

2raaju 13:2 itaDu iSraayaeluvaaru paapamuchaeyuTaku kaarakuDagu nebaatu kumaaruDaina yarobaamu paapamulanu viDuvaka anusariMchuchu yehOvaa dRshTiki cheDutanamu jarigiMchenu.

2రాజు 13:3 కాబట్టి యెహోవా కోపము ఇశ్రాయేలువారిమీద రగులుకొనగా ఆయన సిరియా రాజైన హజాయేలు దినములన్నిటను హజాయేలు కుమారుడైన బెన్హదదు దినములన్నిటను ఇశ్రాయేలువారిని వారికప్పగించెను.

2raaju 13:3 kaabaTTi yehOvaa kOpamu iSraayaeluvaarimeeda ragulukonagaa aayana siriyaa raajaina hajaayaelu dinamulanniTanu hajaayaelu kumaaruDaina benhadadu dinamulanniTanu iSraayaeluvaarini vaarikappagiMchenu.

2రాజు 13:4 అయితే యెహోయాహాజు యెహోవాను వేడుకొనగా యెహోవా సిరియా రాజుచేత బాధనొందిన ఇశ్రాయేలువారిని కనికరించి అతని మనవి నంగీకరించెను.

2raaju 13:4 ayitae yehOyaahaaju yehOvaanu vaeDukonagaa yehOvaa siriyaa raajuchaeta baadhanoMdina iSraayaeluvaarini kanikariMchi atani manavi naMgeekariMchenu.

2రాజు 13:5 కావున యెహోవా ఇశ్రాయేలువారికి ఒక రక్షకుని అనుగ్రహింపగా అతనిచేత ఇశ్రాయేలువారు సిరియనుల వశములోనుండి తప్పించుకొని మునుపటివలె స్వస్థానములలో కాపురముండిరి.

2raaju 13:5 kaavuna yehOvaa iSraayaeluvaariki oka rakshakuni anugrahiMpagaa atanichaeta iSraayaeluvaaru siriyanula vaSamulOnuMDi tappiMchukoni munupaTivale svasthaanamulalO kaapuramuMDiri.

2రాజు 13:6 అయినను ఇశ్రాయేలువారు పాపము చేయుటకు కారకుడగు యరొబాము కుటుంబికులు చేసిన పాపములను వారు విడువక వాటిననుసరించుచు వచ్చిరి. మరియు ఆ దేవతాస్తంభమును షోమ్రోనులో నిలిచియుండెను.

2raaju 13:6 ayinanu iSraayaeluvaaru paapamu chaeyuTaku kaarakuDagu yarobaamu kuTuMbikulu chaesina paapamulanu vaaru viDuvaka vaaTinanusariMchuchu vachchiri. mariyu aa daevataastaMbhamunu shOmrOnulO nilichiyuMDenu.

2రాజు 13:7 రౌతులలో ఏబదిమందియు రథములలో పదియు కాల్బలములో పదివేలమందియు మాత్రమే యెహోయాహాజు దగ్గర ఉండిరి; మిగిలినవారిని సిరియా రాజు దుళ్లకొట్టిన ధూళివలె నాశనము చేసియుండెను.

2raaju 13:7 rautulalO aebadimaMdiyu rathamulalO padiyu kaalbalamulO padivaelamaMdiyu maatramae yehOyaahaaju daggara uMDiri; migilinavaarini siriyaa raaju duLlakoTTina dhooLivale naaSanamu chaesiyuMDenu.

2రాజు 13:8 యెహోయాహాజు చేసిన యితర కార్యములనుగూర్చియు, అతడు చేసినదాని నంతటినిగూర్చియు, అతని పరాక్రమమునుగూర్చియు ఇశ్రాయేలురాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది.

2raaju 13:8 yehOyaahaaju chaesina yitara kaaryamulanugoorchiyu, ataDu chaesinadaani naMtaTinigoorchiyu, atani paraakramamunugoorchiyu iSraayaeluraajula vRttaaMtamula graMthamaMdu vraayabaDiyunnadi.

2రాజు 13:9 యెహోయాహాజు తన పితరులతోకూడ నిద్రించి షోమ్రోనులో పాతిపెట్టబడెను; అతని కుమారుడైన యెహోయాషు అతనికి మారుగా రాజాయెను.

2raaju 13:9 yehOyaahaaju tana pitarulatOkooDa nidriMchi shOmrOnulO paatipeTTabaDenu; atani kumaaruDaina yehOyaashu ataniki maarugaa raajaayenu.

2రాజు 13:10 యూదారాజైన యోవాషు ఏలుబడిలో ముప్పది యేడవ సంవత్సరమందు యెహోయాహాజు కుమారుడైన యెహోయాషు షోమ్రోనులో ఇశ్రాయేలును ఏలనారంభించి పదునారు సంవత్సరములు ఏలెను.

2raaju 13:10 yoodaaraajaina yOvaashu aelubaDilO muppadi yaeDava saMvatsaramaMdu yehOyaahaaju kumaaruDaina yehOyaashu

shOmrOnulO iSraayaelunu aelanaaraMbhiMchi padunaaru saMvatsaramulu aelenu.

2రాజు 13:11 ఇతడును ఇశ్రాయేలువారు పాపము చేయుటకు కారకుడగు నెబాతు కుమారుడైన యరొబాము చేసిన పాపములను విడువక వాటిననుసరించుచు యెహోవా దృష్టికి చెడుతనము జరిగించెను.

2raaju 13:11 itaDunu iSraayaeluvaaru paapamu chaeyuTaku kaarakuDagu nebaatu kumaaruDaina yarobaamu chaesina paapamulanu viDuvaka vaaTinanusariMchuchu yehOvaa dRshTiki cheDutanamu jarigiMchenu.

2రాజు 13:12 యెహోయాషు చేసిన యితర కార్యములనుగూర్చియు, అతడు చేసినదాని అంతటినిగూర్చియు, యూదారాజైన అమజ్యాతో యుద్ధము చేయునప్పుడు అతడు కనుపరచిన పరాక్రమమునుగూర్చియు ఇశ్రాయేలు రాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది.

2raaju 13:12 yehOyaashu chaesina yitara kaaryamulanugoorchiyu, ataDu chaesinadaani aMtaTinigoorchiyu, yoodaaraajaina amajyaatO yuddhamu chaeyunappuDu ataDu kanuparachina paraakramamunugoorchiyu iSraayaelu raajula vRttaaMtamula graMthamaMdu vraayabaDiyunnadi.

2రాజు 13:13 యెహోయాషు తన పితరులతో కూడ నిద్రించిన తరువాత యరొబాము అతని సింహాసనముమీద ఆసీనుడాయెను; యెహోయాషు షోమ్రోనులో ఇశ్రాయేలు రాజుల సమాధియందు పాతిపెట్టబడెను.

2raaju 13:13 yehOyaashu tana pitarulatO kooDa nidriMchina taruvaata yarobaamu atani siMhaasanamumeeda aaseenuDaayenu; yehOyaashu shOmrOnulO iSraayaelu raajula samaadhiyaMdu paatipeTTabaDenu.

2రాజు 13:14 అంతట ఎలీషా మరణకరమైన రోగముచేత పీడితుడైయుండగా ఇశ్రాయేలు రాజైన యెహోయాషు అతనియొద్దకు వచ్చి అతని చూచి కన్నీరు విడుచుచు నా తండ్రీ నా తండ్రీ, ఇశ్రాయేలువారికి రథమును రౌతులును నీవే అని యేడ్చెను.

2raaju 13:14 aMtaTa eleeshaa maraNakaramaina rOgamuchaeta peeDituDaiyuMDagaa iSraayaelu raajaina yehOyaashu ataniyoddaku vachchi atani choochi kanneeru viDuchuchu naa taMDree naa taMDree, iSraayaeluvaariki rathamunu rautulunu neevae ani yaeDchenu.

2రాజు 13:15 అందుకు ఎలీషా నీవు వింటిని బాణములను తీసికొమ్మని అతనితో చెప్పగా అతడు వింటిని బాణములను తీసికొనెను.

2raaju 13:15 aMduku eleeshaa neevu viMTini baaNamulanu teesikommani atanitO cheppagaa ataDu viMTini baaNamulanu teesikonenu.

2రాజు 13:16 నీ చెయ్యి వింటిమీద ఉంచుమని అతడు ఇశ్రాయేలు రాజుతో చెప్పగా అతడు తన చెయ్యి వింటిమీద ఉంచినప్పుడు ఎలీషా తన చేతులను రాజు చేతులమీద వేసి

2raaju 13:16 nee cheyyi viMTimeeda uMchumani ataDu iSraayaelu raajutO cheppagaa ataDu tana cheyyi viMTimeeda uMchinappuDu eleeshaa tana chaetulanu raaju chaetulameeda vaesi

2రాజు 13:17 తూర్పువైపున నున్న కిటికీని విప్పుమని చెప్పగా అతడు విప్పెను. అప్పుడు ఎలీషా బాణము వేయుమని చెప్పగా అతడు బాణము వేసెను అతడు ఇది యెహోవా రక్షణ బాణము, సిరియనులచేతిలోనుండి మిమ్మును రక్షించు బాణము; సిరియనులు నాశనమగునట్లు నీవు అఫెకులో వారిని హతము చేయుదువని చెప్పి,

2raaju 13:17 toorpuvaipuna nunna kiTikeeni vippumani cheppagaa ataDu vippenu. appuDu eleeshaa baaNamu vaeyumani cheppagaa ataDu baaNamu vaesenu ataDu idi yehOvaa rakshaNa baaNamu, siriyanulachaetilOnuMDi mimmunu rakshiMchu baaNamu; siriyanulu naaSanamagunaTlu neevu aphekulO vaarini hatamu chaeyuduvani cheppi,

2రాజు 13:18 బాణములను పట్టుకొమ్మనగా అతడు పట్టుకొనెను. అంతట అతడు ఇశ్రాయేలు రాజుతో నేలను కొట్టుమనినప్పుడు అతడు ముమ్మారు కొట్టి మానెను.

2raaju 13:18 baaNamulanu paTTukommanagaa ataDu paTTukonenu. aMtaTa ataDu iSraayaelu raajutO naelanu koTTumaninappuDu ataDu mummaaru koTTi maanenu.

2రాజు 13:19 అందు నిమిత్తము దైవజనుడు అతనిమీద కోపగించి నీవు అయిదు మారులైన ఆరు మారులైన కొట్టినయెడల సిరియనులు నాశనమగువరకు నీవు వారిని హతము చేసియుందువు; అయితే ఇప్పుడు ముమ్మారు మాత్రమే సిరియనులను ఓడించెదవని చెప్పెను.

2raaju 13:19 aMdu nimittamu daivajanuDu atanimeeda kOpagiMchi neevu ayidu maarulaina aaru maarulaina koTTinayeDala siriyanulu naaSanamaguvaraku neevu vaarini hatamu chaesiyuMduvu; ayitae ippuDu mummaaru maatramae siriyanulanu ODiMchedavani cheppenu.

2రాజు 13:20 తరువాత ఎలీషా మృతిపొందగా వారు అతనిని సమాధిలో ఉంచిరి. ఒక సంవత్సరము గడచిన తరువాత మోయాబీయుల సైన్యము దేశముమీదికి వచ్చినప్పుడు

2raaju 13:20 taruvaata eleeshaa mRtipoMdagaa vaaru atanini samaadhilO uMchiri. oka saMvatsaramu gaDachina taruvaata mOyaabeeyula sainyamu daeSamumeediki vachchinappuDu

2రాజు 13:21 కొందరు ఒక శవమును పాతిపెట్టుచు సైన్యమునకు భయపడి ఆ శవమును ఎలీషాయొక్క సమాధిలో ఉంచగా దింపిన ఆ శవము ఎలీషా శల్యములకు తగిలినప్పుడు అది తిరిగి బ్రతికి కాళ్లుమోపి నిలిచెను.

2raaju 13:21 koMdaru oka Savamunu paatipeTTuchu sainyamunaku bhayapaDi aa Savamunu eleeshaayokka samaadhilO uMchagaa diMpina aa Savamu eleeshaa Salyamulaku tagilinappuDu adi tirigi bratiki kaaLlumOpi nilichenu.

2రాజు 13:22 యెహోయాహాజు దినములన్నియు సిరియా రాజైన హజాయేలు ఇశ్రాయేలువారిని బాధపెట్టెను.

2raaju 13:22 yehOyaahaaju dinamulanniyu siriyaa raajaina hajaayaelu iSraayaeluvaarini baadhapeTTenu.

2రాజు 13:23 గాని యెహోవా వారిమీద జాలిపడి వారియందు దయయుంచి, అబ్రాహాము ఇస్సాకు యాకోబులతో తాను చేసియున్న నిబంధననుబట్టి వారియందు లక్ష్యము నిలిపి, వారిని నాశము చేయనొల్లక యిప్పటికిని తన సముఖములోనుండి వారిని వెళ్లగొట్టకయుండెను.

2raaju 13:23 gaani yehOvaa vaarimeeda jaalipaDi vaariyaMdu dayayuMchi, abraahaamu issaaku yaakObulatO taanu chaesiyunna nibaMdhananubaTTi vaariyaMdu lakshyamu nilipi, vaarini naaSamu chaeyanollaka yippaTikini tana samukhamulOnuMDi vaarini veLlagoTTakayuMDenu.

2రాజు 13:24 సిరియా రాజైన హజాయేలు మరణము కాగా అతని కుమారుడైన బెన్హదదు అతనికి మారుగా రాజాయెను.

2raaju 13:24 siriyaa raajaina hajaayaelu maraNamu kaagaa atani kumaaruDaina benhadadu ataniki maarugaa raajaayenu.

2రాజు 13:25 అంతట యెహోయాహాజు కుమారుడైన యెహోయాషు హజాయేలు కుమారుడైన బెన్హదదు తన తండ్రియైన యెహోయాహాజు చేతిలోనుండి యుద్ధమందు పట్టుకొనిన పట్టణములను మరల తీసికొనెను. యెహోయాషు అతని ముమ్మారు జయించి ఇశ్రాయేలు పట్టణములను మరల వశపరచుకొనెను.

2raaju 13:25 aMtaTa yehOyaahaaju kumaaruDaina yehOyaashu hajaayaelu kumaaruDaina benhadadu tana taMDriyaina yehOyaahaaju chaetilOnuMDi yuddhamaMdu paTTukonina paTTaNamulanu marala teesikonenu. yehOyaashu atani mummaaru jayiMchi iSraayaelu paTTaNamulanu marala vaSaparachukonenu.


BIBLE Nestam

Disciples of JESUS

# 2 raajulu

## adhyaayamu 14

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2రాజు 14:1 ఇశ్రాయేలు రాజును యెహోయాహాజు కుమారుడునైన యెహోయాషు ఏలుబడిలో రెండవ సంవత్సరమందు యూదా రాజును యోవాషు కుమారుడునైన అమజ్యా రాజాయెను.

2raaju 14:1 iSraayaelu raajunu yehOyaahaaju kumaaruDunaina yehOyaashu aelubaDilO reMDava saMvatsaramaMdu yoodaa raajunu yOvaashu kumaaruDunaina amajyaa raajaayenu.

2రాజు 14:2 అతడు ఏలనారంభించినప్పుడు ఇరువది యయిదేండ్లవాడై యెరూషలేమునందు ఇరువదితొమ్మిది సంవత్సరములు ఏలెను; అతని తల్లి యెరూషలేము కాపురస్థురాలైన యెహోయద్దాను.

2raaju 14:2 ataDu aelanaaraMbhiMchinappuDu iruvadi yayidaeMDlavaaDai yerooshalaemunaMdu iruvaditommidi saMvatsaramulu aelenu; atani talli yerooshalaemu kaapurasthuraalaina yehOyaddaanu.

2రాజు 14:3 ఇతడు తన పితరుడైన దావీదు చేసినట్టు చేయకపోయినను, యెహోవా దృష్టికి నీతిగలవాడై తన తండ్రియైన యోవాషు చేసిన ప్రకారము చేసెను.

2raaju 14:3 itaDu tana pitaruDaina daaveedu chaesinaTTu chaeyakapOyinanu, yehOvaa dRshTiki neetigalavaaDai tana taMDriyaina yOvaashu chaesina prakaaramu chaesenu.

2రాజు 14:4 అయితే అతడు ఉన్నత స్థలములను కొట్టివేయలేదు; జనులు ఇంకను ఉన్నత స్థలములలో బలులనర్పించుచు ధూపము వేయుచునుండిరి.

2raaju 14:4 ayitae ataDu unnata sthalamulanu koTTivaeyalaedu; janulu iMkanu unnata sthalamulalO balulanarpiMchuchu dhoopamu vaeyuchunuMDiri.

2రాజు 14:5 రాజ్యమందు తాను స్థాపింపబడిన తరువాత రాజగు తన తండ్రిని చంపిన తన సేవకులను అతడు హతము చేయించెను.

2raaju 14:5 raajyamaMdu taanu sthaapiMpabaDina taruvaata raajagu tana taMDrini chaMpina tana saevakulanu ataDu hatamu chaeyiMchenu.

2రాజు 14:6 అయితే కుమారుల దోషమునుబట్టి తండ్రులకు మరణశిక్ష విధింపకూడదు, తండ్రుల దోషమునుబట్టి కుమారులకు మరణశిక్ష విధింపకూడదు. ఎవని పాపము నిమిత్తము వాడే మరణశిక్ష నొందును, అని మోషే వ్రాసియిచ్చిన ధర్మశాస్త్రమందు యెహోవా యిచ్చిన ఆజ్ఞనుబట్టి ఆ నరహంతకుల పిల్లలను అతడు హతము చేయలేదు.

2raaju 14:6 ayitae kumaarula dOshamunubaTTi taMDrulaku maraNaSiksha vidhiMpakooDadu, taMDrula dOshamunubaTTi kumaarulaku maraNaSiksha vidhiMpakooDadu. evani paapamu nimittamu vaaDae maraNaSiksha noMdunu, ani mOshae vraasiyichchina dharmaSaastramaMdu yehOvaa yichchina aaj~nanubaTTi aa narahaMtakula pillalanu ataDu hatamu chaeyalaedu.

2రాజు 14:7 మరియు ఉప్పులోయలో అతడు యుద్ధముచేసి ఎదోమీయులలో పదివేలమందిని హతముచేసి, సెల అను పట్టణమును పట్టుకొని దానికి యొక్తయేలని పేరు పెట్టెను; నేటివరకు దానికి అదే పేరు.

2raaju 14:7 mariyu uppulOyalO ataDu yuddhamuchaesi edOmeeyulalO padivaelamaMdini hatamuchaesi, sela anu paTTaNamunu paTTukoni daaniki yoktayaelani paeru peTTenu; naeTivaraku daaniki adae paeru.

2రాజు 14:8 అంతట అమజ్యా ఇశ్రాయేలురాజైన యెహూకు పుట్టిన యెహోయాహాజు కుమారుడైన యెహోయాషు నొద్దకు దూతలను పంపి మనము ఒకరినొకరము దర్శించునట్లు నన్ను కలియరమ్మని వర్తమానము చేయగా

2raaju 14:8 aMtaTa amajyaa iSraayaeluraajaina yehooku puTTina yehOyaahaaju kumaaruDaina yehOyaashu noddaku dootalanu paMpi manamu okarinokaramu darSiMchunaTlu nannu kaliyarammani vartamaanamu chaeyagaa

2రాజు 14:9 ఇశ్రాయేలు రాజైన యెహోయాషు యూదా రాజైన అమజ్యాకు ఈలాగు వర్తమానము పంపెను లెబానోనులోనున్న ముండ్ల చెట్టొకటి నీ కుమార్తెను నా కుమారునికిమ్మని లెబానోనులోనున్న దేవదారు వృక్షమునకు వర్తమానము పంపగా, లెబానోనులోనున్న దుష్టమృగము వచ్చి ఆ ముండ్లచెట్టును త్రొక్కివేసెను.

2raaju 14:9 iSraayaelu raajaina yehOyaashu yoodaa raajaina amajyaaku eelaagu vartamaanamu paMpenu lebaanOnulOnunna muMDla cheTTokaTi nee kumaartenu naa kumaarunikimmani lebaanOnulOnunna daevadaaru vRkshamunaku vartamaanamu paMpagaa, lebaanOnulOnunna dushTamRgamu vachchi aa muMDlacheTTunu trokkivaesenu.

2రాజు 14:10 నీవు ఎదోమీయులను హతము చేసినందున నీ హృదయమందు నీవు అతిశయపడుచున్నావు సరే; యిప్పుడు నీ నగరునందు నీవుండి నీకున్న ఘనతనుబట్టి నీవు

అతిశయపడుము. నీవు మాత్రము గాక నీతోకూడ యూదావారును కూలునట్లుగా నీవెందుకు అపాయములో దిగుదువని చెప్పినను

2raaju 14:10 neevu edOmeeyulanu hatamu chaesinaMduna nee hRdayamaMdu neevu atiSayapaDuchunnaavu sarae; yippuDu nee nagarunaMdu neevuMDi neekunna ghanatanubaTTi neevu atiSayapaDumu. neevu maatramu gaaka neetokooDa yoodaavaarunu koolunaTlugaa neeveMduku apaayamulO diguduvani cheppinanu

2రాజు 14:11 అమజ్యా విననొల్లనందున ఇశ్రాయేలు రాజైన యెహోయాషు బయలుదేరి, యూదా సంబంధమైన బేత్షెమెషు పట్టణముదగ్గర తానును యూదా రాజైన అమజ్యాయు కలిసికొనగా

2raaju 14:11 amajyaa vinanollanaMduna iSraayaelu raajaina yehOyaashu bayaludaeri, yoodaa saMbaMdhamaina baetshemeshu paTTaNamudaggara taanunu yoodaa raajaina amajyaayu kalisikonagaa

2రాజు 14:12 యూదావారు ఇశ్రాయేలువారి యెదుట నిలువలేక అపజయమొంది అందరును తమ తమ గుడారములకు పారిపోయిరి.

2raaju 14:12 yoodaavaaru iSraayaeluvaari yeduTa niluvalaeka apajayamoMdi aMdarunu tama tama guDaaramulaku paaripOyiri.

2రాజు 14:13 మరియు ఇశ్రాయేలు రాజైన యెహోయాషు అహజ్యాకు పుట్టిన యోవాషు కుమారుడైన అమజ్యా అను యూదా రాజును బేత్షెమెషు దగ్గర పట్టుకొని యెరూషలేమునకు వచ్చి, ఎఫ్రాయిము గుమ్మము మొదలుకొని మూలగుమ్మము వరకు యెరూషలేము ప్రాకారమును నాలుగువందల మూరల పొడుగున పడగొట్టెను.

2raaju 14:13 mariyu iSraayaelu raajaina yehOyaashu ahajyaaku puTTina yOvaashu kumaaruDaina amajyaa anu yoodaa raajunu baetshemeshu daggara paTTukoni yerooshalaemunaku vachchi, ephraayimu gummamu modalukoni moolagummamu varaku yerooshalaemu praakaaramunu naaluguvaMdala moorala poDuguna paDagoTTenu.

2రాజు 14:14 మరియు యెహోవా మందిరమునందును రాజనగరునందును కనబడిన బంగారము వెండి మొదలైన సమస్త వస్తువులను పట్టణస్థులలో కుదవ పెట్టబడినవారిని తీసికొని షోమ్రోనునకు వచ్చెను.

2raaju 14:14 mariyu yehOvaa maMdiramunaMdunu raajanagarunaMdunu kanabaDina baMgaaramu veMDi modalaina samasta vastuvulanu

paTTaNasthulalO kudava peTTabaDinavaarini teesikoni shOmrOnunaku vachchenu.

2రాజు 14:15 యెహోయాషు చేసిన యితర కార్యములనుగూర్చియు, అతని పరాక్రమమునుగూర్చియు యూదారాజైన అమజ్యాతో అతడు చేసిన యుద్ధమునుగూర్చియు ఇశ్రాయేలు రాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది.

2raaju 14:15 yehOyaashu chaesina yitara kaaryamulanugoorchiyu, atani paraakramamunugoorchiyu yoodaaraajaina amajyaatO ataDu chaesina yuddhamunugoorchiyu iSraayaelu raajula vRttaaMtamula graMthamaMdu vraayabaDiyunnadi.

2రాజు 14:16 అంతట యెహోయాషు తన పితరులతోకూడ నిద్రించి షోమ్రోనులో ఇశ్రాయేలు రాజుల సమాధియందు పాతిపెట్టబడెను; అతని కుమారుడైన యరొబాము అతనికి మారుగా రాజాయెను.

2raaju 14:16 aMtaTa yehOyaashu tana pitarulatOkooDa nidriMchi shOmrOnulO iSraayaelu raajula samaadhiyaMdu paatipeTTabaDenu; atani kumaaruDaina yarobaamu ataniki maarugaa raajaayenu.

2రాజు 14:17 యూదా రాజైన యోవాషు కుమారుడైన అమజ్యా ఇశ్రాయేలు రాజైన యెహోయాహాజు కుమారుడైన యెహోయాషు మరణమైన తరువాత పదునయిదు సంవత్సరములు బ్రదికెను.

2raaju 14:17 yoodaa raajaina yOvaashu kumaaruDaina amajyaa iSraayaelu raajaina yehOyaahaaju kumaaruDaina yehOyaashu maraNamaina taruvaata padunayidu saMvatsaramulu bradikenu.

2రాజు 14:18 అమజ్యా చేసిన యితర కార్యములనుగూర్చి యూదా రాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది.

2raaju 14:18 amajyaa chaesina yitara kaaryamulanugoorchi yoodaa raajula vRttaaMtamula graMthamaMdu vraayabaDiyunnadi.

2రాజు 14:19 అతనిమీద యెరూషలేములో జనులు కుట్రచేయగా అతడు లాకీషు పట్టణమునకు పారిపోయెను గాని వారు లాకీషునకు అతనివెంట కొందరిని పంపిరి.

2raaju 14:19 atanimeeda yerooshalaemulO janulu kuTrachaeyagaa ataDu laakeeshu paTTaNamunaku paaripOyenu gaani vaaru laakeeshunaku ataniveMTa koMdarini paMpiri.

2రాజు 14:20 వారు అక్కడ అతనిని చంపి గుఱ్ఱములమీద అతని శవమును యెరూషలేమునకు తెప్పించి దావీదు పురమందు అతని పితరుల సమాధిలో పాతిపెట్టిరి.

2raaju 14:20 vaaru akkaDa atanini chaMpi gu~r~ramulameeda atani Savamunu yerooshalaemunaku teppiMchi daaveedu puramaMdu atani pitarula samaadhilO paatipeTTiri.

2రాజు 14:21 అప్పుడు యూదా జనులందరును పదునారు సంవత్సరములవాడైన అజర్యాను తీసికొని అతని తండ్రియైన అమజ్యాకు బదులుగా పట్టాభిషేకము చేసిరి.

2raaju 14:21 appuDu yoodaa janulaMdarunu padunaaru saMvatsaramulavaaDaina ajaryaanu teesikoni atani taMDriyaina amajyaaku badulugaa paTTaabhishaekamu chaesiri.

2రాజు 14:22 ఇతడు రాజైన తన తండ్రి తన పితరులతో నిద్రించిన తరువాత ఏలతు అను పట్టణమును బాగుగా కట్టించి యూదావారికి దానిని మరల అప్పగించెను.

2raaju 14:22 itaDu raajaina tana taMDri tana pitarulatO nidriMchina taruvaata aelatu anu paTTaNamunu baagugaa kaTTiMchi yoodaavaariki daanini marala appagiMchenu.

2రాజు 14:23 యూదారాజును యోవాషు కుమారుడునైన అమజ్యా యేలుబడిలో పదునయిదవ సంవత్సరమందు ఇశ్రాయేలు రాజైన యెహోయాషు కుమారుడగు యరొబాము షోమ్రోనులో ఏలనారంభించి నలువదియొక సంవత్సరములు ఏలెను.

2raaju 14:23 yoodaaraajunu yOvaashu kumaaruDunaina amajyaa yaelubaDilO padunayidava saMvatsaramaMdu iSraayaelu raajaina yehOyaashu kumaaruDagu yarobaamu shOmrOnulO aelanaaraMbhiMchi naluvadiyoka saMvatsaramulu aelenu.

2రాజు 14:24 ఇతడును ఇశ్రాయేలువారు పాపము చేయుటకు కారకుడగు నెబాతు కుమారుడైన యరొబాము చేసిన పాపములను విడువక అనుసరించి యెహోవా దృష్టికి చెడుతనము జరిగించెను.

2raaju 14:24 itaDunu iSraayaeluvaaru paapamu chaeyuTaku kaarakuDagu nebaatu kumaaruDaina yarobaamu chaesina paapamulanu viDuvaka anusariMchi yehOvaa dRshTiki cheDutanamu jarigiMchenu.

2రాజు 14:25 గత్హేపెరు ఊరివాడైన అమిత్తయికి పుట్టిన తన సేవకుడైన యోనా అను ప్రవక్తద్వారా ఇశ్రాయేలీయుల దేవుడగు యెహోవా సెలవిచ్చిన మాట చొప్పున ఇతడు హమాతునకుపోవు మార్గము మొదలుకొని మైదానపు సముద్రమువరకు ఇశ్రాయేలువారి సరిహద్దును మరల స్వాధీనము చేసికొనెను.

2raaju 14:25 gathaeperu oorivaaDaina amittayiki puTTina tana saevakuDaina yOnaa anu pravaktadvaaraa iSraayaeleeyula daevuDagu yehOvaa selavichchina maaTa choppuna itaDu hamaatunakupOvu maargamu modalukoni maidaanapu samudramuvaraku iSraayaeluvaari sarihaddunu marala svaadheenamu chaesikonenu.

2రాజు 14:26 ఏలయనగా అల్పులేమి ఘనులేమి ఇశ్రాయేలువారికి సహాయులెవరును లేకపోయిరి.

2raaju 14:26 aelayanagaa alpulaemi ghanulaemi iSraayaeluvaariki sahaayulevarunu laekapOyiri.

2రాజు 14:27 యెహోవా ఇశ్రాయేలువారు పొందిన బాధ ఘోరమైనదనుకొనెను. ఇశ్రాయేలను పేరు ఆకాశము క్రిందనుండి తుడిచివేయనని యెహోవా సెలవిచ్చియుండెను గనుక యెహోయాషు కుమారుడైన యరొబాము ద్వారా వారిని రక్షించెను.

2raaju 14:27 yehOvaa iSraayaeluvaaru poMdina baadha ghOramainadanukonenu. iSraayaelanu paeru aakaaSamu kriMdanuMDi tuDichivaeyanani yehOvaa selavichchiyuMDenu ganuka yehOyaashu kumaaruDaina yarobaamu dvaaraa vaarini rakshiMchenu.

2రాజు 14:28 యరొబాము చేసిన యితర కార్యములనుగూర్చియు, అతడు చేసిన దాని నంతటినిగూర్చియు, అతని పరాక్రమమునుగూర్చియు, అతడు చేసిన యుద్ధమునుగూర్చియు, దమస్కు పట్టణమును యూదావారికి కలిగియున్న హమాతు పట్టణమును ఇశ్రాయేలువారి కొరకై అతడు మరల పట్టుకొనిన సంగతినిగూర్చియు ఇశ్రాయేలు రాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది.

2raaju 14:28 yarobaamu chaesina yitara kaaryamulanugoorchiyu, ataDu chaesina daani naMtaTinigoorchiyu, atani paraakramamunugoorchiyu, ataDu chaesina yuddhamunugoorchiyu, damasku paTTaNamunu yoodaavaariki kaligiyunna hamaatu paTTaNamunu iSraayaeluvaari korakai ataDu marala paTTukonina saMgatinigoorchiyu iSraayaelu raajula vRttaaMtamula graMthamaMdu vraayabaDiyunnadi.


2రాజు 14:29 యరొబాము తన పితరులైన ఇశ్రాయేలు రాజులతోకూడ నిద్రించిన తరువాత అతని కుమారుడైన జెకర్యా అతనికి మారుగా రాజాయెను.

2raaju 14:29 yarobaamu tana pitarulaina iSraayaelu raajulatOkooDa nidriMchina taruvaata atani kumaaruDaina jekaryaa ataniki maarugaa raajaayenu.

# 2 raajulu

## adhyaayamu 15

# English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2రాజు 15:1 ఇశ్రాయేలు రాజైన యరొబాము ఏలుబడిలో ఇరువది మూడవ సంవత్సరమందు యూదా రాజైన అమజ్యా కుమారుడైన అజర్యా యేలనారంభించెను.

2raaju 15:1 iSraayaelu raajaina yarobaamu aelubaDilO iruvadi mooDava saMvatsaramaMdu yoodaa raajaina amajyaa kumaaruDaina ajaryaa yaelanaaraMbhiMchenu.

2రాజు 15:2 అతడు పదునారేండ్లవాడై యేలనారంభించి యెరూషలేమునందు ఏబది రెండు సంవత్సరములు రాజుగా ఉండెను; అతని తల్లి యెరూషలేము కాపురస్థురాలైన యెకొల్యా.

2raaju 15:2 ataDu padunaaraeMDlavaaDai yaelanaaraMbhiMchi yerooshalaemunaMdu aebadi reMDu saMvatsaramulu raajugaa uMDenu; atani talli yerooshalaemu kaapurasthuraalaina yekolyaa.

2రాజు 15:3 ఇతడు తన తండ్రియైన అమజ్యా చర్య యంతటిప్రకారము యెహోవా దృష్టికి నీతిగలవాడై ప్రవర్తించెను.

2raaju 15:3 itaDu tana taMDriyaina amajyaa charya yaMtaTiprakaaramu yehOvaa dRshTiki neetigalavaaDai pravartiMchenu.

2రాజు 15:4 ఉన్నత స్థలములను మాత్రము కొట్టివేయలేదు; ఉన్నత స్థలములయందు జనులు ఇంకను బలులు అర్పించుచు ధూపము వేయుచు ఉండిరి.

2raaju 15:4 unnata sthalamulanu maatramu koTTivaeyalaedu; unnata sthalamulayaMdu janulu iMkanu balulu arpiMchuchu dhoopamu vaeyuchu uMDiri.

2రాజు 15:5 యెహోవా ఈ రాజును మొత్తినందున అతడు మరణమగువరకు కుష్ఠరోగియై ప్రత్యేకముగా ఒక నగరులో నివసించెను గనుక రాజకుమారుడైన యోతాము నగరుమీద అధికారియై దేశపు జనులకు న్యాయము తీర్చువాడుగా ఉండెను.

2raaju 15:5 yehOvaa ee raajunu mottinaMduna ataDu maraNamaguvaraku kushTharOgiyai pratyaekamugaa oka nagarulO nivasiMchenu ganuka raajakumaaruDaina yOtaamu nagarumeeda adhikaariyai daeSapu janulaku nyaayamu teerchuvaaDugaa uMDenu.

2రాజు 15:6 అజర్యా చేసిన యితర కార్యములనుగూర్చియు, అతడు చేసిన దాని నంతటినిగూర్చియు యూదారాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది.

2raaju 15:6 ajaryaa chaesina yitara kaaryamulanugoorchiyu, ataDu chaesina daani naMtaTinigoorchiyu yoodaaraajula vRttaaMtamula graMthamaMdu vraayabaDiyunnadi.

2రాజు 15:7 అజర్యా తన పితరులతోకూడ నిద్రించి దావీదు పురములో తన పితరుల సమాధియందు పాతిపెట్టబడగా అతని కుమారుడైన యోతాము అతనికి మారుగా రాజాయెను.

2raaju 15:7 ajaryaa tana pitarulatOkooDa nidriMchi daaveedu puramulO tana pitarula samaadhiyaMdu paatipeTTabaDagaa atani kumaaruDaina yOtaamu ataniki maarugaa raajaayenu.

2రాజు 15:8 యూదారాజైన అజర్యా యేలుబడిలో ముప్పది యెనిమిదవ సంవత్సరమందు యరొబాము కుమారుడైన జెకర్యా షోమ్రోనులో ఇశ్రాయేలువారిని ఆరునెలలు ఏలెను.

2raaju 15:8 yoodaaraajaina ajaryaa yaelubaDilO muppadi yenimidava saMvatsaramaMdu yarobaamu kumaaruDaina jekaryaa shOmrOnulO iSraayaeluvaarini aarunelalu aelenu.

2రాజు 15:9 ఇతడు ఇశ్రాయేలువారు పాపము చేయుటకు కారకుడగు నెబాతు కుమారుడైన యరొబాము చేసిన పాపములను విడువక అనుసరించుచు, తన పితరులు చేసినట్లుగా తాను యెహోవా దృష్టికి చెడుతనము జరిగించెను.

2raaju 15:9 itaDu iSraayaeluvaaru paapamu chaeyuTaku kaarakuDagu nebaatu kumaaruDaina yarobaamu chaesina paapamulanu viDuvaka anusariMchuchu, tana pitarulu chaesinaTlugaa taanunu yehOvaa dRshTiki cheDutanamu jarigiMchenu.

2రాజు 15:10 యాబేషు కుమారుడైన షల్లూము అతనిమీద కుట్రచేసి, జనులు చూచుచుండగా అతనిమీద పడి అతనిని చంపి అతనికి మారుగా రాజాయెను.

2raaju 15:10 yaabaeshu kumaaruDaina shalloomu atanimeeda kuTrachaesi, janulu choochuchuMDagaa atanimeeda paDi atanini chaMpi ataniki maarugaa raajaayenu.

2రాజు 15:11 జెకర్యా చేసిన కార్యములనుగూర్చి ఇశ్రాయేలు రాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది.

2raaju 15:11 jekaryaa chaesina kaaryamulanugoorchi iSraayaelu raajula vRttaaMtamula graMthamaMdu vraayabaDiyunnadi.

2రాజు 15:12 నీ కుమారులు నాలుగవ తరమువరకు ఇశ్రాయేలు సింహాసనముమీద ఆసీనులైయుందురని యెహోవా యెహూతో సెలవిచ్చిన మాటచొప్పున ఇది జరిగెను.

2raaju 15:12 nee kumaarulu naalugava taramuvaraku iSraayaelu siMhaasanamumeeda aaseenulaiyuMdurani yehOvaa yehootO selavichchina maaTachoppuna idi jarigenu.

2రాజు 15:13 యూదారాజైన ఉజ్జియా యేలుబడిలో ముప్పది తొమ్మిదవ సంవత్సరమందు యాబేషు కుమారుడైన షల్లూము ఏలనారంభించి షోమ్రోనులో నెల దినములు ఏలెను.

2raaju 15:13 yoodaaraajaina ujjiyaa yaelubaDilO muppadi tommidava saMvatsaramaMdu yaabaeshu kumaaruDaina shalloomu aelanaaraMbhiMchi shOmrOnulO nela dinamulu aelenu.

2రాజు 15:14 గాదీ కుమారుడైన మెనహేము తిర్సాలోనుండి బయలుదేరి షోమ్రోనునకు వచ్చి షోమ్రోనులోనుండు యాబేషు కుమారుడైన షల్లూముమీద పడి అతని చంపి అతనికి మారుగా రాజాయెను.

2raaju 15:14 gaadee kumaaruDaina menahaemu tirsaalOnuMDi bayaludaeri shOmrOnunaku vachchi shOmrOnulOnuMDu yaabaeshu kumaaruDaina shalloomumeeda paDi atani chaMpi ataniki maarugaa raajaayenu.

2రాజు 15:15 షల్లూము చేసిన యితర కార్యములనుగూర్చియు, అతడు చేసిన కుట్రనుగూర్చియు ఇశ్రాయేలు రాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది.

2raaju 15:15 shalloomu chaesina yitara kaaryamulanugoorchiyu, ataDu chaesina kuTranugoorchiyu iSraayaelu raajula vRttaaMtamula graMthamaMdu vraayabaDiyunnadi.

2రాజు 15:16 మెనహేము రాగా తిప్సహు పట్టణపు వారు తమ గుమ్మములు తీయలేదు గనుక అతడు వారినందరిని హతము చేసి, తిర్సాను దాని చేరువ గ్రామములనన్నిటిని కొల్లపెట్టి అచ్చట గర్భిణులందరి గర్భములను చింపెను.

2raaju 15:16 menahaemu raagaa tipsahu paTTaNapu vaaru tama gummamulu teeyalaedu ganuka ataDu vaarinaMdarini hatamu chaesi, tirsaanu daani chaeruva graamamulananniTini kollapeTTi achchaTa garbhiNulaMdari garbhamulanu chiMpenu.

2రాజు 15:17 యూదారాజైన అజర్యా యేలుబడిలో ముప్పదితొమ్మిదవ సంవత్సరమందు గాదీ కుమారుడైన మెనహేము ఇశ్రాయేలువారిని ఏలనారంభించి షోమ్రోనులో పది సంవత్సరములు ఏలెను.

2raaju 15:17 yoodaaraajaina ajaryaa yaelubaDilO muppaditommidava saMvatsaramaMdu gaadee kumaaruDaina menahaemu iSraayaeluvaarini aelanaaraMbhiMchi shOmrOnulO padi saMvatsaramulu aelenu.

2రాజు 15:18 ఇతడును తన దినములన్నియు ఇశ్రాయేలువారు పాపము చేయుటకు కారకుడగు నెబాతు కుమారుడైన యరొబాము చేసిన పాపములను విడువక యనుసరించుచు యెహోవా దృష్టికి చెడుతనము జరిగించెను.

2raaju 15:18 itaDunu tana dinamulanniyu iSraayaeluvaaru paapamu chaeyuTaku kaarakuDagu nebaatu kumaaruDaina yarobaamu chaesina paapamulanu viDuvaka yanusariMchuchu yehOvaa dRshTiki cheDutanamu jarigiMchenu.

2రాజు 15:19 అష్షూరు రాజైన పూలు దేశముమీదికి రాగా, మెనహేము తనకు రాజ్యము స్థిరపరచునట్లుగా పూలుచేత సంధి చేయించుకొనవలెనని రెండువేల మణుగుల వెండి పూలునకు ఇచ్చెను.

2raaju 15:19 ashshooru raajaina poolu daeSamumeediki raagaa, menahaemu tanaku raajyamu sthiraparachunaTlugaa pooluchaeta saMdhi chaeyiMchukonavalenani reMDuvaela maNugula veMDi poolunaku ichchenu.

2రాజు 15:20 మెనహేము ఇశ్రాయేలులో భాగ్యవంతులైన గొప్పవారిలో ప్రతి మనిషియొద్దను ఏబదేసి తులముల వెండి వసూలుచేసి యీ ద్రవ్యమును అష్షూరు రాజునకిచ్చెను గనుక అష్షూరు రాజు దేశమును విడిచి వెళ్లిపోయెను.

2raaju 15:20 menahaemu iSraayaelulO bhaagyavaMtulaina goppavaarilO prati manishiyoddanu aebadaesi tulamula veMDi vasooluchaesi yee dravyamunu ashshooru raajunakichchenu ganuka ashshooru raaju daeSamunu viDichi veLlipOyenu.

2రాజు 15:21 మెనహేము చేసిన యితర కార్యములనుగూర్చియు, అతడు చేసిన దానినంతటినిగూర్చియు ఇశ్రాయేలురాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది.

2raaju 15:21 menahaemu chaesina yitara kaaryamulanugoorchiyu, ataDu chaesina daaninaMtaTinigoorchiyu iSraayaeluraajula vRttaaMtamula graMthamaMdu vraayabaDiyunnadi.

2రాజు 15:22 మెనహేము తన పితరులతో కూడ నిద్రించిన తరువాత అతని కుమారుడైన పెకహ్యా అతనికి మారుగా రాజాయెను.

2raaju 15:22 menahaemu tana pitarulatO kooDa nidriMchina taruvaata atani kumaaruDaina pekahyaa ataniki maarugaa raajaayenu.

2రాజు 15:23 యూదారాజైన అజర్యా యేలుబడిలో ఏబదియవ సంవత్సరమందు మెనహేము కుమారుడైన పెకహ్యా షోమ్రోనులో ఇశ్రాయేలువారిని ఏలనారంభించి రెండు సంవత్సరములు ఏలెను.

2raaju 15:23 yoodaaraajaina ajaryaa yaelubaDilO aebadiyava saMvatsaramaMdu menahaemu kumaaruDaina pekahyaa shOmrOnulO iSraayaeluvaarini aelanaaraMbhiMchi reMDu saMvatsaramulu aelenu.

2రాజు 15:24 ఇతడును ఇశ్రాయేలువారు పాపము చేయుటకు కారకుడగు నెబాతు కుమారుడైన యరొబాము చేసిన పాపములను విడువక అనుసరించుచు యెహోవా దృష్టికి చెడుతనము జరిగించెను.

2raaju 15:24 itaDunu iSraayaeluvaaru paapamu chaeyuTaku kaarakuDagu nebaatu kumaaruDaina yarobaamu chaesina paapamulanu viDuvaka anusariMchuchu yehOvaa dRshTiki cheDutanamu jarigiMchenu.

2రాజు 15:25 ఇతని క్రింద అధిపతియు రెమల్యా కుమారుడునైన పెకహు కుట్ర చేసి, తనయొద్దనున్న గిలాదీయులైన యేబది మందితోను, అర్గోబుతోను, అరీహేనుతోను కలిసికొని షోమ్రోనులోనున్న రాజనగరులోని అంతఃపురమందు అతనిని చంపి, పెకహ్యాకు మారుగా రాజాయెను.

2raaju 15:25 itani kriMda adhipatiyu remalyaa kumaaruDunaina pekahu kuTra chaesi, tanayoddanunna gilaadeeyulaina yaebadi maMditOnu, argObutOnu, areehaenutOnu kalisikoni shOmrOnulOnunna raajanagarulOni aMta@hpuramaMdu atanini chaMpi, pekahyaaku maarugaa raajaayenu.

2రాజు 15:26 పెకహ్యా చేసిన యితర కార్యములనుగూర్చియు, అతడు చేసినదాని నంతటినిగూర్చియు ఇశ్రాయేలు రాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది.

2raaju 15:26 pekahyaa chaesina yitara kaaryamulanugoorchiyu, ataDu chaesinadaani naMtaTinigoorchiyu iSraayaelu raajula vRttaaMtamula graMthamaMdu vraayabaDiyunnadi.

2రాజు 15:27 యూదారాజైన అజర్యా యేలుబడిలో ఏబదిరెండవ సంవత్సరమందు రెమల్యా కుమారుడైన పెకహు షోమ్రోనులో ఇశ్రాయేలును ఏలనారంభించి యిరువది సంవత్సరములు ఏలెను.

2raaju 15:27 yoodaaraajaina ajaryaa yaelubaDilO aebadireMDava saMvatsaramaMdu remalyaa kumaaruDaina pekahu shOmrOnulO iSraayaelunu aelanaaraMbhiMchi yiruvadi saMvatsaramulu aelenu.

2రాజు 15:28 ఇతడును ఇశ్రాయేలువారు పాపము చేయుటకు కారకుడగు నెబాతు కుమారుడైన యరొబాము చేసిన పాపములను విడువక అనుసరించుచు యెహోవా దృష్టికి చెడుతనము జరిగించెను.

2raaju 15:28 itaDunu iSraayaeluvaaru paapamu chaeyuTaku kaarakuDagu nebaatu kumaaruDaina yarobaamu chaesina paapamulanu viDuvaka anusariMchuchu yehOvaa dRshTiki cheDutanamu jarigiMchenu.

2రాజు 15:29 ఇశ్రాయేలు రాజైన పెకహు దినములలో అష్షూరు రాజైన తిగ్లత్పిలేసెరు వచ్చి ఈయోను పట్టణమును, ఆబేల్బేత్మయకా పట్టణమును, యానోయహు పట్టణమును, కెదెషు పట్టణమును, హాసోరు పట్టణమును, గిలాదు దేశమును, గలిలయ దేశమును, నఫ్తాలీ దేశమంతయును పట్టుకొని అచ్చటనున్నవారిని అష్షూరు దేశమునకు చెరగా తీసికొనిపోయెను.

2raaju 15:29 iSraayaelu raajaina pekahu dinamulalO ashshooru raajaina tiglatpilaeseru vachchi eeyOnu paTTaNamunu, aabaelbaetmayakaa paTTaNamunu, yaanOyahu paTTaNamunu, kedeshu paTTaNamunu, haasOru paTTaNamunu, gilaadu daeSamunu, galilaya daeSamunu, naphtaalee daeSamaMtayunu paTTukoni achchaTanunnavaarini ashshooru daeSamunaku cheragaa teesikonipOyenu.

2రాజు 15:30 అప్పుడు ఏలా కుమారుడైన హోషేయ ఇశ్రాయేలు రాజును రెమల్యా కుమారుడునైన పెకహుమీద కుట్రచేసి, అతనిమీద పడి అతని చంపి, యూదా రాజైన ఉజ్జియా కుమారుడైన యోతాము ఏలుబడిలో ఇరువదియవ సంవత్సరమున అతనికి మారుగా రాజాయెను.

2raaju 15:30 appuDu aelaa kumaaruDaina hOshaeya iSraayaelu raajunu remalyaa kumaaruDunaina pekahumeeda kuTrachaesi, atanimeeda paDi atani chaMpi, yoodaa raajaina ujjiyaa kumaaruDaina yOtaamu aelubaDilO iruvadiyava saMvatsaramuna ataniki maarugaa raajaayenu.

2రాజు 15:31 పెకహు చేసిన యితర కార్యములనుగూర్చియు, అతడు చేసిన దానినంతటినిగూర్చియు ఇశ్రాయేలురాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది.

2raaju 15:31 pekahu chaesina yitara kaaryamulanugoorchiyu, ataDu chaesina daaninaMtaTinigoorchiyu iSraayaeluraajula vRttaaMtamula graMthamaMdu vraayabaDiyunnadi.

2రాజు 15:32 ఇశ్రాయేలురాజును రెమల్యా కుమారుడునైన పెకహు ఏలుబడిలో రెండవ సంవత్సరమున యూదారాజైన ఉజ్జియా కుమారుడగు యోతాము ఏలనారంభించెను.

2raaju 15:32 iSraayaeluraajunu remalyaa kumaaruDunaina pekahu aelubaDilO reMDava saMvatsaramuna yoodaaraajaina ujjiyaa kumaaruDagu yOtaamu aelanaaraMbhiMchenu.

2రాజు 15:33 అతడు ఇరువది యయిదేండ్లవాడై యెరూషలేమునందు రాజై పదునారు సంవత్సరములు ఏలెను. అతని తల్లి సాదోకు కుమార్తెయైన యెరూషా.

2raaju 15:33 ataDu iruvadi yayidaeMDlavaaDai yerooshalaemunaMdu raajai padunaaru saMvatsaramulu aelenu. atani talli saadOku kumaarteyaina yerooshaa.

2రాజు 15:34 ఇతడు యెహోవా దృష్టికి నీతిగా ప్రవర్తించి తన తండ్రియైన ఉజ్జియా చర్యను పూర్తిగా అనుసరించెను.

2raaju 15:34 itaDu yehOvaa dRshTiki neetigaa pravartiMchi tana taMDriyaina ujjiyaa charyanu poortigaa anusariMchenu.

2రాజు 15:35 అయినను ఉన్నత స్థలములను కొట్టివేయకుండెను; జనులు ఉన్నత స్థలములందు ఇంకను బలుల నర్పించుచు ధూపము వేయుచునుండిరి. ఇతడు యెహోవా మందిరమునకున్న యెత్తయిన ద్వారమును కట్టించెను.

2raaju 15:35 ayinanu unnata sthalamulanu koTTivaeyakuMDenu; janulu unnata sthalamulaMdu iMkanu balula narpiMchuchu dhoopamu vaeyuchunuMDiri. itaDu yehOvaa maMdiramunakunna yettayina dvaaramunu kaTTiMchenu.

2రాజు 15:36 యోతాము చేసిన యితర కార్యములనుగూర్చియు, అతడు చేసినదాని నంతటినిగూర్చియు యూదారాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది.

2raaju 15:36 yOtaamu chaesina yitara kaaryamulanugoorchiyu, ataDu chaesinadaani naMtaTinigoorchiyu yoodaaraajula vRttaaMtamula graMthamaMdu vraayabaDiyunnadi.

2రాజు 15:37 ఆ దినములో యెహోవా సిరియా రాజైన రెజీనును రెమల్యా కుమారుడైన పెకహును యూదా దేశముమీదికి పంపనారంభించెను.

2raaju 15:37 aa dinamulO yehOvaa siriyaa raajaina rejeenunu remalyaa kumaaruDaina pekahunu yoodaa daeSamumeediki paMpanaaraMbhiMchenu.

2రాజు 15:38 యోతాము తన పితరులతో కూడ నిద్రించి తన పితరుడైన దావీదు పురమందు తన పితరుల సమాధిలో పాతిపెట్టబడెను; అతని కుమారుడైన ఆహాజు అతనికి మారుగా రాజాయెను.


2raaju 15:38 yOtaamu tana pitarulatO kooDa nidriMchi tana pitaruDaina daaveedu puramaMdu tana pitarula samaadhilO paatipeTTabaDenu; atani kumaaruDaina aahaaju ataniki maarugaa raajaayenu.

BIBLE Nestam
Disciples of JESUS

# 2 raajulu

## adhyaayamu 16

# English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2రాజు 16:1 రెమల్యా కుమారుడైన పెకహు ఏలుబడిలో పదునేడవ సంవత్సరమందు యూదారాజైన యోతాము కుమారుడగు ఆహాజు ఏలనారంభించెను.

2raaju 16:1 remalyaa kumaaruDaina pekahu aelubaDilO padunaeDava saMvatsaramaMdu yoodaaraajaina yOtaamu kumaaruDagu aahaaju aelanaaraMbhiMchenu.

2రాజు 16:2 ఆహాజు ఏలనారంభించినప్పుడు ఇరువది యేండ్లవాడై యెరూషలేమునందు పదునారు సంవత్సరములు ఏలెను. తన పితరుడగు దావీదు తన దేవుడైన యెహోవా దృష్టికి నీతిగా ప్రవర్తించినట్లు అతడు ప్రవర్తింపక ఇశ్రాయేలు రాజులు ప్రవర్తించినట్లు ప్రవర్తించెను.

2raaju 16:2 aahaaju aelanaaraMbhiMchinappuDu iruvadi yaeMDlavaaDai yerooshalaemunaMdu padunaaru saMvatsaramulu aelenu. tana pitaruDagu daaveedu tana daevuDaina yehOvaa dRshTiki neetigaa pravartiMchinaTlu ataDu pravartiMpaka iSraayaelu raajulu pravartiMchinaTlu pravartiMchenu.

2రాజు 16:3 అతడు ఇశ్రాయేలీయుల ముందర నిలువకుండ యెహోవా వెళ్లగొట్టిన జనులు చేసిన హేయమైన క్రియలు చేయుచు, తన కుమారుని అగ్నిగుండమును దాటించెను.

2raaju 16:3 ataDu iSraayaeleeyula muMdara niluvakuMDa yehOvaa veLlagoTTina janulu chaesina haeyamaina kriyalu chaeyuchu, tana kumaaruni agniguMDamunu daaTiMchenu.

2రాజు 16:4 మరియు అతడు ఉన్నత స్థలములలోను కొండమీదను సమస్తమైన పచ్చని వృక్షములక్రిందను బలులు అర్పించుచు ధూపము వేయుచు వచ్చెను.

2raaju 16:4 mariyu ataDu unnata sthalamulalOnu koMDameedanu samastamaina pachchani vRkshamulakriMdanu balulu arpiMchuchu dhoopamu vaeyuchu vachchenu.

2రాజు 16:5 సిరియా రాజైన రెజీనును ఇశ్రాయేలు రాజైన రెమల్యా కుమారుడగు పెకహును యెరూషలేముమీదికి యుద్ధమునకువచ్చి అక్కడనున్న ఆహాజును పట్టణమును ముట్టడివేసిరి గాని అతనిని జయింపలేకపోయిరి.

2raaju 16:5 siriyaa raajaina rejeenunu iSraayaelu raajaina remalyaa kumaaruDagu pekahunu yerooshalaemumeediki yuddhamunakuvachchi akkaDanunna aahaajunu paTTaNamunu muTTaDivaesiri gaani atanini jayiMpalaekapOyiri.

2రాజు 16:6 ఆ కాలమందు సిరియారాజైన రెజీను ఏలతును మరల పట్టుకొని సిరియనుల వశముచేసి, ఏలతులోనుండి యూదావారిని వెళ్లగొట్టగా సిరియనులు ఏలతు పట్టణమునకు వచ్చి కాపురముండిరి. నేటివరకును వారచ్చటనే యున్నారు.

2raaju 16:6 aa kaalamaMdu siriyaaraajaina rejeenu aelatunu marala paTTukoni siriyanula vaSamuchaesi, aelatulOnuMDi yoodaavaarini veLlagoTTagaa siriyanulu aelatu paTTaNamunaku vachchi kaapuramuMDiri. naeTivarakunu vaarachchaTanae yunnaaru.

2రాజు 16:7 ఇట్లుండగా ఆహాజు యెహోవా మందిర సంబంధమైనట్టియు రాజనగరు సంబంధమైనట్టియు సామగ్రులలో కనబడిన వెండి బంగారములను తీసికొని అష్షూరు రాజునకు కానుకగా పంపి

2raaju 16:7 iTluMDagaa aahaaju yehOvaa maMdira saMbaMdhamainaTTiyu raajanagaru saMbaMdhamainaTTiyu saamagrulalO kanabaDina veMDi baMgaaramulanu teesikoni ashshooru raajunaku kaanukagaa paMpi

2రాజు 16:8 నేను నీ దాసుడను నీ కుమారుడనైయున్నాను గనుక నీవు వచ్చి, నామీదికి లేచిన సిరియారాజు చేతిలోనుండియు ఇశ్రాయేలురాజు చేతిలోనుండియు నన్ను రక్షింపవలెనని అష్షూరు రాజైన తిగ్లత్పిలేసెరునొద్దకు దూతలనంపగా

2raaju 16:8 naenu nee daasuDanu nee kumaaruDanaiyunnaanu ganuka neevu vachchi, naameediki laechina siriyaaraaju chaetilOnuMDiyu iSraayaeluraaju chaetilOnuMDiyu nannu rakshiMpavalenani ashshooru raajaina tiglatpilaeserunoddaku dootalanaMpagaa

2రాజు 16:9 అష్షూరు రాజు అతనిమాట అంగీకరించి, దమస్కు పట్టణముమీదికి వచ్చి దాని పట్టుకొని, రెజీనును హతముచేసి ఆ జనులను కీరు పట్టణమునకు చెరదీసికొనిపోయెను.

2raaju 16:9 ashshooru raaju atanimaaTa aMgeekariMchi, damasku paTTaNamumeediki vachchi daani paTTukoni, rejeenunu hatamuchaesi aa janulanu keeru paTTaNamunaku cheradeesikonipOyenu.

2రాజు 16:10 రాజైన ఆహాజు అష్షూరు రాజైన తిగ్లత్పిలేసెరును కలిసికొనుటకై దమస్కు పట్టణమునకు వచ్చి, దమస్కు పట్టణమందు ఒక బలిపీఠమును చూచి, దాని పోలికెను, మచ్చును, దాని పని విధమంతయును యాజకుడైన ఊరియాకు పంపెను.

2raaju 16:10 raajaina aahaaju ashshooru raajaina tiglatpilaeserunu kalisikonuTakai damasku paTTaNamunaku vachchi, damasku paTTaNamaMdu oka balipeeThamunu choochi, daani pOlikenu, machchunu, daani pani vidhamaMtayunu yaajakuDaina ooriyaaku paMpenu.

2రాజు 16:11 కాబట్టి యాజకుడైన ఊరియా రాజైన ఆహాజు దమస్కుపట్టణము నుండి పంపిన మచ్చునకు సమమైన యొక బలిపీఠమును కట్టించి, రాజైన ఆహాజు దమస్కునుండి తిరిగి రాకమునుపే సిద్ధపరచెను.

2raaju 16:11 kaabaTTi yaajakuDaina ooriyaa raajaina aahaaju damaskupaTTaNamu nuMDi paMpina machchunaku samamaina yoka balipeeThamunu kaTTiMchi, raajaina aahaaju damaskunuMDi tirigi raakamunupae siddhaparachenu.

2రాజు 16:12 అంతట రాజు దమస్కునుండి వచ్చి బలిపీఠమును చూచి ఆ బలిపీఠమునొద్దకు వచ్చి దాని ఎక్కి

2raaju 16:12 aMtaTa raaju damaskunuMDi vachchi balipeeThamunu choochi aa balipeeThamunoddaku vachchi daani ekki

2రాజు 16:13 దహన బలిని నైవేద్యమును అర్పించి పానార్పణము చేసి, తాను అర్పించిన సమాధానబలి పశువుల రక్తమును దానిమీద ప్రోక్షించెను.

2raaju 16:13 dahana balini naivaedyamunu arpiMchi paanaarpaNamu chaesi, taanu arpiMchina samaadhaanabali paSuvula raktamunu daanimeeda prOkshiMchenu.

2రాజు 16:14 మరియు యెహోవా సన్నిధినున్న యిత్తడి బలిపీఠము మందిరము ముంగిటి స్థలమునుండి అనగా తాను కట్టించిన బలిపీఠమునకును యెహోవా మందిరమునకును మధ్యనుండి తీయించి, తాను కట్టించిన దాని ఉత్తర పార్శ్వమందు దానిని ఉంచెను.

2raaju 16:14 mariyu yehOvaa sannidhinunna yittaDi balipeeThamu maMdiramu muMgiTi sthalamunuMDi anagaa taanu kaTTiMchina balipeeThamunakunu yehOvaa maMdiramunakunu madhyanuMDi teeyiMchi, taanu kaTTiMchina daani uttara paarSvamaMdu daanini uMchenu.

2రాజు 16:15 అప్పుడు రాజైన ఆహాజు యాజకుడైన ఊరియాకు ఆజ్ఞాపించినదేమనగా ఈ పెద్ద బలిపీఠముమీద ఉదయము అర్పించు దహనబలులను, సాయంత్రమున అర్పించు నైవేద్యములను

రాజు చేయు దహనబలి నైవేద్యములను దేశపు జనులందరు అర్పించు దహనబలి నైవేద్యములను పానార్పణలను దహించి, యే దహనబలి జరిగినను, ఏ బలిజరిగినను వాటి పశువుల రక్తమును దానిమీదనే ప్రోక్షింపవలెను. అయితే ఈ యిత్తడి బలిపీఠము దేవునియొద్ద నేను విచారణ చేయుటకుంచవలెను.

2raaju 16:15 appuDu raajaina aahaaju yaajakuDaina ooriyaaku aaj~naapiMchinadaemanagaa ee pedda balipeeThamumeeda udayamu arpiMchu dahanabalulanu, saayaMtramuna arpiMchu naivaedyamulanu raaju chaeyu dahanabali naivaedyamulanu daeSapu janulaMdaru arpiMchu dahanabali naivaedyamulanu paanaarpaNalanu dahiMchi, yae dahanabali jariginanu, ae balijariginanu vaaTi paSuvula raktamunu daanimeedanae prOkshiMpavalenu. ayitae ee yittaDi balipeeThamu daevuniyodda naenu vichaaraNa chaeyuTakuMchavalenu.

2రాజు 16:16 కాగా యాజకుడైన ఊరియా రాజైన ఆహాజు ఆజ్ఞ చొప్పున అంతయు చేసెను.

2raaju 16:16 kaagaa yaajakuDaina ooriyaa raajaina aahaaju aaj~na choppuna aMtayu chaesenu.

2రాజు 16:17 మరియు రాజైన ఆహాజు స్తంభముల అంచులను తీసివేసి వాటిమీదనున్న తొట్టిని తొలగించెను, ఇత్తడి యెద్లమీద నున్న సముద్రమును దింపి రాతి కట్టుమీద దానిని ఉంచెను.

2raaju 16:17 mariyu raajaina aahaaju staMbhamula aMchulanu teesivaesi vaaTimeedanunna toTTini tolagiMchenu, ittaDi yeDlameeda nunna samudramunu diMpi raati kaTTumeeda daanini uMchenu.

2రాజు 16:18 మరియు అతడు అష్షూరు రాజునుబట్టి విశ్రాంతిదినపు ఆచరణకొరకై మందిరములో కట్టబడిన మంటపమును, రాజు ఆవరణముగుండ పోవు ద్వారమును యెహోవా మందిరమునుండి తీసివేసెను.

2raaju 16:18 mariyu ataDu ashshooru raajunubaTTi viSraaMtidinapu aacharaNakorakai maMdiramulO kaTTabaDina maMTapamunu, raaju aavaraNamuguMDa pOvu dvaaramunu yehOvaa maMdiramunuMDi teesivaesenu.

2రాజు 16:19 ఆహాజు చేసిన యితర కార్యములనుగూర్చి యూదా రాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది.

2raaju 16:19 aahaaju chaesina yitara kaaryamulanugoorchi yoodaa raajula vRttaaMtamula graMthamaMdu vraayabaDiyunnadi.

2రాజు 16:20 ఆహాజు తన పితరులతో కూడ నిద్రించి దావీదు పురమందు తన పితరుల సమాధిలో పాతిపెట్టబడెను; అతని కుమారుడైన హిజ్కియా అతనికి మారుగా రాజాయెను.


2raaju 16:20 aahaaju tana pitarulatO kooDa nidriMchi daaveedu puramaMdu tana pitarula samaadhilO paatipeTTabaDenu; atani kumaaruDaina hijkiyaa ataniki maarugaa raajaayenu.

BIBLE Nestam
Disciples of JESUS

# 2 raajulu

# adhyaayamu 17

# English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2రాజు 17:1 యూదా రాజైన ఆహాజు ఏలుబడిలో పండ్రెండవ సంవత్సరమందు ఏలా కుమారుడైన హోషేయ షోమ్రోనులో ఇశ్రాయేలును ఏలనారంభించి తొమ్మిది సంవత్సరములు ఏలెను.

2raaju 17:1 yoodaa raajaina aahaaju aelubaDilO paMDreMDava saMvatsaramaMdu aelaa kumaaruDaina hOshaeya shOmrOnulO iSraayaelunu aelanaaraMbhiMchi tommidi saMvatsaramulu aelenu.

2రాజు 17:2 అతడు తన పూర్వికులైన ఇశ్రాయేలు రాజులు చెడుతనము చేసినంతమట్టుకు చేయకపోయినను, యెహోవా దృష్టికి చెడుతనమే జరిగించెను.

2raaju 17:2 ataDu tana poorvikulaina iSraayaelu raajulu cheDutanamu chaesinaMtamaTTuku chaeyakapOyinanu, yehOvaa dRshTiki cheDutanamae jarigiMchenu.

2రాజు 17:3 అతనిమీదికి అష్షూరు రాజైన షల్మనేసెరు యుద్ధమునకు రాగా హోషేయ అతనికి దాసుడై పన్ను ఇచ్చువాడాయెను.

2raaju 17:3 atanimeediki ashshooru raajaina shalmanaeseru yuddhamunaku raagaa hOshaeya ataniki daasuDai pannu ichchuvaaDaayenu.

2రాజు 17:4 అతడు ఐగుప్తు రాజైన సోనొద్దకు దూతలను పంపి, పూర్వము తాను ఏటేట ఇచ్చుచు వచ్చినట్లు అష్షూరు రాజునకు పన్ను ఇయ్యకపోగా, హోషేయ చేసిన కుట్ర అష్షూరు రాజు తెలిసికొని అతనికి సంకెళ్లు వేయించి బందీగృహములో ఉంచెను.

2raaju 17:4 ataDu aiguptu raajaina sOnoddaku dootalanu paMpi, poorvamu taanu aeTaeTa ichchuchu vachchinaTlu ashshooru raajunaku pannu iyyakapOgaa, hOshaeya chaesina kuTra ashshooru raaju telisikoni ataniki saMkeLlu vaeyiMchi baMdeegRhamulO uMchenu.

2రాజు 17:5 అష్షూరు రాజు దేశమంతటిమీదికిని షోమ్రోనుమీదికిని వచ్చి మూడు సంవత్సరములు షోమ్రోనును ముట్టడించెను.

2raaju 17:5 ashshooru raaju daeSamaMtaTimeedikini shOmrOnumeedikini vachchi mooDu saMvatsaramulu shOmrOnunu muTTaDiMchenu.

2రాజు 17:6 హోషేయ యేలుబడిలో తొమ్మిదవ సంవత్సరమందు అష్షూరు రాజు షోమ్రోను పట్టణమును పట్టుకొని ఇశ్రాయేలువారిని అష్షూరు దేశములోనికి చెరగొనిపోయి. గోజానునది దగ్గరనున్న హాలహు హాబోరు అను స్థలములందును మాదీయుల పట్టణములలోను వారిని ఉంచెను.

2raaju 17:6 hOshaeya yaelubaDilO tommidava saMvatsaramaMdu ashshooru raaju shOmrOnu paTTaNamunu paTTukoni iSraayaeluvaarini ashshooru daeSamulOniki cheragonipOyi. gOjaanunadi daggaranunna haalahu haabOru anu sthalamulaMdunu maadeeyula paTTaNamulalOnu vaarini uMchenu.

2రాజు 17:7 ఎందుకనగా ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశములోనుండియు, ఐగుప్తు రాజైన ఫరోయొక్క బలముక్రిందనుండియు, తమ్మును విడిపించిన తమ దేవుడైన యెహోవా దృష్టికి పాపముచేసి యితర దేవతలయందు భయభక్తులు నిలిపి

2raaju 17:7 eMdukanagaa iSraayaeleeyulu aiguptu daeSamulOnuMDiyu, aiguptu raajaina pharOyokka balamukriMdanuMDiyu, tammunu viDipiMchina tama daevuDaina yehOvaa dRshTiki paapamuchaesi yitara daevatalayaMdu bhayabhaktulu nilipi

2రాజు 17:8 తమయెదుట నిలువకుండ యెహోవా వెళ్లగొట్టిన జనముల కట్టడలను, ఇశ్రాయేలు రాజులు నిర్ణయించిన కట్టడలను అనుసరించుచు ఉండిరి.

2raaju 17:8 tamayeduTa niluvakuMDa yehOvaa veLlagoTTina janamula kaTTaDalanu, iSraayaelu raajulu nirNayiMchina kaTTaDalanu anusariMchuchu uMDiri.

2రాజు 17:9 మరియు ఇశ్రాయేలువారు తమ దేవుడైన యెహోవా విషయములో కపటము గలిగి దుర్బోధలు బోధించుచు, అడవి గుడిసెల నివాసులును ప్రాకారములు గల పట్టణనివాసులును తమ స్థలములన్నిటిలో బలిపీఠములను కట్టుకొని

2raaju 17:9 mariyu iSraayaeluvaaru tama daevuDaina yehOvaa vishayamulO kapaTamu galigi durbOdhalu bOdhiMchuchu, aDavi guDisela nivaasulunu praakaaramulu gala paTTaNanivaasulunu tama sthalamulanniTilO balipeeThamulanu kaTTukoni

2రాజు 17:10 యెత్తయిన కొండలన్నిటిమీదనేమి, సకలమైన పచ్చని వృక్షముల క్రిందనేమి, అంతటను విగ్రహములను నిలువబెట్టి దేవతాస్తంభములను నిలిపి

2raaju 17:10 yettayina koMDalanniTimeedanaemi, sakalamaina pachchani vRkshamula kriMdanaemi, aMtaTanu vigrahamulanu niluvabeTTi daevataastaMbhamulanu nilipi

2రాజు 17:11 తమ యెదుట నిలువకుండ యెహోవా వెళ్లగొట్టిన జనుల వాడుకచొప్పున ఉన్నతస్థలములలో ధూపము వేయుచు, చెడుతనము జరిగించుచు, యెహోవాకు కోపము పుట్టించి

2raaju 17:11 tama yeduTa niluvakuMDa yehOvaa veLlagoTTina janula vaaDukachoppuna unnatasthalamulalO dhoopamu vaeyuchu, cheDutanamu jarigiMchuchu, yehOvaaku kOpamu puTTiMchi

2రాజు 17:12 చేయకూడదని వేటినిగూర్చి యెహోవా తమ కాజ్ఞాపించెనో వాటిని చేసి పూజించుచుండిరి.

2raaju 17:12 chaeyakooDadani vaeTinigoorchi yehOvaa tama kaaj~naapiMchenO vaaTini chaesi poojiMchuchuMDiri.

2రాజు 17:13 అయినను మీ దుర్మార్గములను విడిచిపెట్టి, నేను మీ పితరులకు ఆజ్ఞాపించినట్టియు, నా సేవకులగు ప్రవక్తలద్వారా మీకప్పగించినట్టియు ధర్మశాస్త్రమునుబట్టి నా ఆజ్ఞలను కట్టడలను ఆచరించుడని సెలవిచ్చి, ప్రవక్తలందరి ద్వారాను దీర్ఘదర్శుల ద్వారాను యెహోవా ఇశ్రాయేలువారికిని యూదావారికిని సాక్ష్యము పలికించినను,

2raaju 17:13 ayinanu mee durmaargamulanu viDichipeTTi, naenu mee pitarulaku aaj~naapiMchinaTTiyu, naa saevakulagu pravaktaladvaaraa meekappagiMchinaTTiyu dharmaSaastramunubaTTi naa aaj~nalanu kaTTaDalanu aachariMchuDani selavichchi, pravaktalaMdari dvaaraanu deerghadarSula dvaaraanu yehOvaa iSraayaeluvaarikini yoodaavaarikini saakshyamu palikiMchinanu,

2రాజు 17:14 వారు విననివారై తమ దేవుడైన యెహోవా దృష్టికి విశ్వాసఘాతుకులైన తమ పితరులు ముష్కరులైనట్లు తామును ముష్కరులైరి.

2raaju 17:14 vaaru vinanivaarai tama daevuDaina yehOvaa dRshTiki viSvaasaghaatukulaina tama pitarulu mushkarulainaTlu taamunu mushkarulairi.

2రాజు 17:15 వారు ఆయన కట్టడలను, తమ పితరులతో ఆయన చేసిన నిబంధనను,ఆయన తమకు నిర్ణయించిన ధర్మశాస్త్రమును విసర్జించి వ్యర్థమైనదాని అనుసరించుచు, వ్యర్థులైవారి వాడుకలచొప్పున మీరు చేయకూడదని యెహోవా తమకు సెలవిచ్చిన తమ చుట్టునున్న ఆ జనుల మర్యాదల ననుసరించి వారివంటివారైరి.

2raaju 17:15 vaaru aayana kaTTaDalanu, tama pitarulatO aayana chaesina nibaMdhananu,aayana tamaku nirNayiMchina dharmaSaastramunu visarjiMchi vyarthamainadaani anusariMchuchu, vyarthulaivaari vaaDukalachoppuna meeru chaeyakooDadani yehOvaa tamaku selavichchina tama chuTTununna aa janula maryaadala nanusariMchi vaarivaMTivaarairi.

2రాజు 17:16 వారు తమ దేవుడైన యెహోవా ఆజ్ఞలన్నిటిని యనుసరింపక పోత విగ్రహములైన రెండు దూడలను చేసి దేవతాస్తంభములను నిలిపి ఆకాశసమూహమునకు నమస్కరించి బయలుదేవతను పూజించిరి.

2raaju 17:16 vaaru tama daevuDaina yehOvaa aaj~nalanniTini yanusariMpaka pOta vigrahamulaina reMDu dooDalanu chaesi daevataastaMbhamulanu nilipi aakaaSasamoohamunaku namaskariMchi bayaludaevatanu poojiMchiri.

2రాజు 17:17 మరియు తమ కుమారులను కుమార్తెలను అగ్నిగుండమును దాటించి శకునమును చిల్లంగితనమును వాడుక చేసికొని యెహోవా దృష్టికి చెడుతనము చేయుటకై తమ్మును తాము అమ్ముకొని, ఆయనకు కోపము పుట్టించిరి.

2raaju 17:17 mariyu tama kumaarulanu kumaartelanu agniguMDamunu daaTiMchi Sakunamunu chillaMgitanamunu vaaDuka chaesikoni yehOvaa dRshTiki cheDutanamu chaeyuTakai tammunu taamu ammukoni, aayanaku kOpamu puTTiMchiri.

2రాజు 17:18 కాబట్టి యెహోవా ఇశ్రాయేలువారియందు బహుగా కోపగించి, తన సముఖములోనుండి వారిని వెళ్లగొట్టెను గనుక యూదా గోత్రము గాక మరి యే గోత్రమును శేషించి యుండలేదు.

2raaju 17:18 kaabaTTi yehOvaa iSraayaeluvaariyaMdu bahugaa kOpagiMchi, tana samukhamulOnuMDi vaarini veLlagoTTenu ganuka yoodaa gOtramu gaaka mari yae gOtramunu SaeshiMchi yuMDalaedu.

2రాజు 17:19 అయితే యూదావారును తమ దేవుడైన యెహోవా ఆజ్ఞలను విడిచిపెట్టినవారై ఇశ్రాయేలువారు చేసికొనిన కట్టడలను అనుసరించిరి.

2raaju 17:19 ayitae yoodaavaarunu tama daevuDaina yehOvaa aaj~nalanu viDichipeTTinavaarai iSraayaeluvaaru chaesikonina kaTTaDalanu anusariMchiri.

2రాజు 17:20 అంతట యెహోవా ఇశ్రాయేలువారి సంతతివారినందరిని విసర్జించి, వారిని శ్రమపెట్టి దోపుడుగాండ్ల చేతికప్పగించి, వారిని తన సముఖమునుండి వెళ్లగొట్టెను.

2raaju 17:20 aMtaTa yehOvaa iSraayaeluvaari saMtativaarinaMdarini visarjiMchi, vaarini SramapeTTi dOpuDugaaMDla chaetikappagiMchi, vaarini tana samukhamunuMDi veLlagoTTenu.

2రాజు 17:21 ఆయన ఇశ్రాయేలు గోత్రములను దావీదు ఇంటివారిలోనుండి విడగొట్టివేయగా వారు నెబాతు కుమారుడైన యరొబామును రాజుగా చేసికొనిరి. ఈ యరొబాము ఇశ్రాయేలువారు యెహోవాను అనుసరింపకుండ ఆయనమీద వారిని తిరుగబడచేసి, వారు ఘోరపాపము చేయుటకు కారకుడాయెను.

2raaju 17:21 aayana iSraayaelu gOtramulanu daaveedu iMTivaarilOnuMDi viDagoTTivaeyagaa vaaru nebaatu kumaaruDaina yarobaamunu raajugaa chaesikoniri. ee yarobaamu iSraayaeluvaaru yehOvaanu anusariMpakuMDa aayanameeda vaarini tirugabaDachaesi, vaaru ghOrapaapamu chaeyuTaku kaarakuDaayenu.

2రాజు 17:22 ఇశ్రాయేలువారు యరొబాము చేసిన పాపములలో దేనిని విడువక వాటిననుసరించుచు వచ్చిరి గనుక

2raaju 17:22 iSraayaeluvaaru yarobaamu chaesina paapamulalO daenini viDuvaka vaaTinanusariMchuchu vachchiri ganuka

2రాజు 17:23 తన సేవకులైన ప్రవక్తలద్వారా యెహోవా సెలవిచ్చిన మాటచొప్పున, ఆయన ఇశ్రాయేలువారిని తన సముఖములోనుండి వెళ్లగొట్టెను. ఆ హేతువుచేత వారు తమ స్వదేశములోనుండి అష్షూరు దేశములోనికి చెరగొనిపోబడిరి; నేటివరకు వారచ్చట ఉన్నారు.

2raaju 17:23 tana saevakulaina pravaktaladvaaraa yehOvaa selavichchina maaTachoppuna, aayana iSraayaeluvaarini tana samukhamulOnuMDi veLlagoTTenu. aa haetuvuchaeta vaaru tama svadaeSamulOnuMDi ashshooru daeSamulOniki cheragonipObaDiri; naeTivaraku vaarachchaTa unnaaru.

2రాజు 17:24 అష్షూరు రాజు బబులోను, కూతా, అవ్వా, హమాతు, సెపర్వయీము అను తన దేశములలోనుండి జనులను రప్పించి, ఇశ్రాయేలువారికి మారుగా షోమ్రోను పట్టణములలో ఉంచెను గనుక వారు షోమ్రోను దేశమును స్వంతంత్రించుకొని దాని పట్టణములలో కాపురము చేసిరి.

2raaju 17:24 ashshooru raaju babulOnu, kootaa, avvaa, hamaatu, separvayeemu anu tana daeSamulalOnuMDi janulanu rappiMchi, iSraayaeluvaariki maarugaa shOmrOnu paTTaNamulalO uMchenu ganuka vaaru shOmrOnu daeSamunu svaMtaMtriMchukoni daani paTTaNamulalO kaapuramu chaesiri.

2రాజు 17:25 అయితే వారు కాపురముండ నారంభించినప్పుడు యెహోవా యందు భయభక్తులు లేనివారు గనుక యెహోవా వారి మధ్యకు సింహములను పంపెను, అవి వారిలో కొందరిని చంపెను.

2raaju 17:25 ayitae vaaru kaapuramuMDa naaraMbhiMchinappuDu yehOvaa yaMdu bhayabhaktulu laenivaaru ganuka yehOvaa vaari madhyaku siMhamulanu paMpenu, avi vaarilO koMdarini chaMpenu.

2రాజు 17:26 తమరు పట్టుకొనిన షోమ్రోను పట్టణములలో తాముంచిన జనులకు ఆ దేశపు దేవుని మర్యాద తెలియకున్నది గనుక ఆయన సింహములను పంపించెను. ఇశ్రాయేలు దేవుని మర్యాద వారికి తెలియనందున సింహములు వారిని చంపుచున్నవని వారు అష్షూరు రాజుతో మనవి చేయగా

2raaju 17:26 tamaru paTTukonina shOmrOnu paTTaNamulalO taamuMchina janulaku aa daeSapu daevuni maryaada teliyakunnadi ganuka aayana siMhamulanu paMpiMchenu. iSraayaelu daevuni maryaada vaariki teliyanaMduna siMhamulu vaarini chaMpuchunnavani vaaru ashshooru raajutO manavi chaeyagaa

2రాజు 17:27 అష్షూరు రాజు అచ్చటనుండి తేబడిన యాజకులలో ఒకనిని అచ్చటికి మీరు తోడుకొనిపోవుడి; అతడు అచ్చటికి పోయి కాపురముండి ఆ దేశపు దేవుని మర్యాదను వారికి నేర్పవలెనని ఆజ్ఞాపించెను.

2raaju 17:27 ashshooru raaju achchaTanuMDi taebaDina yaajakulalO okanini achchaTiki meeru tODukonipOvuDi; ataDu achchaTiki pOyi kaapuramuMDi aa daeSapu daevuni maryaadanu vaariki naerpavalenani aaj~naapiMchenu.

2రాజు 17:28 కాగా షోమ్రోనులోనుండి వారు పట్టుకొని వచ్చిన యాజకులలో ఒకడు వచ్చి బేతేలు ఊరిలో కాపురముండి, యెహోవాయందు భయభక్తులుగా ఉండతగిన మర్యాదను వారికి బోధించెను గాని

2raaju 17:28 kaagaa shOmrOnulOnuMDi vaaru paTTukoni vachchina yaajakulalO okaDu vachchi baetaelu oorilO kaapuramuMDi, yehOvaayaMdu bhayabhaktulugaa uMDatagina maryaadanu vaariki bOdhiMchenu gaani

2రాజు 17:29 కొందరు జనులు తమ సొంత దేవతలను పెట్టుకొని షోమ్రోనీయులు కట్టుకొనిన ఉన్నతస్థలముల మందిరములలో వాటిని ఉంచుచువచ్చిరి; మరియు వారు తమ తమ పురములలో తమకు దేవతలను కలుగజేసికొనిరి.

2raaju 17:29 koMdaru janulu tama soMta daevatalanu peTTukoni shOmrOneeyulu kaTTukonina unnatasthalamula maMdiramulalO vaaTini uMchuchuvachchiri; mariyu vaaru tama tama puramulalO tamaku daevatalanu kalugajaesikoniri.

2రాజు 17:30 బబులోనువారు సుక్కోత్బెనోతు దేవతను, కూతావారు నెర్గలు దేవతను, హమాతువారు అషీమా దేవతను,

2raaju 17:30 babulOnuvaaru sukkOtbenOtu daevatanu, kootaavaaru nergalu daevatanu, hamaatuvaaru asheemaa daevatanu,

2రాజు 17:31 ఆవీయులు నిబ్హజు దేవతను తర్తాకు దేవతను, ఎవరు వారి దేవతను పెట్టుకొనుచుండిరి. సెపర్వీయులు తమ పిల్లలను అద్రమ్మెలెకు అనెమ్మెలెకు అను సెపర్వయీముయొక్క దేవతలకు అగ్నిగుండమందు దహించుచుండిరి.

2raaju 17:31 aaveeyulu nibhaju daevatanu tartaaku daevatanu, evaru vaari daevatanu peTTukonuchuMDiri. separveeyulu tama pillalanu aadrammeleku anemmeleku anu separvayeemuyokka daevatalaku agniguMDamaMdu dahiMchuchuMDiri.

2రాజు 17:32 మరియు జనులు యెహోవాకు భయపడి, ఉన్నత స్థలముల నిమిత్తము సామాన్యులలో కొందరిని యాజకులను చేసికొనగా వారు జనులపక్షమున ఉన్నతస్థలములలో కట్టబడిన మందిరములయందు బలులు అర్పించుచుండిరి.

2raaju 17:32 mariyu janulu yehOvaaku bhayapaDi, unnata sthalamula nimittamu saamaanyulalO koMdarini yaajakulanu chaesikonagaa vaaru janulapakshamuna unnatasthalamulalO kaTTabaDina maMdiramulayaMdu balulu arpiMchuchuMDiri.

2రాజు 17:33 ఈ ప్రకారముగా వారు యెహోవా యందు భయభక్తులు గలవారైయుండి, తాము ఏ జనులలోనుండి పట్టబడిరో ఆ యా జనుల మర్యాదచొప్పున తమ దేవతలను పూజించుచుండిరి.

2raaju 17:33 ee prakaaramugaa vaaru yehOvaa yaMdu bhayabhaktulu galavaaraiyuMDi, taamu ae janulalOnuMDi paTTabaDirO aa yaa janula maryaadachoppuna tama daevatalanu poojiMchuchuMDiri.

2రాజు 17:34 నేటి వరకు తమ పూర్వమర్యాదల ప్రకారము వారు చేయుచున్నారు; యెహోవాయందు భయభక్తులు పూనక వారితో నిబంధనచేసి మీరు ఇతర దేవతలకు భయపడకయు, వాటికి నమస్కరింపకయు, పూజ చేయకయు, బలులు అర్పింపకయు,

2raaju 17:34 naeTi varaku tama poorvamaryaadala prakaaramu vaaru chaeyuchunnaaru; yehOvaayaMdu bhayabhaktulu poonaka vaaritO nibaMdhanachaesi meeru itara daevatalaku bhayapaDakayu, vaaTiki namaskariMpakayu, pooja chaeyakayu, balulu arpiMpakayu,

2రాజు 17:35 మహాధికారము చూపి బాహు బలముచేత ఐగుప్తు దేశములోనుండి మిమ్మును రప్పించిన యెహోవాయందు భయభక్తులు కలిగి ఆయనకు మాత్రమే నమస్కారముచేసి బలులు అర్పింపవలెనని ఇశ్రాయేలని పేరుపెట్టబడిన యాకోబు సంతతివారికి సెలవిచ్చిన దేవుని సేవింపకయు

2raaju 17:35 mahaadhikaaramu choopi baahu balamuchaeta aiguptu daeSamulOnuMDi mimmunu rappiMchina yehOvaayaMdu bhayabhaktulu kaligi aayanaku maatramae namaskaaramuchaesi balulu arpiMpavalenani iSraayaelani paerupeTTabaDina yaakObu saMtativaariki selavichchina daevuni saeviMpakayu

2రాజు 17:36 ఆయన ఆజ్ఞాపించిన కట్టడలను గాని విధులను గాని ధర్మశాస్త్రమును గాని ధర్మమందు దేనిని గాని అనుసరింపకయు ఉన్నారు.

2raaju 17:36 aayana aaj~naapiMchina kaTTaDalanu gaani vidhulanu gaani dharmaSaastramunu gaani dharmamaMdu daenini gaani anusariMpakayu unnaaru.

2రాజు 17:37 మరియు ఇతర దేవతలను పూజింపక మీరు బ్రదుకు దినములన్నియు మోషే మీకు వ్రాసియిచ్చిన కట్టడలను విధులను, అనగా ధర్మశాస్త్రము ధర్మమంతటిని గైకొనవలెను.

2raaju 17:37 mariyu itara daevatalanu poojiMpaka meeru braduku dinamulanniyu mOshae meeku vraasiyichchina kaTTaDalanu vidhulanu, anagaa dharmaSaastramu dharmamaMtaTini gaikonavalenu.

2రాజు 17:38 నేను మీతో చేసిన నిబంధనను మరువకయు ఇతర దేవతలను పూజింపకయు ఉండవలెను.

2raaju 17:38 naenu meetO chaesina nibaMdhananu maruvakayu itara daevatalanu poojiMpakayu uMDavalenu.

2రాజు 17:39 మీ దేవుడైన యెహోవాయందు భయభక్తులు గలవారై యుండినయెడల ఆయన మీ శత్రువులచేతిలోనుండి మిమ్మును విడిపించునని ఆయన సెలవిచ్చినను

2raaju 17:39 mee daevuDaina yehOvaayaMdu bhayabhaktulu galavaarai yuMDinayeDala aayana mee SatruvulachaetilOnuMDi mimmunu viDipiMchunani aayana selavichchinanu

2రాజు 17:40 వారు ఆయన మాటవినక తమ పూర్వపు మర్యాదచొప్పుననే జరిగించుచు వచ్చిరి.

2raaju 17:40 vaaru aayana maaTavinaka tama poorvapu maryaadachoppunanae jarigiMchuchu vachchiri.

2రాజు 17:41 ఆ ప్రజలు ఆలాగున యెహోవాయందు భయభక్తులు గలవారైనను తాము పెట్టుకొనిన విగ్రహములను పూజించుచు వచ్చిరి. మరియు తమ పితరులు చేసినట్లు వారి యింటివారును వారి సంతతివారును నేటివరకు చేయుచున్నారు.

2raaju 17:41 aa prajalu aalaaguna yehOvaayaMdu bhayabhaktulu galavaarainanu taamu peTTukonina vigrahamulanu poojiMchuchu vachchiri. mariyu tama pitarulu chaesinaTlu vaari yiMTivaarunu vaari saMtativaarunu naeTivaraku chaeyuchunnaaru.


BIBLE Nestam

Disciples of JESUS

# 2 raajulu

## adhyaayamu 18

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2రాజు 18:1 ఇశ్రాయేలు రాజును ఏలా కుమారుడునైన హోషేయ యేలుబడిలో మూడవ సంవత్సరమందు యూదారాజును ఆహాజు కుమారుడునైన హిజ్కియా యేలనారంభించెను.

2raaju 18:1 iSraayaelu raajunu aelaa kumaaruDunaina hOshaeya yaelubaDilO mooDava saMvatsaramaMdu yoodaaraajunu aahaaju kumaaruDunaina hijkiyaa yaelanaaraMbhiMchenu.

2రాజు 18:2 అతడు ఏలనారంభించినప్పుడు ఇరువది యయిదేండ్లవాడై యెరూషలేమునందు ఇరువది తొమ్మిది సంవత్సరములు ఏలెను. అతని తల్లి జెకర్యా కుమార్తె; ఆమెకు అబీ అని పేరు.

2raaju 18:2 ataDu aelanaaraMbhiMchinappuDu iruvadi yayidaeMDlavaaDai yerooshalaemunaMdu iruvadi tommidi saMvatsaramulu aelenu. atani talli jekaryaa kumaarte; aameku abee ani paeru.

2రాజు 18:3 తన పితరుడైన దావీదు చేసినట్లు అతడు యెహోవా దృష్టికి పూర్ణముగా నీతిననుసరించెను.

2raaju 18:3 tana pitaruDaina daaveedu chaesinaTlu ataDu yehOvaa dRshTiki poorNamugaa neetinanusariMchenu.

2రాజు 18:4 ఉన్నత స్థలములను కొట్టివేసి విగ్రహములను పగులగొట్టి దేవతాస్తంభములను పడగొట్టి మోషే చేసిన యిత్తడి సర్పమును ఛిన్నాభిన్నములుగా చేసెను. దానికి ఇశ్రాయేలీయులు నెహుష్టానను పేరుపెట్టి దానికి ధూపము వేయుచు వచ్చియుండిరి

2raaju 18:4 unnata sthalamulanu koTTivaesi vigrahamulanu pagulagoTTi daevataastaMbhamulanu paDagoTTi mOshae chaesina yittaDi sarpamunu Chinnaabhinnamulugaa chaesenu. daaniki iSraayaeleeyulu nehushTaananu paerupeTTi daaniki dhoopamu vaeyuchu vachchiyuMDiri

2రాజు 18:5 అతడు ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా యందు విశ్వాసముంచినవాడు; అతని తరువాత వచ్చిన యూదా రాజులలోను అతని పూర్వికులైన రాజులలోను అతనితో సమమైనవాడు ఒకడునులేడు.

2raaju 18:5 ataDu iSraayaeleeyula daevuDaina yehOvaa yaMdu viSvaasamuMchinavaaDu; atani taruvaata vachchina yoodaa raajulalOnu atani poorvikulaina raajulalOnu atanitO samamainavaaDu okaDunulaeDu.

2రాజు 18:6 అతడు యెహోవాతో హత్తుకొని, ఆయనను వెంబడించుటలో వెనుకతీయక ఆయన మోషేకు ఆజ్ఞాపించిన ఆజ్ఞలన్నిటిని గైకొనుచుండెను.

2raaju 18:6 ataDu yehOvaatO hattukoni, aayananu veMbaDiMchuTalO venukateeyaka aayana mOshaeku aaj~naapiMchina aaj~nalanniTini gaikonuchuMDenu.

2రాజు 18:7 కావున యెహోవా అతనికి తోడుగా ఉండెను; తాను వెళ్లిన చోటనెల్ల అతడు జయము పొందెను. అతడు అష్షూరు రాజునకు సేవచేయకుండ అతనిమీద తిరుగబడెను.

2raaju 18:7 kaavuna yehOvaa ataniki tODugaa uMDenu; taanu veLlina chOTanella ataDu jayamu poMdenu. ataDu ashshooru raajunaku saevachaeyakuMDa atanimeeda tirugabaDenu.

2రాజు 18:8 మరియు గాజా పట్టణమువరకు దాని సరిహద్దులవరకు కాపరుల గుడిసెలయందేమి, ప్రాకారములుగల పట్టణములయందేమి, అంతటను అతడు ఫిలిష్తీయులను ఓడించెను.

2raaju 18:8 mariyu gaajaa paTTaNamuvaraku daani sarihaddulavaraku kaaparula guDiselayaMdaemi, praakaaramulugala paTTaNamulayaMdaemi, aMtaTanu ataDu philishteeyulanu ODiMchenu.

2రాజు 18:9 రాజైన హిజ్కియా యేలుబడిలో నాలుగవ సంవత్సరమందు, ఇశ్రాయేలు రాజైన ఏలా కుమారుడగు హోషేయ యేలుబడిలో ఏడవ సంవత్సరమందు, అష్షూరు రాజైన షల్మనేసెరు షోమ్రోను పట్ణముమీదికి వచ్చి ముట్టడివేసెను.

2raaju 18:9 raajaina hijkiyaa yaelubaDilO naalugava saMvatsaramaMdu, iSraayaelu raajaina aelaa kumaaruDagu hOshaeya yaelubaDilO aeDava saMvatsaramaMdu, ashshooru raajaina shalmanaeseru shOmrOnu paTNaNamumeediki vachchi muTTaDivaesenu.

2రాజు 18:10 మూడు సంవత్సరములు పూర్తియైన తరువాత అష్షూరీయులు దాని పట్టుకొనిరి. హిజ్కియా యేలుబడిలో ఆరవ సంవత్సరమందు, ఇశ్రాయేలురాజైన హోషేయ యేలుబడిలో తొమ్మిదవ సంవత్సరమందు షోమ్రోను పట్టణము పట్టబడెను.

2raaju 18:10 mooDu saMvatsaramulu poortiyaina taruvaata ashshooreeyulu daani paTTukoniri. hijkiyaa yaelubaDilO aarava saMvatsaramaMdu, iSraayaeluraajaina hOshaeya yaelubaDilO tommidava saMvatsaramaMdu shOmrOnu paTTaNamu paTTabaDenu.

2రాజు 18:11 తమ దేవుడైన యెహోవా సెలవిచ్చిన మాట విననివారై ఆయన నిబంధనకును ఆయన సేవకుడైన మోషే ఆజ్ఞాపించిన దానంతటికిని లోబడక అతిక్రమించి యుండిరి.

2raaju 18:11 tama daevuDaina yehOvaa selavichchina maaTa vinanivaarai aayana nibaMdhanakunu aayana saevakuDaina mOshae aaj~naapiMchina daanaMtaTikini lObaDaka atikramiMchi yuMDiri.

2రాజు 18:12 అష్షూరు రాజు ఇశ్రాయేలు వారిని అష్షూరు దేశములోనికి తీసికొనిపోయి గోజాను నది దగ్గరనున్న హాలహు హాబోరు అను పట్టణములలోను మాదీయుల పట్టణములలోను వారిని ఉంచెను.

2raaju 18:12 ashshooru raaju iSraayaelu vaarini ashshooru daeSamulOniki teesikonipOyi gOjaanu nadi daggaranunna haalahu haabOru anu paTTaNamulalOnu maadeeyula paTTaNamulalOnu vaarini uMchenu.

2రాజు 18:13 రాజైన హిజ్కియా యేలుబడిలో పదునాలుగవ సంవత్సరమందు అష్షూరు రాజైన సన్హెరీబు యూదా దేశమందున్న ప్రాకారములుగల పట్టణములన్నిటి మీదికి వచ్చి వాటిని పట్టుకొనగా

2raaju 18:13 raajaina hijkiyaa yaelubaDilO padunaalugava saMvatsaramaMdu ashshooru raajaina sanhereebu yoodaa daeSamaMdunna praakaaramulugala paTTaNamulanniTi meediki vachchi vaaTini paTTukonagaa

2రాజు 18:14 యూదారాజైన హిజ్కియా లాకీషు పట్టణమందున్న అష్షూరు రాజునొద్దకు దూతలను పంపి నావలన తప్పు వచ్చినది; నాయొద్దనుండి తిరిగి నీవు వెళ్లిపోయినయెడల నామీద నీవు మోపినదానిని నేను భరించుదునని వర్తమానము చేయగా, అష్షూరు రాజు యూదా రాజైన హిజ్కియాకు ఆరువందల మణుగుల వెండియు అరువది మణుగుల బంగారమును జుల్మానాగా నియమించెను.

2raaju 18:14 yoodaaraajaina hijkiyaa laakeeshu paTTaNamaMdunna ashshooru raajunoddaku dootalanu paMpi naavalana tappu vachchinadi; naayoddanuMDi tirigi neevu veLlipOyinayeDala naameeda neevu mOpinadaanini naenu bhariMchudunani vartamaanamu chaeyagaa, ashshooru raaju yoodaa raajaina hijkiyaaku aaruvaMdala maNugula veMDiyu aruvadi maNugula baMgaaramunu julmaanaagaa niyamiMchenu.

2రాజు 18:15 కావున హిజ్కియా యెహోవా మందిరమందును రాజనగరునందున్న పదార్థములలో కనబడిన వెండియంతయు అతనికిచ్చెను.

2raaju 18:15 kaavuna hijkiyaa yehOvaa maMdiramaMdunu raajanagarunaMdunna padaarthamulalO kanabaDina veMDiyaMtayu atanikichchenu.

2రాజు 18:16 మరియు ఆ కాలమందు హిజ్కియా దేవాలయపు తలుపులకున్న బంగారమును తాను కట్టించిన స్తంభములకున్న బంగారమును తీయించి అష్షూరు రాజునకిచ్చెను.

2raaju 18:16 mariyu aa kaalamaMdu hijkiyaa daevaalayapu talupulakunna baMgaaramunu taanu kaTTiMchina staMbhamulakunna baMgaaramunu teeyiMchi ashshooru raajunakichchenu.

2రాజు 18:17 అంతట అష్షూరు రాజు తర్తానును రబ్సారీసును రబ్షాకేనును లాకీషు పట్టణమునుండి యెరూషలేమునందున్న రాజైన హిజ్కియామీదికి బహు గొప్ప సమూహముతో పంపెను. వారు యెరూషలేముమీదికి వచ్చి చాకిరేవు మార్గమందున్న మెరకకొలను కాలువయొద్ద ప్రవేశించి నిలిచి రాజును పిలువనంపగా

2raaju 18:17 aMtaTa ashshooru raaju tartaanunu rabsaareesunu rabshaakaenunu laakeeshu paTTaNamunuMDi yerooshalaemunaMdunna raajaina hijkiyaameediki bahu goppa samoohamutO paMpenu. vaaru yerooshalaemumeediki vachchi chaakiraevu maargamaMdunna merakakolanu kaaluvayodda pravaeSiMchi nilichi raajunu piluvanaMpagaa

2రాజు 18:18 హిల్కీయా కుమారుడును గృహనిర్వాహకుడునైన ఎల్యాకీమును, శాస్త్రియగు షెబ్నాయును, రాజ్యపు దస్తావేజుల మీద నున్న ఆసాపు కుమారుడైన యోవాహును వారియొద్దకు పోయిరి.

2raaju 18:18 hilkeeyaa kumaaruDunu gRhanirvaahakuDunaina elyaakeemunu, Saastriyagu shebnaayunu, raajyapu dastaavaejula meeda nunna aasaapu kumaaruDaina yOvaahunu vaariyoddaku pOyiri.

2రాజు 18:19 అప్పుడు రబ్షాకే వారితో ఇట్లనెను ఈ మాట హిజ్కియాతో తెలియజెప్పుడు మహారాజైన అష్షూరు రాజు సెలవిచ్చినదేమనగా నీవు ఈలాగు చెప్పవలెను. నీవు నమ్ముకొను ఈ ఆశ్రయాస్పదము ఏపాటి ప్రయోజనకారి?

2raaju 18:19 appuDu rabshaakae vaaritO iTlanenu ee maaTa hijkiyaatO teliyajeppuDu mahaaraajaina ashshooru raaju selavichchinadaemanagaa neevu eelaagu cheppavalenu. neevu nammukonu ee aaSrayaaspadamu aepaaTi prayOjanakaari?

2రాజు 18:20 యుద్ధ విషయములో నీ యోచనయు నీ బలమును వట్టిమాటలే. ఎవని నమ్ముకొని నామీద తిరుగుబాటు చేయుచున్నావు?

2raaju 18:20 yuddha vishayamulO nee yOchanayu nee balamunu vaTTimaaTalae. evani nammukoni naameeda tirugubaaTu chaeyuchunnaavu?

2రాజు 18:21 నలిగిన రెల్లువంటి యీ ఐగుప్తును నీవు నమ్ముకొనుచున్నావు గదా ఒకడు దానిమీద ఆనుకొన్నయెడల అది వానిచేతికి గుచ్చుకొని దూసిపోవును. ఐగుప్తు రాజైన ఫరో అతని నమ్ముకొను వారికందరికిని అట్టివాడే.

2raaju 18:21 naligina relluvaMTi yee aiguptunu neevu nammukonuchunnaavu gadaa okaDu daanimeeda aanukonnayeDala adi vaanichaetiki guchchukoni doosipOvunu. aiguptu raajaina pharO atani nammukonu vaarikaMdarikini aTTivaaDae.

2రాజు 18:22 మా దేవుడైన యెహోవాను మేము నమ్ముకొనుచున్నామని మీరు నాతో చెప్పెదరేమో సరే. యెరూషలేమందున్న యీ బలిపీఠమునొద్ద మాత్రమే మీరు నమస్కారము చేయవలెనని యూదా వారికిని యెరూషలేము వారికిని ఆజ్ఞ ఇచ్చి హిజ్కియా యెవని ఉన్నతస్థలములను బలిపీఠములను పడగొట్టెనో ఆయనేగదా యెహోవా?

2raaju 18:22 maa daevuDaina yehOvaanu maemu nammukonuchunnaamani meeru naatO cheppedaraemO sarae. yerooshalaemaMdunna yee balipeeThamunodda maatramae meeru namaskaaramu chaeyavalenani yoodaa vaarikini yerooshalaemu vaarikini aaj~na ichchi hijkiyaa yevani unnatasthalamulanu balipeeThamulanu paDagoTTenO aayanaegadaa yehOvaa?

2రాజు 18:23 కావున చిత్తగించి అష్షూరు రాజైన నా యేలినవానితో పందెము వేయుము; రెండువేల గుఱ్ఱములమీద రౌతులను ఎక్కించుటకు నీకు శక్తియున్నయెడల నేను వాటిని నీకిచ్చెదను.

2raaju 18:23 kaavuna chittagiMchi ashshooru raajaina naa yaelinavaanitO paMdemu vaeyumu; reMDuvaela gu~r~ramulameeda rautulanu ekkiMchuTaku neeku SaktiyunnayeDala naenu vaaTini neekichchedanu.

2రాజు 18:24 అట్లయితే నా యజమానుని సేవకులలో అత్యల్పుడైన అధిపతియగు ఒకనిని నీవేలాగు ఎదిరింతువు? రథములను రౌతులను పంపునని ఐగుప్తు రాజును నీవు ఆశ్రయించుకొంటివే.

2raaju 18:24 aTlayitae naa yajamaanuni saevakulalO atyalpuDaina adhipatiyagu okanini neevaelaagu ediriMtuvu? rathamulanu rautulanu paMpunani aiguptu raajunu neevu aaSrayiMchukoMTivae.

2రాజు 18:25 యెహోవా సెలవునొందకయే ఈ దేశమును పాడుచేయుటకు నేను వచ్చితినా? లేదు; ఆ దేశముమీదికి పోయి దాని పాడుచేయుమని యెహోవా నాకు ఆజ్ఞ ఇచ్చెను అనెను.

2raaju 18:25 yehOvaa selavunoMdakayae ee daeSamunu paaDuchaeyuTaku naenu vachchitinaa? laedu; aa daeSamumeediki pOyi daani paaDuchaeyumani yehOvaa naaku aaj~na ichchenu anenu.

2రాజు 18:26 హిల్కీయా కుమారుడైన ఎల్యాకీము షెబ్నాయు యోవాహు అనువారు చిత్తగించుము, నీ దాసులమైన మాకు సిరియా భాష తెలియును గనుక దానితో మాటలాడుము; ప్రాకారముమీద నున్న ప్రజల వినికిడిలో యూదుల భాషతో మాటలాడకుమని రబ్షాకేతో అనగా

2raaju 18:26 hilkeeyaa kumaaruDaina elyaakeemu shebnaayu yOvaahu anuvaaru chittagiMchumu, nee daasulamaina maaku siriyaa bhaasha teliyunu ganuka daanitO maaTalaaDumu; praakaaramumeeda nunna prajala vinikiDilO yoodula bhaashatO maaTalaaDakumani rabshaakaetO anagaa

2రాజు 18:27 రబ్షాకే ఈ మాటలు చెప్పుటకై నా యజమానుడు నీ యజమానుని యొద్దకును నీయొద్దకును నన్ను పంపెనా? తమ మలమును తినునట్లును తమ మూత్రమును త్రాగునట్లును మీతోకూడ ప్రాకారముమీద కూర్చున్నవారియొద్దకును నన్ను పంపెనుగదా అని చెప్పి

2raaju 18:27 rabshaakae ee maaTalu cheppuTakai naa yajamaanuDu nee yajamaanuni yoddakunu neeyoddakunu nannu paMpenaa? tama malamunu tinunaTlunu tama mootramunu traagunaTlunu meetOkooDa praakaaramumeeda koorchunnavaariyoddakunu nannu paMpenugadaa ani cheppi

2రాజు 18:28 గొప్ప శబ్దముతో యూదా భాషతో ఇట్లనెను మహారాజైన అష్షూరు రాజు సెలవిచ్చిన మాటలు వినుడి. రాజు సెలవిచ్చినదేమనగా

2raaju 18:28 goppa SabdamutO yoodaa bhaashatO iTlanenu mahaaraajaina ashshooru raaju selavichchina maaTalu vinuDi. raaju selavichchinadaemanagaa

2రాజు 18:29 హిజ్కియా చేత మోసపోకుడి; నాచేతిలోనుండి మిమ్మును విడిపింప శక్తి వానికి చాలదు.

2raaju 18:29 hijkiyaa chaeta mOsapOkuDi; naachaetilOnuMDi mimmunu viDipiMpa Sakti vaaniki chaaladu.

2రాజు 18:30 యెహోవానుబట్టి మిమ్మును నమ్మించి యెహోవా మనలను విడిపించును, ఈ పట్టణము అష్షూరు రాజు చేతిలో చిక్కక పోవునని హిజ్కియా చెప్పుచున్నాడే.

2raaju 18:30 yehOvaanubaTTi mimmunu nammiMchi yehOvaa manalanu viDipiMchunu, ee paTTaNamu ashshooru raaju chaetilO chikkaka pOvunani hijkiyaa cheppuchunnaaDae.

2రాజు 18:31 హిజ్కియా చెప్పిన మాట మీరంగీకరింపవద్దు; అష్షూరు రాజు సెలవిచ్చినదేమనగా నాతో సంధిచేసికొని నాయొద్దకు మీరు బయటికి వచ్చినయెడల మీలో ప్రతిమనిషి తన ద్రాక్షచెట్టుఫలమును తన అంజూరపుచెట్టు ఫలమును తినుచు తన బావి నీళ్లు త్రాగుచు ఉండును.

2raaju 18:31 hijkiyaa cheppina maaTa meeraMgeekariMpavaddu; ashshooru raaju selavichchinadaemanagaa naatO saMdhichaesikoni naayoddaku meeru bayaTiki vachchinayeDala meelO pratimanishi tana draakshacheTTuphalamunu tana aMjoorapucheTTu phalamunu tinuchu tana baavi neeLlu traaguchu uMDunu.

2రాజు 18:32 అటుపిమ్మట మీరు చావక బ్రదుకునట్లుగా మేము వచ్చి మీ దేశమువంటి దేశమునకు, అనగా గోధుమలును ద్రాక్షారసమును గల దేశమునకును, ఆహారమును ద్రాక్షచెట్లును గల దేశమునకును, ఒలీవతైలమును తేనెయునుగల దేశమునకును మిమ్మును తీసికొనిపోవుదును, అచ్చట మీరు సుఖముగా నుందురు. కావున యెహోవా మిమ్మును విడిపించునని చెప్పి హిజ్కియా మీకు బోధించు మాటలను వినవద్దు.

2raaju 18:32 aTupimmaTa meeru chaavaka bradukunaTlugaa maemu vachchi mee daeSamuvaMTi daeSamunaku, anagaa gOdhumalunu draakshaarasamunu gala daeSamunakunu, aahaaramunu draakshacheTlunu gala daeSamunakunu, oleevatailamunu taeneyunugala daeSamunakunu mimmunu teesikonipOvudunu, achchaTa meeru sukhamugaa nuMduru. kaavuna yehOvaa mimmunu viDipiMchunani cheppi hijkiyaa meeku bOdhiMchu maaTalanu vinavaddu.

2రాజు 18:33 ఆ యా జనముల దేవతలలో ఏదైనను తన దేశమును అష్షూరు రాజు చేతిలోనుండి విడిపించెనా?

2raaju 18:33 aa yaa janamula daevatalalO aedainanu tana daeSamunu ashshooru raaju chaetilOnuMDi viDipiMchenaa?

2రాజు 18:34 హమాతు దేవతలు ఏమాయెను? అర్పాదు దేవతలు ఏమాయెను? సెపర్వయీము దేవతలు ఏమాయెను? హేన ఇవ్వా అనువారి దేవతలు ఏమాయెను? (షోమ్రోను దేశపు) దేవత మాచేతిలోనుండి షోమ్రోనును విడిపించెనా?

2raaju 18:34 hamaatu daevatalu aemaayenu? arpaadu daevatalu aemaayenu? separvayeemu daevatalu aemaayenu? haena ivvaa anuvaari daevatalu aemaayenu? (shOmrOnu daeSapu) daevata maachaetilOnuMDi shOmrOnunu viDipiMchenaa?

2రాజు 18:35 యెహోవా మాచేతిలోనుండి యెరూషలేమును విడిపించుననుటకు ఆ యా దేశముల దేవతలలో ఏదైనను తన దేశమును మాచేతిలోనుండి విడిపించినది కలదా అని చెప్పెను.

2raaju 18:35 yehOvaa maachaetilOnuMDi yerooshalaemunu viDipiMchunanuTaku aa yaa daeSamula daevatalalO aedainanu tana daeSamunu maachaetilOnuMDi viDipiMchinadi kaladaa ani cheppenu.

2రాజు 18:36 అయితే అతనికి ప్రత్యుత్తరమియ్యవద్దని రాజు సెలవిచ్చియుండుటచేత జనులు ఎంతమాత్రమును ప్రత్యుత్తరమియ్యక ఊరకుండిరి.

2raaju 18:36 ayitae ataniki pratyuttaramiyyavaddani raaju selavichchiyuMDuTachaeta janulu eMtamaatramunu pratyuttaramiyyaka oorakuMDiri.

2రాజు 18:37 గృహనిర్వాహకుడును హిల్కీయా కుమారుడునైన ఎల్యాకీమును, శాస్త్రియగు షెబ్నాయును, రాజ్యపు దస్తావేజులమీదనున్న ఆసాపు కుమారుడైన యోవాహును, బట్టలు చింపుకొని హిజ్కియాయొద్దకు వచ్చి, రబ్షాకే పలికిన మాటలన్నియు తెలియజెప్పిరి.

2raaju 18:37 gRhanirvaahakuDunu hilkeeyaa kumaaruDunaina elyaakeemunu, Saastriyagu shebnaayunu, raajyapu dastaavaejulameedanunna aasaapu kumaaruDaina yOvaahunu, baTTalu chiMpukoni hijkiyaayoddaku vachchi, rabshaakae palikina maaTalanniyu teliyajeppiri.


BIBLE Nestam

*Disciples of JESUS*

# 2 raajulu

## adhyaayamu 19

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2రాజు 19:1 హిజ్కియా విని తన బట్టలు చింపుకొని గోనెపట్ట కట్టుకొని యెహోవా మందిరమునకు పోయి

2raaju 19:1 hijkiyaa vini tana baTTalu chiMpukoni gOnepaTTa kaTTukoni yehOvaa maMdiramunaku pOyi

2రాజు 19:2 గృహనిర్వాహకుడగు ఎల్యాకీమును, శాస్త్రి షెబ్నాను, యాజకులలో పెద్దలను, ఆమోజు కుమారుడును ప్రవక్తయునైన యెషయాయొద్దకు పంపెను.

2raaju 19:2 gRhanirvaahakuDagu elyaakeemunu, Saastri shebnaanu, yaajakulalO peddalanu, aamOju kumaaruDunu pravaktayunaina yeshayaayoddaku paMpenu.

2రాజు 19:3 వీరు గోనెపట్ట కట్టుకొని అతనియొద్దకు వచ్చి అతనితో ఇట్లనిరి హిజ్కియా సెలవిచ్చునదేమనగా ఈ దినము శ్రమయు శిక్షయు దూషణయు గల దినము;పిల్లలు పుట్టవచ్చిరి గాని కనుటకు శక్తి చాలదు.

2raaju 19:3 veeru gOnepaTTa kaTTukoni ataniyoddaku vachchi atanitO iTlaniri hijkiyaa selavichchunadaemanagaa ee dinamu Sramayu Sikshayu dooshaNayu gala dinamu;pillalu puTTavachchiri gaani kanuTaku Sakti chaaladu.

2రాజు 19:4 జీవముగల దేవుని దూషించుటకై అష్షూరు రాజైన తన యజమానునిచేత పంపబడిన రబ్షాకే పలికిన మాటలన్నియు నీ దేవుడైన యెహోవా ఒకవేళ ఆలకించి, నీ దేవుడైన యెహోవాకు వినబడియున్న ఆ మాటలనుబట్టి ఆయన అష్షూరు రాజును గద్దించునేమో కాబట్టి నిలిచిన శేషముకొరకు నీవు హెచ్చుగా ప్రార్థన చేయుము.

2raaju 19:4 jeevamugala daevuni dooshiMchuTakai ashshooru raajaina tana yajamaanunichaeta paMpabaDina rabshaakae palikina maaTalanniyu nee daevuDaina yehOvaa okavaeLa aalakiMchi, nee daevuDaina yehOvaaku vinabaDiyunna aa maaTalanubaTTi aayana ashshooru raajunu gaddiMchunaemO kaabaTTi nilichina Saeshamukoraku neevu hechchugaa praarthana chaeyumu.

2రాజు 19:5 రాజైన హిజ్కియా సేవకులు యెషయాయొద్దకు రాగా

2raaju 19:5 raajaina hijkiyaa saevakulu yeshayaayoddaku raagaa

2రాజు 19:6 యెషయా వారితో ఇట్లనెను మీ యజమానునికి ఈ మాట తెలియజేయుడి యెహోవా సెలవిచ్చునదేమనగా అష్షూరు రాజు పనివారు నన్ను దూషింపగా నీవు వినిన మాటలకు భయపడవద్దు.

2raaju 19:6 yeshayaa vaaritO iTlanenu mee yajamaanuniki ee maaTa teliyajaeyuDi yehOvaa selavichchunadaemanagaa ashshooru raaju panivaaru nannu dooshiMpagaa neevu vinina maaTalaku bhayapaDavaddu.

2రాజు 19:7 అతనిలో ఒక యాత్మను నేను పుట్టింతును, అతడు వదంతి విని తన దేశమునకు వెళ్ళిపోవును; తన దేశమందు కత్తిచేత అతని కూలచేయుదును.

2raaju 19:7 atanilO oka yaatmanu naenu puTTiMtunu, ataDu vadaMti vini tana daeSamunaku veLLipOvunu; tana daeSamaMdu kattichaeta atani koolachaeyudunu.

2రాజు 19:8 అష్షూరు రాజు లాకీషు పట్టణమును విడిచివెళ్లి లిబ్నామీద యుద్ధము చేయుచుండగా రబ్షాకే పోయి అతని కలిసికొనెను.

2raaju 19:8 ashshooru raaju laakeeshu paTTaNamunu viDichiveLli libnaameeda yuddhamu chaeyuchuMDagaa rabshaakae pOyi atani kalisikonenu.

2రాజు 19:9 అంతట కూషురాజైన తిర్హాకా తనమీద యుద్ధము చేయుటకు వచ్చెనని అష్షూరు రాజునకు వినబడినప్పుడు, అతడు ఇంకొకసారి హిజ్కియాయొద్దకు దూతలను పంపి యీలాగు ఆజ్ఞ ఇచ్చెను.

2raaju 19:9 aMtaTa kooshuraajaina tirhaakaa tanameeda yuddhamu chaeyuTaku vachchenani ashshooru raajunaku vinabaDinappuDu, ataDu iMkokasaari hijkiyaayoddaku dootalanu paMpi yeelaagu aaj~na ichchenu.

2రాజు 19:10 యూదా రాజగు హిజ్కియాతో ఈలాగు చెప్పుడి యెరూషలేము అష్షూరు రాజు చేతికి అప్పగింపబడదని చెప్పి నీవు నమ్ముకొనియున్న నీ దేవునిచేత మోసపోకుము.

2raaju 19:10 yoodaa raajagu hijkiyaatO eelaagu cheppuDi yerooshalaemu ashshooru raaju chaetiki appagiMpabaDadani cheppi neevu nammukoniyunna nee daevunichaeta mOsapOkumu.

2రాజు 19:11 ఇదిగో అష్షూరు రాజులు సకల దేశములను బొత్తిగా నశింపజేసిన సంగతి నీకు వినబడినది గదా నీవు మాత్రము తప్పించుకొందువా?

2raaju 19:11 idigO ashshooru raajulu sakala daeSamulanu bottigaa naSiMpajaesina saMgati neeku vinabaDinadi gadaa neevu maatramu tappiMchukoMduvaa?

2రాజు 19:12 నా పితరులు నిర్మూలముచేసిన గోజానువారు గాని హారాను వారు గాని, రెజెపులు గాని, తెలశ్శారులో నుండిన ఏదెనీయులు గాని తమ దేవతల సహాయమువలన తప్పించుకొనిరా?

2raaju 19:12 naa pitarulu nirmoolamuchaesina gOjaanuvaaru gaani haaraanu vaaru gaani, rejepulu gaani, telaSSaarulO nuMDina aedeneeyulu gaani tama daevatala sahaayamuvalana tappiMchukoniraa?

2రాజు 19:13 హమాతు రాజు ఏమాయెను? అర్పాదు రాజును సెపర్వియీము హేన ఇవ్వా అను పట్టణముల రాజులును ఏమైరి?

2raaju 19:13 hamaatu raaju aemaayenu? arpaadu raajunu separviyeemu haena ivvaa anu paTTaNamula raajulunu aemairi?

2రాజు 19:14 హిజ్కియా దూతలచేతిలోనుండి ఆ ఉత్తరము తీసికొని చదివి, యెహోవా మందిరములోనికి పోయి యెహోవా సన్నిధిని దాని విప్పి పరచి

2raaju 19:14 hijkiyaa dootalachaetilOnuMDi aa uttaramu teesikoni chadivi, yehOvaa maMdiramulOniki pOyi yehOvaa sannidhini daani vippi parachi

2రాజు 19:15 యెహోవా సన్నిధిని ఇట్లని ప్రార్థన చేసెను యెహోవా, కెరూబుల మధ్యను నివసించుచున్న ఇశ్రాయేలీయుల దేవా, భూమ్యాకాశములను కలుగజేసిన అద్వితీయ దేవా, నీవు లోకమందున్న సకల రాజ్యములకు దేవుడవైయున్నావు.

2raaju 19:15 yehOvaa sannidhini iTlani praarthana chaesenu yehOvaa, keroobula madhyanu nivasiMchuchunna iSraayaeleeyula daevaa, bhoomyaakaaSamulanu kalugajaesina adviteeya daevaa, neevu lOkamaMdunna sakala raajyamulaku daevuDavaiyunnaavu.

2రాజు 19:16 యెహోవా, చెవియొగ్గి ఆలకింపుము; యెహోవా, కన్నులు తెరచి దృష్టించుము; జీవముగల దేవుడవైన నిన్ను దూషించుటకై సన్హెరీబు పంపినవాని మాటలను చెవిని బెట్టుము.

2raaju 19:16 yehOvaa, cheviyoggi aalakiMpumu; yehOvaa, kannulu terachi dRshTiMchumu; jeevamugala daevuDavaina ninnu dooshiMchuTakai sanhereebu paMpinavaani maaTalanu chevini beTTumu.

2రాజు 19:17 యెహోవా, అష్షూరు రాజులు ఆ జనములను వారి దేశములను పాడుచేసి

2raaju 19:17 yehOvaa, ashshooru raajulu aa janamulanu vaari daeSamulanu paaDuchaesi

2రాజు 19:18 వారి దేవతలను అగ్నిలో వేసినది నిజమే. ఆ రాజ్యముల దేవతలు నిజమైన దేవుండ్లు కాక మనుష్యులచేత చేయబడిన కఱ్ఱలు రాళ్లే గనుక వారు వారిని నిర్మూలము చేసిరి.

2raaju 19:18 vaari daevatalanu agnilO vaesinadi nijamae. aa raajyamula daevatalu nijamaina daevuMDlu kaaka manushyulachaeta chaeyabaDina ka~r~ralu raaLlae ganuka vaaru vaarini nirmoolamu chaesiri.

2రాజు 19:19 యెహోవా మా దేవా; లోకమందున్న సమస్త జనులు నీవే నిజముగా అద్వితీయ దేవుడవైన యెహోవావని తెలిసికొనునట్లుగా అతనిచేతిలోనుండి మమ్మును రక్షించుము.

2raaju 19:19 yehOvaa maa daevaa; lOkamaMdunna samasta janulu neevae nijamugaa adviteeya daevuDavaina yehOvaavani telisikonunaTlugaa atanichaetilOnuMDi mammunu rakshiMchumu.

2రాజు 19:20 అంతట ఆమోజు కుమారుడైన యెషయా హిజ్కియాయొద్దకు ఈ వర్తమానము పంపెను ఇశ్రాయేలీయుల దేవుడగు యెహోవా సెలవిచ్చునదేమనగా అష్షూరు రాజైన సన్హెరీబు విషయమందు నీవు నా యెదుట చేసిన ప్రార్థన నేను అంగీకరించియున్నాను.

2raaju 19:20 aMtaTa aamOju kumaaruDaina yeshayaa hijkiyaayoddaku ee vartamaanamu paMpenu iSraayaeleeyula daevuDagu yehOvaa selavichchunadaemanagaa ashshooru raajaina sanhereebu vishayamaMdu neevu naa yeduTa chaesina praarthana naenu aMgeekariMchiyunnaanu.

2రాజు 19:21 అతనిగూర్చి యెహోవా సెలవిచ్చుమాట యేదనగా సీయోను కుమారియైన కన్యక నిన్ను దూషణ చేయుచున్నది; నిన్ను అపహాస్యము చేయుచున్నది; యెరూషలేము కుమారి నిన్ను చూచి తల ఊచుచున్నది.

2raaju 19:21 atanigoorchi yehOvaa selavichchumaaTa yaedanagaa seeyOnu kumaariyaina kanyaka ninnu dooshaNa chaeyuchunnadi; ninnu apahaasyamu chaeyuchunnadi; yerooshalaemu kumaari ninnu choochi tala oochuchunnadi.

2రాజు 19:22 నీవు ఎవనిని తిరస్కరించితివి? ఎవనిని దూషించితివి? నీవు గర్వించి యెవనిని భయపెట్టితివి?

2raaju 19:22 neevu evanini tiraskariMchitivi? evanini dooshiMchitivi? neevu garviMchi yevanini bhayapeTTitivi?

2రాజు 19:23 ఇశ్రాయేలీయుల పరిశుద్ధ దేవునినే గదా నీ దూతలచేత యెహోవాను తిరస్కరించి పలికించిన మాటలు ఇవే గదా.నా రథముల సముదాయముతో నేను పర్వత శిఖరములకును

లెబానోను పార్శ్వములకును ఎక్కియున్నాను ఎత్తుగల దాని దేవదారు వృక్షములను శ్రేష్ఠమైన సరళవృక్షములను నరికివేసియున్నాను వాని దూరపు సరిహద్దులలో సత్రములలోనికిని కర్మెలు ఫలవంతములగు క్షేత్రమైన అడవిలోనికిని ప్రవేశించియున్నాను.

2raaju 19:23 iSraayaeleeyula pariSuddha daevuninae gadaa nee dootalachaeta yehOvaanu tiraskariMchi palikiMchina maaTalu ivae gadaa.naa rathamula samudaayamutO naenu parvata Sikharamulakunu lebaanOnu paarSvamulakunu ekkiyunnaanu ettugala daani daevadaaru vRkshamulanu SraeshThamaina saraLavRkshamulanu narikivaesiyunnaanu vaani doorapu sarihaddulalO satramulalOnikini karmelu phalavaMtamulagu kshaetramaina aDavilOnikini pravaeSiMchiyunnaanu.

2రాజు 19:24 నేను త్రవ్వి పరుల నీళ్లు పానము చేసియున్నాను నా అరకాలిచేత నేను దిట్టమైన స్థలముల నదులనన్నిటిని ఎండిపోజేసియున్నాను.

2raaju 19:24 naenu travvi parula neeLlu paanamu chaesiyunnaanu naa arakaalichaeta naenu diTTamaina sthalamula nadulananniTini eMDipOjaesiyunnaanu.

2రాజు 19:25 నేనే పూర్వమందే దీని కలుగజేసితిననియు పురాతనకాలమందే దీని నిర్ణయించితిననియు నీకు వినబడలేదా? ప్రాకారములుగల పట్టణములను నీవు పాడు దిబ్బలుగా చేయుట నావలననే సంభవించినది.

2raaju 19:25 naenae poorvamaMdae deeni kalugajaesitinaniyu puraatanakaalamaMdae deeni nirNayiMchitinaniyu neeku vinabaDalaedaa? praakaaramulugala paTTaNamulanu neevu paaDu dibbalugaa chaeyuTa naavalananae saMbhaviMchinadi.

2రాజు 19:26 కాబట్టి వాటి కాపురస్థులు బలహీనులై జడిసిరి విభ్రాంతినొంది పొలములోని గడ్డివలెను కాడవేయని చేలవలెను అయిరి.

2raaju 19:26 kaabaTTi vaaTi kaapurasthulu balaheenulai jaDisiri vibhraaMtinoMdi polamulOni gaDDivalenu kaaDavaeyani chaelavalenu ayiri.

2రాజు 19:27 నీవు కూర్చుండుటయు బయలువెళ్లుటయు లోపలికి వచ్చుటయు నామీదవేయు రంకెలును నాకు తెలిసేయున్నవి.

2raaju 19:27 neevu koorchuMDuTayu bayaluveLluTayu lOpaliki vachchuTayu naameedavaeyu raMkelunu naaku telisaeyunnavi.

2రాజు 19:28 నామీద నీవు వేయు రంకెలును నీవు చేసిన కలహమును నా చెవులలో జొచ్చెను గనుక నా గాలమును నీ ముక్కునకు తగిలించెదను. నా కళ్లెము నీ నోటిలో పెట్టి నిన్ను మళ్లించెదను. నీవు వచ్చిన మార్గముననే నిన్ను మళ్లించెదను.

2raaju 19:28 naameeda neevu vaeyu raMkelunu neevu chaesina kalahamunu naa chevulalO jochchenu ganuka naa gaalamunu nee mukkunaku tagiliMchedanu. naa kaLlemu nee nOTilO peTTi ninnu maLliMchedanu. neevu vachchina maargamunanae ninnu maLliMchedanu.

2రాజు 19:29 మరియు యెషయా చెప్పినదేమనగా హిజ్కియా, నీకిదే సూచనయగును. ఈ సంవత్సరమందు దానంతట అదే పండు ధాన్యమును, రెండవ సంవత్సరమందు దానినుండి కలుగు ధాన్యమును మీరు భుజింతురు, మూడవ సంవత్సరమున మీరు విత్తనము విత్తి చేలు కోయుదురు; ద్రాక్షతోటలు నాటి వాటిఫలము అనుభవించుదురు.

2raaju 19:29 mariyu yeshayaa cheppinadaemanagaa hijkiyaa, neekidae soochanayagunu. ee saMvatsaramaMdu daanaMtaTa adae paMDu dhaanyamunu, reMDava saMvatsaramaMdu daaninuMDi kalugu dhaanyamunu meeru bhujiMturu, mooDava saMvatsaramuna meeru vittanamu vitti chaelu kOyuduru; draakshatOTalu naaTi vaaTiphalamu anubhaviMchuduru.

2రాజు 19:30 యూదా వంశములో తప్పించుకొనిన శేషము ఇంకను క్రిందికి వేరు తన్ని మీదికి ఎదిగి ఫలించును.

2raaju 19:30 yoodaa vaMSamulO tappiMchukonina Saeshamu iMkanu kriMdiki vaeru tanni meediki edigi phaliMchunu.

2రాజు 19:31 శేషించువారు యెరూషలేములోనుండి బయలుదేరుదురు; తప్పించుకొనినవారు సీయోను కొండలోనుండి బయలుదేరుదురు; సైన్యములకధిపతియగు యెహోవా ఆసక్తి దీని నెరవేర్చును.

2raaju 19:31 SaeshiMchuvaaru yerooshalaemulOnuMDi bayaludaeruduru; tappiMchukoninavaaru seeyOnu koMDalOnuMDi bayaludaeruduru; sainyamulakadhipatiyagu yehOvaa aasakti deeni neravaerchunu.

2రాజు 19:32 కాబట్టి అష్షూరు రాజునుగూర్చి యెహోవా సెలవిచ్చునదేమనగా అతడు ఈ పట్టణములోనికి రాడు; దానిమీద ఒక బాణమైన ప్రయోగింపడు; ఒక కేడెమునైన దానికి కనుపరచడు; దానియెదుట ముట్టడిదిబ్బ కట్టడు.

2raaju 19:32 kaabaTTi ashshooru raajunugoorchi yehOvaa selavichchunadaemanagaa ataDu ee paTTaNamulOniki raaDu; daanimeeda oka baaNamaina prayOgiMpaDu; oka kaeDemunaina daaniki kanuparachaDu; daaniyeduTa muTTaDidibba kaTTaDu.

2రాజు 19:33 ఈ పట్టణములోపలికి రాక తాను వచ్చిన మార్గముననే అతడు తిరిగిపోవును; ఇదే యెహోవా వాక్కు.

2raaju 19:33 ee paTTaNamulOpaliki raaka taanu vachchina maargamunanae ataDu tirigipOvunu; idae yehOvaa vaakku.

2రాజు 19:34 నా నిమిత్తమును నా సేవకుడైన దావీదు నిమిత్తమును నేను ఈ పట్టణమును కాపాడి రక్షించుదును.

2raaju 19:34 naa nimittamunu naa saevakuDaina daaveedu nimittamunu naenu ee paTTaNamunu kaapaaDi rakshiMchudunu.

2రాజు 19:35 ఆ రాత్రియే యెహోవా దూత బయలుదేరి అష్షూరు వారి దండుపేటలో జొచ్చి లక్ష యెనుబదియయిదు వేలమందిని హతముచేసెను. ఉదయమున జనులు లేచి చూడగా వారందరును మృతకళేబరములై యుండిరి.

2raaju 19:35 aa raatriyae yehOvaa doota bayaludaeri ashshooru vaari daMDupaeTalO jochchi laksha yenubadiyayidu vaelamaMdini hatamuchaesenu. udayamuna janulu laechi chooDagaa vaaraMdarunu mRtakaLaebaramulai yuMDiri.

2రాజు 19:36 అష్షూరు రాజైన సన్హెరీబు తిరిగిపోయి నీనెవె పట్టణమునకు

2raaju 19:36 ashshooru raajaina sanhereebu tirigipOyi neeneve paTTaNamunaku

2రాజు 19:37 వచ్చి నివసించిన తరువాత అతడు నిస్రోకు అను తన దేవత మందిరమందు మ్రొక్కుచుండగా అతని కుమారులైన అద్రెమ్మెలెకును షరెజెరును ఖడ్గముతో అతని చంపి అరారాతు దేశములోనికి తప్పించుకొని పోయిరి; అప్పుడు అతని కుమారుడైన ఏసర్హద్దోను అతనికి మారుగా రాజాయెను.


2raaju 19:37 vachchi nivasiMchina taruvaata ataDu nisrOku anu tana daevata maMdiramaMdu mrokkuchuMDagaa atani kumaarulaina adremmelekunu sharejerunu khaDgamutO atani chaMpi araaraatu daeSamulOniki tappiMchukoni pOyiri; appuDu atani kumaaruDaina aesarhaddOnu ataniki maarugaa raajaayenu.

BIBLE Nestam
Disciples of JESUS

# 2 raajulu

## adhyaayamu 20

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2రాజు 20:1 ఆ దినములలో హిజ్కియాకు మరణకరమైన. రోగము కలుగగా, ఆమోజు కుమారుడును ప్రవక్తయునైన యెషయా అతనియొద్దకు వచ్చి నీవు మరణమవుచున్నావు, బ్రదుకవు గనుక నీవు నీ యిల్లు చక్కబెట్టుకొనుమని యెహోవా సెలవిచ్చుచున్నాడని చెప్పగా

2raaju 20:1 aa dinamulalO hijkiyaaku maraNakaramaina. rOgamu kalugagaa, aamOju kumaaruDunu pravaktayunaina yeshayaa ataniyoddaku vachchi neevu maraNamavuchunnaavu, bradukavu ganuka neevu nee yillu chakkabeTTukonumani yehOvaa selavichchuchunnaaDani cheppagaa

2రాజు 20:2 అతడు తన ముఖము గోడతట్టు త్రిప్పుకొని

2raaju 20:2 ataDu tana mukhamu gODataTTu trippukoni

2రాజు 20:3 యెహోవా, యథార్థ హృదయుడనై, సత్యముతో నీ సన్నిధిని నేనెట్లు నడుచుకొంటినో, నీ దృష్టికి అనుకూలముగా సమస్తమును నేనెట్లు జరిగించితినో కృపతో జ్ఞాపకము చేసికొనుమని హిజ్కియా కన్నీళ్లు విడుచుచు యెహోవాను ప్రార్థించెను.

2raaju 20:3 yehOvaa, yathaartha hRdayuDanai, satyamutO nee sannidhini naeneTlu naDuchukoMTinO, nee dRshTiki anukoolamugaa samastamunu naeneTlu jarigiMchitinO kRpatO j~naapakamu chaesikonumani hijkiyaa kanneeLlu viDuchuchu yehOvaanu praarthiMchenu.

2రాజు 20:4 యెషయా నడిమిశాలలోనుండి అవతలకు వెళ్లకమునుపే యెహోవా వాక్కు అతనికి ప్రత్యక్షమై ఈలాగు సెలవిచ్చెను.

2raaju 20:4 yeshayaa naDimiSaalalOnuMDi avatalaku veLlakamunupae yehOvaa vaakku ataniki pratyakshamai eelaagu selavichchenu.

2రాజు 20:5 నీవు తిరిగి నా ప్రజలకు అధిపతియైన హిజ్కియాయొద్దకు పోయి అతనితో ఇట్లనుము నీ పితరుడైన దావీదునకు దేవుడగు యెహోవా నీకు సెలవిచ్చునదేమనగా నీవు కన్నీళ్లు విడుచుట చూచితిని; నీ ప్రార్థన నేనంగీకరించియున్నాను; నేను నిన్ను బాగుచేసెదను; మూడవ దినమున నీవు యెహోవా మందిరమునకు ఎక్కి పోవుదువు.

2raaju 20:5 neevu tirigi naa prajalaku adhipatiyaina hijkiyaayoddaku pOyi atanitO iTlanumu nee pitaruDaina daaveedunaku daevuDagu yehOvaa neeku selavichchunadaemanagaa neevu kanneeLlu viDuchuTa choochitini; nee praarthana naenaMgeekariMchiyunnaanu; naenu ninnu baaguchaesedanu; mooDava dinamuna neevu yehOvaa maMdiramunaku ekki pOvuduvu.

2రాజు 20:6 ఇంక పదునయిదు సంవత్సరముల ఆయుష్యము నీకిచ్చెదను; మరియు నా నిమిత్తమును నా సేవకుడైన దావీదు నిమిత్తమును ఈ పట్టణమును నేను కాపాడుచు, నిన్నును ఈ పట్టణమును అష్షూరు రాజుచేతిలో పడకుండ నేను విడిపించెదను.

2raaju 20:6 iMka padunayidu saMvatsaramula aayushyamu neekichchedanu; mariyu naa nimittamunu naa saevakuDaina daaveedu nimittamunu ee paTTaNamunu naenu kaapaaDuchu, ninnunu ee paTTaNamunu ashshooru raajuchaetilO paDakuMDa naenu viDipiMchedanu.

2రాజు 20:7 పిమ్మట యెషయా అంజూరపుపండ్ల ముద్ద తెప్పించుడని చెప్పగా వారు దాని తెచ్చి కురుపుమీద వేసినతరువాత అతడు బాగుపడెను.

2raaju 20:7 pimmaTa yeshayaa aMjoorapupaMDla mudda teppiMchuDani cheppagaa vaaru daani techchi kurupumeeda vaesinataruvaata ataDu baagupaDenu.

2రాజు 20:8 యెహోవా నన్ను స్వస్థపరచుననుటకును, నేను మూడవ దినమున ఆయన మందిరమునకు ఎక్కి పోవుదుననుటకును సూచన ఏదని హిజ్కియా యెషయాను అడుగగా యెషయా ఇట్లనెను

2raaju 20:8 yehOvaa nannu svasthaparachunanuTakunu, naenu mooDava dinamuna aayana maMdiramunaku ekki pOvudunanuTakunu soochana aedani hijkiyaa yeshayaanu aDugagaa yeshayaa iTlanenu

2రాజు 20:9 తాను సెలవిచ్చిన మాట యెహోవా నెరవేర్చుననుటకు ఆయన దయచేసిన సూచన ఏదనగా, నీడ పదిమెట్లు ముందుకు నడిచెనుగదా? అది పదిమెట్లు వెనుకకు నడిచినయెడల అవునా?

2raaju 20:9 taanu selavichchina maaTa yehOvaa neravaerchunanuTaku aayana dayachaesina soochana aedanagaa, neeDa padimeTlu muMduku naDichenugadaa? adi padimeTlu venukaku naDichinayeDala avunaa?

2రాజు 20:10 అందుకు హిజ్కియా యిట్లనెను నీడ పదిమెట్లు ముందరికి నడుచుట అల్పము గాని నీడ పది గడులు వెనుకకు నడుచుట చాలును.

2raaju 20:10 aMduku hijkiyaa yiTlanenu neeDa padimeTlu muMdariki naDuchuTa alpamu gaani neeDa padi gaDulu venukaku naDuchuTa chaalunu.

2రాజు 20:11 ప్రవక్తయగు యెషయా యెహోవాను ప్రార్థింపగా ఆయన ఆహాజు గడియారపు పలకమీద పదిమెట్లు ముందరికి నడిచిన నీడ పదిమెట్లు వెనుకకు తిరిగిపోవునట్లు చేసెను.

2raaju 20:11 pravaktayagu yeshayaa yehOvaanu praarthiMpagaa aayana aahaaju gaDiyaarapu palakameeda padimeTlu muMdariki naDichina neeDa padimeTlu venukaku tirigipOvunaTlu chaesenu.

2రాజు 20:12 ఆ కాలమందు బబులోను రాజును బలదాను కుమారుడునైన బెరోదక్బలదాను హిజ్కియా రోగియైయుండిన సంగతి విని, పత్రికలను కానుకను అతనియొద్దకు పంపగా

2raaju 20:12 aa kaalamaMdu babulOnu raajunu baladaanu kumaaruDunaina berOdakbaladaanu hijkiyaa rOgiyaiyuMDina saMgati vini, patrikalanu kaanukanu ataniyoddaku paMpagaa

2రాజు 20:13 హిజ్కియా, దూతలు వచ్చినమాట విని వారిని లోపలికి రప్పించి, తన నగరునందేమి రాజ్యమందేమి కలిగిన సమస్త వస్తువులలో దేనిని మరుగుచేయక తన పదార్థములుగల కొట్టును, వెండి బంగారములను, గంధవర్గములను, పరిమళ తైలమును, ఆయుధశాలను, తన పదార్థములలోనున్న సమస్తమును వారికి చూపించెను.

2raaju 20:13 hijkiyaa, dootalu vachchinamaaTa vini vaarini lOpaliki rappiMchi, tana nagarunaMdaemi raajyamaMdaemi kaligina samasta vastuvulalO daenini maruguchaeyaka tana padaarthamulugala koTTunu, veMDi baMgaaramulanu, gaMdhavargamulanu, parimaLa tailamunu, aayudhaSaalanu, tana padaarthamulalOnunna samastamunu vaariki choopiMchenu.

2రాజు 20:14 పమ్మట ప్రవక్తయైన యెషయా రాజైన హిజ్కియాయొద్దకు వచ్చిఆ మనుష్యులు ఏమనిరి? నీయొద్దకు ఎక్కడనుండి వచ్చిరి? అని అడుగగా హిజ్కియా బబులోనను దూరదేశమునుండి వారు వచ్చియున్నారని చెప్పెను.

2raaju 20:14 pammaTa pravaktayaina yeshayaa raajaina hijkiyaayoddaku vachchiaa manushyulu aemaniri? neeyoddaku ekkaDanuMDi vachchiri? ani aDugagaa hijkiyaa babulOnanu dooradaeSamunuMDi vaaru vachchiyunnaarani cheppenu.

2రాజు 20:15 నీ యింటిలో వారు ఏమేమి చూచిరని అతడడుగగా హిజ్కియా నా పదార్థములలో దేనిని మరుగుచేయక నా యింటిలోనున్న సమస్తమును నేను వారికి చూపించియున్నాననెను.

2raaju 20:15 nee yiMTilO vaaru aemaemi choochirani ataDaDugagaa hijkiyaa naa padaarthamulalO daenini maruguchaeyaka naa yiMTilOnunna samastamunu naenu vaariki choopiMchiyunnaananenu.

2రాజు 20:16 అంతట యెషయా హిజ్కియాతో ఇట్లనెను యెహోవా సెలవిచ్చుమాట వినుము

2raaju 20:16 aMtaTa yeshayaa hijkiyaatO iTlanenu yehOvaa selavichchumaaTa vinumu

2రాజు 20:17 వచ్చు దినములలో ఏమియు మిగులకుండ నీ నగరునందున్న సమస్తమును, నేటివరకు నీ పితరులు సమకూర్చి దాచిపెట్టినదంతయును బబులోను పట్టణమునకు ఎత్తికొనిపోబడునని యెహోవా సెలవిచ్చుచున్నాడు.

2raaju 20:17 vachchu dinamulalO aemiyu migulakuMDa nee nagarunaMdunna samastamunu, naeTivaraku nee pitarulu samakoorchi daachipeTTinadaMtayunu babulOnu paTTaNamunaku ettikonipObaDunani yehOvaa selavichchuchunnaaDu.

2రాజు 20:18 మరియు నీ గర్భమందు పుట్టిన నీ పుత్రసంతును బబులోనురాజు నగరునందు నపుంసకులగా చేయుటకై వారు తీసికొనిపోవుదురు.

2raaju 20:18 mariyu nee garbhamaMdu puTTina nee putrasaMtunu babulOnuraaju nagarunaMdu napuMsakulagaa chaeyuTakai vaaru teesikonipOvuduru.

2రాజు 20:19 అందుకు హిజ్కియా నీవు తెలియజేసిన యెహోవా ఆజ్ఞ చొప్పున జరుగుట మేలే; నా దినములలో సమాధానము సత్యము కలిగినయెడల మేలేగదా అని యెషయాతో అనెను.

2raaju 20:19 aMduku hijkiyaa neevu teliyajaesina yehOvaa aaj~na choppuna jaruguTa maelae; naa dinamulalO samaadhaanamu satyamu kaliginayeDala maelaegadaa ani yeshayaatO anenu.

2రాజు 20:20 హిజ్కియా చేసిన యితర కార్యములనుగూర్చియు, అతని పరాక్రమమంతటినిగూర్చియు, అతడు కొలను త్రవ్వించి కాలువ వేయించి పట్టణములోనికి నీళ్లు రప్పించినదానినిగూర్చియు, యూదారాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది.

2raaju 20:20 hijkiyaa chaesina yitara kaaryamulanugoorchiyu, atani paraakramamaMtaTinigoorchiyu, ataDu kolanu travviMchi kaaluva vaeyiMchi paTTaNamulOniki neeLlu rappiMchinadaaninigoorchiyu, yoodaaraajula vRttaaMtamula graMthamaMdu vraayabaDiyunnadi.

2రాజు 20:21 హిజ్కియా తన పితరులతో కూడ నిద్రించగా అతని కుమారుడైన మనష్షే అతనికి
మారుగా రాజాయెను.


2raaju 20:21 hijkiyaa tana pitarulatO kooDa nidriMchagaa atani kumaaruDaina manashshae ataniki maarugaa raajaayenu.

BIBLE Nestam
Disciples of JESUS

# 2 raajulu

# adhyaayamu 21

# English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2రాజు 21:1 మనష్షే యేలనారంభించినప్పుడు పండ్రెండేండ్లవాడై యెరూషలేములో ఏబదియయిదు సంవత్సరములు ఏలెను; అతని తల్లిపేరు హెఫ్సిబా.

2raaju 21:1 manashshae yaelanaaraMbhiMchinappuDu paMDreMDaeMDlavaaDai yerooshalaemulO aebadiyayidu saMvatsaramulu aelenu; atani tallipaeru hephsibaa.

2రాజు 21:2 అతడు యెహోవా దృష్టికి చెడుతనము జరిగించుచు, ఇశ్రాయేలీయులయెదుట నిలువకుండ యెహోవా వెళ్లగొట్టిన జనములు చేసినట్లు హేయక్రియలు చేయుచు వచ్చెను.

2raaju 21:2 ataDu yehOvaa dRshTiki cheDutanamu jarigiMchuchu, iSraayaeleeyulayeduTa niluvakuMDa yehOvaa veLlagoTTina janamulu chaesinaTlu haeyakriyalu chaeyuchu vachchenu.

2రాజు 21:3 తన తండ్రియైన హిజ్కియా పడగొట్టిన ఉన్నత స్థలములను అతడు తిరిగి కట్టించి, బయలు దేవతకు బలిపీఠములను కట్టించి ఇశ్రాయేలు రాజైన అహాబు చేసినట్లు దేవతాస్తంభములను చేయించి, నక్షత్రములకు మ్రొక్కి వాటిని పూజించుచుండెను.

2raaju 21:3 tana taMDriyaina hijkiyaa paDagoTTina unnata sthalamulanu ataDu tirigi kaTTiMchi, bayalu daevataku balipeeThamulanu kaTTiMchi iSraayaelu raajaina ahaabu chaesinaTlu daevataastaMbhamulanu chaeyiMchi, nakshatramulaku mrokki vaaTini poojiMchuchuMDenu.

2రాజు 21:4 మరియు నా నామము ఉంచుదునని యెహోవా సెలవిచ్చిన యెరూషలేములో అతడు యెహోవా మందిరమందు బలిపీఠములను కట్టించెను.

2raaju 21:4 mariyu naa naamamu uMchudunani yehOvaa selavichchina yerooshalaemulO ataDu yehOvaa maMdiramaMdu balipeeThamulanu kaTTiMchenu.

2రాజు 21:5 మరియు యెహోవా మందిరమునకున్న రెండు సాలలలో ఆకాశ సమూహములకు అతడు బలిపీఠములను కట్టించెను.

2raaju 21:5 mariyu yehOvaa maMdiramunakunna reMDu saalalalO aakaaSa samoohamulaku ataDu balipeeThamulanu kaTTiMchenu.

2రాజు 21:6 అతడు తన కుమారుని అగ్నిగుండము దాటించి, జ్యోతిషమును శకునములను వాడుకచేసి, యక్షిణిగాండ్రతోను సోదెగాండ్రతోను సాంగత్యము చేసెను. ఈ ప్రకారము అతడు యెహోవా దృష్టికి బహుగా చెడుతనము జరిగించుచు ఆయనకు కోపము పుట్టించెను

2raaju 21:6 ataDu tana kumaaruni agniguMDamu daaTiMchi, jyOtishamunu Sakunamulanu vaaDukachaesi, yakshiNigaaMDratOnu sOdegaaMDratOnu saaMgatyamu chaesenu. ee prakaaramu ataDu yehOvaa dRshTiki bahugaa cheDutanamu jarigiMchuchu aayanaku kOpamu puTTiMchenu

2రాజు 21:7 యెహోవా దావీదునకును అతని కుమారుడైన సొలొమోనునకును ఆజ్ఞ ఇచ్చిఈ మందిరమున ఇశ్రాయేలు గోత్రస్థానములలోనుండి నేను కోరుకొనిన యెరూషలేమునందు నా నామమును సదాకాలము ఉంచుదునని సెలవిచ్చిన యెహోవా మందిరమందు తాను చేయించిన అషేరా ప్రతిమను ఉంచెను.

2raaju 21:7 yehOvaa daaveedunakunu atani kumaaruDaina solomOnunakunu aaj~na ichchiee maMdiramuna iSraayaelu gOtrasthaanamulalOnuMDi naenu kOrukonina yerooshalaemunaMdu naa naamamunu sadaakaalamu uMchudunani selavichchina yehOvaa maMdiramaMdu taanu chaeyiMchina ashaeraa pratimanu uMchenu.

2రాజు 21:8 మరియు ఇశ్రాయేలీయులకు నేను ఆజ్ఞాపించినదంతటిని, నా సేవకుడగు మోషే వారికి వ్రాసియిచ్చిన ధర్మశాస్త్రమును వారు గైకొనినయెడల వారి పితరులకు నేనిచ్చిన దేశములోనుండి వారి పాదములను ఇక తొలగిపోనియ్యనని యెహోవా సెలవిచ్చిన మాట వారు వినక

2raaju 21:8 mariyu iSraayaeleeyulaku naenu aaj~naapiMchinadaMtaTini, naa saevakuDagu mOshae vaariki vraasiyichchina dharmaSaastramunu vaaru gaikoninayeDala vaari pitarulaku naenichchina daeSamulOnuMDi vaari paadamulanu ika tolagipOniyyanani yehOvaa selavichchina maaTa vaaru vinaka

2రాజు 21:9 ఇశ్రాయేలీయులయెదుట నిలువకుండ యెహోవా లయముచేసిన జనములు జరిగించిన చెడుతనమును మించిన చెడుతనము చేయునట్లు మనష్షే వారిని రేపెను.

2raaju 21:9 iSraayaeleeyulayeduTa niluvakuMDa yehOvaa layamuchaesina janamulu jarigiMchina cheDutanamunu miMchina cheDutanamu chaeyunaTlu manashshae vaarini raepenu.

2రాజు 21:10 కాగా యెహోవా తన సేవకులైన ప్రవక్తల ద్వారా ఈలాగు సెలవిచ్చెను.

2raaju 21:10 kaagaa yehOvaa tana saevakulaina pravaktala dvaaraa eelaagu selavichchenu.

2రాజు 21:11 యూదారాజైన మనష్షే యీ హేయమైన కార్యములను చేసి, తనకు ముందున్న అమోరీయులను మించిన చెడునడత కనుపరచి, తాను పెట్టుకొనిన విగ్రహములవలన యూదావారు పాపము చేయుటకు కారకుడాయెను.

2raaju 21:11 yoodaaraajaina manashshae yee haeyamaina kaaryamulanu chaesi, tanaku muMdunna amOreeyulanu miMchina cheDunaData kanuparachi, taanu peTTukonina vigrahamulavalana yoodaavaaru paapamu chaeyuTaku kaarakuDaayenu.

2రాజు 21:12 కావున ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా సెలవిచ్చునదేమనగా వినువాని రెండు చెవులు గింగురుమనునంత కీడు యెరూషలేము మీదికిని యూదావారి మీదికిని రప్పించుచు

2raaju 21:12 kaavuna iSraayaeleeyula daevuDaina yehOvaa selavichchunadaemanagaa vinuvaani reMDu chevulu giMgurumanunaMta keeDu yerooshalaemu meedikini yoodaavaari meedikini rappiMchuchu

2రాజు 21:13 నేను షోమ్రోనును కొలిచిన నూలును, అహాబు కుటుంబికులను సరిచూచిన మట్టపు గుండును యెరూషలేముమీద సాగలాగుదును; ఒకడు పళ్లెమును తుడుచునప్పుడు దాని బోర్లించి తుడుచునట్లు నేను యెరూషలేమును తుడిచివేసెదను.

2raaju 21:13 naenu shOmrOnunu kolichina noolunu, ahaabu kuTuMbikulanu sarichoochina maTTapu guMDunu yerooshalaemumeeda saagalaagudunu; okaDu paLlemunu tuDuchunappuDu daani bOrliMchi tuDuchunaTlu naenu yerooshalaemunu tuDichivaesedanu.

2రాజు 21:14 మరియు నా స్వాస్థ్యములో శేషించినవారిని నేను త్రోసివేసి వారి శత్రువులచేతికి వారిని అప్పగించెదను.

2raaju 21:14 mariyu naa svaasthyamulO SaeshiMchinavaarini naenu trOsivaesi vaari Satruvulachaetiki vaarini appagiMchedanu.

2రాజు 21:15 వారు తమ పితరులు ఐగుప్తు దేశములోనుండి వచ్చిన నాటనుండి నేటివరకు నా దృష్టికి కీడుచేసి నాకు కోపము పుట్టించుచున్నారు గనుక వారు తమ శత్రువులందరిచేత దోచబడి నష్టము నొందుదురు.

2raaju 21:15 vaaru tama pitarulu aiguptu daeSamulOnuMDi vachchina naaTanuMDi naeTivaraku naa dRshTiki keeDuchaesi naaku kOpamu puTTiMchuchunnaaru ganuka vaaru tama SatruvulaMdarichaeta dOchabaDi nashTamu noMduduru.

2రాజు 21:16 మరియు మనష్షే యెహోవా దృష్టికి చెడు నడత నడిచి, యూదావారిని పాపములో దింపినది గాక యెరూషలేమును ఈ కొననుండి ఆ కొనవరకు రక్తముతో నిండునట్లు నిరపరాధుల రక్తమును బహుగా ఒలికించెను.

2raaju 21:16 mariyu manashshae yehOvaa dRshTiki cheDu naData naDichi, yoodaavaarini paapamulO diMpinadi gaaka yerooshalaemunu ee konanuMDi aa konavaraku raktamutO niMDunaTlu niraparaadhula raktamunu bahugaa olikiMchenu.

2రాజు 21:17 మనష్షే చేసిన యితర కార్యములనుగూర్చియు, అతడు చేసిన దాని నంతటినిగూర్చియు, అతడు చేసిన దోషమునుగూర్చియు, యూదారాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది.

2raaju 21:17 manashshae chaesina yitara kaaryamulanugoorchiyu, ataDu chaesina daani naMtaTinigoorchiyu, ataDu chaesina dOshamunugoorchiyu, yoodaaraajula vRttaaMtamula graMthamaMdu vraayabaDiyunnadi.

2రాజు 21:18 మనష్షే తన పితరులతో కూడ నిద్రించి ఉజ్జాయొక్క తోటలో తన నగరు దగ్గర సమాధిచేయబడెను; అతని కుమారుడైన ఆమోను అతనికి మారుగా రాజాయెను.

2raaju 21:18 manashshae tana pitarulatO kooDa nidriMchi ujjaayokka tOTalO tana nagaru daggara samaadhichaeyabaDenu; atani kumaaruDaina aamOnu ataniki maarugaa raajaayenu.

2రాజు 21:19 ఆమోను ఏలనారంభించినప్పుడు ఇరువది రెండేండ్ల వాడై యెరూషలేమునందు రెండు సంవత్సరములు ఏలెను, అతని తల్లి యొట్బయూరివాడగు హారూసు కుమార్తెయైన మెషుల్లెమెతు.

2raaju 21:19 aamOnu aelanaaraMbhiMchinappuDu iruvadi reMDaeMDla vaaDai yerooshalaemunaMdu reMDu saMvatsaramulu aelenu, atani talli yoTbayoorivaaDagu haaroosu kumaarteyaina meshullemetu.

2రాజు 21:20 అతడు తన తండ్రియైన మనష్షే నడిచినట్లు యెహోవా దృష్టికి చెడునడత నడిచెను.

2raaju 21:20 ataDu tana taMDriyaina manashshae naDichinaTlu yehOvaa dRshTiki cheDunaData naDichenu.

2రాజు 21:21 తన పితరుల దేవుడైన యెహోవాను విసర్జించి యెహోవా మార్గమందు నడువక తన తండ్రి ప్రవర్తించినట్లు తానును ప్రవర్తించుచు,

2raaju 21:21 tana pitarula daevuDaina yehOvaanu visarjiMchi yehOvaa maargamaMdu naDuvaka tana taMDri pravartiMchinaTlu taanunu pravartiMchuchu,

2రాజు 21:22 తన తండ్రి పూజించిన విగ్రహములను తానును పూజించెను.

2raaju 21:22 tana taMDri poojiMchina vigrahamulanu taanunu poojiMchenu.

2రాజు 21:23 ఆమోను సేవకులు అతనిమీద కుట్రచేసి అతని నగరునందు అతని చంపగా

2raaju 21:23 aamOnu saevakulu atanimeeda kuTrachaesi atani nagarunaMdu atani chaMpagaa

2రాజు 21:24 దేశపు జనులు రాజైన ఆమోనుమీద కుట్రచేసిన వారినందరిని చంపి అతని కుమారుడైన యోషీయాకు అతనికి మారుగా పట్టాభిషేకము చేసిరి.

2raaju 21:24 daeSapu janulu raajaina aamOnumeeda kuTrachaesina vaarinaMdarini chaMpi atani kumaaruDaina yOsheeyaaku ataniki maarugaa paTTaabhishaekamu chaesiri.

2రాజు 21:25 ఆమోను చేసిన యితర కార్యములనుగూర్చి యూదారాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది.

2raaju 21:25 aamOnu chaesina yitara kaaryamulanugoorchi yoodaaraajula vRttaaMtamula graMthamaMdu vraayabaDiyunnadi.

2రాజు 21:26 ఉజ్జాయొక్క తోటలో అతనికి కలిగిన సమాధియందు అతడు పాతిపెట్టబడెను; అతని కుమారుడైన యోషీయా అతనికి మారుగా రాజాయెను.


2raaju 21:26 ujjaayokka tOTalO ataniki kaligina samaadhiyaMdu ataDu paatipeTTabaDenu; atani kumaaruDaina yOsheeyaa ataniki maarugaa raajaayenu.

BIBLE Nestam
Disciples of JESUS

# 2 raajulu

## adhyaayamu 22

# English Transliteration Parallel Bible



www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2రాజు 22:1 యోషీయా యేలనారంభించినప్పుడు ఎనిమిదేండ్ల వాడై యెరూషలేమునందు ముప్పదియొక సంవత్సరములు ఏలెను, అతని తల్లి బొస్కతు ఊరివాడగు అదాయాకు కుమార్తెయైన యెదీదా.

2raaju 22:1 yOsheeyaa yaelanaaraMbhiMchinappuDu enimidaeMDla vaaDai yerooshalaemunaMdu muppadiyoka saMvatsaramulu aelenu, atani talli boskatu oorivaaDagu adaayaaku kumaarteyaina yedeedaa.

2రాజు 22:2 అతడు యెహోవా దృష్టికి యథార్థముగా నడుచుచు, కుడి యెడమలకు తిరుగక తన పితరుడగు దావీదు చూపిన ప్రవర్తనకు సరిగా ప్రవర్తించెను.

2raaju 22:2 ataDu yehOvaa dRshTiki yathaarthamugaa naDuchuchu, kuDi yeDamalaku tirugaka tana pitaruDagu daaveedu choopina pravartanaku sarigaa pravartiMchenu.

2రాజు 22:3 రాజైన యోషీయా యేలుబడిలో పదునెనిమిదవ సంవత్సరమందు, మెషుల్లామునకు పుట్టిన అజల్యా కుమారుడును శాస్త్రియునైన షాఫానును యెహోవా మందిరమునకు పొమ్మని చెప్పి రాజు అతనితో ఈలాగు సెలవిచ్చెను.

2raaju 22:3 raajaina yOsheeyaa yaelubaDilO padunenimidava saMvatsaramaMdu, meshullaamunaku puTTina ajalyaa kumaaruDunu Saastriyunaina shaaphaanunu yehOvaa maMdiramunaku pommani cheppi raaju atanitO eelaagu selavichchenu.

2రాజు 22:4 నీవు ప్రధాన యాజకుడైన హిల్కీయాయొద్దకు పోయి, ద్వారపాలకులు జనులయొద్ద వసూలు చేసి యెహోవా మందిరములో ఉంచిన రొక్కపు మొత్తము చూడుమని అతనితో చెప్పుము.

2raaju 22:4 neevu pradhaana yaajakuDaina hilkeeyaayoddaku pOyi, dvaarapaalakulu janulayodda vasoolu chaesi yehOvaa maMdiramulO uMchina rokkapu mottamu chooDumani atanitO cheppumu.

2రాజు 22:5 యెహోవా మందిరపు పనికి అధికారులై పని జరిగించువారిచేతికి ఆ ద్రవ్యమును అప్పగించిన తరువాత యెహోవా మందిరమందలి శిథిలమైన స్థలములను బాగుచేయుటకై యెహోవా మందిరపు పనిచేయు కూలివారికి వారు దాని నియ్యవలెనని

2raaju 22:5 yehOvaa maMdirapu paniki adhikaarulai pani jarigiMchuvaarichaetiki aa dravyamunu appagiMchina taruvaata yehOvaa maMdiramaMdali Sithilamaina sthalamulanu baaguchaeyuTakai yehOvaa maMdirapu panichaeyu koolivaariki vaaru daani niyyavalenaniyu

2రాజు 22:6 వడ్లవారికిని శిల్పకారులకును కాసెపని వారికిని మందిరమును బాగుచేయుటకై మ్రానులనేమి చెక్కిన రాళ్లనేమి కొనుటకును ఇయ్యవలెననియు తెలియజెప్పుము.

2raaju 22:6 vaDlavaarikini Silpakaarulakunu kaasepani vaarikini maMdiramunu baaguchaeyuTakai mraanulanaemi chekkina raaLlanaemi konuTakunu iyyavalenaniyu teliyajeppumu.

2రాజు 22:7 ఆ అధికారులు నమ్మకస్థులని వారిచేతికి అప్పగించిన ద్రవ్యమునుగూర్చి వారియొద్ద లెక్క పుచ్చుకొనకుండిరి.

2raaju 22:7 aa adhikaarulu nammakasthulani vaarichaetiki appagiMchina dravyamunugoorchi vaariyodda lekka puchchukonakuMDiri.

2రాజు 22:8 అంతట ప్రధానయాజకుడైన హిల్కీయా యెహోవా మందిరమందు ధర్మశాస్త్రగ్రంథము నాకు దొరికెనని షాఫాను అను శాస్త్రితో చెప్పి ఆ గ్రంథమును షాఫానునకు అప్పగించెను. అతడు దానిని చదివి

2raaju 22:8 aMtaTa pradhaanayaajakuDaina hilkeeyaa yehOvaa maMdiramaMdu dharmaSaastragraMthamu naaku dorikenani shaaphaanu anu SaastritO cheppi aa graMthamunu shaaphaanunaku appagiMchenu. ataDu daanini chadivi

2రాజు 22:9 రాజునొద్దకు తిరిగి వచ్చి మీ సేవకులు మందిరమందు దొరికిన ద్రవ్యమును సమకూర్చి యెహోవా మందిరపు పని విషయములో అధికారులై పని జరిగించువారిచేతికి అప్పగించిరని వర్తమానము తెలిపి

2raaju 22:9 raajunoddaku tirigi vachchi mee saevakulu maMdiramaMdu dorikina dravyamunu samakoorchi yehOvaa maMdirapu pani vishayamulO adhikaarulai pani jarigiMchuvaarichaetiki appagiMchirani vartamaanamu telipi

2రాజు 22:10 యాజకుడైన హిల్కీయా నాకు ఒక గ్రంథము అప్పగించెనని రాజుతో చెప్పి ఆ గ్రంథమును రాజు సముఖమందు చదివెను.

2raaju 22:10 yaajakuDaina hilkeeyaa naaku oka graMthamu appagiMchenani raajutO cheppi aa graMthamunu raaju samukhamaMdu chadivenu.

2రాజు 22:11 రాజు ధర్మశాస్త్రము గల ఆ గ్రంథపు మాటలు వినినప్పుడు తన బట్టలు చింపుకొనెను.

2raaju 22:11 raaju dharmaSaastramu gala aa graMthapu maaTalu vininappuDu tana baTTalu chiMpukonenu.

2రాజు 22:12 తరువాత రాజు యాజకుడైన హిల్కీయాను, షాఫాను కుమారుడైన అహీకామును, మీకాయా కుమారుడైన అక్బోరును, షాఫాను అను శాస్త్రిని, అశాయా అను రాజసేవకులలో ఒకనిని పిలిచి ఆజ్ఞాపించినదేమనగా

2raaju 22:12 taruvaata raaju yaajakuDaina hilkeeyaanu, shaaphaanu kumaaruDaina aheekaamunu, meekaayaa kumaaruDaina akbOrunu, shaaphaanu anu Saastrini, aSaayaa anu raajasaevakulalO okanini pilichi aaj~naapiMchinadaemanagaa

2రాజు 22:13 మీరు పోయి దొరికిన యీ గ్రంథపు మాటలనుగూర్చి నా విషయములోను జనుల విషయములోను యూదావారందరి విషయములోను యెహోవాయొద్ద విచారణ చేయుడి; మన పితరులు తమ విషయములో వ్రాయబడియున్న దానంతటి ప్రకారము చేయక యీ గ్రంథపు మాటలను విననివారైరి గనుక యెహోవా కోపాగ్ని మనమీద ఇంత అధికముగా మండుచున్నది.

2raaju 22:13 meeru pOyi dorikina yee graMthapu maaTalanugoorchi naa vishayamulOnu janula vishayamulOnu yoodaavaaraMdari vishayamulOnu yehOvaayodda vichaaraNa chaeyuDi; mana pitarulu tama vishayamulO vraayabaDiyunna daanaMtaTi prakaaramu chaeyaka yee graMthapu maaTalanu vinanivaarairi ganuka yehOvaa kOpaagni manameeda iMta adhikamugaa maMDuchunnadi.

2రాజు 22:14 కాబట్టి యాజకుడైన హిల్కీయాయును, అహికామును, అక్బోరును, షాఫానును, అశాయాయును ప్రవక్త్రియగు హుల్దాయొద్దకు వచ్చిరి. ఈమె వస్త్రశాలకు అధికారియగు హర్హషుకు పుట్టిన తిక్వాకు కుమారుడైన షల్లూమునకు భార్యయై యెరూషలేములో రెండవ భాగమందు కాపురస్థురాలై యుండెను. ఈమెయొద్దకు వారు వచ్చి మాటలాడగా

2raaju 22:14 kaabaTTi yaajakuDaina hilkeeyaayunu, ahikaamunu, akbOrunu, shaaphaanunu, aSaayaayunu pravaktriyagu huldaayoddaku vachchiri. eeme vastraSaalaku adhikaariyagu harhashuku puTTina tikvaaku kumaaruDaina shalloomunaku bhaaryayai yerooshalaemulO reMDava bhaagamaMdu kaapurasthuraalai yuMDenu. eemeyoddaku vaaru vachchi maaTalaaDagaa

2రాజు 22:15 ఈమె వారితో ఇట్లనెను మిమ్మును నాయొద్దకు పంపినవానితో ఈ మాట తెలియజెప్పుడి

2raaju 22:15 eeme vaaritO iTlanenu mimmunu naayoddaku paMpinavaanitO ee maaTa teliyajeppuDi

2రాజు 22:16 యెహోవా సెలవిచ్చునదేమనగా యూదా రాజు చదివించిన గ్రంథములో వ్రాయబడియున్న కీడంతటిని ఏదియు విడిచిపెట్టకుండ నేను ఈ స్థలముమీదికిని దాని కాపురస్థులమీదికిని రప్పింతును.

2raaju 22:16 yehOvaa selavichchunadaemanagaa yoodaa raaju chadiviMchina graMthamulO vraayabaDiyunna keeDaMtaTini aediyu viDichipeTTakuMDa naenu ee sthalamumeedikini daani kaapurasthulameedikini rappiMtunu.

2రాజు 22:17 ఈ జనులు నన్ను విడిచి యితరదేవతలకు ధూపము వేయుచు, తమ సకల కార్యములచేత నాకు కోపము పుట్టించియున్నారు గనుక నా కోపము ఆరిపోకుండ ఈ స్థలముమీద రగులుకొనుచున్నది.

2raaju 22:17 ee janulu nannu viDichi yitaradaevatalaku dhoopamu vaeyuchu, tama sakala kaaryamulachaeta naaku kOpamu puTTiMchiyunnaaru ganuka naa kOpamu aaripOkuMDa ee sthalamumeeda ragulukonuchunnadi.

2రాజు 22:18 యెహోవాయొద్ద విచారణ చేయుటకై మిమ్మును పంపిన యూదా రాజునకు ఈ మాట తెలియపరచుడి

2raaju 22:18 yehOvaayodda vichaaraNa chaeyuTakai mimmunu paMpina yoodaa raajunaku ee maaTa teliyaparachuDi

2రాజు 22:19 ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా సెలవిచ్చునదేమనగా ఈ స్థలము పాడగుననియు, దాని కాపురస్థులు దూషణాస్పదులగుదురనియు, నేను చెప్పిన మాటలను నీవు ఆలకించి, మెత్తని మనస్సుకలిగి యెహోవా సన్నిధిని దీనత్వము ధరించి, నీ బట్టలు చింపుకొని నా సన్నిధిని కన్నీళ్లు రాల్చితివి గనుక నీవు చేయు మనవిని నేను అంగీకరించియున్నాను.

2raaju 22:19 iSraayaeleeyula daevuDaina yehOvaa selavichchunadaemanagaa ee sthalamu paaDagunaniyu, daani kaapurasthulu dooshaNaaspadulaguduraniyu, naenu cheppina maaTalanu neevu aalakiMchi, mettani manassukaligi yehOvaa sannidhini deenatvamu dhariMchi, nee baTTalu chiMpukoni naa sannidhini kanneeLlu raalchitivi ganuka neevu chaeyu manavini naenu aMgeekariMchiyunnaanu.


2రాజు 22:20 నేను నిన్ను నీ పితరులయొద్ద చేర్చుదును; నీవు నెమ్మది నొందినవాడవై సమాధికి చేర్చబడుదువు. నేను ఈ స్థలముమీదికి రప్పింపబోవు కీడును నీవు నీ కన్నులతో చూడనే చూడవు; ఇదే యెహోవా వాక్కు. అంతట వారు ఈ వర్తమానమును రాజునొద్దకు తెచ్చిరి.

2raaju 22:20 naenu ninnu nee pitarulayodda chaerchudunu; neevu nemmadi noMdinavaaDavai samaadhiki chaerchabaDuduvu. naenu ee sthalamumeediki rappiMpabOvu keeDunu neevu nee kannulatO chooDanae chooDavu; idae yehOvaa vaakku. aMtaTa vaaru ee vartamaanamunu raajunoddaku techchiri.

# 2 raajulu

## adhyaayamu 23

# English Transliteration Parallel Bible




www.BibleNestam.com
www.TeluguBibleStudy.com

2రాజు 23:1 అప్పుడు రాజు యూదా పెద్దలనందరిని యెరూషలేము పెద్దలనందరిని తనయొద్దకు పిలువనంపించి

2raaju 23:1 appuDu raaju yoodaa peddalanaMdarini yerooshalaemu peddalanaMdarini tanayoddaku piluvanaMpiMchi

2రాజు 23:2 యూదావారినందరిని యెరూషలేము కాపురస్థులనందరిని, యాజకులను ప్రవక్తలను అల్పులనేమి ఘనులనేమి జనులందరిని పిలుచుకొని, యెహోవా మందిరమునకు వచ్చి వారు వినుచుండగా, యెహోవా మందిరమందు దొరకిన నిబంధన గ్రంథములోని మాటలన్నిటిని చదివించెను.

2raaju 23:2 yoodaavaarinaMdarini yerooshalaemu kaapurasthulanaMdarini, yaajakulanu pravaktalanu alpulanaemi ghanulanaemi janulaMdarini piluchukoni, yehOvaa maMdiramunaku vachchi vaaru vinuchuMDagaa, yehOvaa maMdiramaMdu dorakina nibaMdhana graMthamulOni maaTalanniTini chadiviMchenu.

2రాజు 23:3 రాజు ఒక స్తంభము దగ్గర నిలిచి యెహోవా మార్గములయందు నడచి, ఆయన ఆజ్ఞలను కట్టడలను శాసనములను పూర్ణహృదయముతోను పూర్ణాత్మతోను గైకొని, యీ గ్రంథమందు వ్రాయబడియున్న నిబంధన సంబంధమైన మాటలన్నిటిని స్థిరపరచుదుమని యెహోవా సన్నిధిని నిబంధన చేయగా జనులందరు ఆ నిబంధనకు సమ్మతించిరి.

2raaju 23:3 raaju oka staMbhamu daggara nilichi yehOvaa maargamulayaMdu naDachi, aayana aaj~nalanu kaTTaDalanu Saasanamulanu poorNahRdayamutOnu poorNaatmatOnu gaikoni, yee graMthamaMdu vraayabaDiyunna nibaMdhana saMbaMdhamaina maaTalanniTini sthiraparachudumani yehOvaa sannidhini nibaMdhana chaeyagaa janulaMdaru aa nibaMdhanaku sammatiMchiri.

2రాజు 23:4 రాజు బయలు దేవతకును అషేరా దేవికిని నక్షత్రములకును చేయబడిన ఉపకరణములన్నిటి యెహోవా ఆలయములోనుండి ఇవతలకు తీసికొని రావలెనని ప్రధానయాజకుడైన హిల్కీయాకును రెండవ వరుస యాజకులకును ద్వారపాలకులకును ఆజ్ఞ ఇయ్యగా హిల్కీయా వాటిని యెరూషలేము వెలుపల కిద్రోను పొలములో కాల్చివేసి, బూడిదెను బేతేలు ఊరికి పంపివేసెను.

2raaju 23:4 raaju bayalu daevatakunu ashaeraa daevikini nakshatramulakunu chaeyabaDina upakaraNamulanniTi yehOvaa aalayamulOnuMDi ivatalaku teesikoni raavalenani pradhaanayaajakuDaina

hilkeeyaakunu reMDava varusa yaajakulakunu dvaarapaalakulakunu aaj~na iyyagaa hilkeeyaa vaaTini yerooshalaemu velupala kidrOnu polamulO kaalchivaesi, booDidenu baetaelu ooriki paMpivaesenu.

2రాజు 23:5 మరియు యూదా పట్టణములయందున్న ఉన్నత స్థలములలోను యెరూషలేము చుట్టునున్న చోట్లలోను ధూపము వేయుటకై యూదా రాజులు నియమించిన అర్చకులనేమి, బయలునకును సూర్యచంద్రులకును గ్రహములకును నక్షత్రములకును ధూపము వేయు వారినేమి, అతడు అందరిని నిలిపివేసెను.

2raaju 23:5 mariyu yoodaa paTTaNamulayaMdunna unnata sthalamulalOnu yerooshalaemu chuTTununna chOTlalOnu dhoopamu vaeyuTakai yoodaa raajulu niyamiMchina archakulanaemi, bayalunakunu sooryachaMdrulakunu grahamulakunu nakshatramulakunu dhoopamu vaeyu vaarinaemi, ataDu aMdarini nilipivaesenu.

2రాజు 23:6 యెహోవా మందిరమందున్న అషేరాదేవి ప్రతిమను యెరూషలేము వెలుపలనున్న కిద్రోను వాగుదగ్గరకు తెప్పించి, కిద్రోను వాగు ఒడ్డున దాని కాల్చి త్రొక్కి పొడుముచేసి ఆ పొడుమును సామాన్య జనుల సమాధులమీద చల్లెను.

2raaju 23:6 yehOvaa maMdiramaMdunna ashaeraadaevi pratimanu yerooshalaemu velupalanunna kidrOnu vaagudaggaraku teppiMchi, kidrOnu vaagu oDDuna daani kaalchi trokki poDumuchaesi aa poDumunu saamaanya janula samaadhulameeda challenu.

2రాజు 23:7 మరియు యెహోవా మందిరమందున్న పురుషగాముల యిండ్లను పడగొట్టించెను. అచ్చట అషేరాదేవికి గుళ్లను అల్లు స్త్రీలు వాసము చేయుచుండిరి.

2raaju 23:7 mariyu yehOvaa maMdiramaMdunna purushagaamula yiMDlanu paDagoTTiMchenu. achchaTa ashaeraadaeviki guLlanu allu streelu vaasamu chaeyuchuMDiri.

2రాజు 23:8 యూదా పట్టణములోనున్న యాజకులనందరిని అతడు అవతలికి వెళ్లగొట్టెను, గెబా మొదలుకొని బెయేర్షెబా వరకును యాజకులు ధూపమువేసిన ఉన్నత స్థలములను అతడు అపవిత్ర పరచి, పట్టణములో ప్రవేశించువాని యెడమ పార్శ్వమున పట్టణపు అధికారియైన యెహోషువ గుమ్మముదగ్గరనుండు ఉన్నత స్థలములను పడగొట్టించెను.

2raaju 23:8 yoodaa paTTaNamulOnunna yaajakulanaMdarini ataDu avataliki veLlagoTTenu, gebaa modalukoni beyaershebaa varakunu yaajakulu dhoopamuvaesina unnata sthalamulanu ataDu apavitra parachi,

paTTaNamulO pravaeSiMchuvaani yeDama paarSvamuna paTTaNapu adhikaariyaina yehOshuva gummamudaggaranuMDu unnata sthalamulanu paDagoTTiMchenu.

2రాజు 23:9 అయినప్పటికి ఆ ఉన్నత స్థలములమీద నియమింపబడిన యాజకులు యెరూషలేమందున్న యెహోవా బలిపీఠమునొద్దకు రాక తమ సహోదరులయొద్ద పులుసులేని ఆహారము భక్షించువారు.

2raaju 23:9 ayinappaTiki aa unnata sthalamulameeda niyamiMpabaDina yaajakulu yerooshalaemaMdunna yehOvaa balipeeThamunoddaku raaka tama sahOdarulayodda pulusulaeni aahaaramu bhakshiMchuvaaru.

2రాజు 23:10 మరియు ఎవడైనను తన కుమారునేగాని కుమార్తెనేగాని మొలెకునకు అగ్నిగుండము దాటించకుండునట్లు బెన్ హిన్నోము అను లోయలోనున్న తోఫెతు అను ప్రదేశమును అతడు అపవిత్రము చేసెను.

2raaju 23:10 mariyu evaDainanu tana kumaarunaegaani kumaartenaegaani molekunaku agniguMDamu daaTiMchakuMDunaTlu ben^ hinnOmu anu lOyalOnunna tOphetu anu pradaeSamunu ataDu apavitramu chaesenu.

2రాజు 23:11 ఇదియుగాక అతడు యూదా రాజులు సూర్యునికి ప్రతిష్ఠించిన గుఱ్ఱములను మంటపములో నివసించు పరిచారకుడైన నెతన్మెలకుయొక్క గది దగ్గర యెహోవా మందిరపు ద్వారమునొద్దనుండి తీసివేసి, సూర్యునికి ప్రతిష్ఠింపబడిన రథములను అగ్నితో కాల్చివేసెను.

2raaju 23:11 idiyugaaka ataDu yoodaa raajulu sooryuniki pratishThiMchina gu~r~ramulanu maMTapamulO nivasiMchu parichaarakuDaina netanmelakuyokka gadi daggara yehOvaa maMdirapu dvaaramunoddanuMDi teesivaesi, sooryuniki pratishThiMpabaDina rathamulanu agnitO kaalchivaesenu.

2రాజు 23:12 మరియు యూదారాజులు చేయించిన ఆహాజు మేడగది పైనున్న బలిపీఠములను, యెహోవా మందిరపు రెండు సాలలలో మనష్షే చేయించిన బలిపీఠములను రాజు పడగొట్టించి ఛిన్నాభిన్నములుగా చేయించి ఆ ధూళిని కిద్రోను వాగులో పోయించెను.

2raaju 23:12 mariyu yoodaaraajulu chaeyiMchina aahaaju maeDagadi painunna balipeeThamulanu, yehOvaa maMdirapu reMDu saalalalO manashshae chaeyiMchina balipeeThamulanu raaju paDagoTTiMchi Chinnaabhinnamulugaa chaeyiMchi aa dhooLini kidrOnu vaagulO pOyiMchenu.

2రాజు 23:13 యెరూషలేము ఎదుటనున్న హేయమను పర్వతపు కుడిపార్శ్వమందు అష్తారోతు అను సీదోనీయుల విగ్రహమునకును, కెమోషు అను మోయాబీయుల విగ్రహమునకును, మిల్కోము అను అమ్మోనీయుల విగ్రహమునకును ఇశ్రాయేలు రాజైన సొలొమోను కట్టించిన ఉన్నత స్థలములను రాజు అపవిత్రపరచి

2raaju 23:13 yerooshalaemu eduTanunna haeyamanu parvatapu kuDipaarSvamaMdu ashtaarOtu anu seedOneeyula vigrahamunakunu, kemOshu anu mOyaabeeyula vigrahamunakunu, milkOmu anu ammOneeyula vigrahamunakunu iSraayaelu raajaina solomOnu kaTTiMchina unnata sthalamulanu raaju apavitraparachi

2రాజు 23:14 ఆ ప్రతిమలను తునకలుగా కొట్టించి, అషేరాదేవి ప్రతిమను పడగొట్టించి వాటి స్థానములను నర శల్యములతో నింపెను.

2raaju 23:14 aa pratimalanu tunakalugaa koTTiMchi, ashaeraadaevi pratimanu paDagoTTiMchi vaaTi sthaanamulanu nara SalyamulatO niMpenu.

2రాజు 23:15 బేతేలులోనున్న బలిపీఠమును ఉన్నత స్థలమును, అనగా ఇశ్రాయేలు వారు పాపము చేయుటకు కారకుడైన నెబాతు కుమారుడగు యరొబాము కట్టించిన ఆ ఉన్నత స్థలమును బలిపీఠమును అతడు పడగొట్టించి, ఆ ఉన్నత స్థలమును కాల్చి పొడుము అగునట్లుగా త్రొక్కించి అషేరాదేవి ప్రతిమను కాల్చివేసెను.

2raaju 23:15 baetaelulOnunna balipeeThamunu unnata sthalamunu, anagaa iSraayaelu vaaru paapamu chaeyuTaku kaarakuDaina nebaatu kumaaruDagu yarobaamu kaTTiMchina aa unnata sthalamunu balipeeThamunu ataDu paDagoTTiMchi, aa unnata sthalamunu kaalchi poDumu agunaTlugaa trokkiMchi ashaeraadaevi pratimanu kaalchivaesenu.

2రాజు 23:16 యోషీయా అటు తిరిగి అచ్చట పర్వతమందున్న సమాధులను చూచి కొందరిని పంపి సమాధులలోనున్న శల్యములను తెప్పించి, దైవజనుడు యెహోవా మాట చాటించి చెప్పిన ప్రకారము వాటిని బలిపీఠముమీద కాల్చి దాని అపవిత్రపరచెను.

2raaju 23:16 yOsheeyaa aTu tirigi achchaTa parvatamaMdunna samaadhulanu choochi koMdarini paMpi samaadhulalOnunna Salyamulanu teppiMchi, daivajanuDu yehOvaa maaTa chaaTiMchi

cheppina prakaaramu vaaTini balipeeThamumeeda kaalchi daani apavitraparachenu.

2రాజు 23:17 అంతట అతడు నాకు కనబడుచున్న ఆ సమాధి యెవరిదని అడిగినప్పుడు పట్టణపువారు అది యూదాదేశమునుండి వచ్చి నీవు, బేతేలులోని బలిపీఠమునకు చేసిన క్రియలను ముందుగా తెలిపిన దైవజనుని సమాధియని చెప్పిరి.

2raaju 23:17 aMtaTa ataDu naaku kanabaDuchunna aa samaadhi yevaridani aDiginappuDu paTTaNapuvaaru adi yoodaadaeSamunuMDi vachchi neevu, baetaelulOni balipeeThamunaku chaesina kriyalanu muMdugaa telipina daivajanuni samaadhiyani cheppiri.

2రాజు 23:18 అందుకతడు దానిని తప్పించుడి, యెవడును అతని శల్యములను తీయకూడదని చెప్పగా వారు అతని శల్యములను షోమ్రోను పట్టణమునుండి వచ్చిన ప్రవక్త శల్యములను తప్పించిరి.

2raaju 23:18 aMdukataDu daanini tappiMchuDi, yevaDunu atani Salyamulanu teeyakooDadani cheppagaa vaaru atani Salyamulanu shOmrOnu paTTaNamunuMDi vachchina pravakta Salyamulanu tappiMchiri.

2రాజు 23:19 మరియు ఇశ్రాయేలు రాజులు షోమ్రోను పట్టణములలో ఏ ఉన్నతస్థలములలో మందిరములను కట్టించి యెహోవాకు కోపము పుట్టించిరో ఆ మందిరములన్నిటిని యోషీయా తీసివేసి, తాను బేతేలులో చేసిన క్రియలన్నిటి ప్రకారము వాటికి చేసెను.

2raaju 23:19 mariyu iSraayaelu raajulu shOmrOnu paTTaNamulalO ae unnatasthalamulalO maMdiramulanu kaTTiMchi yehOvaaku kOpamu puTTiMchirO aa maMdiramulanniTini yOsheeyaa teesivaesi, taanu baetaelulO chaesina kriyalanniTi prakaaramu vaaTiki chaesenu.

2రాజు 23:20 అచ్చట అతడు ఉన్నత స్థలములకు నియమింపబడిన యాజకులనందరిని బలిపీఠముల మీద చంపించి వాటిమీద నర శల్యములను కాల్పించి యెరూషలేమునకు తిరిగి వచ్చెను.

2raaju 23:20 achchaTa ataDu unnata sthalamulaku niyamiMpabaDina yaajakulanaMdarini balipeeThamula meeda chaMpiMchi vaaTimeeda nara Salyamulanu kaalpiMchi yerooshalaemunaku tirigi vachchenu.

2రాజు 23:21 అంతట రాజు నిబంధన గ్రంథమునందు వ్రాసియున్న ప్రకారముగా మీ దేవుడైన యెహోవాకు పస్కా పండుగను ఆచరించుడని జనులకందరికి ఆజ్ఞాపింపగా

2raaju 23:21 aMtaTa raaju nibaMdhana graMthamunaMdu vraasiyunna prakaaramugaa mee daevuDaina yehOvaaku paskaa paMDuganu aachariMchuDani janulakaMdariki aaj~naapiMpagaa

2రాజు 23:22 ఇశ్రాయేలీయులకు న్యాయము నడిపించిన న్యాయాధిపతులున్న దినములనుండి ఇశ్రాయేలు రాజుల యొక్కయు యూదా రాజులయొక్కయు దినములన్నిటి వరకు ఎన్నడును జరుగనంత గొప్పగా ఆ సమయమందు పస్కా పండుగ ఆచరింపబడెను.

2raaju 23:22 iSraayaeleeyulaku nyaayamu naDipiMchina nyaayaadhipatulunna dinamulanuMDi iSraayaelu raajula yokkayu yoodaa raajulayokkayu dinamulanniTi varaku ennaDunu jaruganaMta goppagaa aa samayamaMdu paskaa paMDuga aachariMpabaDenu.

2రాజు 23:23 ఈ పండుగ రాజైన యోషీయా యేలుబడిలో పదునెనిమిదవ సంవత్సరమందు యెరూషలేములో యెహోవాకు ఆచరింపబడెను.

2raaju 23:23 ee paMDuga raajaina yOsheeyaa yaelubaDilO padunenimidava saMvatsaramaMdu yerooshalaemulO yehOvaaku aachariMpabaDenu.

2రాజు 23:24 మరియు కర్ణపిశాచి గలవారిని సోదెచెప్పువారిని గృహ దేవతలను విగ్రహములను, యూదా దేశమందును యెరూషలేమునందును కనబడిన విగ్రహములన్నిటిని యోషీయా తీసివేసి, యెహోవా మందిరమందు యాజకుడైన హిల్కీయాకు దొరికిన గ్రంథమందు వ్రాసియున్న ధర్మశాస్త్ర విధులను స్థిరపరచుటకై ప్రయత్నము చేసెను.

2raaju 23:24 mariyu karNapiSaachi galavaarini sOdecheppuvaarini gRha daevatalanu vigrahamulanu, yoodaa daeSamaMdunu yerooshalaemunaMdunu kanabaDina vigrahamulanniTini yOsheeyaa teesivaesi, yehOvaa maMdiramaMdu yaajakuDaina hilkeeyaaku dorikina graMthamaMdu vraasiyunna dharmaSaastra vidhulanu sthiraparachuTakai prayatnamu chaesenu.

2రాజు 23:25 అతనికి పూర్వమున్న రాజులలో అతనివలె పూర్ణహృదయముతోను పూర్ణాత్మతోను పూర్ణబలముతోను యెహోవావైపు తిరిగి మోషే నియమించిన ధర్మశాస్త్రముచొప్పున చేసినవాడు ఒకడును లేడు; అతని తరువాతనైనను అతనివంటివాడు ఒకడును లేడు.

2raaju 23:25 ataniki poorvamunna raajulalO atanivale poorNahRdayamutOnu poorNaatmatOnu poorNabalamutOnu yehOvaavaipu tirigi mOshae niyamiMchina dharmaSaastramuchoppuna chaesinavaaDu okaDunu laeDu; atani taruvaatanainanu atanivaMTivaaDu okaDunu laeDu.

2రాజు 23:26 అయినను మనష్షే యెహోవాకు పుట్టించిన కోపమునుబట్టి ఆయన కోపాగ్ని యింకను చల్లారకుండ యూదామీద మండుచునే యుండెను.

2raaju 23:26 ayinanu manashshae yehOvaaku puTTiMchina kOpamunubaTTi aayana kOpaagni yiMkanu challaarakuMDa yoodaameeda maMDuchunae yuMDenu.

2రాజు 23:27 కాబట్టి యెహోవా నేను ఇశ్రాయేలువారిని వెళ్లగొట్టినట్లు యూదావారిని నా సముఖమునకు దూరముగా చేసి, నేను కోరుకొనిన యెరూషలేము పట్టణమును, నా నామమును అచ్చట ఉంచుదునని నేను చెప్పియున్న మందిరమును నేను విసర్జించెదనని అనుకొనియుండెను.

2raaju 23:27 kaabaTTi yehOvaa naenu iSraayaeluvaarini veLlagoTTinaTlu yoodaavaarini naa samukhamunaku dooramugaa chaesi, naenu kOrukonina yerooshalaemu paTTaNamunu, naa naamamunu achchaTa uMchudunani naenu cheppiyunna maMdiramunu naenu visarjiMchedanani anukoniyuMDenu.

2రాజు 23:28 యోషీయా చేసిన యితర కార్యములనుగూర్చియు, అతడు చేసిన దానినంతటినిగూర్చియు యూదారాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది.

2raaju 23:28 yOsheeyaa chaesina yitara kaaryamulanugoorchiyu, ataDu chaesina daaninaMtaTinigoorchiyu yoodaaraajula vRttaaMtamula graMthamaMdu vraayabaDiyunnadi.

2రాజు 23:29 అతని దినములయందు ఐగుప్తురాజైన ఫరోనెకో అష్షూరు రాజుతో యుద్ధము చేయుటకై యూఫ్రటీసునది దగ్గరకు వెళ్లుచుండగా తన్ను ఎదుర్కొనవచ్చిన రాజైన యోషీయాను మెగిద్దో దగ్గర కనుగొని అతని చంపెను.

2raaju 23:29 atani dinamulayaMdu aigupturaajaina pharOnekO ashshooru raajutO yuddhamu chaeyuTakai yoophraTeesunadi daggaraku veLluchuMDagaa tannu edurkonavachchina raajaina yOsheeyaanu megiddO daggara kanugoni atani chaMpenu.

2రాజు 23:30 అతని సేవకులు అతని శవమును రథముమీద ఉంచి, మెగిద్దోనుండి యెరూషలేమునకు తీసికొనివచ్చి అతని సమాధియందు పాతిపెట్టిరి. అప్పుడు దేశపు జనులు యోషీయా కుమారుడైన యెహోయాహాజును తీసికొని అతనికి పట్టాభిషేకముచేసి అతని తండ్రికి మారుగా అతనిని రాజుగానుంచిరి.

2raaju 23:30 atani saevakulu atani Savamunu rathamumeeda uMchi, megiddOnuMDi yerooshalaemunaku teesikonivachchi atani samaadhiyaMdu paatipeTTiri. appuDu daeSapu janulu yOsheeyaa kumaaruDaina yehOyaahaajunu teesikoni ataniki paTTaabhishaekamuchaesi atani taMDriki maarugaa atanini raajugaanuMchiri.

2రాజు 23:31 యెహోయాహాజు ఏలనారంభించినప్పుడు ఇరువది మూడేండ్లవాడై యెరూషలేములో మూడు మాసములు ఏలెను. అతని తల్లి లిబ్నా ఊరివాడైన యిర్మీయా కుమార్తెయగు హమూటలు.

2raaju 23:31 yehOyaahaaju aelanaaraMbhiMchinappuDu iruvadi mooDaeMDlavaaDai yerooshalaemulO mooDu maasamulu aelenu. atani talli libnaa oorivaaDaina yirmeeyaa kumaarteyagu hamooTalu.

2రాజు 23:32 ఇతడు తన పితరులు చేసినదంతటి ప్రకారముగా యెహోవా దృష్టికి చెడునడత నడచెను.

2raaju 23:32 itaDu tana pitarulu chaesinadaMtaTi prakaaramugaa yehOvaa dRshTiki cheDunaData naDachenu.

2రాజు 23:33 ఇతడు యెరూషలేములో ఏలుబడి చేయకుండ ఫరోనెకో హమాతు దేశమందున్న రిబ్లా పట్టణమందు అతనిని బంధకములలో ఉంచి, దేశముమీద ఏబది మణుగుల వెండిని, రెండు మణుగుల బంగారమును పన్నుగా నిర్ణయించి

2raaju 23:33 itaDu yerooshalaemulO aelubaDi chaeyakuMDa pharOnekO hamaatu daeSamaMdunna riblaa paTTaNamaMdu atanini baMdhakamulalO uMchi, daeSamumeeda aebadi maNugula veMDini, reMDu maNugula baMgaaramunu pannugaa nirNayiMchi

2రాజు 23:34 యోషీయా కుమారుడైన ఎల్యాకీమును అతని తండ్రియైన యోషీయాకు మారుగా రాజుగా నియమించి, అతనికి యెహోయాకీమను మారుపేరుపెట్టి యెహోయాహాజు ఐగుప్తు దేశమునకు కొనిపోగా అతడచ్చట మృతిబొందెను.

2raaju 23:34 yOsheeyaa kumaaruDaina elyaakeemunu atani taMDriyaina yOsheeyaaku maarugaa raajugaa niyamiMchi, ataniki yehOyaakeemanu maarupaerupeTTi yehOyaahaaju aiguptu daeSamunaku konipOgaa ataDachchaTa mRtiboMdenu.

2రాజు 23:35 యెహోయాకీము ఫరో యిచ్చిన ఆజ్ఞచొప్పున దేశముమీద పన్ను నిర్ణయించి ఆ వెండి బంగారములను ఫరోకు చెల్లించుచువచ్చెను. దేశపు జనులయొద్దనుండి వారి వారికి నిర్ణయమైన చొప్పున వసూలుచేసి అతడు ఫరోనెకోకు చెల్లించెను.

2raaju 23:35 yehOyaakeemu pharO yichchina aaj~nachoppuna daeSamumeeda pannu nirNayiMchi aa veMDi baMgaaramulanu pharOku chelliMchuchuvachchenu. daeSapu janulayoddanuMDi vaari vaariki nirNayamaina choppuna vasooluchaesi ataDu pharOnekOku chelliMchenu.

2రాజు 23:36 యెహోయాకీము ఏలనారంభించినప్పుడు ఇరువది యయిదేండ్లవాడై యెరూషలేమున పదకొండు సంవత్సరములు ఏలెను. అతని తల్లి రూమా ఊరివాడైన పెదాయా కుమార్తెయగు జెబూదా.

2raaju 23:36 yehOyaakeemu aelanaaraMbhiMchinappuDu iruvadi yayidaeMDlavaaDai yerooshalaemuna padakoMDu saMvatsaramulu aelenu. atani talli roomaa oorivaaDaina pedaayaa kumaarteyagu jeboodaa.

2రాజు 23:37 ఇతడును తన పితరుల చర్యలన్నిటి ప్రకారముగా యెహోవా దృష్టికి చెడు నడత నడిచెను.

2raaju 23:37 itaDunu tana pitarula charyalanniTi prakaaramugaa yehOvaa dRshTiki cheDu naData naDichenu.


BIBLE Nestam

Disciples of JESUS

# 2 raajulu

## adhyaayamu 24

# English Transliteration Parallel Bible



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2రాజు 24:1 యెహోయాకీము దినములలో బబులోనురాజైన నెబుకద్నెజరు యెరూషలేముమీదికి వచ్చెను. యెహోయాకీము అతనికి దాసుడై మూడేండ్ల సేవ చేసిన తరువాత అతనిమీద తిరుగుబాటుచేయగా

2raaju 24:1 yehOyaakeemu dinamulalO babulOnuraajaina nebukadnejaru yerooshalaemumeediki vachchenu. yehOyaakeemu ataniki daasuDai mooDaeMDla saeva chaesina taruvaata atanimeeda tirugubaaTuchaeyagaa

2రాజు 24:2 యెహోవా అతనిమీదికిని, తన సేవకులైన ప్రవక్తలద్వారా తాను సెలవిచ్చిన మాటచొప్పున యూదాదేశమును నాశనముచేయుటకై దానిమీదికిని, కల్దీయుల సైన్యములను సిరియనుల సైన్యములను మోయాబీయుల సైన్యములను ఆమ్మోనీయుల సైన్యములను రప్పించెను.

2raaju 24:2 yehOvaa atanimeedikini, tana saevakulaina pravaktaladvaaraa taanu selavichchina maaTachoppuna yoodaadaeSamunu naaSanamuchaeyuTakai daanimeedikini, kaldeeyula sainyamulanu siriyanula sainyamulanu mOyaabeeyula sainyamulanu aammOneeyula sainyamulanu rappiMchenu.

2రాజు 24:3 మనష్షే చేసిన క్రియలన్నిటినిబట్టియు, అతడు నిరపరాధులను హతముచేయుటనుబట్టియు, యూదావారు యెహోవా సముఖమునుండి పారదోలబడునట్లుగా ఆయన ఆజ్ఞవలన ఇది వారిమీదికి వచ్చెను.

2raaju 24:3 manashshae chaesina kriyalanniTinibaTTiyu, ataDu niraparaadhulanu hatamuchaeyuTanubaTTiyu, yoodaavaaru yehOvaa samukhamunuMDi paaradOlabaDunaTlugaa aayana aaj~navalana idi vaarimeediki vachchenu.

2రాజు 24:4 అతడు నిరపరాధుల రక్తముతో యెరూషలేమును నింపినందున అది క్షమించుటకు యెహోవాకు మనస్సు లేకపోయెను.

2raaju 24:4 ataDu niraparaadhula raktamutO yerooshalaemunu niMpinaMduna adi kshamiMchuTaku yehOvaaku manassu laekapOyenu.

2రాజు 24:5 యెహోయాకీము చేసిన యితర కార్యములనుగూర్చియు, అతడు జరిగించిన దాని నంతటినిగూర్చియు యూదారాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది.

2raaju 24:5 yehOyaakeemu chaesina yitara kaaryamulanugoorchiyu, ataDu jarigiMchina daani naMtaTinigoorchiyu yoodaaraajula vRttaaMtamula graMthamaMdu vraayabaDiyunnadi.

2రాజు 24:6 యెహోయాకీము తన పితరులతో కూడ నిద్రించగా అతని కుమారుడైన యెహోయాకీను అతనికి మారుగా రాజాయెను.

2raaju 24:6 yehOyaakeemu tana pitarulatO kooDa nidriMchagaa atani kumaaruDaina yehOyaakeenu ataniki maarugaa raajaayenu.

2రాజు 24:7 బబులోనురాజు ఐగుప్తు నదికిని యూఫ్రటీసు నదికిని మధ్య ఐగుప్తు రాజు వశముననున్న భూమియంతటిని పట్టుకొనగా ఐగుప్తు రాజు ఇకనెన్నటికిని తన దేశము విడిచి బయలుదేరుట మానెను.

2raaju 24:7 babulOnuraaju aiguptu nadikini yoophraTeesu nadikini madhya aiguptu raaju vaSamunanunna bhoomiyaMtaTini paTTukonagaa aiguptu raaju ikanennaTikini tana daeSamu viDichi bayaludaeruTa maanenu.

2రాజు 24:8 యెహోయాకీను ఏలనారంభించినప్పుడు పదునెనిమిదేండ్లవాడై యెరూషలేమునందు మూడు మాసములు ఏలెను. యెరూషలేమువాడైన ఎల్నాతాను కుమార్తెయగు నెహుష్తా అతని తల్లి.

2raaju 24:8 yehOyaakeenu aelanaaraMbhiMchinappuDu padunenimidaeMDlavaaDai yerooshalaemunaMdu mooDu maasamulu aelenu. yerooshalaemuvaaDaina elnaataanu kumaarteyagu nehushtaa atani talli.

2రాజు 24:9 అతడు తన తండ్రి చేసినదానంతటి ప్రకారముగా యెహోవా దృష్టికి చెడునడత నడచెను.

2raaju 24:9 ataDu tana taMDri chaesinadaanaMtaTi prakaaramugaa yehOvaa dRshTiki cheDunaData naDachenu.

2రాజు 24:10 ఆ కాలమందు బబులోను రాజైన నెబుకద్నెజరుయొక్క సేవకులు యెరూషలేముమీదికి వచ్చి పట్టణమునకు ముట్టడివేసిరి.

2raaju 24:10 aa kaalamaMdu babulOnu raajaina nebukadnejaruyokka saevakulu yerooshalaemumeediki vachchi paTTaNamunaku muTTaDivaesiri.

2రాజు 24:11 వారు పట్టణమునకు ముట్టడి వేయుచుండగా బబులోను రాజైన నెబుకద్నెజరు తానే దానిమీదికి వచ్చెను.

2raaju 24:11 vaaru paTTaNamunaku muTTaDi vaeyuchuMDagaa babulOnu raajaina nebukadnejaru taanae daanimeediki vachchenu.

2రాజు 24:12 అప్పుడు యూదారాజైన యెహోయాకీనును అతని తల్లియును అతని సేవకులును అతని క్రింది అధిపతులును అతని పరివారమును బయలువెళ్లి బబులోనురాజునొద్దకు రాగా బబులోనురాజు యేలుబడిలో ఎనిమిదవ సంవత్సరమున అతని పట్టుకొనెను.

2raaju 24:12 appuDu yoodaaraajaina yehOyaakeenunu atani talliyunu atani saevakulunu atani kriMdi adhipatulunu atani parivaaramunu bayaluveLli babulOnuraajunoddaku raagaa babulOnuraaju yaelubaDilO enimidava saMvatsaramuna atani paTTukonenu.

2రాజు 24:13 మరియు అతడు యెహోవా మందిరపు ధననిధిలోనున్న పదార్థములను, రాజు ఖజానాలోనున్న సొమ్మును, పట్టుకొని ఇశ్రాయేలు రాజైన సొలొమోను యెహోవా ఆలయమునకు చేయించిన బంగారపు ఉపకరణములన్నిటిని యెహోవా సెలవిచ్చిన మాటచొప్పున తునకలుగా చేయించి యెత్తికొనిపోయెను.

2raaju 24:13 mariyu ataDu yehOvaa maMdirapu dhananidhilOnunna padaarthamulanu, raaju khajaanaalOnunna sommunu, paTTukoni iSraayaelu raajaina solomOnu yehOvaa aalayamunaku chaeyiMchina baMgaarapu upakaraNamulanniTini yehOvaa selavichchina maaTachoppuna tunakalugaa chaeyiMchi yettikonipOyenu.

2రాజు 24:14 అదియుగాక అతడు దేశపు జనులలో అతి బీదలైనవారు తప్ప మరి ఎవరును లేకుండ యెరూషలేము పట్టణమంతటిలోనున్న అధిపతులను పరాక్రమశాలులను పదివేలమందిని, వీరు గాక కంసాలివారిని కమ్మరివారిని చెరతీసికొనిపోయెను.

2raaju 24:14 adiyugaaka ataDu daeSapu janulalO ati beedalainavaaru tappa mari evarunu laekuMDa yerooshalaemu paTTaNamaMtaTilOnunna adhipatulanu paraakramaSaalulanu padivaelamaMdini, veeru gaaka kaMsaalivaarini kammarivaarini cherateesikonipOyenu.

2రాజు 24:15 అతడు యెహోయాకీనును రాజు తల్లిని రాజు భార్యలను అతని పరివారమును దేశములోని గొప్పవారిని చెరపట్టి యెరూషలేమునుండి బబులోను పురమునకు తీసికొనిపోయెను.

2raaju 24:15 ataDu yehOyaakeenunu raaju tallini raaju bhaaryalanu atani parivaaramunu daeSamulOni goppavaarini cherapaTTi yerooshalaemunuMDi babulOnu puramunaku teesikonipOyenu.

2రాజు 24:16 ఏడు వేలమంది పరాక్రమశాలులను వెయ్యిమంది కంసాలివారిని కమ్మరివారిని యుద్ధమందు తేరిన శక్తిమంతులనందరిని బబులోనురాజు చెరపట్టి బబులోనుపురమునకు తీసికొనివచ్చెను.

2raaju 24:16 aeDu vaelamaMdi paraakramaSaalulanu veyyimaMdi kaMsaalivaarini kammarivaarini yuddhamaMdu taerina SaktimaMtulanaMdarini babulOnuraaju cherapaTTi babulOnupuramunaku teesikonivachchenu.

2రాజు 24:17 మరియు బబులోను రాజు అతని పినతండ్రియైన మత్తన్యాకు సిద్కియా అను మారుపేరు పెట్టి అతని స్థానమందు రాజుగా నియమించెను.

2raaju 24:17 mariyu babulOnu raaju atani pinataMDriyaina mattanyaaku sidkiyaa anu maarupaeru peTTi atani sthaanamaMdu raajugaa niyamiMchenu.

2రాజు 24:18 సిద్కియా యేలనారంభించినప్పుడు ఇరువదియొక సంవత్సరములవాడు; అతడు యెరూషలేమునందు పదకొండు సంవత్సరములు ఏలెను.

2raaju 24:18 sidkiyaa yaelanaaraMbhiMchinappuDu iruvadiyoka saMvatsaramulavaaDu; ataDu yerooshalaemunaMdu padakoMDu saMvatsaramulu aelenu.

2రాజు 24:19 అతని తల్లి లిబ్నా ఊరివాడైన యిర్మీయాయొక్క కుమార్తెయగు హమూటలు. యెహోయాకీముయొక్క చర్య అంతటి చొప్పున సిద్కియా యెహోవా దృష్టికి చెడునడత నడిచెను.

2raaju 24:19 atani talli libnaa oorivaaDaina yirmeeyaayokka kumaarteyagu hamooTalu. yehOyaakeemuyokka charya aMtaTi choppuna sidkiyaa yehOvaa dRshTiki cheDunaData naDichenu.

2రాజు 24:20 యూదావారిమీదను యెరూషలేము వారిమీదను యెహోవా తెచ్చుకొనిన కోపమునుబట్టి తన సముఖములోనుండి వారిని తోలివేయుటకై బబులోనురాజు మీద సిద్కియా తిరుగబడెను.

2raaju 24:20 yoodaavaarimeedanu yerooshalaemu vaarimeedanu yehOvaa techchukonina kOpamunubaTTi tana samukhamulOnuMDi vaarini tOlivaeyuTakai babulOnuraaju meeda sidkiyaa tirugabaDenu.


BIBLE Nestam

*Disciples of JESUS*

# 2 raajulu

# adhyaayamu 25

# English Transliteration Parallel Bible




**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

2రాజు 25:1 అతని యేలుబడిలో తొమ్మిదవ సంవత్సరమందు పదియవ మాసము పదియవ దినమందు బబులోను రాజైన నెబుకద్నెజరును అతని సైన్యమంతయును యెరూషలేము మీదికి వచ్చి దానికెదురుగా దిగి దాని చుట్టును ముట్టడిదిబ్బలు కట్టిరి.

2raaju 25:1 atani yaelubaDilO tommidava saMvatsaramaMdu padiyava maasamu padiyava dinamaMdu babulOnu raajaina nebukadnejarunu atani sainyamaMtayunu yerooshalaemu meediki vachchi daanikedurugaa digi daani chuTTunu muTTaDidibbalu kaTTiri.

2రాజు 25:2 ఈ ప్రకారము రాజైన సిద్కియా యేలుబడియందు పదకొండవ సంవత్సరము వరకు పట్టణము ముట్టడి వేయబడియుండగా

2raaju 25:2 ee prakaaramu raajaina sidkiyaa yaelubaDiyaMdu padakoMDava saMvatsaramu varaku paTTaNamu muTTaDi vaeyabaDiyuMDagaa

2రాజు 25:3 నాల్గవ నెల తొమ్మిదవ దినమందు పట్టణములో క్షామము అఘోరమాయెను, దేశపు జనులకు ఆహారము లేకపోయెను.

2raaju 25:3 naalgava nela tommidava dinamaMdu paTTaNamulO kshaamamu aghOramaayenu, daeSapu janulaku aahaaramu laekapOyenu.

2రాజు 25:4 కల్దీయులు పట్టణ ప్రాకారమును పడగొట్టగా సైనికులు రాత్రియందు రాజు తోటదగ్గర రెండు గోడల మధ్యనున్న ద్వారపు మార్గమున పారిపోయిరి.

2raaju 25:4 kaldeeyulu paTTaNa praakaaramunu paDagoTTagaa sainikulu raatriyaMdu raaju tOTadaggara reMDu gODala madhyanunna dvaarapu maargamuna paaripOyiri.

2రాజు 25:5 అయితే కల్దీయులు పట్టణముచుట్టు ఉండగా రాజు మైదానమునకు పోవుమార్గమున వెళ్లిపోయెను; కల్దీయుల సైన్యము రాజును తరిమి, అతని సైన్యము అతనికి దూరముగా చెదరిపోయినందున యెరికో మైదానమందు అతని పట్టుకొనిరి.

2raaju 25:5 ayitae kaldeeyulu paTTaNamuchuTTu uMDagaa raaju maidaanamunaku pOvumaargamuna veLlipOyenu; kaldeeyula sainyamu raajunu tarimi, atani sainyamu ataniki dooramugaa chedaripOyinaMduna yerikO maidaanamaMdu atani paTTukoniri.

2రాజు 25:6 వారు రాజును పట్టుకొని రిబ్లా పట్టణమందున్న బబులోను రాజునొద్దకు తీసికొనిపోయినప్పుడు రాజు అతనికి శిక్ష విధించెను.

2raaju 25:6 vaaru raajunu paTTukoni riblaa paTTaNamaMdunna babulOnu raajunoddaku teesikonipOyinappuDu raaju ataniki Siksha vidhiMchenu.

2రాజు 25:7 సిద్కియా చూచుచుండగా వారు అతని కుమారులను చంపించి సిద్కియా కన్నులు ఊడదీయించి యిత్తడి సంకెళ్లతో అతని బంధించి బబులోను పట్టణమునకు తీసికొనిపోయిరి.

2raaju 25:7 sidkiyaa choochuchuMDagaa vaaru atani kumaarulanu chaMpiMchi sidkiyaa kannulu ooDadeeyiMchi yittaDi saMkeLlatO atani baMdhiMchi babulOnu paTTaNamunaku teesikonipOyiri.

2రాజు 25:8 మరియు బబులోనురాజైన నెబుకద్నెజరు ఏలుబడిలో పందొమ్మిదవ సంవత్సరమందు అయిదవ నెల యేడవ దినమున రాజదేహసంరక్షకులకు అధిపతియు బబులోనురాజు సేవకుడునగు నెబూజరదాను యెరూషలేమునకు వచ్చి

2raaju 25:8 mariyu babulOnuraajaina nebukadnejaru aelubaDilO paMdommidava saMvatsaramaMdu ayidava nela yaeDava dinamuna raajadaehasaMrakshakulaku adhipatiyu babulOnuraaju saevakuDunagu neboojaradaanu yerooshalaemunaku vachchi

2రాజు 25:9 యెహోవా మందిరమును రాజనగరును యెరూషలేమునందున్న యిండ్లన్నిటిని గొప్పవారి యిండ్లన్నిటిని అగ్నిచేత కాల్పించెను.

2raaju 25:9 yehOvaa maMdiramunu raajanagarunu yerooshalaemunaMdunna yiMDlanniTini goppavaari yiMDlanniTini agnichaeta kaalpiMchenu.

2రాజు 25:10 మరియు రాజదేహసంరక్షకుల అధిపతియొద్దనున్న కల్దీయుల సైనికులందరును యెరూషలేము చుట్టునున్న ప్రాకారములను పడగొట్టిరి.

2raaju 25:10 mariyu raajadaehasaMrakshakula adhipatiyoddanunna kaldeeyula sainikulaMdarunu yerooshalaemu chuTTununna praakaaramulanu paDagoTTiri.

2రాజు 25:11 పట్టణమందు మిగిలియుండిన వారిని, బబులోనురాజు పక్షము చేరినవారిని, సామాన్య జనులలో శేషించినవారిని రాజదేహసంరక్షకుల అధిపతియైన నెబూజరదాను చెరగొనిపోయెను గాని

2raaju 25:11 paTTaNamaMdu migiliyuMDina vaarini, babulOnuraaju pakshamu chaerinavaarini, saamaanya janulalO SaeshiMchinavaarini raajadaehasaMrakshakula adhipatiyaina neboojaradaanu cheragonipOyenu gaani

2రాజు 25:12 వ్యవసాయదారులును ద్రాక్షతోట వారును ఉండవలెనని దేశపు బీదజనములో కొందరిని ఉండనిచ్చెను.

2raaju 25:12 vyavasaayadaarulunu draakshatOTa vaarunu uMDavalenani daeSapu beedajanamulO koMdarini uMDanichchenu.

2రాజు 25:13 మరియు యెహోవా మందిరమందున్న యిత్తిడి స్తంభములను మట్లను యెహోవా మందిరమందున్న యిత్తడి సముద్రమును కల్దీయులు తునకలుగా కొట్టి, ఆ యిత్తడిని బబులోను పట్టణమునకు ఎత్తికొనిపోయిరి.

2raaju 25:13 mariyu yehOvaa maMdiramaMdunna yittiDi staMbhamulanu maTlanu yehOvaa maMdiramaMdunna yittaDi samudramunu kaldeeyulu tunakalugaa koTTi, aa yittaDini babulOnu paTTaNamunaku ettikonipOyiri.

2రాజు 25:14 సేవకొరకై యుంచబడిన పాత్రలను చేటలను ముండ్లను ధూపార్తులను ఇత్తడి ఉపకరణములన్నిటిని వారు తీసికొనిపోయిరి.

2raaju 25:14 saevakorakai yuMchabaDina paatralanu chaeTalanu muMDlanu dhoopaartulanu ittaDi upakaraNamulanniTini vaaru teesikonipOyiri.

2రాజు 25:15 అగ్నిపాత్రలు గిన్నెలు మొదలైన వెండి వస్తువులను బంగారు వస్తువులను రాజదేహసంరక్షకుల అధిపతి తీసికొనిపోయెను.

2raaju 25:15 agnipaatralu ginnelu modalaina veMDi vastuvulanu baMgaaru vastuvulanu raajadaehasaMrakshakula adhipati teesikonipOyenu.

2రాజు 25:16 మరియు అతడు యెహోవా మందిరమునకు సొలొమోను చేయించిన రెండు స్తంభములను సముద్రమును మట్లను తీసికొనిపోయెను. ఈ యిత్తడి వస్తువులయెత్తు లెక్కకు మించియుండెను.

2raaju 25:16 mariyu ataDu yehOvaa maMdiramunaku solomOnu chaeyiMchina reMDu staMbhamulanu samudramunu maTlanu teesikonipOyenu. ee yittaDi vastuvulayettu lekkaku miMchiyuMDenu.

2రాజు 25:17 ఒక్కొక స్తంభపు నిడివి పదునెనిమిది మూరలు. దాని పైపీట యిత్తడిది, పైపీట నిడివి మూడు మూరలు. మరియు ఆ పైపీట చుట్టు ఉన్న అల్లికలును దానిమ్మపండ్లును ఇత్తడివి; రెండవ స్తంభమును వీటివలె అల్లికపని కలిగియుండెను.

2raaju 25:17 okkoka staMbhapu niDivi padunenimidi mooralu. daani paipeeTa yittaDidi, paipeeTa niDivi mooDu mooralu. mariyu aa paipeeTa

chuTTu unna allikalunu daanimmapaMDlunu ittaDivi; reMDava staMbhamunu veeTivale allikapani kaligiyuMDenu.

2రాజు 25:18 రాజదేహసంరక్షకుల అధిపతి ప్రధానయాజకుడైన శెరాయాను రెండవ యాజకుడైన జెఫన్యాను ముగ్గురు ద్వారపాలకులను పట్టుకొనెను.

2raaju 25:18 raajadaehasaMrakshakula adhipati pradhaanayaajakuDaina Seraayaanu reMDava yaajakuDaina jephanyaanu mugguru dvaarapaalakulanu paTTukonenu.

2రాజు 25:19 మరియు ఆయుధస్థులమీద నియమింపబడియున్న అధిపతిని, పట్టణములోనుండి తీసికొని, రాజు సముఖమును కనిపెట్టుకొని యుండువారిలో పట్టణమందు దొరకిన అయిదుగురిని, దేశపుజనులను సంఖ్య చేయువారి అధిపతియొక్క లేఖికుని, సామాన్యజనులలో పట్టణమందు దొరకిన అరువదిమందిని పట్టుకొనెను.

2raaju 25:19 mariyu aayudhasthulameeda niyamiMpabaDiyunna adhipatini, paTTaNamulOnuMDi teesikoni, raaju samukhamunu kanipeTTukoni yuMDuvaarilO paTTaNamaMdu dorakina ayidugurini, daeSapujanulanu saMkhya chaeyuvaari adhipatiyokka laekhikuni, saamaanyajanulalO paTTaNamaMdu dorakina aruvadimaMdini paTTukonenu.

2రాజు 25:20 రాజదేహసంరక్షకుల అధిపతియగు నెబూజరదాను వీరిని తీసికొని రిబ్లా పట్టణమందున్న బబులోనురాజునొద్దకు రాగా

2raaju 25:20 raajadaehasaMrakshakula adhipatiyagu neboojaradaanu veerini teesikoni riblaa paTTaNamaMdunna babulOnuraajunoddaku raagaa

2రాజు 25:21 బబులోనురాజు హమాతు దేశమందున్న రిబ్లా పట్టణమందు వారిని చంపించెను. ఈ రీతిగా యూదా వారు తమ దేశములోనుండి ఎత్తికొనిపోబడిరి.

2raaju 25:21 babulOnuraaju hamaatu daeSamaMdunna riblaa paTTaNamaMdu vaarini chaMpiMchenu. ee reetigaa yoodaa vaaru tama daeSamulOnuMDi ettikonipObaDiri.

2రాజు 25:22 బబులోను రాజైన నెబుకద్నెజరు యూదా దేశమందు ఉండనిచ్చిన వారిమీద అతడు షాఫానునకు పుట్టిన అహీకాము కుమారుడైన గెదల్యాను అధిపతిగా నిర్ణయించెను.

2raaju 25:22 babulOnu raajaina nebukadnejaru yoodaa daeSamaMdu uMDanichchina vaarimeeda ataDu shaaphaanunaku puTTina aheekaamu kumaaruDaina gedalyaanu adhipatigaa nirNayiMchenu.

2రాజు 25:23 యూదావారి సైన్యాధిపతులందరును వారి జనులందరును బబులోనురాజు గెదల్యాను అధిపతిగా నియమించిన సంగతి విని, మిస్పా పట్టణమందున్న గెదల్యాయొద్దకు నెతన్యా కుమారుడైన ఇష్మాయేలును, కారేహ కుమారుడైన యోహానానును, నెటోపాతీయుడైన తన్హుమెతు కుమారుడగు శెరాయాయును, మాయకాతీయుడైన యొకనికిపుట్టిన యజన్యాను కూడి రాగా

2raaju 25:23 yoodaavaari sainyaadhipatulaMdarunu vaari janulaMdarunu babulOnuraaju gedalyaanu adhipatigaa niyamiMchina saMgati vini, mispaa paTTaNamaMdunna gedalyaayoddaku netanyaa kumaaruDaina ishmaayaelunu, kaaraeha kumaaruDaina yOhaanaanunu, neTOpaateeyuDaina tanhumetu kumaaruDagu Seraayaayunu, maayakaateeyuDaina yokanikipuTTina yajanyaanu kooDi raagaa

2రాజు 25:24 గెదల్యా వారితోను వారి జనులతోను ప్రమాణముచేసి కల్దీయులకు మనము దాసులమైతిమని జడియవద్దు, దేశమందు కాపురముండి బబులోను రాజునకు మీరు సేవచేసినయెడల మీకు మేలు కలుగునని చెప్పెను.

2raaju 25:24 gedalyaa vaaritOnu vaari janulatOnu pramaaNamuchaesi kaldeeyulaku manamu daasulamaitimani jaDiyavaddu, daeSamaMdu kaapuramuMDi babulOnu raajunaku meeru saevachaesinayeDala meeku maelu kalugunani cheppenu.

2రాజు 25:25 అయితే ఏడవ మాసమందు రాజ వంశజుడగు ఎలీషామాకు పుట్టిన నెతన్యా కుమారుడైన ఇష్మాయేలు పదిమంది మనుష్యులను పిలుచుకొని వచ్చి గెదల్యామీద పడగా అతడు మరణమాయెను. మరియు మిస్పాలో అతనియొద్దనున్న యూదులను కల్దీయులను అతడు హతముచేసెను.

2raaju 25:25 ayitae aeDava maasamaMdu raaja vaMSajuDagu eleeshaamaaku puTTina netanyaa kumaaruDaina ishmaayaelu padimaMdi manushyulanu piluchukoni vachchi gedalyaameeda paDagaa ataDu maraNamaayenu. mariyu mispaalO ataniyoddanunna yoodulanu kaldeeyulanu ataDu hatamuchaesenu.

2రాజు 25:26 అప్పుడు కొద్దివారేమి గొప్పవారేమి జనులందరును, సైన్యాధిపతులును, లేచి కల్దీయుల భయముచేత ఐగుప్తు దేశమునకు పారిపోయిరి.

2raaju 25:26 appuDu koddivaaraemi goppavaaraemi janulaMdarunu, sainyaadhipatulunu, laechi kaldeeyula bhayamuchaeta aiguptu daeSamunaku paaripOyiri.

2రాజు 25:27 యూదారాజైన యెహోయాకీను చెరలో ఉంచబడిన ముప్పదియేడవ సంవత్సరమున పండ్రెండవ నెల యిరువది యేడవ దినమున బబులోనురాజైన ఎవీల్మెరోదకు తాను ఏలనారంభించిన సంవత్సరమందు బందీగృహములోనుండి యూదారాజైన యెహోయాకీనును తెప్పించి

2raaju 25:27 yoodaaraajaina yehOyaakeenu cheralO uMchabaDina muppadiyaeDava saMvatsaramuna paMDreMDava nela yiruvadi yaeDava dinamuna babulOnuraajaina eveelmerOdaku taanu aelanaaraMbhiMchina saMvatsaramaMdu baMdeegRhamulOnuMDi yoodaaraajaina yehOyaakeenunu teppiMchi

2రాజు 25:28 అతనితో దయగా మాటలాడి, అతని పీఠమును బబులోనులో తనయొద్దనున్న రాజుల పీఠములకంటె ఎత్తుచేసెను.

2raaju 25:28 atanitO dayagaa maaTalaaDi, atani peeThamunu babulOnulO tanayoddanunna raajula peeThamulakaMTe ettuchaesenu.

2రాజు 25:29 కాగా అతడు తన బందీగృహ వస్త్రములను తీసివేసి వేరు వస్త్ర ములను ధరించుకొని తాను బ్రదికిన దినములన్నియు రాజు సన్నిధిని భోజనముచేయుచు వచ్చెను.

2raaju 25:29 kaagaa ataDu tana baMdeegRha vastramulanu teesivaesi vaeru vastra mulanu dhariMchukoni taanu bradikina dinamulanniyu raaju sannidhini bhOjanamuchaeyuchu vachchenu.

2రాజు 25:30 మరియు అతని బత్తెము ఏనాటికి ఆనాడు రాజుచేత నిర్ణయింపబడినదై అతడు బ్రదికినన్నాళ్లు ఆ చొప్పున అతని కియ్యబడుచుండెను.

2raaju 25:30 mariyu atani battemu aenaaTiki aanaaDu raajuchaeta nirNayiMpabaDinadai ataDu bradikinannaaLlu aa choppuna atani kiyyabaDuchuMDenu.